# అపరాధ పరిశోధన

రు. 3 నవంబర్ '75



Blank Page

సంపుటి : 20

సంచిక : 4

ఫోన్ నెం. 36[illegible]

# అపరాధ పరిశోధన

## సచిత్ర డిటెక్టివ్ మాస పత్రిక

ఏడాది చందా (పత్రిక లేదా సప్లిమెంట్) 39 రూపాయలు

ఉచిత చందా డిపాజిట్టు 250 రూపాయలు.

---

నవంబర్, 1975

---

మేనేజింగ్ ఎడిటర్ :
శా[illegible] దామోదర్

అసిస్టెంట్ ఎడిటర్ :
మిసెస్ [illegible]ంజుల

సీనియర్ ఎడిటర్స్ :
వి. ఎస్. వెన్నూరి
వాసుదేవ[illegible]
సుజాత[illegible]
[illegible]చక్ర [illegible]మణి
ఏ. [illegible] మోహన్రావ్

Home Library
Reading purpose
MAHANKALI STREET

# ఈ సంచికలో ....

## కథలు

4. దొంగ చేసిన మేలు—శ్యాంబాబు.
30. తలనరికిన శవం—అజీజ్.
60. మాయదారిలోకం—శ్యాంబాబు.
80. ఋణానుబంధం—సుజనశ్రీ.
114. కిడ్నాపింగ్—విజయ్.
146. అంతరిక్ష యాత్ర—రమణశ్రీ.

## శీర్షికలు

11. అపరాధ పరిశోధన పోటీ - 88
27. పాఠకుల ప్రశ్నలు?
29. హోమ్ డెలివరీ.
43. సప్లిమెంట్ పోటీ-12 (ఫలితాలు)
54. ఈ నెల జోక్స్—మిత్రశ్రీ
75. మీ తీర్పు ఏమిటి?
102. హమేషా-హంగామా.
121. అపరాధపరిశోధన పోటీ-86 (ఫలితాలు)
130. ఈ నెల జోక్స్-ముద్దా రమేష్.
135. పాఠకుల పరిశోధన పోటీ.
141. లాయరు సలహాలు.
186. క్రైమ్‌లో తమాషాలు.
197. ముఖచిత్ర వ్యాఖ్యల పోటీ.
198. లేఖలు.

ఇంకా – చంద్ర కార్టూన్లు, చెప్తా వినండి, చెప్పుకోండి చూద్దాం, జోక్స్, మరెన్నో ఆకర్షణలు!!

If You Joine as Member
Per Month Rs. 8-00
Daily One Book is Exchanged.

# తొలిమాట

నమస్కారము. గతనెల "సప్లిమెంట్"లో నిర్వహించిన బ్యాలెట్‌లో శ్రీ శ్యాంబాబుగారి 'గంధం దొంగలు' ఉత్తమ నవలగా అత్యధిక మెజారిటీతో ఎన్నికైనదని తెలుపుటకు సంతోషిస్తున్నాము. రచయితకు బహుమతి రు. 116/-లు అందజేయటం జరిగినది.

ఈ నెలతో 'అంతరిక్ష యాత్ర' సీరియల్ ముగుస్తుంది. వచ్చేనెల రమణశ్రీ గారిదే మరో క్రొత్త సీరియల్ ప్రారంభిస్తున్నాము.

పత్రికలకు సైడ్‌లలో వేస్తున్న రంగులు చాలామంది పాఠకులకు నచ్చటం లేదు. వచ్చే నెలనుండి రంగులువేసే పద్ధతికి స్వస్తిచెబుతున్నాము.

వివిధ పోటీలలో ఎక్కువ బహుమతులు పొందిన పాఠకులను పత్రికద్వారా 'బహుమతి గ్రహీతలు' శీర్షికన పరిచయం చేయాలని తలపెట్టాము. వివరాలు వచ్చే సంచికలో ఇవ్వగలము.

ఈ నెల "సప్లిమెంట్"లో—టెంపోరావ్‌గారి 'ఆఖరి క్షణం', రాజాగారి 'నలుగురు దొంగలు', సుజనశ్రీగారి 'దొంగ సొమ్ము', ఏ. వీ. మోహన్రావ్‌గారి 'గుర్రాల దొంగలు' నవలలు ప్రచురించబడ్డాయి. సెలవా మరి—

మీ

శ్యామ దామోదర్ రెడ్డి.

# దొంగచేసిన మేలు

"ఒక త్రిబుల్ ఫైవ్ పాకెట్ ఇవ్వు!" అన్నాడు ముత్తు పది రూపాయల నోటు ఇస్తూ కొట్టువాడికి.

కొట్టువాడు నవ్వుతూ చూశాడు ముత్తుని. గత వారం రోజులుగా రోజూ రాత్రి కొట్టు కట్టేసే వేళకు ముత్తు అతని దగ్గర ఓ పాకెట్ సిగరెట్లు కొంటున్నాడు. గబగబ సిగరెట్ ప్యాకెట్టూ, చిల్లరా ఇచ్చాడు. ముత్తు ప్యాకెట్ తీసుకొని తెరిచి సిగరెట్ తీసి వెలిగించాడు.

ముత్తుకు సుమారు పాతికేళ్లుంటాయి. సన్నగా, అయిదున్నర అడుగుల ఎత్తుంటాడు. చెవుల క్రిందికి చెంపలమీదకు గుబురుగా పెంచిన సైడ్ బర్న్స్. నున్నగా గీసిన గెడ్డం, మీసాలు, కోలముఖం, ఖరీదైన బట్టలు ఇన్‌షర్ట్ చేశాడు. కాళ్ళకు బాటా 'గోఫర్స్', పనీపాటా లేని లక్షాధికారి కొడుకులా వున్నాడు.

కొట్టువాడు తలుపులు మూసేసి, కొట్టు దిగి తాళంవేశాడు. ముత్తు ఇంకా కొట్టుముందే నిలబడి సిగరెట్ త్రాగడం చూసి సందేహంగా నిలబడ్డాడు.

"నువ్వింటికెళ్ళిపోలే! నేను మరో సిగరెట్ కాల్చిగాని ఇంటికి పోను! ఇంట్లో సిగరెట్లు త్రాగితే పాకెట్ మనీ ఇవ్వనంటాడు మా డాడీ! మళ్ళీ రేపుదయం బయటకొచ్చే వరకూ సిగరెట్టుకు మోక్షం లేదు." అన్నాడు ముత్తు సిగ్గుపడుతున్నట్లు.

అర్థమయినట్లు నవ్వాడు కొట్టువాడు. తలవూపి "గుడ్ నైట్ సార్!" అని చకచక నడుచుకుంటూ వెళ్ళిపోయాడు.

సిగరెట్ సైడుకాల్వలోకి విసిరేసి మరో సిగరెట్ వెలిగిస్తూ టైమ్ చూసుకొన్నాడు ముత్తు. పదయింది. మరో అయిదు నిముషాల్లో అతను బయటికి రావాలి అనుకొన్నాడు మనసులోనే.

ముత్తు లక్షాధికారి కాదు. ఒక సామాన్యమైన దొంగ. మనుషులులేని ఇళ్ళల్లో జొరబడి, చేతికందిన విలువైన వస్తువులు ఎత్తుకొచ్చే దొంగ. జాగ్రత్తగా కాపలా కాసి, మంచి వస్తువులు దొరుకుతాయని నిర్ణయం చేసుకొని, మనుషులెవరూ ఇంట్లో లేని సమయంలో చటుక్కున జొరబడి నిముషాల్లో తన పని ముగించుకొని బయటపడుతూ వుంటాడు ముత్తు. అంచేతే తన అయిదేళ్ళ సర్వీసులో ఒక్కసారీ పోలీసులకు దొరకలేదు.

తను దొంగతనం చేసిన వస్తువులు, ఉన్న ఊళ్లో అమ్మకుండా, ప్రక్క ఊళ్ళల్లో అమ్మడం, మామూలుగా తన లాంటి వాళ్లు తిరిగే ప్రదేశాల్లో ఉండకుండా మర్యాదస్తులు ఉండే ఇళ్ళల్లో వుండడం, ఇవన్నీ ఇంతకాలం ముత్తు పట్టుబడకుండా వుండడానికి దోహదం చేశాయి.

గత వారం రోజులుగా ఆ ఎదురు వీధిలోని ఓ ఇంటిపై ముత్తు కన్నుపడింది. బొంబేలోని ఓ అఫిషియల్ కాలనీ అది. అన్ని బంగళాలూ విడివిడిగా చుట్టూ చిన్నచిన్న తోటల్తో విశాలంగా వుంటాయి. సిటీలో కాకుండా, సబర్బ్స్‌లో కట్టడంవలన రాత్రి పది దాటితే అంతా ప్రశాంతంగా, మనుష్యసంచారం లేకుండా వుంటుంది.

పావుగంట తర్వాత ముత్తు చూస్తున్న ఇంట్లోంచి ఓ కారు బయటకు వచ్చింది. ముత్తు మెల్లిగా కదిలి కారుకు ఎదురుగా నడిచాడు. కారు ముత్తును వేగంగా దాటుకొంటూ వెళ్ళిపోయింది. కారులో వున్న వ్యక్తుల్ని చూచి తృప్తిగా తలాడించి సిగరెట్ సైడుకాల్వలోకి విసిరేశాడు. భార్యాభర్తలు కాబోలు. రోజూ ఈ వేళకు సిటీలోకి వెళతారు. తిరిగి ఏ రాత్రి రెండింటికో వస్తారు.

చకచక నడుచుకొంటూ ఆ కారు వచ్చిన ఇంటి కాంపౌండ్ లోకి నడిచాడు. కాంపౌండ్ అంటే చుట్టూ గోడ వుందని కాదు. చిన్న వైర్ ఫెన్స్. సింగిల్ క్వార్టర్స్ కావడంవల్ల ఇళ్ళు కాస్త ఎడంగా కట్టారు.

డ్రైవే మీదనుండి చకచక నడుచుకొంటూ ముందు తలుపు దగ్గరికెళ్లాడు. ఆ ఇంటికి రెండు ప్రక్కల వున్న ఇళ్లు కాస్త దూరంగానూ, లైట్లు వెలిగే కిటికీలకు కర్టెన్లు వేసివుండడంవలన చీకటిగా వుంది. పిల్కా గ్లవ్స్ తీసి తొడుక్కొని, జేబులోనుండి తాళాల గుత్తి తీశాడు.

ముందు తలుపు తాళం తీయడం ఏమంత కష్టం కాలేదు. మారుతాళంచెవితో నిముషంలో తాళంతీసి లోపలికి నడిచాడు. పెన్ టార్చి వెలిగించి ముందు హాలంతా పరీక్షగా చూశాడు. కిటికీలన్నీ వేసివున్నాయి. కుడివైపు రెండు కిటికీలు, ఎడమవైపు రెండు కిటికీలు వున్నాయి. తెరలు మాత్రం మూసిలేవు. చకచకా నాలుగు కిటికీలకు తెరలు మూసేశాడు.

అప్పుడు వెలిగించాడు హాలులో లైటు. హాలు మధ్యగా ఫోమ్ సోఫా, సోఫా ముందు చిన్న రోజ్ వుడ్ టీపాయ్. టీపాయ్‌మీద కొన్ని పత్రికలు ఉన్నాయి. ముత్తుకు ఇవేమీ ఇంట్రస్టు కలిగించలేదు. ఒక్క క్షణం హాలు చుట్టూ పరీక్షగా చూసి తనకు కావలసినవేమీ లేవని నిర్ణయం చేసుకొన్నాడు. చిన్నవి, విలువైనవి అయిన వస్తువులు కావాలి ముత్తుకి. సోఫాలు, పూలకుండీలు, పుస్తకాలు అతనికి ఇంట్రస్టు కలిగించవు.

హాలులోనుండి లోపలివైపుకు వెళ్ళడానికి రెండు ద్వారాలు ఓ ప్రక్క మేడమీదికి వెళ్ళడానికి మెట్లు కనిపించాయి.

సాధారణంగా విలువైన వస్తువులు బెడ్‌రూమ్‌లో వుండే బీరువాల్లో దాచుకుంటారని తెలుసు. మేడమీది గదులు తప్ప కుండా బెడ్‌రూమ్‌లు అయివుండాలని నిశ్చయించుకొని, ముందు అవి వెదకడానికి నిశ్చయించుకొన్నాడు.

హాలులో లైటు ఆర్పేసి చప్పుడు లేకుండా మేడ మెట్లు ఎక్కి బాల్కనీలోకి నడిచాడు. రెండు గదులున్నాయి మేడ పైన. ముందు మెట్లకు ఎదురుగా వున్న గదివైపు తిరిగాడు. డోర్ హేండిల్ త్రిప్పగానే చటుక్కున తెరుచుకొంది తలుపు. క్షణంపాటు ఆశ్చర్యపోయాడు తలుపుకు తాళం లేనందుకు.

లోపలికి వెళ్ళి వున్న ఒక్క కిటికీ కర్టెనువేసి లైటు వెలిగించాడు. ఓ మూలగా డబుల్ బెడ్ వుంది. మరో ప్రక్కన డ్రెస్సింగ్ టేబిల్. దానిమీద రకరకాల లోషన్‌లు, పౌడరు, హెయిర్‌బ్రష్ వున్నాయి. ఓ ప్రక్క గోడలోకి మలిచిన ఇనుప బీరువా వుంది. బీరువాను చూడగానే చిరు నవ్వు మెదిలింది ముత్తు పెదమలమీద.

తాళాన్ని ఓసారి పరీక్షగా చూసి గుత్తిలోంచి ఓ తాళం దాని 'కీ హోల్లో' పెట్టి తిప్పాడు. తాళం తిరగలేదు. గుత్తిలో వున్న అన్ని రకాల తాళాలు ఉపయోగించాడు. ప్రయోజనం లేకపోయింది. ఓ ప్రఖ్యాత ఇనప్పెట్టెల కంపెనీ మెకానిక్ దగ్గరనుండి కొన్న మాస్టర్ కీకి కూడా తాళం తిరగకపోవడం ఆశ్చర్యపరిచింది ముత్తుని. చటుక్కున ఏదో గుర్తొచ్చి హేండిల్ త్రిప్పాడు. తలుపు తెరుచుకొంది.

తన అవివేకానికి తన్ను తాను మనసులోనే తిట్టు కొన్నాడు ముత్తు. బీరువా తాళం తెరిచివుండగా, తాళం తీసే ప్రయత్నాలు చేస్తున్నాడతను. బీరువా లోపల భాగం చూసి క్షణం ఆశ్చర్యపోయాడు. బీరువా అంతా ఖాళీగా వుంది.

పై అరలో మాత్రం ఓ పెద్ద సూట్ కేస్ వుంది. సూట్ కేస్ బయటకు లాగి మంచంమీద బోర్లించాడు. అన్నీ బట్టలు. మగవాళ్ల బట్టలు.

దాన్ని అలాగే వదిలేసి డ్రెస్సింగ్ టేబిల్ డ్రాయరు తెరిచాడు. దాంట్లోనూ ఏమీలేవు. చిన్న పెట్టెలో ఓ బంగారపు టైపిన్ను, గిల్టుకఫ్‌లింక్స్ వున్నాయి. టైపిన్నును జేబులో వేసుకొన్నాడు. తరువాత బాత్ రూమ్‌లోకి తొంగి చూసి ఏమీ లేవని నిశ్చయించుకొన్నాక ప్రక్క గదిలోకి వెళ్ళాడు. ఆడవాళ్లు ఉపయోగించే గది అని స్పష్టంగా తెలుస్తోంది. అందులోనూ ముత్తుకు కావలసినవేమీ దొరకలేదు.

అరగంట దాటింది ముత్తు ఆ ఇంట్లో ప్రవేశించి. చకచక మేడ మెట్లు దిగి హాలులో క్రింద వున్న గది గుమ్మంకేసి నడిచాడు. ఒక గదిలో ఏమీలేవు. ఒక టేబిలు, రెండు కుర్చీలు, చిన్న బుక్ కేసు ఉన్నాయి. టేబిలుకు సొరుగులు కూడా లేవు.

రెండవ గదికి మాత్రం తాళం వేసివుంది. ఆశ్చర్య పోయాడు ముత్తు. తలుపుకున్న తాళం తియ్యడానికి అయిదు నిముషాలు పట్టింది. తలుపు తెరచి, లైటు వెలిగించి గది లోని వస్తువులు చూసి షాక్ తిన్నవాడిలా అయిపోయాడు.

చూడగానే అర్థమవుతోంది అది వంట గది అని. పొడుగాటి గది. ఓ ప్రక్కన డైనింగ్ టేబిలు. నాలుగు కుర్చీలు ఉన్నాయి. అవతలి గోడ దగ్గర గ్యాస్ పొయ్యి. ప్రక్కనే కాస్త ఎడంగా రిఫ్రిజిరేటరు. అద్దాల బీరువాలనిండా రకరకాల గాజు పళ్ళేలు, కప్పులు. సాసర్లు. అన్ని గదులూ వదిలి వంటగదికే వాళ్లు తాళం ఎందుకు వేశారో అర్థం కాలేదు. ఏదన్నా దాచే ప్రదేశమంటూ వుంటే అది ఫ్రిజ్

అయ్యుండాలి.

దగ్గరికి వెళ్ళి ఫ్రిజ్ తలుపు తెరవడం గది తాళంకన్నా ఎక్కువ టైమ్ తీసుకొంది. మామూలు ఫ్రిజ్ కాదనీ, స్పెషల్ లాక్ బిగించిన ఫ్రిజ్ అనీ గ్రహించాడు. మాస్టర్ కీతో అయిదు నిముషాలు తంటాలు పడింతరువాత ఫ్రిజ్ తెరుచుకొంది. పై వరుసలో అన్నీ కాన్ట్ ఫుడ్ డబ్బాలు. రెండో వరుసలో చైనీస్ బీరు డబ్బాలు. మూడో వరుస లోనూ అంతే ఏవో తినే పదార్థాలు. క్రిందకి వంగి అడుగు వరస చూశాడు. చిన్న అట్టపెట్టె కనిపించింది. బయటకు లాగాడు.

వాటర్‌ప్రూఫ్ కార్డ్‌బోర్డ్‌తో చేసిన అట్టపెట్టె అది. అంటే కార్డ్‌బోర్డ్‌లోకి నీరు ఇంకకుండా మైనం పూసి ఉంటుందన్న మాట. అడుగు పొడవు, తొమ్మిదంగుళాల వెడల్పు వుంది. మూత తెరుచుకోకుండా సెలోఫిన్ టేప్ అంటించివుంది.

డైనింగ్ టేబిల్‌మీద పెట్టి భద్రంగా టేప్ వూడదీసి పెట్టెలోకి తొంగిచూశాడు ముత్తు. ఆశ్చర్యంతో, ఆనందంతో అతని కళ్లు చిత్రంగా మెరిసాయి. పెట్టెలో పైన వున్న వస్తువుని తీసి లైటు వెలుగులో పరీక్షగా చూశాడు. మిని యేచర్ కెమెరా. పెట్టెలో వున్న రెండో వస్తువు టేప్ రికార్డర్. రెండిటినీ తిరిగి పెట్టెలోపెట్టి లైటార్పి తలుపు దగ్గరికివేసి, ఇంట్లోంచి బయటపడ్డాడు.

కార్డ్‌బోర్డ్ బాక్స్‌ను చంకలో పెట్టుకొని, సన్నగా ఈల వేసుకొంటూ మెయిన్ రోడ్డువైపు నడిచాడు.

మెయిన్ రోడ్డు చేరగానే ఖాళీ టాక్సీ ఒకటి పటీవైపు పోతూ కనిపించింది. ఆపి. ఎక్కి కూర్చొని సెంట్రల్ హెడ్ పోస్టాఫీసుకు పోనిమ్మన్నాడు.

# అపరాధ పరిశోధన పోటీ-88

ఈ క్రింద కొన్ని ప్రశ్నలు, వాటి పక్కనే జవాబులు కూడా ఉన్నవి. మీరు సరియైనదని వూహించిన జవాబును, నెంబరు వారీగా ఒక (పోస్టుకార్డు సైజు) తెల్లకాగితంపై వ్రాసి, దానితో 75 పైసలు విలువగల పోస్టలు స్టాంపులు జతపరిచి పంపండి. ఆల్ కరక్టుగా పంపినవారికి ఒక్కొక్కరికి ఒక ఏడాదిపాటు పత్రిక లేదా సప్లిమెంట్ ఉచితంగా పంపుతాము.

దీనిలో ఎవరైనను పాల్గొనవచ్చును. ఒక్కొక్కరు మూడు కూపన్లకు మించి పంపరాదు. ప్రతి కూపనుకీ 75 పైసలు పోస్టలు స్టాంపులు జతపరచాలి. స్టాంపులు వేటికి అతికించకూడదు. ప్రతి కూపను వెనుక మీ పూర్తి చిరునామా, హో. డె. సభ్యులైతే వారి నెంబరుకూడా స్పష్టంగా వ్రాయాలి.

మీ కూపనులు 30-11-'75 తేదీలోగా మాకు చేరాలి. ఫలితాలు జనవరి '76 నెల సంచికలో ప్రకటిస్తాము.

1. ఎందరో రాజులు దీనికోసం యుద్ధాలు చేశారు? (స్త్రీకోసం, రాజ్య విస్తరణకోసం)

2. ఆత్మహత్య కోసం వీటిని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు__? (ఉరి, పాయిజన్)

3. కొందరు వీటిని భరించలేరు__? (అపవాదులు, ఆర్థిక బాధలు.)

4. దీనికోసం కొందరు ఎంతకైనా తెగిస్తారు__? (డబ్బు, డాబు)

5, ఇది పిల్లలకు చాలా ఇష్టం__? (చాక్లెట్, చెరుకుగడ.)

# 2

స్పెషల్ బ్రాంచ్ రీజినల్ డైరెక్టర్ విక్రాంత్ నా వైపు కాసేపు దీర్ఘంగా చూశారు. ఎర్రటి ఒంటిఛాయ, ఆరడుగుల పైన పొడుగు. వయసెంతో ఊహించి చెప్పడం కష్టం. నేను మౌనంగా ఆయన వంకే చూస్తూ కూర్చొన్నాను.

"హియరీజ్ కేస్ ఫర్ యు బాయ్" అన్నారాయన డ్రాయర్లోంచి ఓ చిన్న మినియేచర్ కెమేరా, టేప్ రికార్డరు తీసి బల్లమీద పెడుతూ.

ఆ వస్తువుల వంక పరీక్షగా చూసి ఉత్సాహంగా తలా డించాను. రెండేళ్లు ఓవర్‌సీస్ సర్వీస్ చేసింతరువాత ఆర్నెల్లు రీ ఓరియంటేషన్ కోర్స్‌కోసం స్వదేశానికి పిలిచింది డిపార్ట్ మెంటు. కోర్స్ అయి పది రోజులు అయిపోయినా రీయ సైన్‌మెంటు ఆర్డర్లు ఇంకా రాలేదు. ఆఫీసులో గోళ్లు గిల్లు కొంటూ కూర్చోవడమంటే గొప్ప చిరాకు నాకు. అయితే ఫ్రెష్‌కేసు అనగానే ఉత్సాహం పొంగుకొస్తోంది.

"వారం క్రితం ఈ టేప్‌రికార్డు, కెమేరా మన డిపార్టు మెంటు చేతికి అందాయి. అవి ఎలా మన దగ్గరికి వచ్చాయో తరువాత చెపుతాను. ముందు ఆ రికార్డర్‌లో వున్న టేపు విను" అన్నాడు విక్రాంత్ రికార్డర్ బటన్ నొక్కుతూ.

బ్యాటరీతో పనిచేసే రికార్డర్ అయివుండాలి అది. వెంటనే స్పూల్ తిరగడం ప్రారంభించింది. విక్రాంత్ వాల్యూమ్ ఎక్కువ చేశారు.

"ఆల్‌రైట్ జంటిల్‌మన్. లెటజ్ డిస్కస్ బిజినెస్ నౌ!" .... అన్నదో గొంతు గంభీరంగా. క్షణం పేపు టేపు నిశ్శబ్దంగా నడిచింది.... "మనం ఈ రోజు చర్చించవలసిన జాయింట్ డిఫెన్స్ ప్రోగ్రాంలోని ముఖ్య అంశాలు యివి" మళ్ళీ ఆ గంభీర కంఠం చెప్పుకు పోసాగింది.

ఆశ్చర్యంగా వింటూ వుండిపోయాను పావుగంట సేపు. టేపు ఆపు చేశారు విక్రాంత్.

"మన దేశం రష్యాతో కలిపి నిర్మించ దలచుకొన్న సబ్ మెరైన్ ఫ్యాక్టరీ తాలూకు చర్చ అది. దాదాపు గంట న్నర పాటు ప్రారంభ సమావేశంలో జరిగిన చర్చలన్నీ ఆ టేప్‌లో రికార్డ్ అయివున్నాయి. తర్వాత ఇవి చూడు." అవి టేబిల్ మీది ఓ కవర్‌లోని నాలుగు కాబినెట్ సైజు ఫోటో ప్రింట్లు నా ముందుకు విసిరారు. అవి డిఫెన్స్ డిపార్ట్ మెంట్లోని స్టెనో టైపిస్టు ఫోటోలు.....

నాలుగు ఫోటోల్ని తీసుకొని జాగ్రత్తగా చూశాను.... ఎవరో ఆడమగా రతిభంగిమల్లా వున్న ఫోటోలు. చాలా స్పష్టంగా వున్నాయి.

"ఇద్దరిలో ఎవరు?"....అన్నాను.

"మిస్ జయంతి....గత పదేళ్ళుగా డిఫెన్స్ డిపార్ట్ మెంట్లో పనిచేస్తోంది. మూడేళ్ళక్రితం ఆమెకు టాప్ సెక్యూ రిటీ క్లియరెన్స్ ఇచ్చారు. మనవాళ్ళ థరో ఇన్వెస్టిగేషన్ తర్వాత. ఆమెను బ్లాక్ మెయిల్ చెయ్యడానికో, లేక బెది రించటానికి ఆమె తన ప్రియుడితో వుండగా ఫోటోలు తీశారు. ఆ ఫోటోలోని వ్యక్తి నెహ్రూ యూనివర్సిటి ప్రొఫెసర్. వాళ్ళిద్దరు త్వరలో పెళ్ళిచేసుకో బోతున్నట్లు మనవాళ్ళ చేసిన ఇన్వెస్టిగేషన్‌లో తేలింది.

"అంటే ఆ టేప్‌రికార్డింగ్ ఆమెను బ్లాక్ మెయిల్ చేసి చేయించారంటారా?"

"నో...నో.... అలాంటిదేంలేదు. ఆ కెమేరాలో వున్న ఎక్స్‌పోజ్డ్ ఫిల్మ్‌ను డెవలప్ చేస్తే ఆ నాలుగు ఫోటోలు వచ్చాయి. మిగతా ఫిల్మ్ అంతా బ్లాంక్.... దాన్నిబట్టి ఆ ఫిల్మ్ ఇంకా ఉపయోగించలేదని తెలుస్తోంది."

"ఎవరు వాళ్లు?...."అడిగాను ఫోటోలు కవర్లో పెట్టి ఆయన ముందుకు తోస్తూ.

"వెల్....అదే నీ అసైన్‌మెంటు బాయ్- ఎవరా టేప్ రికార్డింగ్ చేశారో ఫిల్ము తీశారో కనుక్కోవాలి నువ్వు." అన్నారాయన.

నేను మౌనంగా తలాడించాను.

"ముందు ఆ రెండూ మా చేతికెలా వచ్చాయో తెలుసుకోవాలి నువ్వు. వారంరోజుల క్రితం బాంబే సి.ఐ.డి. వాళ్లు మనకా టేప్‌రికార్డరు, కెమేరా పంపించారు. టేప్‌లో సంభాషణ విని సి.ఐ డీ. సూపరింటెంటు వెంటనే కేసును మనకు ట్రాన్స్ఫర్ చేశారు.

ఆ టేపు మన కందడానికి మూడు రోజులక్రితం బాంబే, పూనాల మధ్యవున్న రోడ్డుమీద ఓ బస్సు యాక్సిడెంటు జరిగింది. యాక్సిడెంట్‌లో డ్రైవర్‌తోపాటు ముందు సీట్లలో కూర్చున్న ఓ పదిమంది ప్రయాణీకులు మరణించారు. మిగతా వాళ్లు గాయపడ్డారు. ఆ మరణించిన పదిమందిలో ఓ వ్యక్తి శవాన్ని ఎవరూ క్లెయిమ్ చెయ్యలేదు. అతని ఒంటిమీద అతనెవరో తెలిపే గుర్తు లేమీ లేవు. పాంటుజేబులో మనీ పర్సులో రెండువందల రూపాయలతోపాటు బాంబే సెంట్రల్ పోస్టాఫీసు వాళ్లు ఇచ్చిన ఓ పోస్టల్ రసీదు దొరికింది. బస్సు ఎక్కడానికి గంటముందు అతను ఓ పార్శిల్‌ని పూనాలోని శ్రీనివాసన్ అనే అతని అడ్రసుకు పంపాడు. అప్పుడు ఇచ్చిన రశీదు అది.

సో, ఆ శ్రీనివాసన్ అయినా ఈ వ్యక్తిని గుర్తు పడతారేమోనని బాంబే పోలీసులు శ్రీనివాసన్‌ను వెతుక్కుంటూ వెళ్ళారు. అయితే శ్రీనివాసన్ తన గదిలోలేడు. అతని

కోసం వచ్చిన పార్సెల్ పోస్టాఫీసులో అలానేవుంది. ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసరు రొటీన్‌గా చనిపోయిన వ్యక్తి ఫోటో చుట్టుప్రక్కలఇళ్ళవాళ్లకీ చూపెట్టాడు. అతనెవరో గుర్తు పెట్టగలరేమోనని. అందరూ ఆ చనిపోయిన వ్యక్తిని శ్రీనివాసన్‌గా ఐడెంటిఫై చేశారు.

శ్రీనివాసన్ ఎవరో, అతని ఉద్యోగ మేమిటో అతని గది వెతికిన పోలీసులకు ఏమీ దొరకలేదు. కాని అతని గదిలో అనేక విలువైన వస్తువులు పోలీసులకు దొరకాయి. బంగారు ఆభరణాలు, వాచీలు, టేప్‌రికార్డర్లు మొదలయినవి.... చిత్ర మేమిటంటే అవన్నీ పాత వస్తువులే. దాన్నిబట్టి పోలీసులు శ్రీనివాసన్ ఇంతవరకూ తమకు దొడిక్కుండా జయప్రదంగా దొంగతనాలు చేస్తున్న ఓ దొంగ అని నిర్ణయించి. బొంబేలోని కొన్ని పోలీస్ స్టేషన్లలో దొంగలింప బడినట్లు రిపోర్టివ్వబడిన అన్నివస్తువులు శ్రీనివాసన్ ఇంట్లో వున్నట్లు గుర్తించారు. అప్పుడు పోలీసులు పోస్టాఫీసులో వున్న పార్సెలును స్వాధీనం చేసుకున్నారు.

ఆ పార్సెల్లో ఈ టేప్‌రికార్డరు. మినీయేచర్ కెమేరా. ఓ చిన్న టైపిన్ను వున్నాయి. టేప్‌రికార్డర్లో విషయం వినగానే వాళ్ల కేసు మనకు ట్రాన్స్ఫర్ చేశారు. ఇదంతా కలిపి ఆలోచిస్తే మనకు విషయం స్పష్టంగా అర్థమవుతుంది.

బొంబేలో మనందరి కళ్ళుగప్పి ఒక విదేశీ ఏజంటో, ఏజంట్ల ముఠాయో పనిచేస్తుంది. మన శ్రీనివాసన్ పొరపాటున ఆ ఇంట్లోపడి దొంగతనం చేసి ఆ టేప్ రికార్డర్, కెమేరా, టైపిన్ను ఎత్తుకొచ్చాడు. శ్రీనివాసన్ చావకుండా వుంటే బహుశా ఎవరికీ తెలిసేది కాదను కుంటాను. ఆ బస్సు యాక్సిడెంట్లో అతను చావడంవల్ల ఈ

విషయం మనకి తెలిపింది. మొత్తంపైన అతనిదొంగతనం మనకు మేలు చేసింది.

"ఇప్పుడు ఆ శత్రు గూఢచారినో, అతని ముఠానో పట్టుకొని బంధించాల్సిన బాధ్యత మనది." అన్నారు గట్టిగా ఊపిరి పీల్చివదలి విషయాన్ని ముగిస్తూ.

ఒక్క నిమిషంపాటు విక్రాంత్ చెప్పిన విషయాన్ని మననం చేసుకొంటూ వుండిపోయాడు.

"కొన్ని అనుమానాలు వున్నాయి."— అన్నాను చివరికి.

"ఏమిటవి?"—

"జాయింట్ డిఫెన్స్ కౌన్సిల్ మీటింగ్ ఢిల్లీలో జరిగి వుండాలి. అదేరకంగా మిస్. జయంతి కూడా ఢిల్లీలోనే వుండి వుంటుంది అవునా?"—అడిగాను.

"యస్....యస్....యుఆర్ రైట్. గో ఎహెడ్...." అన్నారు విక్రాంత్ ఎంకరేజ్‌గా.

"అలాంటప్పుడు ఈ వస్తువులు బొంబేలోకి ఎలా వచ్చాయి? ఢిల్లీలో రికార్డింగ్ పూర్తయిన తర్వాత వాటిని బొంబేలోకి చేర్చారు?"

"అంతే అనుకోవాలి....ఒక విషయం చెప్పలేదు నీకు, ఢిల్లీలో సమావేశం జరిగి ఈ రోజుకు సరిగ్గా పన్నెండు రోజులు అయింది. అంటే శ్రీనివాసన్ పూనాకు ఆ వస్తువులు పార్సెల్ చేసేటప్పటికి ఆ మీటింగ్ జరిగి రెండ్రోజులు పూర్తిగా కూడా అవ్వలేదు. అంటే పూర్తయిన తర్వాత ఆ ఏజెంట్ వెంటనే ఢిల్లీనుండీ బొంబే వచ్చివుండాలి. రైల్లోనూ, బస్సులోనూ అంత త్వరగా వచ్చే అవకాశం లేదు. నర్మదా నది వరదలవల్ల అప్పట్లో ఢిల్లీ బొంబే రైలు మార్గం, ట్రంకు రోడ్డు పూర్తిగా మునిగి నాల్రోజులపాటు

రాకపోకలు బందయిన విషయం నీకు గుర్తుండే వుంటుంది. అంచేత తప్పనిసరిగా ఆ ఏజంటు ఢిల్లీనుండి బొంబాయికి విమానంలోనే వచ్చివుండాలి.''....అన్నారు విక్రాంత్.

''అయినా ఇంకా ఆ ఏజంట్ బొంబాయిలోనే వున్నాడని నమ్మక మేమిటి? లేదా బొంబాయే అతని స్థావరమని మనకు నమ్మక మేమిటి?''....

''అవును ఆ ఏజంటు బొంబాయిలోనే స్థావర మేర్పరచు కొన్నాడని ఋజువేమీ లేదు. కేవలం వూహ, అంతే. ఢిల్లీలో జరిగిన సమావేశంలో ఈ లీక్ ఎలా వచ్చిందో, అటువైపున మనవాళ్లు చెక్ చేస్తున్నారు, కాని ఈ ఏజంటు తప్పకుండా విదేశస్తుడని నా కెందుకో అనిపిస్తుంది.''

''ఎందుకని?''

విక్రాంత్ నవ్వారు.... ''ఈ కేసులోవున్న ఓ ముఖ్యమైన క్లూ ఒకటి ఇంతవరకూ నీకు చూపలేదు.'' అన్నారు డ్రాయల్లోనుండి ఓ చిన్న వస్తువు తీసి నాకిస్తూ.

చిన్న బంగారపు టైపిన్ను అది. టైకట్టుకొన్నప్పుడు గాలికి ఎగరకుండా టైని షర్టుకు అంటిపెట్టుకొని వుండటానికి క్లిప్పులా ఉపయోగిస్తారు. రెండంగుళాల పొడవున, అర సెంటీమీటరు వెడల్పున వుంది. రెండు చివరల నీలంరంగు రాళ్ళు పొదిగివున్నాయి. మధ్యలో హెచ్.పి. అనే రెండు ఇంగ్లీషు అక్షరాలు ఎంబోస్ చేసివున్నాయి. వెనక్కి త్రిప్పాను. తగిలించుకోవడానికి వీలుగా క్లిప్పు. లోపలి వైపున టూరిస్ట్ ఎంపోరియం, బొంబే, అని చిన్నచిన్న అక్షరాలు ముద్రింపబడి వున్నాయి.

''హెచ్. పి.?'' అన్నాను ప్రశ్నార్థకంగా.

విక్రాంత్ నవ్వారు. ''అవును. ఆ పిన్ను సొంతదారుడిది

అయ్యుండాలి ఆ ఇనిషియల్సు. బొంబేలోనే కొన్నాడు. టూరిస్ట్ ఎంపోరియంలో వాకబు చేశాం. ఎవరికమ్మారో ఆ గుర్తు లేదుకాని ఆ డిజైనువున్న గోల్డు టైపిన్ను దాదాపు ఆర్నెల్ల క్రితమే అమ్మినట్లు సేల్స్‌మెన్ చెప్పాడు."

"బట్ సర్....ఈ ఎంబోజ్ చేసిన అక్షరాలు ఆర్డర్ మేడ్ పిన్నులకు తప్ప అలా అక్షరాలు, అదీ రెండు విడి అక్షరాలు ముందుగానే వేసి అమ్మరుగదా? అంచేత వాళ్ల దగ్గర తప్పకుండా ఆ ఆర్డరుచేసిన వ్యక్తి అడ్రసు వుండి వుండాలి గదా?" అన్నాడు.

"నో. నో. మై డియర్ బోయ్. వాళ్ల దగ్గర మెటల్ ఎంబోజింగ్ మెషిన్ వున్నది. పోర్టబుల్ సైజ్. ఒక్క టైపిన్నుల మీదే కాదు, అక్కడ కొన్న యే వస్తువుమీదైనా యేవయినా అక్షరాలు ఎంబోజ్ చెయ్యమంటే నిముషంలో చేసిస్తారు. అంచేత వాళ్ల ఎడ్రసులు వ్రాసుకోరు" అన్నారు విక్రాంత్.

"ఐ సీ!" అన్నాను ఆ రెండు అక్షరాలనే పరీక్షగా చూస్తూ.

"అంతేకాదు. ఆ షాపులో అన్నీ టూరిస్టులకు పనికి వచ్చే వస్తువులే అమ్ముతారు. సాధారణంగా మన దేశస్థు లెవరూ ఆ షాపులో వస్తువులు కొనరు. అన్నిటి ధరలు ఎక్కువగా వుంటాయి. అంచేతే మనక్కావలసిన వ్యక్తి విదేశస్థుడయి వుండాలి అంటున్నాను" అన్నారు విక్రాంత్.

"కాని, సర్! ఆ రికార్డరు, కెమెరా, ఈ టై పిన్ను ఒకే వ్యక్తివి అయివుంటాయంటారా?" అన్నాను దీర్ఘంగా ఆలోచిస్తూ.

"ష్యూర్. అయివుండాలి. ఆ మినియేచర్ కెమేరా, టేప్ రికార్డరు మన దేశంలో తయారయినవి కావు.

స్మగుల్డ్ గూడ్స్‌లో కూడా అంత ఆధునికమైన వస్తువులు దొరకవు. ఇక పోతే శ్రీనివాసన్‌లాంటి జాగ్రత్తగల దొంగ ఒకే రాత్రి రెండు ఇళ్ళల్లో దొంగతనం చేస్తాడనుకోను. నో. అవి మూడూ ఒకే వ్యక్తివి అయివుండాలి'' అన్నారు విక్రాంత్.

''సర్! కాన్ఫరెన్స్ జరిగినరోజు, ఆ మర్నాడు, అంటే శ్రీనివాసన్ టేప్ రికార్డర్ దొంగిలించేవరకూ ఢిల్లీ టు బాంబే విమానంలో ప్రయాణం చేసిన విదేశస్థులు....విదేశస్థులేమిటి! అందరి ప్రయాణికుల పేర్లు కావాలి'' అన్నాను.

''గుడ్. వెరీ గుడ్ బాయ్! నీ ఉద్దేశ్యం నాకర్థమయింది. ఆ రెండ్రోజులు ఢిల్లీనుండి బాంబే వచ్చినవాళ్ళలో హెచ్.పి. అనే ఇనీషియల్స్ వున్న వ్యక్తులెవరైనా వున్నారేమో చూస్తానంటావు. అంతేనా?''

''యస్ సర్! యు ఆర్ రైట్ సర్!'' అన్నాను ఆత్రుతగా.

''ఓకె. మరో గంటలో ఆ లిస్టు నీ దగ్గరికి వచ్చేట్లు చూస్తాను. కాని మరో విషయం ఆలోచించు. ఆ హెచ్.పి. అనే వ్యక్తి బాంబేలోనే వుండి, అతని అనుచరుడెవరయినా అవి తెచ్చివుంటే మనక్కావలసిన పేరు ఆ లిస్ట్‌లో వుండక పోవచ్చు'' అన్నారు విక్రాంత్.

''అదీ నిజమే సార్! కాని ఆ వచ్చిన వ్యక్తుల్లో ఎవరో ఒకరు అవి తెచ్చి వుండాలి గదా. అంచేత వాళ్ళలో విదేశస్థులెవరో వాళ్ళనో కంట కనిపెట్టే అవకాశం వుంటుంది'' అన్నాను.

''రైటో బోయ్!'' అన్నారు విక్రాంత్ నవ్వుతూ.

''సర్! మరో ఐడియా. ఒకవేళ శ్రీనివాసన్‌లానే వాళ్లు

రికార్డర్‌ను ఢిల్లీనుండి రిజిస్టర్డ్ పార్సిల్ ద్వారా బొంబాయికి పంపే అవకాశం వుంది కదా? అంటే ఆ రెండ్రోజులు ట్రెయిన్ కనెక్షన్స్ లేవు. కాబట్టి అవి ఎయిర్‌మెయిల్‌లో వచ్చివుండాలి. అలా జరిగుంటే. అలాంటప్పుడు ఆ బాపతు పార్సిల్స్ అన్నిటి గురించి ఢిల్లీ ఆర్.ఎమ్.ఎస్. వాళ్ళు, బొంబాయి ఆర్.ఎమ్.ఎస్.కు నోట్ పంపుతారు. అంచేత టేప్‌రికార్డర్, కెమేరా అప్రాక్సిమెట్ బరువుకు సరిపోయే పార్సిల్స్ యేమేమి వచ్చాయి, ఎవరికి వెళ్లాయి కనుక్కుంటే మంచిదనుకొంటాను'' అన్నాను.

''గుడ్ ఐడియా బోయ్. వెరీ గుడ్ ఐడియా. ఇంకా ఆలోచించు - ఈలోగా అవన్నీ నీ బల్లమీదుండే ఏర్పాట్లు చేస్తాను'' అన్నారు విక్రాంత్ భుజం చరుస్తున్నట్లు.

## 3

సాయంత్రానికల్లా రెండు లిస్టులూ చేతికందాయి. రెండిటినీ ముందుపెట్టుకొని పరిశీలించడం ప్రారంభించాను.

కాన్ఫరెన్స్ జరిగిన రోజు సాయంత్రం ఫ్లైట్‌లో టేప్ రికార్డర్, కెమేరా దరిదాపు బరువుకు సమానమైన పార్సిల్సు నాలుగు వచ్చాయి. ఆ మర్నాటి ఉదయం ఫ్లైట్‌లో రెండు వచ్చాయి. ఆ రోజు సాయంత్రం ఫ్లైట్‌లో వచ్చిన పార్సిల్సు లెక్కకు రావు. ఎందుకంటే అవి మర్నాటికి కాని డెలివరీ కావు. అంచేత ఆ ఆరు పార్సిల్సు ఎవరెవరికి వచ్చాయో వాళ్ళ పేర్లు అడ్రసులు వ్రాసుకొన్నాను.

ఆ ఆరు పార్సిల్సు వ్యక్తుల పేర్నే వచ్చాయి. ఆరుగుర్లో ఒక్కరే విదేశస్థుడు. అతని ఇనీషియల్స్ హెచ్.పి. కావు.

ప్రయాణికుల లిస్ట్ మాత్రం చాలా వుంది. ఆ రెండ్రోజు ల్లోనూ ఆరు ఫ్లైట్స్ వున్నాయి మేం అనుకొన్న సమ

యానికి. ఆరు ఫ్లైట్లలోనూ దాదాపు నూటయాభై మంది ప్రయాణం చేశారు. ఈ నూటయాభై మందిలో విదేశస్థులు ముప్పై మంది వున్నారు. అందులో ఇద్దరి పేర్లు మాత్రం హెచ్.పి. అనే ఇనీషియల్స్‌కు సరిపోయాయి. మిగిలిన నూటఇరవై మంది భారతీయుల్లో అయిదుగురి పేర్లు ఆ ఇనిషియల్స్‌కు సరిపోయాయి. ఇనీషియల్స్ సరిపోయిన వాళ్లందరి పేర్లూ వేరే కాగితంమీద వ్రాశాను.

1. హెరాల్డ్ పియర్సన్ .... అమెరికన్ టూరిస్ట్.
2. హమీద్ పాషా .... ఈజిప్ట్ రాయబార కార్యాలయంలో ఉద్యోగి.
3. హనుమాన్ ప్రసాద్ .... పారిశ్రామికవేత్త.
4. హేమంత ఫణిక్కర్ .... మహారాష్ట్ర సచివాలయంలో సెక్రెటరి.
5. హీరా పాంచాల్ .... వ్యాపారస్థుడు.
6. హెన్రీ పీటర్స్ .... హాకీ ఆటగాడు.
7. హేమప్రభ .... సినిమా తార.

హేమప్రభను లిస్టులోనుంచి తొలగించవచ్చు. ఎందుకంటే కైపిన్నులు ఆడవాళ్ళు వాడే వస్తువుకాదు గాబట్టి. వెంటనే ఇంటర్‌కమ్‌లో విక్రాంత్‌ను పిలచి ఆరుగురి పేర్లూ చెప్పాను.

"వెంటనే ఈ ఆరుగురి గురించి ఇన్వెస్టిగేట్ చెయ్యాలి బాస్!" అన్నాను.

"ఓకె. వెంటనే ఆపరేషన్స్ డివిజన్స్‌కు ఇన్వెస్టిగేట్ చెయ్యమని చెపుతాను. ఎనీ థింగ్ మోర్?" అడిగాడు విక్రాంత్.

"నథింగ్ మోర్ సర్!" అన్నాను ఇంటర్‌కమ్ స్విచ్ ఆఫ్ చేస్తూ.

సిగరెట్ వెలిగించి మళ్ళీ నా ముందున్న లిస్టులను పరీక్షగా చూశాను. ముప్పై మంది విదేశస్థుల్లో రకరకాల వాళ్ళు వున్నారు. కొందరు అమెరికన్‌లు, జపానీయులు, జర్మన్‌లు, అరేబియన్ దేశాలకు చెందినవారు రకరకాల వ్యక్తులు, ఆడమగ అందరూ వున్నారు. వీళ్ళ ముప్పై మందిలో మాకు కావలసిన వ్యక్తి ఎవరు?

లేక ఆ ఆరుగురు పార్సిల్సు అందుకున్న వ్యక్తుల్లో ఒకరా? ఎవరు సబ్‌మెరైన్ ప్రాజెక్టు గురించి తెలుసుకోవాలని కోరేది? పార్సెల్సు అందుకొన్న వ్యక్తుల పేర్లు నిదానంగా చదివాను. మూడవ పేరు దగ్గర చటుక్కున ఆగిపోయాను.

మిస్టర్ ఇస్టెప్ రోమిరేజ్, సౌత్ బంద్రా రోడ్, బొంబాయి.

చకచక ముప్పై మంది విదేశస్థుల లిస్టు తీశాను. కాన్ఫరెన్స్ అయిన సాయంత్రం ఢిల్లీ టు బొంబే ఫ్లైట్‌లో వచ్చిన వ్యక్తుల్లో ఆ పేరు వుంది. కాని ఈ పేరుకు ముందు మిసెస్ అని వుంది. మిసెస్ ఇస్టెప్ రోమిరేజ్ అని. అంటే ఈవిడ ఇస్టెప్ రోమిరేజ్ భార్య అయివుండాలి. స్ట్రేంజ్ కోఇన్సిడెన్సా? లేక అనుమానితుల లిస్టులో వీళ్ళనీ చేర్చవచ్చా?

కాని ఇనిషియల్సు హెచ్.పి. కావు. ఇ.ఆర్. అవుతాయి. కోఇన్సిడెన్స్ అయివుండాలి. అయినా సంవత్సరాల అనుభవం వున్న ఇన్‌ట్యూషన్ మనసును హెచ్చరిస్తోంది. తర్కరహితంగా ఆలోచిస్తే మేం వెతుకుతున్న గూఢచారి, ఈ రోమిరేజ్ ఒకటి అవటానికి వీల్లేదు. ఆ రెండ్రోజుల్లో అతనికి రికార్డర్, కెమేరా బరువుకు సరిపడ పార్సిల్ వచ్చి


వాణ్లో—
నా
రాణ్లో!
మళ్ళీ పేకాటకి
వెళ్ళొస్తున్నారు
గదూ!

వందున. అతని భార్య కాన్ఫరెన్స్ జరిగిన సాయంత్రం ఢిల్లీనుండి బొంబే విమానంలో వచ్చినందునా అతన్ని శత్రు గూఢచారి అనుకోవడానికి వీలుందా?

టెలిఫోన్ తీసి బొంబే ఎమిగ్రేషన్ అథారిటీ ఆఫీసు నంబరు తిప్పాను.

"దిసీజ్...." నేను ఐడెంటిఫై చేసుకొన్నాను. "ఇస్టెప్ రోమిరేజ్. నేషనాలిటీ గ్రీక్. వివరాలు కావాలి" అన్నాను.

పది నిమిషాల తర్వాత వాళ్లు మళ్లీ ఫోన్ చేశారు. "ఇస్టెప్ రోమిరేజ్. నేషనాలిటీ గ్రీక్. అతను గ్రీక్ హై కమీషనర్. సంవత్సరం క్రితం చిలీనుండి ట్రాన్స్ఫర్ అయి భార్యతోసహా వచ్చాడు. నో చిల్డ్రన్. రెసిడెన్షియల్ అడ్రెస్...." ఎమిగ్రేషన్ వాళ్లు పూర్తి వివరాలు ఇచ్చారు. వాళ్లు ఫోన్లో చెపుతోంటే చకచక పాడ్ మీద వ్రాసు కొన్నాను. చివరికి వాళ్ళకు థాంక్స్ చెప్పి ఫోన్ పెట్టేశాను.

క్షణంపాటు నా ముందున్న వివరాలవంక దీర్ఘంగా చూశాను. గ్రీసు దేశస్థుడు. భారతదేశానికి గ్రీసుతో ఎలాంటి వైరమూ లేదు. స్నేహపూర్వకమైనటువంటి సంబంధాలే వున్నాయి. రాయబార కార్యాలయాల్లో పనిచేసే వుద్యోగులు సాధారణంగా గూఢచారి కార్యకలాపాల్లో పాల్గొన్నా, గ్రీసులాంటి చిన్న దేశం మిత్రదేశంలో గూఢ చారి కార్యకలాపాలు చేస్తుందా?

కాని మరో విషయం గుర్తొచ్చింది నాకు ఇంతలో. ఈ రోమిరేజ్ భారతదేశానికి రాకపూర్వం చిలీ దేశంలోని రాయబార కార్యాలయంలో పని చేశాడు. అమెరికన్ గూఢ చారి దళం సి.ఐ.ఎ. ఈ చిలీలోనే అధ్యక్షుడు అలెండే ప్రభుత్వాన్ని పడగొట్టి, తమ తాబేదారుల ప్రభుత్వాన్ని తీసు

కొచ్చింది. అలాంటి ప్రదేశంనుండి వచ్చిన వ్యక్తికి గూఢ చారుల్తో సంబంధం లేకుండా వుంటుందా?

ఆలోచిస్తున్నాను. ఆలోచించడానికి ఏమీలేక ఆలోచిస్తున్నాను. విక్రాంత్ పంపిన ఆపరేషన్స్ డివిజన్ మనుషులు ఈపాటికి నేనిచ్చిన లిస్టులో వ్యక్తులందరి గురించీ ఆరాలు తీస్తూంటారు. ఆ వివరాలు వచ్చేవరకూ చేయగలిగిందేమీ లేదు.

ఇస్టెప్ రోమిరేజ్. గ్రీకు దేశస్థుడు. హెచ్.పి., ఇ.ఆర్. ఢిల్లీ టు బొంబే. టేప్ రికార్డర్. మిస్ జయంతి. అన్నీ మెదడులో గిర్రున తిరుగుతున్నాయి.

అప్పుడు స్ఫురించింది. మెరపులా తట్టింది ఆలోచన. లేచి విక్రాంత్ గదిలోకి పరుగెత్తాను.

* * *

ఇంటరాగేషన్ సెల్‌లో ఇస్టెప్ రోమిరేజ్ కళ్ళు చికిలిస్తూ చూస్తున్నాడు. అతని ముఖంమీదకు వెయ్యి కాండిల్సు బల్బు ఫోకస్ చెయ్యబడివుంది. లైటు వెనక చీకట్లో మేం నిలబడి వున్నాము.

"వెల్. మిస్టర్ రోమిరేజ్. నీ తప్పు ఒప్పుకొంటే శిక్ష తక్కువ పడుతుంది." అన్నాడు ఇంటరాగేటర్.

"ఐ నో నథింగ్." అరిచాడు రోమిరేజ్ కుర్చీకి కట్టేసిన చేతుల్ని విడిపించుకోవాలని ప్రయత్నిస్తూ.

నేను మనసులోనే నవ్వుకొంటూ తలుపు తెరుచుకొని బయటికి నడిచాను. ఇంటరాగేషన్‌లో మొదటి దశ అది. తర్వాత తర్వాత మెల్లిగా ఒక్కొక్క విషయమే ఒప్పుకుంటాడు. తప్పదు. ప్రాణాల్తో దొరికిన ఏ గూఢచారిసీ

అతవి దగ్గర పీలయినంత ఇన్ఫర్మేషన్ సేకరించకుండా ప్రాపికూ్యట్ చెయ్యరు.

"కంగ్రాచ్యులేషన్స్ బోయ్!" అన్నారు విక్రాంత్ నా వెనకే బయటికి వస్తూ.

"థాంక్యూ సార్." అన్నాను వినయంగా.

నా గదిలోకి వచ్చి తృప్తిగా సిగరెట్ వెలిగించాను. రాత్రంతా రోమిరేజ్‌ను వేటాడి పట్టుకోవడంవలన నిద్రలేదు. వెంటనే నిద్రపోవాలి.

ఓ సారీ. మీకు చెప్పలేదు కదూ. రోమన్, గ్రీకు భాషల్లో ఇ.అర్. అనే ఇంగ్లీషు అక్షరాల్ని హెచ్.పి.గా వ్రాస్తారు. అంటే రోమన్ 'ఇ', ఇంగ్లీషు అక్షరం 'హెచ్' లాగా, 'అర్', 'పి'లాను వుంటుందన్నమాట. అది నాకు జ్ఞాపకం రాగానే ఇంకేముంది? ఇస్టెప్ రోమిరేజ్‌ను రాత్రికి రాత్రే వెంటాడి పట్టుకోవటం జరిగింది. ★

---

అగ్రికల్చర్‌లో పట్టభద్రుడై ఇంటికివచ్చిన కొడుకుతో "ఏరా! ఉద్యోగం చేస్తావా? వ్యవసాయం చేస్తావా? అన్నాడు తండ్రి.

"ఉద్యోగం చేస్తే ఏమొస్తుంది నాన్నా! ఆధునికంగా వ్యవసాయం చేసి బంగారాన్ని పండించి, నా చదువు సార్థకం చేసుకుంటాను." అన్నాడు కొడుకు.

తండ్రి వెంట పొలాలు చూడడానికి వెళ్ళాడు.

"అదేమిటి నాన్నా! జొన్నపంట వేసావు?ఏం పండుతుందని" అన్నాడు తమ పొలాలు చూస్తూ కొడుకు.

"అబ్బే! ఇది జొన్న కాదురా! సజ్జపంట" అన్నాడు తండ్రి ఆశ్చర్యపోతూ.

—పి. బి. సుందరరెడ్డి, ఫిరంగిపురం.

# పాఠకుల ప్రశ్నలు

యం. శంకరరెడ్డి, బెల్లంపల్లి.

స్త్రీ తండ్రిదగ్గరా, భర్తదగ్గరా, కొడుకుదగ్గరా కోరుకునేదేమిటి?

**ఆప్యాయత, అనురాగం, ప్రేమ.**

కాళంగి మురళి, గుంటూరు-2.

నేను ఇప్పటికి చాలా జోక్స్ పంపాను. ఇంతవరకు ఒక్కటికూడా ప్రచురించలేదు. క్రొత్తవారికి మీ పత్రికలో స్థానంలేదా?

**క్రొత్తవాటికి మాత్రమే "ఆపన"లో స్థానం వుంటుంది.**

మిస్. శ్యామలాజ్యోతి, కందుకూర్తి.

శ్యామన్నయ్యా! హిందూ స్త్రీ భర్తను దేవునిగా భావిస్తూకూడా దేవాలయములో నున్న మరొక దేవుణ్ణి ఎందుకు పూజిస్తుంది?

**గుడిలోన దేవుడు తన జీవితానికి రక్షణ ఇచ్చేవాడు. పతిదేవుడు తనకు రక్షణగా నిలిచేవాడు. అందువలన భారత స్త్రీ గుడిలోన దేవుడిని పూజిస్తుంది. పతిదేవుడిని ఆరాధిస్తుంది.**

శాంతిశ్రీ, రుద్రంపూర్.

శ్యామ్‌జీ! "ఆపన" పాఠకులందరికి ఇన్‌స్పెక్టర్ పోస్టులిస్తే యెలా వుంటుంది?

**విజాయితీకి కొరత వుండదనుకుంటాను.**

న్యాయపతి రమేష్‌బాబు, బరంపురం-1.

**మానవుడు పుట్టుట - గిట్టుట కొరకే కదా! మరి ధబ్బు**

కోసం ఎందుకండీ యీ తాపత్రయం?

గిట్టేవరకు మనుగడ జరగాలికదా.

ఎన్. సత్యానంద్, బెల్లంపల్లి.

'ముఖచిత్ర వ్యాఖ్యలు' ఇంగ్లీషులో వ్రాస్తే స్వీకరిస్తారా?

ఏం?—మీకు తెలుగులో వ్రాయటం నామోషీగా వుందా!

ఏ. వీ. సంధ్య, పర్వతాపూర్.

అన్నయ్యా! నా ప్రశ్నలకు ఎప్పుడూ జవాబు యివ్వ లేదు. ఎందుకు? నేనేం పాపం చేశాను?

జవాబు ఇవ్వడానికి పుణ్యమే చేసుకోనక్కరలేదు. చక్కని ప్రశ్నలు అడిగితే చాలు.

మందలపు రోషయ్య, బండ్లవారిపాలెం.

ఎడిటర్‌జీ! మీ ఫొటో చూడాలని ఉంది?

చూడండి. నేనేం అభ్యంతరం పెట్టను.

సి. సీతాదేవి, డొంకరాయి.

'సప్లిమెంట్ పోటీ-10' జవాబు కేవలం ఒక్క లైను మాత్రమే. అయినా శ్రీ వై. రామారావుగార్కి పోటీ నిబంధనలు పాటించలేదన్న నెపంతో ప్రైజు నిరాకరించారు. మీ ఆఫీసులో ఏదన్నా కార్డు సైజు కాగితాలే ఫీడ్‌చేసే కంప్యూటర్ యేదన్నా వుందా? లేక ఎలిమినేషన్ ప్రోసెస్‌కి ఇది ఒక సాధనమా?

'పోస్టుకార్డుసైజు' అనేది సాంకేతికంగా మాకు ఏ ఇబ్బంది లేకపోతే, ఆ నిబంధన ప్రత్యేకించి పోటీలలో పెట్టనవసరంలేదుకదా. అయినా ఒక్కలైను జవాబుకు అర ఠావు కాగితం వాడలా? ఒక్క శ్రీ రామారావుగారే కాదు. అలా పోటీ నిబంధనలను ఖచ్చితంగా పాటించని చాలా మంది పాఠకులు బహూమతుల అవకాశాలను కోల్పో తున్నారు.

★

# "హోమ్ డెలివరీ"

"హోమ్ డెలివరీ" సభ్యులకు నెలనెలా పత్రిక మరియు సప్లిమెంట్ రెండూ కలిపి రు. 5/- లకే వి. పి. ద్వారా పంపబడతాయి. నేడే మీరూ సభ్యులుగా చేరండి.

1. 'హోమ్ డెలివరీ' సభ్యత్వము పొందటానికి మీరు రు. 3/- లు పంపవలసి వుంటుంది. పైకం మనియార్డరు ద్వారాగాని, పోస్టలు స్టాంపులుగాని పంపవచ్చును. సొమ్ము చేరగానే మీకు సభ్యత్వము కార్డు అందజేయబడుతుంది.

2. సభ్యులకు పత్రిక మరియు సప్లిమెంట్ రెండూ కలిపి రు. 5/- లకే ప్రతినెలా వి. పి. పి. ద్వారా పంపబడతాయి. మీ ఇంటిదగ్గరనే పోస్టుమెన్‌కు రు. 5-20 పై.లు (మనియార్డరు రుసుముతో సహా) చెల్లించి, కాపీలు పొందవచ్చును. కాపీలు మీకు త్వరితంగాను, గ్యారంటీగాను చేరుతాయి. పోస్టులో పోయే సమస్య ఎంతమాత్రం లేదు.

3. కాపీలు మీకు నెలనెలా రెగ్యులర్‌గా పంపబడతాయి. ఎప్పుడైనా వి.పి. త్రిప్పితే మాత్రం మీ సభ్యత్వం రద్దవుతుంది. మీ చిరునామాలు మారినప్పుడల్లా ముందుగా తెలుపవచ్చును.

4. సభ్యులకు ఏవైనా పాత కాపీలు కావలిస్తే వాటి అసలు ధరకే వి. పి. ద్వారా పంపుతాము. ఎక్కువ కాపీలు కావలసిన వారికి కొంత కన్సెషన్ కూడా లభిస్తుంది.

5. చిన్నచిన్న ఏజంట్లు, లైబ్రరీలు కూడా యీ స్కీమ్ ద్వారా తమకు కావలసినన్ని కాపీలు తెప్పించుకోవచ్చును. సభ్యత్వ రుసుము ప్రతి సెట్టుకు రు. 3/- లు చొప్పున పంపాలి. ఇప్పటికే వందలాది పాఠకులు సభ్యులుగా చేరారు. మీరూ చేరండి.

తలనరికిన
శవం
'అజీజ్'

"మే ఐ కమిన్ సర్?"

"యస్!"

స్ప్రింగ్ డోర్స్ కిర్రుమంటూ తెరుచుకున్నాయి. లోనికి వచ్చిన వ్యక్తిని చూడగానే నాగభూషణం కనుబొమలు ముడివడ్డాయి. ముప్ఫై ఏళ్ళుంటా యతనికి. నలుపు! గళ్ళ షర్టు ప్యాంటులో టక్ జేసేడు. నున్నగా గీసుకున్న గెడ్డం, పొట్టిగా కత్తిరించిన ఉంగరాల జుత్తు. షర్టు చేతులు బాగా పైకి మడిచేడు. బలంగా, ఆరోగ్యంగా కనిపిస్తున్నాయి కండలు, కాస్త బొజ్జ! అంతకిముందు అతన్ని యెక్కడా కలుసుకోలేదు. మాట్లాడలేదు. ఐనా, యెక్కడో చూసినట్టే ఉంది.

"నన్నెక్కడో చూసినట్టు ఫీలవుతున్నారు కదూ?" అన్నాడతను తిన్నగా వచ్చి కుషన్ ఛెయిర్‌లో కూర్చుంటూ.

తలూపేడు నాగభూషణం కాస్త ఆశ్చర్యంగా! తన మనసులోని మాట యెలా పసిగట్టేడా అని.

"జ్ఞాపకం వచ్చిందా?" అడిగేడతను.

"లేదు!"

"మీకు జ్ఞాపకం వచ్చేలోగా నేనే చెబుతాను." అంటూ సిగరెట్ కోసం కాబోలు జేబులో చెయ్యిపెట్టేడతను.

"ప్లీజ్! సిగరెట్ కాల్చకండి. నాకు పడదు" అన్నాడు నాగభూషణం మర్యాదగా.

అతను చిన్నగా నవ్వి— "నేను సిగరెట్ తియ్యడం లేదు!" అంటూ చెయ్యి బైటికి తీసేడు.

అతని చేతిలో నల్లగా నిగనిగ మెరుస్తున్న పిస్తోలు చూడగానే నాగభూషణం నోరు తెరిచేడు.

"భయపడక! నేను చెప్పేది శ్రద్ధగా, ఆసక్తిగా విను. ఇది బిజినెస్ మేటర్. తొందరపడి పిచ్చివేషాలు వేశావా

కుక్కని చంపినట్టు చంపి పారిపోతాను. నా ప్రాణానికి ముప్పు మూడుతుందన్న అనుమానం వస్తే తప్ప. నావల్ల నీ కెలాటి హాని జరగదు. నిన్నటి న్యూస్ పేపర్లో నా ఫోటో ప్రింటయింది. ఆ చిన్నతంబిని నేనే! ఇప్పుడు జ్ఞాపకం వచ్చిందా?'' అడిగేడతను నవ్వుతూ.

వేరొకరైతే ఆ పేరు విని అదిరిపడేవారు. నాగభూషణం నిశ్చలంగా అలాగే కూర్చుని చిన్నతంబివేపు చూడసాగేడు. ఇప్పుడు బోధపడుతోంది అసలు సంగతి!

నిన్నటి న్యూస్‌పేపర్లో చిన్నతంబి ఫొటోతోబాటు ఓ ప్రకటన చదివేడు తను. వారం క్రితం బెంగళూర్‌లోని ఓ బ్యాంకు లోంచి, 'సేఫ్' చెయ్యబడ్డ లక్షరూపాయలు విలువ జేసే వజ్రాలు దొంగలించబడ్డాయి. వాటిని అతి నేర్పుగా కాజేసిన ఇంటర్నేషనల్ కేడీ ఈ చిన్నతంబిని పట్టిచ్చినా, అతని ఆచూకీ తెలిపినా పదివేలు బహుమతిగా ప్రకటించేరు. సాలోచనగా తలూపి, ''ఐతే, ఆ వజ్రాలు నా కమ్మడానికి వచ్చేవన్నమాట!'' అన్నాడు నాగభూషణం.

చిన్నతంబి నవ్వేడు. ''నీది సెన్స్‌బుల్ బిజినెస్ మైండ్! బాగా కనిపెట్టావ్. లేకుంటే నీదగ్గర నాకేమిటి పని?''

''ముందు వజ్రాలు చూపించు!''

ఈమారు విరగబడి నవ్వేడు చిన్నతంబి. ''వజ్రాలు వెంట తెచ్చేంతటి ఫూల్‌ని కాను. ముందు నీతో సంప్రదించి, రాజీపడ్డాక చూపిస్తాను. జాగ్రత్తగా విను. వాటి విలువ లక్ష! నీకు ఎనభై వేలకి అమ్మాలనుకుంటున్నాను. మిగతా ఇరవై వేలు నీకు లాభం. ఏమంటావ్?''

నాగభూషణం ఐదు నిమిషాలు తీవ్రంగా ఆలోచించి, ''సరే! కొంటాను. కాని, ఈ వ్యవహారం రహస్యంగా, చాలా జాగ్రత్తగా జరిగిపోవాలి'' అన్నాడు.

"ఆ విషయం నాకు వదిలెయ్। ఈ రాత్రి సరిగా ఎనిమిది గంటలకి నన్ను కలుసుకోవాలి।"

"ఎక్కడ?"

"హోటల్ కినారా। సెకెండ్ ఫ్లోర్. రూం నెంబర్ 16 లో నీకోసం కాచుకుంటాను. అక్కడే చూపిస్తాను వజ్రాలు."

"ఆల్‌రైట్। కాని, నాతోబాటు నా మిత్రుడు రాజేశ్వరరావ్ కూడా వస్తాడు."

"దేనికి?"

"నా దగ్గిర డైమండ్స్‌ని టెస్ట్‌జేసేది అతనే।"

తంబి పలకలేదు. రెండు నిమిషాలు ఆలోచించి "ఆల్ రైట్। ఇద్దరూ రండి. ఇది చివరి హెచ్చరిక. పదివేలకి కక్కుర్తిపడి, నాగురించి పోలీసులకి ఏమాత్రం ఇన్ఫర్మేషన్ ఇచ్చినా, మిమ్మల్ని వదలిపెట్టను. దయాదాక్షిణ్యం లేకుండా నరికి ముక్కలుజేసి కుక్కలకి భోజనం పెడతాను।" అంటూ పిస్తోలు జేబులో వేసుకున్నాడు.

"మమ్మల్ని అనుమానించక. మాకీ బిజినెస్ కొత్తకాదు. ఇలాటి అడ్డదార్లు తొక్కందే ఇనప్పెట్టెలు నింపడం దుర్లభం।" అన్నాడు నాగభూషణం నవ్వుతూ.

సరిగ్గా అదే సమయంలో తలుపుకవతల యేదో అలికిడి వినిపించింది.

"ఎవరక్కడ?" అంటూ కుర్చీలోంచి లేచి గబగబ తలుపువేపు నడిచేడు నాగభూషణం. అనుమానమే నిజమైంది। తలుపు కవతల శంకర్ తారట్లాడుతున్నాడు।।

"ఇక్కడేంజేస్తున్నావ్?" అరిచేడు నాగభూషణం.

"వందరూపాయలు కావాలి।"

''దేనికి?''

''అర్జంటు పనుంది!''

''తాగుడికీ. పేకాటకీ తగలెయ్యడానికేగా? ప్రతినెలా పాకెట్‌మనీ కింద నీకు రెండువందలు ఇవ్వబడుతున్నాయి. దానికి మించి చిల్లికాపీ ఇవ్వడం జరగదు. వెళ్లు!''

కోపంతో బుసలుకొడుతూ మేడమెట్లవైపు వెళ్ళిపోయేడు శంకర్.

నిట్టూరుస్తూ తలుపుమూసి వెనుదిరిగేడు నాగభూషణం.

''ఎవ్వరతను?'' అడిగేడు చిన్నతంబి.

''నా కొడుకు!''

''కొంపదీసి అవతలినించి మనమాటలు వినలేదు కదా?''

లోపల అనుమానం ఉన్నా. పైకి మాత్రం- ''లేదు'' అన్నాడు నాగభూషణం.

''దేనికైనా మంచిది మన జాగ్రత్తలో మనం ఉండాలి. నేను వెళతాను. ఈ రాత్రి మన వ్యవహారం ముగిసిపోవాలి. నీవు తెలివైన మాగ్నెట్‌వి. ఎటువంటి పిచ్చివేషాలు వెయ్యవని నాకు నమ్మకం ఉంది. ఆ నమ్మకాన్ని మట్టిపాలుజేశావా. నీ గతి ఏమవుతుందీ ఆ పరమాత్ముడికే తెలియాలి!''అంటూ లేవబోయాడు చిన్నతంబి.

''వెళ్ళక! కాసేపు కూర్చో. రాజేశ్వర్రావ్‌ని పిలుస్తాను. అతన్ని సంప్రదించడం చాలా ముఖ్యం!'' అన్నాడు నాగభూషణం.

లేవబోతున్నవాడల్లా కూర్చుండిపోయేడు చిన్నతంబి.

ఫోన్ ముందుకి లాక్కుని ఓ నెంబర్ రింగ్‌జేసి రిసీవర్ అందుకున్నాడు నాగభూషణం. ఐదు నిమిషాలు ఫోన్లో మాట్లాడి రిసీవర్ పెట్టేసేడు.

పావుగంట తర్వాత ఆఫీసులో అడుగుపెట్టేడు రాజేశ్వ ర్రావ్. ముప్ఫైఐదేళ్లుంటాయి గ్లాస్కో పంచ, సిల్కు లాల్చీ, కళ్ళకి అద్దాలు, మనిషి నలుపు.

అతన్ని ఓరగా, పరీక్షగా చూస్తున్నాడు చిన్నతంబి.

"రా! కూర్చో!" అన్నాడు నాగభూషణం.

రాజేశ్వర్రావ్ చిన్నతంబిని పరీక్షగా చూస్తూ వచ్చి కుర్చీలో కూర్చున్నాడు.

# 2

"మీకోసం ఎవ్వరో వచ్చేరు. పంపించమంటారా?" అడిగేడు సార్జంట్ డేవిడ్.

తలూపేడు క్రయింబ్రాంచి ఇన్స్పెక్టర్ రాజారెడ్డి.

సార్జంట్ బయటికి వెళ్ళిన రెండు నిమిషాలకి లోన అడుగుపెట్టేడు రాజేశ్వర్రావ్.

"మీరా!" అన్నాడు ఇన్స్పెక్టర్, చూస్తున్న ఫైలు మూసేస్తూ.

"ఔను! మీకో ముఖ్యమైన ఇన్ఫర్మేషన్ ఇవ్వడానికి వచ్చేను" అన్నాడు రాజేశ్వర్రావ్ కుర్చీలో కూర్చుంటూ.

"ఏమిటి?" ఇన్స్పెక్టర్ కంఠంలో క్యూరియాసిటీ ధ్వనించింది.

"వారం రోజుల క్రితం బెంగుళూర్‌లోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలో దోపిడీ జరిగింది కదూ?"

"ఔను! వాటిని, అంటే ఆ వజ్రాలని కాజేసిన చిన్నతంబి కోసం పోలీసులు దేశమంతా వలపన్ని ఉంచేరు. కాని, వాడింకా దొరకలేదు!"

"ఇప్పుడు దొరుకుతాడు. వాడిగురించే చెప్పడానికి వచ్చేను."

"రియల్లీ!!" నమ్మనట్టు చూసేడు రాజారెడ్డి.

"ఔను! నా మిత్రుడు నాగభూషణం ఇంటికి ఆ వజ్రాలు అమ్మే విషయం మాట్లాడ్డానికి కొన్ని గంటల క్రితం వచ్చేడు చిన్నతంబి. నాగభూషణం దగ్గిర వజ్రాలు టెస్ట్‌జేసేది నేనే. చిన్నతంబి అతన్ని కలుసుకోగానే నన్నుకూడా పిలిపించేడు నాగభూషణం. నిజం చెప్పాలంటే నాగభూషణం ఆ వజ్రాలు కొనాలనే అనుకుంటున్నాడు. చిన్నతంబి మమ్మల్ని ఈ రాత్రి ఎనిమిది గంటలకి, కినారా హోటల్‌కి ఆహ్వానించేడు. వజ్రాలు అక్కడే చూపిస్తాడట.

"కాని, నాకీ వ్యవహారం నచ్చలేదు. కారణం, చిన్నతంబి పెద్ద క్రిమినల్ కేసులో ఉన్నాడు. వాడికోసం పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ రోజు కాకున్నా రేపు పట్టుబడవచ్చు. దాంతో మా ఇద్దరి పీకలమీదికీవస్తుంది. అందుకే వాణ్ణి పోలీసులకి పట్టివ్వడమే ఉత్తమంగా నిర్ణయించుకున్నాను. ఇందులో నా స్వార్థం లేకపోలేదు. వాణ్ణి పట్టిస్తే కూర్చున్నచోట పదివేలు బహుమతి వస్తుంది!" అన్నాడు రాజేశ్వర్రావ్ నవ్వుతూ.

"ఇంతటి ముఖ్యమైన ఇన్ఫర్మేషన్ ఇచ్చినందుకు మిమ్మల్ని యెలా అభినందించాలో తెలీడంలేదు. చిన్నతంబిని అరెస్ట్ చెయ్యగానే ఐ. జి. పి. కి. రాసి మీ బహుమతి పైకం యేర్పాటుజేస్తాను" అన్నాడు రాజారెడ్డి హుషారుగా.

"అలాగే! ఇక వెళతాను. రాత్రి ఎనిమిది గంటలకి ఐదు నిమిషాలు ముందు మిమ్మల్ని కలుసుకుంటాను. మీ సిబ్బందితో రెడీగా ఉండండి. నాగభూషణాన్ని ముందు వెళ్ళనివ్వాలి. అతను వెళ్ళగానే హఠాత్తుగా హోటల్ని చుట్టుముట్టి చిన్నతంబిని పట్టుకోవాలి. ఇప్పుడే తొందరపడి ఆ హోటల్ మీద నిఘా పెట్టకండి. చిన్నతంబి చాలా కేర్‌ఫుల్‌గా

ఉన్నాడు. హోటల్‌మీద పోలీసుల నిఘా ఉందని వాడు పసిగట్టాడంటే మన ప్లానంతా బుగ్గిపాలవుతుంది!" అంటూ లేచాడు రాజేశ్వర్రావ్.

# 3

రిస్టువాచీ చూసుకున్నాడు నాగభూషణం. పావు తక్కువ ఎనిమిది.

"విమలా!" పిలిచేడు భార్యని.

జవాబులేదు.

ఆఫీసు గదిలోంచి హాల్లోకి వచ్చి మళ్ళీ పిలిచేడు.

"వస్తున్నా!" అంటూ బాల్కనీలోకి వచ్చింది విమలా దేవి.

"శంకర్ వున్నాడా ఇంట్లో?"

"లేడు! గంటక్రితం బైటికెళ్ళాడు."

"ఎక్కడికో చెప్పలేదూ?"

"చెప్పడానికేముంది? ఏ క్లబ్బులోనో, బార్‌లోనో తగలడుంటాడు. వాడికి క్షణం తీరిక దొరక్కుండా ఏ పనిలోనో ఇరికించండని ఎంత మొత్తుకున్నా నా మాట వింటారూ! అనుభవించండి. మీ కెప్పుడూ బిజినెస్ ధ్యాస తప్పితే మరో ఆలోచన ఉంటేగా?"

"ఆ విషయాలు తీరిగ్గా మాట్లాడుకుందాంగానీ. పనిమీద బైటికెళ్తున్నాను. భోజనానికి నాకోసం యెదురుచూడక!" అంటూ హాల్లోంచి బైటికి నడిచాడు నాగభూషణం.

పోర్టికోలో ఆగివున్న ఫియట్ కారెక్కి ముందుకి పోనిచ్చాడు.

ఐదు నిమిషాల్లో హోటల్ కినారాముందు ఆపి దిగాడు.

రిస్టువాచీ చూసుకున్నాడు. ఎనిమిది! గబగబ లోనికెళ్ళి మెట్లవేపు నడిచాడు. నిమిషంలో మెట్లెక్కి సెకెండ్ ఫ్లోర్

జేరుకున్నాడు. రూం నెంబర్స్ చెక్ జేస్తూ 16 వ నెంబర్ గదిముందు ఆగాడు.

తలుపు మూసి వుంది. మునివేళ్లతో మెల్లిగా తట్టాడు. జవాబులేదు! క్షణం చూసి కాస్త గట్టిగా తట్టాడు. కిర్రుమంటూ తెరుచుకుంది! ఆశ్చర్యంతో పూర్తిగా తోసి గదిలో అడుగుపెట్టాడు. చీకటి! చిమ్మ చీకటి!!

"తంబీ!" పిలిచాడు.

జవాబులేదు!

"చిన్నతంబీ!"

అంతకీ జవాబులేదు!

నాగభూషణం గుండె దడదడ కొట్టుకోసాగింది. భయంతో గదిలోంచి బయటపడాలని వెనక్కి తిరిగేడు. అంతే! తలుపు మూసుకున్న చప్పుడు.

"ఎవ్వరు?" వణికే కంఠంతో అరిచాడు.

నిశ్శబ్దం!

చీకట్లో ఎవ్వరో తనవైపు వస్తున్నట్టు లీలగా కనిపిస్తోంది ఆకారం!

"ఎవ్వరంటే పలకరేం?" భయంతో గట్టిగా అరిచాడు నాగభూషణం.

# 4

"రండి! మీకోసమే ఎదురుచూస్తున్నా!" అన్నాడు ఇన్స్పెక్టర్ రాజేశ్వర్రావ్ లోనికిరాగానే.

"పదండి! నాగభూషణం ఈపాటికి హోటల్ చేరుకునుంటాడు!" అన్నాడు రాజేశ్వర్రావ్ చేతిగడియారం చూసుకుంటూ. ఎనిమిదింబావు అవుతోంది!

టేబిల్‌మీది క్యాప్, రూల్ కర్ర అందుకుని లేచాడు ఇన్స్పెక్టర్. ఇద్దరూ బైటికి నడిచారు. గేటుముందు వ్యాన్

రెడీగా ఉంది. అందులో అరడజన్‌మంది కానిస్టేబుల్స్ రైఫల్స్‌తోసహా కూర్చునున్నారు. వ్యాన్ యెక్కి పది నిమిషాల్లో హోటల్ కినారా ముందు దిగారు.

"మీలో నలుగురు హోటల్ నాలుగు మూలల్లో మాటు వేయాలి. ఇద్దరు నా వెంట హోటల్లో ప్రవేశించాలి. జాగ్రత్త! చిన్నతంబి లోపల మావించి తప్పించుకున్నా. ఎట్టి పరిస్థితి లోనూ వాడ్ని కాంపౌండ్ దాటనివ్వకూడదు. వాడు దేనికైనా తెగిస్తే కాళ్ళమీద షూట్‌చేసి కూల్చెయ్యండి!" అన్నాడు ఇన్‌స్పెక్టర్ తన బలగంతో.

వాళ్ళలో నలుగురు హోటల్ నాలుగువేపులకి దౌడు తీశారు. మిగతా ఇద్దర్ని వెంటబెట్టుకుని రాజేశ్వర్రావ్‌తో హోటల్లో ప్రవేశించాడు ఇన్‌స్పెక్టర్. ఆయుధాలతో సహా లోనికివచ్చిన పోలీసుల్ని లోపల ఉన్న జనం విస్మేరబోయి చూస్తున్నారు. ఇన్‌స్పెక్టర్ అందర్నీ పరీక్షగా చూస్తూ మెట్లవైపు నడిచాడు. గబగబ మెట్లెక్కి నిమిషంలో రెండో అంతస్తు జేరుకున్నారు.

"ముందు మీరు గదిలోకెళ్ళి సిగ్నల్ ఇవ్వండి. మేం బైట కాచుకుంటాం!" అన్నాడు రాజారెడ్డి రాజేశ్వర్రావ్‌తో.

అతను తలూపి ముందుకి నడిచాడు. రూంనెంబర్స్ చెక్‌జేసుకుంటూ వెళ్ళి 16 వ నెంబర్ గదిముందు ఆగాడు. తలుపు మూసి ఉంది. ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్స్ శబ్దంకాని అడుగులతో అతన్ని సమీపించారు. మునివేళ్ళతో తలుపు మీద తట్టాడు రాజేశ్వర్రావు. లోపల మాట్లాడుకుంటున్న శబ్దంకాని, ఎవ్వరైనా ఉన్నారన్న అలికిడిగానీ వినిపించడం లేదు.

క్యూరియాసిటీ ఆపుకోలేక వంగి, లాక్ హోల్‌లోంచి లోనికి చూసాడు ఇన్‌స్పెక్టర్. చీకటి!

మరోసారి తట్టాలని తలుపుమీద చెయ్యివేసాడు రాజేశ్వ్రరావు. కిర్రుమంటూ తెరుచుకుంది! ఆశ్చర్యంతో పూర్తిగా తోసి లోన అడుగుపెట్టాడు. చిమ్మ చీకటి!

"భూషణం!" పిలిచాడు.

జవాబు లేదు!

"నాగభూషణం!" కంఠం రెట్టించి మళ్ళీ పిలిచాడు.

గదిలో సూది పడితే వినిపించే నిశ్శబ్దం!

ఇక లాభంలేదని ఇన్‌స్పెక్టర్ని కేకేశాడు రాజేశ్వరరావు. వెంటనే రాజారెడ్డి లోనికి వచ్చాడు. చేతిలో టార్చిలైటు వెలుగుతోంది. దాని వెలుగు నేలమీద పడగానే కెవ్వుమన్నాడు రాజేశ్వ్రరావు.

గదిమధ్య రక్తపు మడుగు! ఆ మడుగులో బోర్లాపడుంది శవం!

ఇన్‌స్పెక్టర్ వెంటనే గదిలో లైటు వెలిగించి, వంగి బోర్లాపడున్న శవాన్ని వెల్లికిలా తిప్పిచూసాడు.

అతను నాగభూషణం! ప్రాణంలేని నాగభూషణం!!

"మైగాడ్! హత్య!!" పిచ్చిగా అరిచాడు రాజేశ్వ్రరావు.

ఇన్‌స్పెక్టర్ బుర్ర చురుగ్గా పనిజేస్తోంది. చిన్నతంబి ఏమయ్యేడు? నాగభూషణాన్ని చిన్నతంబే హత్యచేసి పారిపోయాడా? దేనికి? ఇద్దరిమధ్యా యేదైనా పేచీ వచ్చిందా? పేచీవస్తే కేవలం వజ్రాల కొనుగోలు విషయంలోనే, అంత మాత్రానికి హత్యజెయ్యవలసిన అవసరం ఏముంది?

ఆలోచిస్తూ ఐదునిమిషాల్లో బాత్‌రూంతో సహా, గదిలోని ప్రతి వస్తువునీ కెలికి చూసాడు ఇన్‌స్పెక్టర్. హంతకుడికి సంబంధించిన ఆచూకీగానీ, వజ్రాలుకానీ కనిపించలేదు! ఏమిటీమాయ!

"నాగభూషణం చావుకి ఒకవిధంగా నేనే బాధ్యుణ్ణి ఇన్ స్పెక్టర్. ఉదయం మిమ్మల్ని కలుసుకున్నప్పుడు, పోలీసులకి తన గురించి యేమాత్రం తెలీజేసినా, నిర్దాక్షిణ్యంగా చంపుతానని హెచ్చరించాడు చిన్నతంబి. మూర్ఖుణ్ణి పదివేలకి కక్కుర్తిపడి మాణిక్యంలాంటి మిత్రుణ్ణి పోగొట్టుకున్నాను. చిన్నతంబి నన్ను నీడలా కనిపెడుతూ హెడ్ క్వార్టర్స్ లో మిమ్మల్ని కలుసుకోవడం చూసి ఉంటాడు. తన బెదిరింపుని లక్ష్యపెట్టక పోలీసుల్ని కలుసుకున్నందుకు మామీద కక్ష కట్టుంటాడు. నిజానికి యిందులో నాగభూషణం తప్పేం లేదు. మా స్నేహం ఈనాటిది కాదు ఇన్ స్పెక్టర్. అటువంటి మిత్రుడు మళ్ళా దొరకడం దుర్లభం!" అన్నాడు వెక్కి వెక్కి ఏడుస్తూ.

"ఐతే వాడివల్ల మీకూ ప్రమాదం వుందన్నమాట. ఆల్ రైట్! వాడు మద్రాసు వదిలి పారిపోకుండా నగరం చుట్టూ ఉచ్చు బిగిస్తాను. దేనికైనా మంచిది. వాడు పట్టుబడేవరకూ మీరు కాస్త జాగ్రత్తగా వుండాలి" అన్నాడు ఇన్ స్పెక్టర్ ఫోన్ వేపు నడుస్తూ.

## 5

రాజేశ్వర్రావ్ ఇంటిముందు వ్యాన్ ఆపించి, "కాస్త కేర్ ఫుల్ గా వుండండి!" అన్నాడు ఇన్ స్పెక్టర్.

తలూపి, డోర్ తెరుచుకుని దిగేడు రాజేశ్వర్రావు.

వ్యాన్ వెనుదిరిగి వెళ్ళిపోయింది.

మూసి వున్న చెక్కగేటు తోసుకుంటూ కాంపౌండ్ లో కెళ్ళాడు రాజేశ్వరరావు. ఇంటి వరండాలో లైటు వెలుగుతోంది. గోడకి చేరగిలబడి కునికిపాట్లు పడుతున్నాడు మురుగన్. అడుగుల శబ్దం విని లేచి నిల్చున్నాడు. పదిహే

నేళ్ళుంటాయి, ఖాకీ నిక్కర్, షాండో బనియన్‌లో వున్నాడు. రాజేశ్వర్రావుకి వంటజేసిపెడుతూ ఇరవై నాలుగ్గంటలూ అక్కడే ఉంటాడు.

"నాకోసం ఎవ్వరైనా వచ్చారా?" అడిగాడు రాజేశ్వర్రావు జేబులోంచి తాళంచెవి తీస్తూ.

"లేదు సార్!"

సాలోచనగా తలూపి రిస్టువాచీ చూసుకున్నాడు రాజేశ్వర్రావు. ఒంటిగంట!

ఆకలి వెయ్యడంలేదు. తలుపుకి వేలాడుతున్న తాళం తీసి లోన అడుగుపెట్టాడు. లోపల లైటు వెలుగుతోంది. అతని ఆఫీసురూం, డ్రాయింగ్‌రూం, కన్సల్టింగ్‌రూం కూడా అదే. దానికి ఎడంవేపు మరో రెండు గదులున్నాయి.

"భోజనం వడ్డించమంటారా సార్?" అడిగేడు మురుగన్ హాలు తలుపు మూసి.

"వద్దు! నువ్వు తిని అవతల పడుకో!" అంటూ బాత్‌రూం వైపు నడిచాడు రాజేశ్వర్రావు. అతను బాత్‌రూంలో కెళ్లి తలుపు మూసుకున్న రెండు నిమిషాలకి ఫోన్ మోగింది.

మురుగన్ రిసీవర్ అందుకుని "ఎవ్వరు?" అన్నాడు.

"అయ్యగారు లేరా?" అవతలివేపు స్త్రీ కంఠం.

"ఇప్పుడే వచ్చారు. బాత్‌రూంకెళ్లారు. పిలవాలా?"

"త్వరగా పిలువ్!"

రిసీవర్ని టేబిల్‌మీద అట్టేపెట్టి బాత్‌రూం వేపు నడిచేడు మురుగన్. తలుపుముందు ఆగి— "సార్! అమ్మగారు ఫోన్‌జేసేరండి!" అన్నాడు.

రాజేశ్వర్రావు తలుపు తెరిచి "లైన్‌లో వుందా?" అడిగాడు.

# సప్లిమెంట్ పోటీ-12 [ఫలితాలు]

సెప్టెంబర్ '75 నెల "సప్లిమెంట్ పోటీ_12" కి సరియైన జవాబు:

| | | | | |
|---|---|---|---|---|
| 96 | 92 | 93 | 95 | 94 |

పై విధంగా సరియైన జవాబు ఒకే ఒకరు మాత్రమే వ్రాశారు. వారికి డిసంబర్ '75 నెలనుండి ఒక ఏడాది పాటు "సప్లిమెంట్" ఉచితంగా పంపగలము.

సరియైన జవాబు వ్రాసిన పాఠకులు:

శ్రీ భూమా మల్లిఖార్జునుడు,
హింది పండిట్,
ఎస్. ఆర్. కె. వి. హైస్కూల్,
సంజీవ నగర్,
నంద్యాల.
(కర్నూలు జిల్లా.)

"ఉన్నారండి. రిసీవర్ని టేబిల్ మీద పెట్టాను."

గబగబ ఫోన్ వేపు నడిచేడు రాజేశ్వరరావు. రిసీవర్ అందుకుని పదినిమిషాలు మాట్లాడి రిసీవర్ దించి వెనక్కి తిరిగేడు. సరిగ్గా అప్పుడే బైటినించి యెవ్వరో తలుపు తట్టారు.

"ఎవ్వరు?" అడిగాడు మురుగన్ తలుపువేపు వెళ్ళబోతూ.

రాజేశ్వర్రావు అతన్ని చేత్తో వారించి, చెవులు రిక్కించి వినసాగాడు.

బైటినించి జవాబులేదు.

"ఎవ్వరంటే పలకరేం?" అరిచాడు రాజేశ్వర్రావు.

"నేను! శంకర్ని!"

మురుగన్ని చూస్తూ "తలుపు తెరిచి అవతల కూర్చో!" అన్నాడు రాజేశ్వర్రావు. తలూపి తలుపువేపు నడిచేడు మురుగన్. గడియ తీసి తలుపు తెరిచాడు. అంతే! అతన్ని తోసుకుంటూ, తూలుతూ లోపలికి వచ్చాడు శంకర్. మురుగన్ బైటికెళ్ళిపోయాడు.

"దేనికొచ్చావ్?" అడిగేడు రాజేశ్వర్రావు అతన్ని తీక్షణంగా చూస్తూ.

శంకర్ నవ్వేడు. "ఇంకా దేనికొస్తాను? మామూలు కోసం!"

"నేనూ, పోలీసులూ మీ ఇంటికొచ్చినప్పుడు యెక్కడున్నావ్?"

"ఇంకా ఎక్కడుంటాను? బార్‌లో ఖుషీజేస్తున్నాను!"

"అలాగా! ఐతే, ఇంకా నీకీ వార్త తెలీదన్నమాట!" అన్నాడు రాజేశ్వర్రావు వ్యంగ్యంగా.

"ఏవా ర్త?" శంకర్ నోట్లోంచి ముద్దగా వస్తున్నాయి మాటలు.

"మీ నాన్న హత్య వా ర్త!"

విరగబడి నవ్వేడు శంకర్! వేరొకరై తే ఆ మాటలు విని కొయ్యబారిపొయ్యేవారు.

"తండ్రి చచ్చేడని చెబితే యేమిటా వెధవ నవ్వు?" పళ్లు పటపట కొరికాడు రాజేశ్వర్రావు.

"ఏం? నవ్వక ఏడవమంటావా? ఎవ్వడోగాని పుణ్యాత్ముడు. ఆ పిసినిగొట్టువి చంపి నా పీడ విరగడజేసాడు. ఆ స్తంతా నా చేతికి వచ్చాక యింక మాటిమాటికీ విన్ను యిబ్బంది పెట్టను. ఈ రాత్రికి మాత్రం ఓ వందిలా పడెయ్. రాయల్ హోటల్లో ఓ మళయాళ అమ్మాయిని బుక్ జేసుకున్నాను!" అన్నాడు శంకర్ చెయ్యిజాపుతూ.

"వందకాదు. ఇప్పుడు దమ్మిడీ యివ్వను. నాకు అర్జంటు పనుంది. విసిగించక దయచేసి బైటికెళ్ళు!" అన్నాడు రాజేశ్వర్రావు ముఖం చిట్లిస్తూ.

"ఇప్పుడు కావాలి. ఇవ్వకుంటే నా పరువు పోతుంది!"

"చెబితే వినిపించలా? ఉదయం బాంకునించి తెచ్చిస్తాను. వెళ్లు!"

శంకర్ ముఖం యెర్రబడింది. "నీ దగ్గిర నెట్ క్యాష్ లేదంటే నేన్నమ్మను. ఇంతకిముందు అనేకసార్లు ఇలాగే చెప్పి చివరికి యిచ్చావ్! ఇప్పుడు అడిగినంత యివ్వందే విన్ను వదిలిపెట్టను!" అన్నాడు అడుగు ముందుకువేస్తూ.

* * *

"ఢాం!" చెవులు చిల్లులుపడే చప్పుడు.

కెవ్వున కేక! హృదయవిదారకంగా అరిచిన చావుకేక!

వరండాలో కూర్చున మురుగన్ అదిరిపడి లేచాడు. సరిగ్గా అప్పుడే యింట్లో లైట్లారిపోయేయి. ఆ ఆర్తనాదం ఇంట్లోంచే వచ్చింది. ఖంగారుగా హాల్లోకి పరిగెత్తాడు. చీకటి! చిమ్మ చీకటి!!

"సార్!" వణికే కంఠంతో పిలిచేడు.

జవాబులేదు! నిశ్శబ్దం!!

"మీరెక్కడున్నారు సార్?" భయంతో అడుగు ముందుకి వేసాడు.

అంతే! తలమీద పడింది దెబ్బ! ఏం జరిగిందో తెలుసుకునేలోగా కణత పగిలేలా మరో దెబ్బ పడింది. కళ్ళల్లో చుక్కలు మెరిసేయి. మైకం కమ్మి కుప్పలా నేలకూలాడు.

పావుగంట తరవాత చిన్నగా మూలుగుతూ కళ్ళు తెరిచాడు. చీకటి; కళ్ళు నలుపుకు చూసాడు అదే చిమ్మచీకటి! రాజేశ్వర్రావు పడగ్గది తలుపు మూసి ఉంది. లోపల లైటు వెలుగుతున్నట్టు తలుపు సందుల్లోంచి వెలుగు కనిపిస్తోంది. లోన యేదో చప్పుడు.

అతికష్టంమీద నేలమీంచి లేవబోయాడు. చేతికి కుషన్ ఛేర్ తగిలి కిందపడింది! మురుగన్ గుండె దడదడ కొట్టుకుంది. కేకలుపెడుతూ బైటికి పరిగెడితే? వీధిలోవాళ్ళంతా లేస్తారు. వాళ్ల సాయంతో ఇంట్లో ఏం జరిగిందో తెలుసుకోవచ్చు...మురుగన్ ఆలోచనలు యింకా పూర్తికాలేదు, హఠాత్తుగా బెడ్‌రూంలో వెలుగుతున్న లైట్ ఆరిపోయింది. కుర్చీ కిందపడ్డ శబ్దం లోపలి వ్యక్తి విన్నాడేమో?

చీకట్లో భళ్లున తెరుచుకుంది తలుపు! మురుగన్ గుండె గుభిల్లుమంది. ఊపిరి బిగబట్టి చూడసాగాడు. గదిలోంచి బైటికి వచ్చింది ఓ ఆకారం. భుజంమీద ఏదో పెద్దమూట! అతి కష్టంతో మోస్తున్నట్టు తూలుతూ బైటికివెళ్లే తలుపు

వేపు వెళుతున్నాడు. టకటక బూట్ల చప్పుడు. మురుగన్ బుర్రలో మెరుపులా మెరిపింది. ఇంట్లోకి వచ్చినప్పుడు శంకర్ నల్ల సూటులో ఉన్నాడు. కాళ్లకి బూట్సు వేసుకు న్నాడు. మూట మోసుకుని బైటికెళ్లిపోతోంది ఆ ఆకారం.

తన యజమాని ఏమయ్యాడు? శంకర్ యేం మోసు కెళ్తున్నాడు?

అంతలో బైట కారు స్టార్టయిన చప్పుడు. చాలాస్పీడ్‌గా దూసుకుపోయిన శబ్దం.

అప్పుడుగానీ మురుగన్ గుండె కుదుటపడలేదు. ఇంట్లో లైట్లు వెలగించాలి. మెయిన్ స్విచ్ వేపు నడిచేడు. అల వాటుపడ్డ చేతులు చీకట్లో తడుముకుంటూ స్విచ్‌ని అందుకు న్నాయి. వత్తేడు. హాల్లో వెలిగింది లైటు. బెడ్‌రూంవేపు చూసాడు. తలుపు బార్లా తెరిచి వుంది. లోపల చీకటి.

''సార్!'' పిలిచాడు.

జవాబు లేదు.

''సార్!'' ఈసారి గట్టిగా పిలిచాడు.

చీమ చిటుక్కుమన్నా వినిపించే నిశ్శబ్దం!

అడుగులో అడుగువేసుకుంటూ బెడ్‌రూంవేపు నడిచాడు. లోన అడుగుపెట్టి తలుపుపక్కనే వున్న స్విచ్ వత్తేడు. లైటు వెలుగులో మంచంవేపు చూసి కెవ్వుమన్నాడు.

ఆ దృశ్యం మరి చూడలేక గొంతు చివిగేలా కేకలు పెడుతూ వీధిలోకి పరిగెత్తాడు.

# 6

"శవం ఎక్కడ?'' అంటూ జీపు దిగి కాంపౌండ్‌లోకి నడిచేడు ఇన్‌స్పెక్టరు రాజారెడ్డి.

అతని వెనకే జీపులోంచి బిలబిల దిగేరు కానిస్టేబుల్స్.

అప్పటికే ఆ యింటిముందు జనం చాలామంది పోగయ్యేరు. మురుగన్ పెట్టిన కేకలకి వీధిలోవాళ్ళు లేచి వచ్చి, వాడు చెప్పింది విని వెంటనే క్రయింబ్రాంచికి ఫోన్ జేసారు.

వరండాలో కూర్చుని ఫిట్స్ వచ్చిన పేషెంట్ లా వణుకుతున్నాడు మురుగన్. కానిస్టేబుల్స్ జనాన్నంతా కాంపౌండ్ బైటికి పంపించేరు.

ఇన్స్పెక్టర్ దగ్గరికి రాగానే చేత్తో ఇంట్లోకి చూపెడుతూ "బెడ్ రూంలో!" అన్నాడు మురుగన్.

బూట్లు టకటకచప్పుడుజేసుకుంటూ హాల్లోఅడుగుపెట్టాడు రాజారెడ్డి. బెడ్ రూంలో లైటు వెలుగుతోంది. తలుపు బార్లా తెరిచివుంది. అడుగులో అడుగు వేసుకుంటూ గదిలోకి ప్రవేశించాడు. మంచంమీద కనిపించిన దృశ్యం చూడగానే ఇన్స్పెక్టర్ కాళ్ళకి బ్రేకులుపడ్డాయి. గుండె క్షణం ఆగి తిరిగి కొట్టుకోసాగింది. తన సర్వీసులో అనేక శవాలు చూసాడు. మరెన్నో జుగుప్స కలిగించే మర్డర్ కేసులు చూసాడు. కానీ, అంతటి భీకరమైన దృశ్యం చూడ్డం అదే మొదటిసారి.

బెడ్ మీద వెల్లికిలా పడుంది శవం! తలలేదు! మణికట్టు వరకూ నరికిన చేతులు, మోకాళ్ళవరకూ మొండికాళ్ళు! పరుపంతా కళ్ళాపి చల్లినట్లు యెర్రని చిక్కని రక్తం! శవం మీది బట్టలు చూడగానే గ్రహించాడు అది రాజేశ్వర్రావు డెట్ బాడీ అని! అంతకిముందు రాజేశ్వర్రావు తనని కలుసుకున్నప్పుడు అవే బట్టలు తొడుక్కున్నాడు. కాలర్ లేని లైట్ చాక్లెట్ కలర్ సిల్కులాల్చీ! గ్లాస్కోపంచ. తలా, కాళ్లూ, చేతులూ యెక్కడాలేవు. ఏమయ్యేయి? రాజేశ్వర్రావుని ఇంటిదగ్గిర దింపి జాగ్రత్తగా ఉండమని హెచ్చరించి వెళ్ళేడు తను. ఇంతలోనే ఇంత ఘోరం యెలా జరిగింది? చిన్నతంబే యీ హత్య జేసేడా?

ఆలోచిస్తూ వెనుదిరిగి బైటికి వచ్చాడు. రాజేశ్వర్రావు ఇంటికి వచ్చినప్పటినించీ యేం జరిగిందో విపులంగా చెప్ప మన్నాడు మురుగన్ని. రాజేశ్వరరావు యింటికి రావడం, బాత్ రూంలో కెళ్లడం, ఓ యువతి ఫోన్ చెయ్యడం, అంతలో శంకర్ రావడం, రాజేశ్వర్రావు తనని బైటకూర్చో మనడం, హఠాత్తుగా యింట్లో లైట్లారిపోడం, పిస్తోలు చప్పుడు, చావుకేక వినిపించడం, చీకట్లో తనని ఎవ్వరో తలమీద బాదడం అంతా పూసగుచ్చినట్టు చెప్పాడు మురుగన్.

"ఇంత రాత్రివేళ శంకర్ దేనికి వచ్చేడిక్కడికి?" అడి గాడు రాజారెడ్డి.

"ఆయనకది పరిపాటే. అడపాదడపా వస్తుంటారు. అయ్యగార్ని డబ్బివ్వమని బెదిరిస్తుంటారు. అయ్యగారు మొదట కోప్పడ్డా చివరికి అతనడిగినంత డబ్బిచ్చి పంపు తుంటారు."

"రాజేశ్వర్రావు బాత్ రూంలో వున్నప్పుడు ఎవ్వరు ఫోన్ జేసారు? ఆమె యెవ్వరో తెలుసా నీకు?"

"ఆమెని నేనెప్పుడూ చూళ్లేదుసార్। కానీ, అప్పు డప్పుడూ అయ్యగారికి ఫోన్ జేస్తుంటుంది। ఆయన ఇంట్లో లేకుంటే, ఇంటికి వచ్చాక రెస్టుహౌసుకి రమ్మన్నానని చెప్ప మంటుంది।"

"ఏ రెస్టుహౌస్కి?"

"అయ్యగారి స్వంత రెస్టుహౌస్కి।"

ఇన్ స్పెక్టర్ బుర్ర చురుగ్గా పనిచెయ్యసాగింది. నలభై ఏళ్లు దగ్గరపడుతున్నా రాజేశ్వరరావు యింకా పెళ్లిజేసుకో లేదు. ఆ కారణంగా అతనికి దగ్గిరబంధువులంటూ ఎవ్వరూ లేరు. స్వంత ఇల్లూ, కారూ వుంది. శాంథోం బీచికి

ఫర్లాంగు దూరంలో సముద్రపు ఒడ్డునే చిన్న రెస్టుహౌస్ ఉంది. ఆ రెస్టుహౌస్‌కి రమ్మని రాజేశ్వర్రావుకి ఫోన్ చేసే స్త్రీ యెవ్వరు?

రాజేశ్వర్రావుని చిన్నతంబి చంపలేదా? శంకరే చంపేడా? దేనికి? ముందే నాగభూషణం హత్యతో చిరాగ్గావున్న రాజేశ్వర్రావు శంకర్ వచ్చి డబ్బివ్వమని పేచీపెట్టడంతో కోపం వచ్చి తగాదాపడుంటాడు. తాగిన మైకంలో శంకర్ పిస్తోలు తీసి పేల్చివుంటాడు.

శంకర్ సంగతి తనకి తెలుసు. వ్యభిచారి, తాగుబోతు. రెండుమూడుసార్లు న్యూసెన్స్ కేసుల్లో పట్టుబడి కోర్టులో ఫైన్‌కట్టాడు. పిస్తోలు గుండు తగిలి రాజేశ్వర్రావు మరణించగానే శంకర్ మత్తువదిలి వుంటుంది. బైట వున్న మురుగన్ వచ్చి యెక్కడ చూస్తాడో అని మెయిన్ స్విచ్ వత్తి ఇంట్లో లైట్లార్పి వుంటాడు. మురుగన్ హాల్లోకి రాగానే తలమీద కొట్టి స్పృహ పోగొట్టి ఉంటాడు.

శవాన్ని బెడ్‌రూంలోకి తీసికెళ్లి ముక్కలు దేనికి చెయ్యాలనుకున్నాడు? బైటికి తీసికెళ్లడానికా? తనకి విరుద్ధంగా రేపు కోర్టులో శవం కనిపించందే రాజేశ్వర్రావు హత్యచెయ్యబడ్డాడని యెలా అనుకున్నారనీ. తనే హత్య జేశానని పోలీసులు ఏ ఆధారంతో ఆరోపించారనీ వాదించడానికా? అంతే అయుంటుంది.

శవాన్ని నరికి ఏ సముద్రంలోనో డ్రైనేజ్‌లోనో పారెయ్యాలని శవాన్ని నరుకుతున్న సమయంలో మురుగన్‌కి స్పృహరావడం, వాడి చెయ్యి తగిలి కుర్చీ కిందపడడంతో ఖంగారుపడి గదిలో లైటార్పి, నరికిన అవయవాలు మూటగట్టుకుని యింట్లోంచి బైటపడుంటాడు. ఓమారు ఆ రెస్టుహౌస్‌కెళ్ళి ఆ యువతి యెవ్వరో కనుక్కోవాలి.అంబులెన్స్‌కి

ఫోటోగ్రాఫర్లకీ ఫోన్ జేసి అక్కడ జరిపించవలసిన తతంగం చూడమని సార్జంట్ దేవిడ్‌కి చెప్పి, నలుగురు కానిస్టేబుల్స్‌ని వెంటబెట్టుకొని జీపులో బైలుదేరాడు ఇన్‌స్పెక్టర్.

## 7

అదే రెస్టహౌస్।

దూరంగా జీప్ ఆపించి దిగాడు రాజారెడ్డి. హెడ్‌లైట్స్ ఆఫ్‌జేసాడు డ్రైవర్. పరీక్షగా రెస్టహౌస్‌వేపు చూసాడు ఇన్‌స్పెక్టర్. చుట్టూ చిన్న కంపౌండ్. మెయిన్‌గేటు మూసి ఉంది. కేవలం పోర్టికోలో లైటు వెలుగుతోంది.

కానిస్టేబుల్స్‌ని జీపులోంచి దిగమని సైగజేసి, ముందుకి నడిచాడు. కీచురాళ్ల చప్పుడు చెవుల్లో గింగురుమంటోంది. కానిస్టేబుల్స్‌తో గెస్టహౌస్‌ని సమీపించాడు. రెండంతస్తుల చిన్నసైజు మేడ అది. మెయిన్‌గేట్‌గుండా కాంపౌండ్‌లో కెళ్లాడు. కాంపౌండ్‌లో రకరకాల పూలమొక్కలు. మేడ మీద ఒకేఒక గదిలో లైటు వెలుగుతున్నట్టు కిటికీలోంచి వెలుగు కనిపిస్తోంది.

"ఇద్దరు ఫ్రంట్‌లో. ఇద్దరు బ్యాక్ సైడ్‌లో కాపు కాయండి. ఇటీజ్ సేఫ్టీ ప్రికాషన్। నేను వాటర్ పైప్ గుండా పైకెళ్ళి ఆ గదిలో ఎవ్వరున్నారో చూస్తాను।" అన్నాడు రాజారెడ్డి జేబులోంచి రివాల్వర్ బైటికి తీస్తూ.

కానిస్టేబుల్స్ బూట్సు శబ్దం కానివ్వకుండా అక్కణ్ణించి కదిలేరు. రివాల్వర్ సేఫ్టీకాచ్ లాగి జేబులో వేసుకుని ముందుకి నడిచాడు ఇన్‌స్పెక్టర్. సరిగ్గా లైటు వెలుగుతున్న గది బాల్కనీ కింద ఆగాడు. బాల్కనీ పక్కనే వుంది సీటి గొట్టం। దాన్ని అందుకుని గబగబ ఎగబాకుతూ క్షణంలో బాల్కనీ చేరుకున్నాడు. ఎవ్వరో మాట్లాడుకుంటున్నట్లు

గదిలోంచి మెల్లిగా వినిపిస్తున్నాయి మాటలు. అంచు అందుకుని పిల్లిలా బాల్కనీలో దిగాడు. గది తలుపు గాలి కోసం బార్లా తెరిచి ఉంది. బాల్కనీలో మసక చీకటి! తలుపుగుండా గదిలోకి చూసిన ఇన్‌స్పెక్టర్ రాజారెడ్డి నెత్తిన పిడుగుపడ్డట్టు అదిరిపడ్డాడు. గదిలో రాజేశ్వర్రావు! సజీవంగా సోఫాలో కూర్చున్న రాజేశ్వర్రావు!!

అతని ఒళ్లో నాగభూషణం భార్య విమలాదేవి!!!

ఇన్‌స్పెక్టర్ బుర్ర గిరగిర తిరగసాగింది. వేరొకరైతే షాక్ తిని వెంటనే మూర్ఛపోయేవారు.

"నాగభూషణాన్ని స్వర్గానికి పంపేను. శంకర్ శవాన్ని కారుతోసహా సముద్రంలోకి తోసేసాను! ఇక నీకు అడ్డెవరూ లేరు. నాగభూషణం ఆస్తికి సర్వాధికారివి నీవే!" అంటున్నాడు రాజేశ్వర్రావు.

"మరి నీ సంగతి?" అతని మెడచుట్టూ చేతులువేసి గోముగా అడుగుతోంది విమలాదేవి.

రాజేశ్వర్రావు నవ్వాడు. "నా బెడ్‌రూంలో వున్న చిన్న తంబి శవాన్ని చూసి, పోలీసులు నేనే హత్యజెయ్యబడ్డాననీ, చిన్నతంబే నన్ను చంపేడనీ రిపోర్ట్ రాసుకుంటారు. చిన్న తంబి ఆకారంలో చాలావరకు నన్ను పోలివుంటాడు. అందుకే నాగభూషణంకంటే ముందే హోటల్ కెళ్ళి వాడిని చంపి వజ్రాలు కాజేశాను. ఇప్పుడు వాడి తలా, కాళ్ళూ, చేతులూ నరికేసాను గనక ఆ డెడ్‌బాడీ నాదే అన్న భ్రమ కలుగుతుంది. రేపు సాయంత్రం మారువేషంలో స్టీమర్లో సింగపూర్ జేరుకుంటాను. నేను సింగపూర్ జేరుకున్న సంవత్సరంలోగా మొత్తం ఆస్తి అమ్మేసి నీవుకూడా సింగపూర్ వచ్చేయి. అక్కడ మన జీవితాలు స్వర్గతుల్యం చేసుకుందాం."

తలూపింది విమలాదేవి. "ఇన్‌స్పెక్టర్ రాజారెడ్డి సామాన్యుడు కాదు. కాస్త జాగ్రత్తగా ఉండాలి సుమా!" అంది హెచ్చరిస్తూ.

విరగబడి నవ్వేడు రాజేశ్వర్రావ్. "ఆ ఇన్‌స్పెక్టర్ తన సర్వీసులో మొదటిసారి ఈ కేసులో పప్పులో కాలేసాడు. అతని జన్మంతా ఈ లోకంలో లేని చిన్నతంబికోసం వెతకడం తోనే సరిపోతుంది!"

ఇంక చాలు! కేసు విడిపోయింది. పోలీస్‌రికార్డ్‌లో, తన సర్వీసులో ఇటువంటి మిస్టరీకేసు తటస్థపడటం ఇదే మొదటి సారి. జేబులోంచి రివాల్వర్ తీసాడు రాజారెడ్డి. చూపుడు వేలు ట్రిగ్గర్‌మీద రెడీగా ఉంచి, అడుగులో అడుగు వేసుకుంటూ నింపాదిగా గదిలో అడుగుపెట్టాడు. బూట్సుల చప్పుడు విని అదిరిపడి తలుపువేపు తిరిగేరు ఇద్దరు! యూనిఫాంలో ఉన్న ఇన్‌స్పెక్టర్ని. అతని చేతిలో నల్లగా నిగనిగ మెరుస్తున్న రివాల్వర్ని చూడగానే విమలాదేవి కెవ్వుమంది. రాజేశ్వర్రావు రాతిబొమ్మైపోయేడు. ★

---

రాజమండ్రి సెంట్రల్ జైల్లో అధికారులు నేరస్థులకి కొన్ని అప్లికేషన్ ఫారాలిచ్చి నింపమన్నారు.

అందులో ఒక నేరస్థుడు వృత్తివున్నచోట యిలా రాశాడు.

"జేబులు కత్తిరించుట."

—టి. రామారావు, యలమంచిలి.

# ఈనెల జోక్స్

—మిత్రశ్రీ

ఒక పెద్ద పల్లెటూరిలో యిద్దరు ఫ్యాన్సీ షాపులు నడుపుతున్నారు. అందులో ఒకడు సీనియరు - మరొకడు జూనియరు.

సీనియరును దెబ్బతీయాలని జూనియరు ఓ గమ్మత్తు చేయటం ప్రారంభించాడు. సీనియరు రూపాయి అమ్మే వస్తువుని, జూనియరు ముప్పావలా అనేవాడు. ఆ విధంగా కష్టమర్సుని రాబట్టాలని అతను కొంతకాలం వ్యాపారంబాగా నష్టంలో సాగించాడు. విధిలేక సీనియరూ జూనియర్ అమ్మే ధరలకే తనూ సరకు అమ్ముతుండేవాడు.

ఇలా కొంతకాలం సాగిన తరువాత ఓరోజు సీనియరును కదిపాడు జూనియరు.

"చూడండి—మనం యిలా పోటీపడి వ్యాపారం చేస్తే చివరికి మనిద్దరకీ చిప్పచేతికి రావటం ఖాయమనుకుంటా! అందుకే-మీరు సీనియరుగదా—ఏదో పరిష్కారం సూచించండి!" అన్నాడు జూనియర్ రాజీ ధోరణిలో.

"నా కెప్పుడూ నష్టంలేదు! మీ సంగతేమిటో మీరేచూసుకోండి అన్నాడు!" కడుపు మండిన సీనియరు.

"ఏమిటీ—మీకు నష్టం లేదా! అదెలా - నామీద పోటీపడి నేను తగ్గించి అమ్మిన ధరకే ప్రతివస్తువూ మీరూఅమ్మేవారు గదా!" అన్నాడు జూనియర్ అర్థంకాక.

"అసలు సంగతేమిటంటే - మీరు తగ్గించి అమ్మే వస్తువులను మీ షాపులోనేకొని, మీరమ్మే ధరకి మా షాపులో అమ్మేవాణ్ణి. ఇలా ఎన్నాళ్ళమ్మినా నాకు నష్టమేమిటి!" అన్నాడు సీనియరు.

ఆ మాటలకు చెమటలు పట్టిన జూనియరు ఏడుపు ముఖంతో అక్కడినుండి కదిలాడు.

*　　*　　*

"నిరుడు మన వివాహ వార్షికోత్సవానికి-మా అమ్మకు, ఓ అయిరను ఛెయిరు—బహుమతిగా యిచ్చారు, గుర్తుందా!" లాలనగా అడిగింది బెడ్‌రూమ్ లైట్ తీస్తూ భార్య.

"ఈ ఏడేమిస్తారో చెప్పండి!" అంది ముద్దు ముద్దుగా భర్తను విసిగిస్తూ మళ్ళీ మళ్ళీ.

"దానికి కరంటు" అన్నాడు భర్త విసుగ్గా.

*　　*　　*

ఇద్దరు మిత్రులు ఒక పార్టీలో ఓ మూలచేరి తమ సాధక బాధకాలు వెళ్ళబోసుకుంటున్నారు.

"అనవసరంగా దిగులు పడ్డాకానీ యీ మధ్య మా ఆవిడ అప్పుడప్పుడూ వింటుందోయ్ నా మాట!" అన్నాడు సంతోషంగా.

"నిజంగానా? ఏదీ ఓ ఉదాహరణ శాంపిలివ్వు?" అడిగాడు రెండోవాడు ఆశ్చర్యంగా.

"వేన్నీళ్ల కావాలి-ఉదయమే ప్రతిరోజూ, అన్నాను - అంతే ప్రతిరోజూ ప్రొద్దున్నే వేన్నీళ్లు రెడీ!"

"స్నానానికేనా!"

"కాదులే-స్టెయిన్‌లెస్ స్టీలు పాత్రల మకిలి, చన్నీళ్ళకు పోవటం లేదు-అందుకని!"

* * *

కరెంటు సిబ్బంది నాలుగు రోజులు స్ట్రయికులో ఉంటారన్న ధైర్యంతో ఓ బ్యాంకును అవలీలగా దోచుకున్న ఇద్దరు దొంగలు, దొంగిలించిన ఓ కారులో లైటు లేకుండా పారిపోతున్నారు, చీకట్లో.

"ఏదో ఊరు దగ్గర పడ్డట్టుంది!" అన్నాడు డ్రైవింగ్ చేస్తున్న దొంగ.

"ఎలా తెలిసింది?" అడిగాడు రెండవ దొంగ అర్థం కాక.

"ఇంతవరకూ దారిలో ఒకటీ అరా మనుషులు మనకారు క్రింద పడ్డారు. అయినా కారు ముందుకు నడప గలిగాను. ఊరు దగ్గర పడబట్టే గుంపులు గుంపులుగా కారు క్రింద జనం పడుతున్నారు. చూస్తే యీ లెక్కన అసలు మనకారు యిక ముందుకు పోదేమో" అన్నాడు మొదటి దొంగ.

* * *

ముక్కు పగిలి రక్తం - బట్టలంతా ఖరాబు - చిందర వందర తలతో ఏడుస్తూ వచ్చాడు బాబు స్కూలునుంచి.

తల్లి కంగారుగా—

"ఏమిటీ ఏం జరిగిందీ!" అడిగింది భయంగా.

"మరే బుజ్జిలేడూ- వాడే- వాడి తాయం నేను లాక్కున్నానని- నా ముక్కు పచ్చడి చేశాడే!" అన్నాడు ఏడుస్తూ.

"అదాసంగతి- అయినా యితరుల వస్తువులు అలా లాక్కోవచ్చా- తప్పుకదూ!" అంది తల్లి.

రెండవరోజు బాబుకు తాయమిచ్చి బడికి పంపింది తల్లి.

బాబు ఆ రోజూ ఏడుస్తూ అదేవిధంగా తిరిగి వచ్చాడు.
"ఏమిట్రా?" అంది తల్లి మళ్ళీ.

"ఇవ్వాళ నా తాయం వాడు లాక్కున్నాడే" అన్నాడు ఏడుస్తూ.

* * *

"నిద్రపోతున్నప్పుడు ఏ చప్పుడు విన్నా- దొంగలేమోనండీ- నాకు భయంగా ఉంది! అంటూ నన్ను కదలనీయకుండా ప్రాణం తీస్తుంది మా ఆవిడ. ఎలారా అప్పారావ్" అన్నాడు సుబ్బారావు ఏడ్పు ముఖంతో.

"అయితే ఓ పనిచెయ్. 'రాత్రిపూట దొంగతనం చేయటానికి వచ్చిన దొంగలు చప్పుడు చేయరే. వాళ్లు తమ పనులు చాలా నిశ్శబ్దంగా ముగిస్తారు' అని నచచెప్పు!" అన్నాడు తరుణోపాయం చెబుతూ అప్పారావ్ తెలివిగా.

కొన్నాళ్ళకు మిత్రులిద్దరూ మళ్ళీ కలుసుకున్నారు. ఇప్పుడు సుబ్బారావు మరీ పుల్లలా అయి చావుకళతో కనిపించాడు.

"ఏమిత్రా మళ్లీ ఏమిటి? నేను చెప్పిన విధంగా చేయలేదా?" అన్నాడు అప్పారావు.

"చెప్పారా. ఆ రోజులగాయతు అసలు నిద్రలేదు. 'దొంగలు ఏ శబ్దం చేయరు. వాళ్ళు తమతమ పనులు చాలా నిశ్శబ్దంగా చేసుకుంటారని మీరేగా చెప్పారు. వినండి ఏమైనా శబ్దం వినిపిస్తుందేమో. అమ్మో! నిజంగా దొంగలు పడి దోచుకుంటున్నా'రంటూ నన్ను ఊపిరికూడా సరిగా సలుపుకోనివ్వటం లేదురా ఆవిడ" అంటూ కన్నీళ్లు పెట్టుకున్నాడు సుబ్బారావు.

* * *

ఓ కొత్తగా వెలసిన ప్రైవేటు కంపెనీలో గుమస్తాలు పైళ్ళు చూస్తున్న టైమ్‌కంటే- ఆఫీసు గడియారం వైపు చూస్తున్న టైం ఎక్కువగా ఉందని కనిపెట్టిన ప్రొప్రయిటరు, మేనేజరుతో సంప్రదించాడు.

"ఓ అయిదువేలు అర్జంటుగా శాంక్షను చేయండి. ఈ కంప్లైంటు శాశ్వతంగా లేకుండా పోవాలంటే ఇదేమార్గం" అన్నాడు.

మేనేజరు తెలివితేటల్లో నమ్మకమున్న ప్రొప్రయిటరు "ఓ. కే!" అన్నాడు.

అంతే! రెండవరోజు ఆఫీసు గోడలనిండా అనేక గోడ గడియారాలు వెలిశాయి. టైంలో ఒకదానికి మరోదానికి పొంతనలేదు. ఏది సరయిన టైమో అర్థంకాక గడియారాల వైపు చూట్టం మాని ఫైళ్ళు చూట్టం సాగించారు సిబ్బంది.

* * *

"విడాకుల కేసుతీసుకోటానికి ఏం ఫీజు పుచ్చుకుంటారు?" అడిగింది ఓ ముసలితార లాయరును కన్సల్టు చేస్తూ.

"అన్ని ఖర్చులూ కలిపి ఓ వెయ్యి కావొచ్చు!" అన్నాడు లాయరు మంచి కేసు దొరికిందన్న ఆశతో.

"పది గార్డినాల్ ట్యాబ్లెట్లతో పోయేది బుద్ధిగడ్డితివి యీ కన్సల్టేషనుకు వచ్చా- మా అమ్మమాట వినకుండా!" అంటూ గొణుక్కుంటూ విసురుగా అక్కడినుంచి కదిలింది. ముసలితార.

★



# సీరియల్

(గతసంచిక తరువాయి)

## 19

"అన్నీ సిద్ధంచేశావా" అన్నాడు విక్రాంత్, చెమటలు కక్కుతూ గదిలోకి వచ్చిన పూజారిని నవ్వుతూ చూస్తూ.

"అన్నీ రెడీ" అన్నాడు పూజారి కుర్చీలో కూల బడుతూ.

"ఓ. కె. నేను చెప్పే విషయాలు జాగ్రత్తగా విని గుర్తుపెట్టుకో ఇప్పుడు. ఈ ఆపరేషన్ సక్సెస్ అంతా మన దరిమీదా ఇప్పుడు ఆధారపడి వుంది అని మర్చిపోకు" అన్నాడు విక్రాంత్ తనో సిగరెట్ వెలిగించి, పూజారి కొకటిస్తూ.

పూజారి సిగరెట్ వెలిగించి శ్రద్ధగా తలపూపాడు అర్థ మయినట్లు.

"ఈరోజు రాత్రికి మనం ఇక్కడినుండి కాబూల్ చేరు కొంటాం. కాబూల్ నుండి మనకు వెంటనే 'కాంద్ హార్'కు ఆఫ్ఘన్ డొమెస్టిక్ ఫ్లైట్ కనెక్షన్ వుంది. కాంద్ హార్ నుండి మనం బస్‌లో పాకిస్థాన్ బోర్డర్ చేరుకోవాలి. ఆఫ్ఘనిస్తాన్ మనదేశానికి స్నేహంగా వుండే రాజ్యం కాబట్టి ఆఫ్ఘన్‌లో మనం సంచరించడానికి ఏరకమైన అడ్డంకులు వుండవు. ఈ పాకిస్థాన్ బోర్డర్‌లో ఆఫ్ఘని స్థాన్‌లో మనం చేరుకోబోయేవూరు మిల్నా. చిన్నపల్లెటూరు అది. అక్కడినుండి రాత్రిపూట మనం సరిహద్దు దాటి పాకిస్థాన్‌లోని చమన్ చేరుకోవాలి.

ఈ చమన్ అనే వూళ్ళోనే కుచల్ తాతగారి ఇల్లు వున్నది. ఆ ఇంటి ఆవరణలోనే కుచల్ తండ్రి ఫార్ములా కాగితాలు పాతిపెట్టింది. ఈ సరిహద్దు దాటడం మొదలయిన వాటికి, అక్కడ సరిహద్దులో వున్న కుర్దిష్ గొరిల్లాలు మనకు సహాయం చేస్తారు.''

''ఈ కుర్దిష్ గొరిల్లాల గురించి వివరంగా చెప్పాలి'' అన్నాడు పూజారి చిన్నగా.

''ఇలాంటి విషయాలన్నీ నీవు తెలుసుకొనే వుండి వుండాలి. సర్వీస్ ట్రయినింగ్‌లో రిక్రూట్స్ అందరికీ నేర్పే మొదటి విషయమే అది. తాము యే ప్రాంతాల్లో ఆపరేట్ చెయ్యబోతున్నారో ఆ ప్రాంతాల స్థానిక చరిత్ర క్షుణ్ణంగా తెలుసుకోవాలి'' అన్నాడు విక్రాంత్ మాటల్ని బ్లేడు ముక్కల్లా ఉపయోగిస్తూ.

''కుర్దిష్ ప్రజల్ని గురించి తెలుసుగాని, పూర్తిగా వివరంగా తెలియదు'' అన్నాడు పూజారి మాష్టర్నిచూసి భయపడే విద్యార్థిలా.

''నెవర్ మైండ్! ప్రస్తుతానికది చాలు. వాళ్ళ సహాయంతో మనం ఆ ఫార్ములా కాగితాలు వున్న పెట్టెను త్రవ్వి తీసుకు రావాలి. ఈ ఆపరేషన్లో నీవు గుర్తుపెట్టుకోవలసిన విషయాలు రెండున్నయ్. మొదటిది మనం ఈ ఆపరేషన్ అంతా పన్నెండు రోజుల్లో పూర్తిచేయాలి. వీణావతితో కుచల్‌ను గూర్చి మనం ఒప్పందానికి వచ్చి అప్పుడే మూడు రోజులు గడిచాయి. ఇక రెండవది ఆ కుర్దిష్ గొరిల్లాలు నీతో ఎంత స్నేహంగా వున్నా సరే. ఆ కాగితాల గురించి ఒక్కముక్క మాట్లాడొద్దు'' అన్నాడు విక్రాంత్.

''ష్యూర్! ష్యూర్! ఐ అండర్ స్టాండ్!'' అన్నాడు పూజారి.

"రైటో! వీణను ఆ ఇంటిదగ్గరకు రమ్మని చెప్పావా?" అడిగాడు విక్రాంత్ సిగరెట్ ఆర్పి లేచి నిలబడుతూ.

"ఎందుకని అడిగింది. ప్లానులో కొన్ని మార్పులు జరిగాయని మాట్లాడ్డానికి రమ్మన్నారనీ చెప్పాను" అన్నాడు పూజారికూడా లేచి నిలబడుతూ.

"దెన్ లెటజ్ గో!"

పావుగంట తర్వాత వాళ్ళిద్దరూ టెహరాన్ నగరంలో ఓమూల పెద్ద కాంపౌండ్‌లో వున్న ఇంటిదగ్గర ఆగారు. బలిష్టుడయిన ఓ సిక్కు వచ్చి తలుపులు తెరిచాడు.

ఎయిర్‌కండిషన్డ్ గదిలో ఏవో మాగజైన్లు తిరగేస్తూ కూర్చొనుంది వీణ.

"హలో మిస్ వీణా హౌ ఆర్ యు?" అన్నాడు విక్రాంత్ నవ్వుతూ.

"అయామ్ ఆల్‌రైట్! అప్పుడే మీ రిచ్చిన గడువులో మూడురోజులు గడిచిపోయాయి. ఏమిటి మీ పథకంలో మార్పు?" అన్నది వీణ సూటిగా.

"చిన్న మార్పు. కాస్త ఇబ్బంది పెట్టేదయినా తప్పలేదు!" అన్నాడు విక్రాంత్ అదే ధోరణిలో.

"ఏమిటది?" అన్నది వీణ అనుమానంగా చూస్తూ.

"ఓ రెండు వారాలపాటు భారత ప్రభుత్వానికి నీవు అతిథిగా వుండాలి మిస్ వీణా!"

"అంటే?"

"మేం పాకిస్తాన్‌నుండి తిరిగొచ్చేవరకూ నీవు ఈ ఇంట్లోనే వుండిపోవాలి. జస్ట్ ఎ సింపిల్ సెక్యూరిటీ ప్రికాషన్. మేం తిరిగొచ్చేప్పటికి మళ్ళీ నిన్నెవరన్నా ఎత్తుకు

పోవడం మా కిష్టంలేదు'' అన్నాడు విక్రాంత్ లేచి నిల బడుతూ.

''యు బ్లడీ బాస్టర్డ్'' తిడుతోంది వీణ.

విక్రాంత్ గదిలోంచి బయిటికి నడిచాడు నవ్వుతూ.

## 20

పెద్దకుదుపుతో చెట్టుకు రెండడుగుల దూరంలో ఆగిపో యింది లాండ్ రోవరు.

''థాంక్ గాడ్! యేం జరిగిందసలు?'' అడిగింది కాంతి కారు దిగుతూ.

''ముందు టైరు పంక్చరయుండాలి. ఎంత బ్రేక్స్ అప్లయ్‌చేసినా ఆగలేదు. ఆరవై మైళ్ళ వేగంతో పోతోంది కారు'' అన్నాడు డాక్టర్ విశాల్ గ్లవ్ కంపార్ట్‌మెంట్‌లో నుండి టార్చి బయటికి తీస్తూ.

''హెడ్లయిట్లు ఆర్పేయండి.'' అంటూ కాంతి కారు ముందుకు నడిచింది. టార్చి వెలుగులో లాండ్ రోవర్ ముందు చక్రాలు రెండూ పంక్చరయినట్లు కనుపిస్తున్నాయి.

రోడ్డుమీద ఎవరిదో కారు వస్తున్న శబ్దనుయింది. చటుక్కున క్రిందకు వంగి కూర్చొన్నారు కాంతి విశాల్. వాళ్లను చూపి విజయ్‌కూడా కారువెనక నక్కాడు.

"ముఖర్జీ అయివుండాలి'' అన్నది కాంతి రోడ్డుమీద దూసుకుపోతున్న కారును చూస్తూ. రోడ్డు తిన్నగా వుండడం వలన, లాండ్ రోవర్ రోడ్డుకి పదిగజాల ఇవతల పల్లంలో వుండడం వలన రోడ్డుమీద వెళ్లేవాళ్లకి లాండ్ రోవర్ కనిపించదు.

కారు తమని దాటి వెళ్లిపోగానే లేచి కారులో వున్న ట్రాన్స్మిటరు బయిటికితీసి ఆన్ చేసింది. నిముషంపాటు

సిగ్నల్స్ పంపింది. ముఖర్జీ నుండి మరో అర నిముషంపాటు సిగ్నల్స్ వచ్చాయి.

"ముఖర్జీ వస్తున్నాడు. అందాకా రోడ్డు మీదకు రావద్దన్నాడు" అన్నది సెట్ ఆఫ్ చేసి.

"ఎలా పంక్చరయి వుంటాయి? రెండు చక్రాలు ఒకేసారి పంక్చరవడం చాలా ఆశ్చర్యంగా వుంది" అన్నాడు డాక్టర్ విశాల్ టార్చికాంతి చక్రాలమీద వేసిచూస్తూ.

"ఇక్" అన్నది కాంతి టైరుమీద ఓ చోట వేలుపెట్టి చూపెడుతూ.

విజయ్ ముందుకు వంగి చూశాడు. నల్లగా, గుండ్రంగా టైరును అతుక్కొని కనిపిస్తోంది యేదో. చేత్తో తడిమి చూశాడు. గట్టిగా. ఇనుములా వుంది. కాంతికూడా దాన్ని ముట్టుకొని పరీక్ష చేసింది.

"ఏదో నాడా లాంటిది. బహుశా రోడ్డుమీద జల్లి వుంటారు. రెండు టైర్లకీ ఒకేసారి గ్రుచ్చుకొని వుండాలి" అంది హెడ్‌లయిట్స్ ఆన్‌చేసి రెండోవైపుకు నడుస్తూ.

"హెడ్‌లయిట్స్ ఆర్పేయమన్నావుగా?" అన్నాడు విజయ్.

"ముఖర్జీకి మన మనమిక్కడున్నట్లు తెలియడానికి" అన్నది రెండవ టైరు పరీక్షచేస్తూ.

రెండవ టైరుకూడా పూర్తిగా గాలిపోయి వుంది. టైరు పెద్ద చెట్టువేరుకు ఆనుకొని వుంది.

"ఈ చెట్టు వేరు లేకపోతే చెట్టుకు ఖాయంగా గుద్దుకొని వుండేవాళ్ళం. రెండు టయర్లూ మార్చాల్సిందే. కనీసం గంటసేపయినా పడుతుంది. రెండు స్పేర్ టైర్లు వుండబట్టి

పరిపోయింది. లేకపోతే తెల్లవారేదే'' అన్నది కాంతి.

రోడ్డుమీద యేదో కారు వస్తున్న చప్పుడు. మరుక్షణం ఓ కారు రోడ్డుమీద ఆగింది. ముఖర్జీ కారు దిగి లాండ్ రోవర్ దగ్గరకు నడిచివచ్చాడు.

"ఏమయింది?'' అడిగాడు.

" ఫ్రంట్ టైర్లు రెండూ పంక్చరయినాయి. ఎవరో బూటు నాడాల్లాటివి రోడ్డుకు అడ్డంగా చల్లి వుండాలి. రెండు టైర్లలోనూ గ్రుచ్చుకొని వున్నాయి'' అన్నాడు విశాల్.

"టైర్లు మార్చండి. రాత్రి ఈ చెట్లుపుట్లల్లో వుండటం ఎందుకు. మనల్ని ముందుకు వెళ్లకుండా ఆపడమే వాళ్ల వుద్దేశ్యం అయి వుండాలి. లేకపోతే ఈపాటికి మనమీద దాడిచెయ్యకుండా వుండేవాళ్లు కాదు'' అన్నాడు ముఖర్జీ.

"ఓ విషయం చిత్రంగా వుంది. మా వెనకే నీ కారు వచ్చిందిగా. నీ టైర్లు ఎందుకు పంక్చరవలేదు?'' అన్నాడు విజయ్ సాలోచనగా.

"మీ కారు రాగానే వాళ్ళు వాటిని తీసేసి వుంటారు. ఇతరులకు ఇబ్బంది కలగకుండా'' చెప్పాడు ముఖర్జీ.

"ఇస్ ఫహాన్ ఇంకా ఎంతదూరం వుంది?'' అడిగాడు విజయ్.

"ఓ.... హెల్.... ఇంకా రెండువందల కిలోమీటర్లు. ఈ లెక్కన రేపు వుదయం తొమ్మిదికన్నా అక్కడకు చేరతామని నమ్మకంలేదు'' అన్నాడు చెట్టుకు చేరగిలబడుతూ ముఖర్జీ.

## 21

ఇస్ఫాహాన్. ఇరాన్ దేశంలో ఓ ముఖ్యమైన పట్టణం. క్రొత్తగా కడుతున్న సిమెంటు ఫ్యాక్టరీ, స్టీలు మిల్లులవల్ల దానికి మరింత ప్రాముఖ్యం పెరిగింది. నగరంలో ఎక్కడ

చూపినా ట్రక్కులు, మోటారు సైకెళ్ళు, ఇంపోర్టెడ్ కారులు కనిపిస్తున్నాయి.

హోటల్ పారడైస్‌కి వచ్చేప్పటికి ఉదయం తొమ్మిదయింది. అంతకుముందే రూమ్స్ బుక్ చేసుకొని వుండడం వలన గదులు వెతుక్కునే ఇబ్బంది లేకపోయింది. స్నానం చేసి, బ్రేక్‌ఫాస్ట్ చేసేప్పటికి నిద్రముంచుకొచ్చింది విజయ్‌కి. రెండుగంటలవరకూ కదలకుండా నిద్రపోయాడు.

నిద్రలేచేటప్పటికి మంచానికి ఎదురుగా సోఫాలో కూర్చొని సిగరెట్ త్రాగుతూ కనిపించింది కాంతి. ఆమె రెండో చేతిలో ఆటోమాటిక్ పిస్తోలు నిగనిగ మెరుస్తోంది.

"హలో!" అన్నాడు విజయ్ చిన్నగా నవ్వి.

"హలో మిష్టర్ విజయ్!" అన్నది కాంతి పిస్తోలు విజయ్‌కేసి గురిచేస్తూ.

ఒక్కక్షణం తానేం చూస్తున్నదీ అర్థంకాలేదు విజయ్‌కు. "కాంతీ! యేమిటది?" అన్నాడు కంగారుగా.

"నీ ఆట కట్టింది విజయ్. మరో నిముషంలో నీవు చావబోతున్నావు" అన్నది కాంతి ట్రిగ్గర్‌మీద వేలుపెట్టి.

విజయ్ కొయ్యబొమ్మలా అలానే గుడ్లప్పగించి చూస్తు వుండిపోయాడు.

పిస్తోలు జేబులో వేసుకొని కిలకిల నవ్వింది కాంతి. "ఛీకిట్ యీజీ విజయ్! తలుపు గడియ వేసుకోకుండా నిద్రపోతే ప్రమాదాల్లో ఇదొకటి" అన్నది నవ్వుతూ.

"మైగాడ్! నిముషంపాటు నా గుండె ఆగిపోయింది. ఎంత నాచురల్‌గా నటించావు" అన్నాడు లేచికూర్చొంటూ విజయ్.

"అవును. అలాంటి సీన్లు అలవాటయిపోయాయి" అన్నది కాంతి సిగరెట్ ఆర్పేస్తూ.

"మళ్ళీ ఎప్పుడు మనం ఈ ఊళ్లోంచి కదలడం?" అడిగాడు విజయ్.

"రేపు ఉదయం. అంతవరకూ విశ్రాంతి."

"రాత్రి రోడ్డుకు అడ్డంగా ఎవరు నాడాలు పెట్టి వుంటారంటావ్?" అడిగాడు విజయ్.

"ఏమో? ఎవరైనా కావచ్చు. చూస్తోంటే మనతో ఆలస్యం చేయించేందుకే ఆ పనిచేశారు తప్ప, మనకు హాని చెయ్యడానికి కాదని అనిపిస్తోంది. దీన్నిబట్టి నా కర్థమవుతుందేమిటంటే మనకంటే ముందు ఒక శత్రుముఠా బయలుదేరిందని వాళ్లకు మనం ఎక్కడికి వెళుతున్నామో తెలిసివుండాలి. కుచల్ చరిత్ర తెలిసినవాడెవడికైనా కుచల్ తూర్పుఇరాన్‌లోకి బయలుదేరి ఎక్కడికి వెళతాడో ఊహించగలడు. అంచేత మనకన్నా ముందు పిషిన్ చేరాలని, మనల్ని సాధ్యమైనంత ఆలస్యంగా వచ్చేట్లు చెయ్యాలని, శత్రువులెవరైనా వేసిన పథకం అయ్యుండాలి.

"రాత్రి జరిగినదానివల్ల అప్పొజిషన్‌కు ఉపయోగం లేకపోయినా మనకు మాత్రం మనమీద ఎవరో ఓ కన్నువేసి వుంచారనే విషయం తెలిసిపోయింది" అన్నది కాంతి.

"చూస్తోంటే విక్రాంత్ పథకం ఫలించేట్లే వున్నది. ఇలా మనల్ని వెంబడిస్తున్న, లేకపోతే మనముందు నడుస్తోన్న ముఠా యే దేశపు గూఢచారులది అయివుంటుందంటావు?"

"ఏమో? ఎలా చెప్పగలం. ఎవరయినా అయివుండవచ్చు. హోటల్ గదుల్లో ఇలాంటి విషయాలను గురించి చర్చించుకోవడం మంచిదకాదు."

"ఎందుకని? ఎక్కడయినా మైక్రోఫోన్స్, ఎలక్ట్రానిక్ బగ్స్ వుంటాయనా? గదిలోకి రాగానే ముందు నేను చేసిన

పని అదే. అలాంటి వేమీ లేవు ఈ గదిలో'' అన్నాడు విజయ్ గర్వంగా.

''గుడ్ త్వరగా నేర్చుకొంటున్నావన్న మాట ట్రేడ్ సీక్రెట్‌లు'' అన్నది నవ్వుతూ కాంతి.

## 22

డ్రెస్ చేసుకొని, గదికి తాళంవేసి. లిఫ్టదగ్గరకు నడిచాడు విజయ్.

తల దువ్వుకొంటూ అద్దంలో చూసుకొంటే ఓ క్షణం పాటు దిగులేసింది విజయ్‌కు. తను అందమైన వాళ్ళలో లెక్కచెయ్యాల్సిన మనిషి. కాని అద్దంలో కనిపించే ఆ ముసలిరూపం కాస్త బాధ కలిగిస్తోంది. డాక్టర్ విశాల్ తనకు పూర్వపు జ్ఞాపకశక్తి కలిగించాక, తన ముఖాన్ని ఎప్పటిలా చెయ్యడానికి ప్రయత్నిస్తానన్నాడు డాక్టర్ తంగ రాజ్.

లిఫ్ట్ అయిదో అంతస్థునుండి చిన్న జర్కతో క్రిందికి దిగసాగింది. థర్డ్‌ఫ్లోర్‌లోంచి ఎవరో లిఫ్టను కాల్‌చేస్తున్నట్లు థర్డ్‌ఫ్లోర్ లైటు వెలిగింది. మరుక్షణం లిఫ్ట్ తలుపులు తెరుచుకోవడం. ఎవరో ఫుల్‌సూట్‌లో వున్న వ్యక్తి లోపలకు పోవడం జరిగాయి.

అతడెవరో ముఖంకూడా సరిగ్గా చూసే వ్యవధిలేక పోయింది విజయ్‌కి. అతను లిఫ్టలోకి అడుగుపెడుతూనే చెయ్యిసాచి ముఖంమీద స్ప్రేలాంటి దానితో ఏదో చల్లాడు. తియ్యనివాసన. వాసన తెలియగానే స్పృహతప్పుతున్నట్లనిపించింది. లిఫ్టతలుపులు మూసుకొన్నాయి. మరుక్షణం స్పృహపోయింది విజయ్‌కి.

మళ్ళీ స్పృహ వచ్చేప్పటికి తనెక్కడున్నాడో అర్థం కాలేదు విజయ్‌కి. అంతా చీకటిగా వుంది. పైన సీలింగ్

ఫాన్ తిరుగుతున్న చప్పుడు. ఏమిటో ఇబ్బందిగా వుంది.

ఎక్కడున్నాడు తను. హోటల్ రూములోనా? ఉహూ కాదు. లిఫ్ట్‌లో ఫుల్‌సూటులో వ్యక్తి తన ముఖంమీద ఏదో చల్లాడు. తియ్యటివాసన వచ్చింది. బహుశా క్లోరోఫారమ్ అయ్యుండాలి. కాళ్ళు, చేతులు కదపడానికి ప్రయత్నించాడు. కాళ్లు కదులుతున్నయ్, చేతులు కదులుతున్నాయికాని ఫ్రీగాలేవు. ఎవరో రెండుచేతులూ కలిపి మణికట్టుదగ్గర కట్టేశారు.

కళ్లు చికిలించుకొని చూశాడు. ఏమీ కనిపించడం లేదు. 'టక్'మన్న చప్పుడయింది.

''మెలకువ వచ్చిందా ప్రొఫెసర్ కుచల్'' అన్నారెవరో. సహజంగా లేదు ఆ గొంతు. నోటికేదో అడ్డంపెట్టుకొని మాట్లాడుతున్నట్లు వుంది.

''ఎవరు నువ్వు?'' అన్నాడు విజయ్ గొంతు పెగల్చుకొని.

లైటు స్విచ్ వేసిన చప్పుడు. సన్నగా లీలగా పడుతోంది వెలుతురు మంచానికో ఆరడుగుల దూరంలో. ఎవరిదో ఆకారం నీడలా కనిపిస్తోంది.

''నేనెవరో నీకు తెలియదు కుచల్. పడుకొని వుండడం ఇబ్బందిగా వుంటే లేచి కూర్చోండి. కాని నావైపు వచ్చే ప్రయత్నం చెయ్యకండి. నా చేతిలోని పిస్తోలు ఉపయోగించడానికి వెనుకాడను'' అన్నాడా వ్యక్తి కొద్దిగా చెయ్యి ముందుకు చాచి.

ఆ సన్నని వెలుతుర్లో పిస్తోలు ఆకారాన్ని పోల్చుకోగలిగాడు విజయ్. మెల్లిగా కాళ్లు మంచం మీదనుండి దించి కూర్చొన్నాడు. చేతులుమాత్రం కట్టి వుండడంవలన ఒడిలో పడివున్నాయి.

''ఏంకావాలి నీకు? నన్నెందుకు ఎత్తుకొచ్చావు?'' అన్నాడు విజయ్ కోపంగా.

అవతలివ్యక్తి తన్ను ప్రొఫెసర్ కుచల్‌గా భావిస్తున్నాడు. బహుశా తాను కుచల్‌ని కాదనే విషయం అతనికి తెలిసి వుండదు. కాబట్టి తను కుచల్‌లాగే నటించాలి అనుకొన్నాడు విజయ్.

చిన్నగా నవ్వాడు ఆ వ్యక్తి. "నేనడిగే కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పండి ప్రొఫెసర్ కుచల్."

"నన్ను ఇంటర్వ్యూ చెయ్యడానికి క్లోరోఫారమ్ చల్లి కిడ్నాప్ చేసుకురావలసిన అవుసరంలేదు. నన్ను మామూలుగా కలుసుకొని అడిగితే చెప్పేవాణ్ణి" అన్నాడు విజయ్ గట్టిగా. ఆ వ్యక్తి గొంతు ఎక్కడో విన్నట్లు వుంది. ఎవరతను?

"సారీ ప్రొఫెసర్! కొన్ని కారణాలవల్ల అలా చెయ్యక తప్పలేదు" అన్నాడా వ్యక్తి.

"ఏమిటా కారణాలు?"

"అవేమిటో చెప్పడం, చర్చించడంవలన ప్రయోజనం లేదు."

"నేను నీ ప్రశ్నలకు సమాధానాలు చెప్పడానికి నిరాకరిస్తే?"

"ఐ డోంట్ థింక్ సో. మీ కుమార్తె వీణావతి మా బందీగా వుందనే విషయం మరిచిపోకండి" అన్నాడతను గంభీరంగా.

"వాట్!!" అన్నాడు విజయ్ ఆశ్చర్యంగా.

"అవును ప్రొఫెసర్. సారీ టు షాక్ యు. ఈ క్షణంలో టెహరాన్‌లో ఆమె మా బందీగా వుంది."

"డోంట్ బ్లఫ్. నిన్ను నమ్మను" అన్నాడు విజయ్ లోలోపలే ఆశ్చర్యపోతూ

ఇది నిజమా? వీణను ఎవరో ఎత్తుకుపోయి దాచిపెట్టారా? ఆమెకు తగిన రక్షణ కల్పించే వేళతానని చెప్పాడు విక్రాంత్.

లేక తన్ను బెదిరించడానికి ఇలా అబద్ధం చెపుతున్నాడా అతను.

"మీరు మాటల్ని నమ్మరని నాకుతెలుసు ప్రొఫెసర్. అందుకనే మీ కుమార్తెతో మేము చేసిన చిన్న ఇంటర్వ్యూ టేప్‌చేసి తెచ్చాను. వినండి" అన్నాడతను.

చిన్న టేప్‌రికార్డర్ బటన్ నొక్కిన చప్పుడు వినిపించింది. మరుక్షణం టేప్ తిరుగుతున్న చప్పుడు.

"ప్రొఫెసర్ కుచల్ ఎందుకు వచ్చారు మిస్ వీణా?" ఎదురుగా వున్న వ్యక్తి గొంతు అది.

"ఏమో. నాకు సరిగ్గా తెలియదు. ఏదో సైంటిస్టుల కాన్ఫరెన్స్‌లకు అనుకొంటాను" అది వీణకంఠం. అందులో సందేహం లేదు.

"మరి కాన్ఫరెన్స్ అయిపోయి వారమయినా ఇంకా టెహరాన్‌లోనే వున్నారే."

"ఏమో నాకు తెలియదు. అసలాయన ఇక్కడ తారస పడతాడని అనుకోలేదు నేను" అన్నది వీణ.

"ప్రొఫెసర్ కుచల్ క్రొత్తగా ఏదో కనిపెట్టారని విన్నాను. నిజమేనా?"

టేప్ ఆపుచేసిన చప్పుడు. రికార్డర్ ఆగిపోయింది.

"ఇప్పుడయినా మీ కుమార్తె నా బందీ అంటే నమ్ముతారా?"

విజయ్ మాట్లాడలేదు. ఆలోచిస్తున్నాడు. మామూలు సంభాషణలా వుందది.

"అది వీణ గొంతు సందేహంలేదు. కాని ఆ మాటలు తను మీ బందీగా వున్నప్పుడు అన్నవని నాకేమిటి ఋజువు. ఎవరైనా వెళ్ళి పలకరిస్తేపో, ఏ పత్రికా విలేఖరిలానో

ప్రశ్నిస్తేనో సమాధానాలు అలానే వుంటాయి'' అన్నాడు విజయ్ సాలోచనగా.

చిన్నగా నవ్వాడతను. ''నీవలా అంటావనే చివర్న నీ కుమార్తె దగ్గర్నుండి ఓ సందేశం తెచ్చాము. నీ పరిశోధన వివరాలేమిటి స్థూలంగా మాకు చెప్పింది వీణ. కాని ఆమె అబద్ధం ఆడుతున్నదీ. నిజం చెపుతున్నదీ నాకు తెలియదు. నీవుకూడా అదేమిటో చెపితే మీ ఇద్దరి సమాధానాలు టాలీ చేసుకొంటాము. అంచేతే ఆ మిగిలిన టేపు నీకు వినిపించ లేదు. చివరి సందేశం నీకు వినిపిస్తాను విను.''

టేపు వైండ్ చేస్తున్న చప్పుడు వినిపిస్తోంది. మళ్ళీ స్విచ్ నొక్కిన చప్పుడు. ''డాడీ! వీళ్ళు నన్ను బందీగా వుంచిన మాట నిజం. నీ పరిశోధన తాలూకు వివరాలు నన్ను చెప్పమని అడుగుతున్నారు. నాకు తెలియదని చెప్పినా వినడంలేదు. బహుశా ఈ టేప్‌తో నిన్ను బ్లాక్ మెయిల్ చేస్తారను....'' టేపు ఆపేశాడతను.

ఇదీ వీణ గొంతే. చిన్నగా నవ్వుకొన్నాడు విజయ్.

''నమ్మకం కుదిరిందా ప్రొఫెసర్ కుచల్'' అన్నాడతను చిన్నగా నవ్వుతూ.

విజయ్ ఆలోచిస్తున్నాడు. దృష్టంతా ఆ వ్యక్తిమీదే వుంచి ఆలోచిస్తున్నాడు. అది వీణ గొంతే సందేహంలేదు. కాని నిన్న సాయంత్రం పదిగంటలవరకూ వీణ సురక్షితంగా వుందనే విషయం తెలుసు. కాని ఈలోగా వీళ్ళు వీణను కిడ్నాప్‌చేసి, ఆమెను మాట్లాడించి, ఆ మాటలు టేప్‌చేసి, టెహరాన్‌నుండి ఇస్ఫాహాన్ తీసుకురావడం చాలా కష్టం. వీణ అంత భీతితో శత్రువులకు లొంగే మనిషికాదు. ధైర్యం వున్న మనిషి. మామూలు సంభాషణ వాళ్లు రికార్డ్ చెయ్య

గలిగినా, తనకో సందేశాన్ని ఇచ్చేట్లుచేసి దాన్ని రికార్డు చెయ్యడానికి వీణ ఒప్పుకోదు.

పైగా ఆ నీడలోవున్న మనిషి గొంతు తనెక్కడో విన్నట్లుంది. ఎక్కడః ఆలోచించడానికి ప్రయత్నిస్తోన్నాడు విజయ్. మెరపులా ఓ ఆలోచన వచ్చింది.

"ఏదీ మళ్లీ ఓసారి ఆమె స్పీచ్ వినిపించు" అన్నాడు విజయ్ అతనివంకే రెప్పవేయకుండా జాగ్రత్తగా చూస్తూ.

"నమ్మకం కుదరలేదా ప్రొఫెసర్" అన్నాడతను తిరిగి రికార్డర్‌లో టేప్ వైండ్ చేస్తూ.

ఒక్కక్షణం ఊపిరి బిగబట్టాడు విజయ్. రికార్డర్‌తో పనిచేస్తున్నప్పుడు అతను పిస్తోలును ఎడమచేతికి మార్చుకోవడం ముందే గమనించాడు విజయ్. అతను పిస్తోలు చేతులు మార్చుకొంటుండగా రెండు కాళ్ళనూ భూమికితన్ని పట్టి ముందుకు దూకాడు.

స్ప్రింగ్‌ను తన్నినట్లు గాలిలో లేచి తలతో అతని శరీరం మీద గుద్దాడు. విజయ్ కదలిక ఊహించలేదు అతను. విజయ్ తల అతని ఛాతీకి గుద్దుకొంది. రికార్డర్ క్రింద పడింది. గట్టిగా మూలిగాడు అతను.

ఢాంః మని చెవులు చిల్లులుపడేలా పేలింది రివాల్వర్. విజయ్‌ని రెండు చేతుల్తో క్రిందకు నెట్టి తలుపువైపు పరిగెత్తాడు ఆ వ్యక్తి.

ఎక్కడో ఎవరో అరుస్తున్నారు. ఎవరో పరిగెడుతోన్న అడుగుల చప్పుడు. చెవుల్లో గింగురుమంటున్న మోత. స్పృహపోయింది విజయ్‌కి.

(సశేషం)

(బహుమతి రు. 50/- లు నగదు)

## 1

జనార్ధన్, రాజు, రవి, సుందర్ ప్రక్క ప్రక్క షాపులలో ఒకే రకమైన వ్యాపారం చేస్తున్నారు. రాజు, రవి, సుందర్ కలిపి తమకు ప్రత్యర్థి అయిన జనార్ధన్‌ను వ్యాపారంనుంచి విరమింపచేసే ఉద్దేశంతో డిస్కౌంటు పద్ధతి ప్రవేశ పెట్టారు. తమకు నష్టం కలుగకుండా ధరలు తగ్గించి, సరకు అమ్మటం సాగించారు. ఈ విధంగా అమ్మలేకపోయిన జనార్ధన్ నష్టపడ్డాడు.

అతగాడు కోర్టుకెక్కి తన నష్టానికి తగిన పరిహారం కావాలని రాజు, రవి, సుందర్‌లపై దావా వేశాడు.

అదంతా వ్యాపారంలో పోటీ భాగమనీ, జనార్ధన్ నష్టానికి తాము బాధ్యులు కామనీ వాదించారు మిత్రత్రయం.

**న్యాయ నిర్ణేతగా మీరిచ్చే తీర్పేమిటి?**

## 2

మధు, పంకజం అనే వేశ్యతో ఒక రాత్రి గడిపాడు. ఫలితంగా అతనికి సుఖవ్యాధి అంటుకుంది. అతి కష్టంమీద, ఎంతో డబ్బు ఖర్చుచేసి, అతడు ఆ రోగాన్ని మాన్పుకో గలిగాడు.

తన సుఖవ్యాధికి కారణం పంకజం కనుక ఆ వ్యాధిని నయంచేసుకోవటానికి అయిన ఖర్చును రాబట్టుకోవటానికి పంకజంపై దావావేశాడు.

దావా గెలుస్తుందా?

మీ తీర్పు ఏమిటి?

## 3

రతన్‌లాల్ పొలంలో ధాన్యపు కుప్ప ఉంది. దానిని గుఱ్ఱాలు తినివేస్తుంటే చూసిన దారినపోయే దానయ్య ఊరుకో లేక వాటిని అదిలించి, ఆ ధాన్యాన్ని అక్కడే ఉన్న రతన్ లాల్ ధాన్యాగారానికి చేర్చాడు.

రతన్‌లాల్‌కు ఇది తెలిసి, మండిపడి, తన ధాన్యం విషయంలో అనవసరంగా జోక్యం కలుగచేసుకున్నందుకు దానయ్యపై ట్రెస్‌పాస్‌కు దావా వేశాడు.

రతన్‌లాల్ ధాన్యం పాడై పోతుంటే చూసి ఊరుకోలేక అతనికి లాభం కలిగించే సదుద్దేశ్యంతోనే రతన్‌లాల్ ధాన్యా గారానికి వాటిని చేర్చానని, పుణ్యానికి పోతే పాపం ఎదురై నట్లు తనమీద ఈ దావా అన్యాయమని దానయ్య కోర్టులో వాపోయాడు.

మీరు తీర్పు ఎలా యిస్తారు?

* * *

[పై మూడు కేసులకు మీ తీర్పు యేమిటో వివరంగా ఒక పోస్టుకార్డు సైజు తెల్లకాగితంపై వ్రాసి, యీనెల 20వ తేదీలోగా మాకు చేరేటట్లు పంపండి. హోం డె. సభ్యులు తమ నెంబరు విధిగా వ్రాయాలి. ఇతరులు తమ జవాబుతో 30 పైసలు స్టాంపులు జతపరచాలి. సరియైన తీర్పుచెప్పిన పాఠకుల పేర్లు జనవరి '76 నెల సంచికలో ప్రకటిస్తాం. అత్యుత్తమ తీర్పు నిచ్చిన ఇద్దరు పాఠక న్యాయనిర్ణేతలకు ఒక్కొక్కరికి రు. 25/- లు చొప్పున నగదు బహుమతి పంపగలము. తుదినిర్ణయం సంపాదకులదే. —ఎడిటర్]

## సెప్టెంబర్ '75 నెల విూతీర్పు

(1) వాణి నిర్దోషి।

వాణి ఆ ఇంటికి జాయింట్ ఓనర్. ఆమె ఇంటిని సరస్వతికి అద్దెకు ఇవ్వలేదు. తనకు వాటావున్న ఇంటికి తను తాళం వేయటం నేరం కాదు.

(2) డాక్టర్ చేసినది నేరమే।

రాయప్ప జైలులో ఉన్నమాట నిజమే. కాని అతనిని డాక్టరు సరైన కారణం లేకుండా ఆ నాలుగు గోడలు దాట కుండా నిర్బంధించాడు. అది రాంగ్‌ఫుల్ కన్‌ఫైన్‌మెంట్ నేరం అవుతుంది.

(3) తాయారమ్మ నిరపరాధి।

ఒక మామూలు వంటమనిషి డ్యూటీ వంటచేయటం వరకే. అంతేకాని ఇంట్లో జబ్బుపడినవారి అవసరాలు చూడ వలసిన అవసరంలేదు. తాయారమ్మ ఇష్టంవచ్చినప్పుడు నోటీసులేకుండా పనిమానుకోవచ్చును. ఆమె నిర్దోషి.

పై విధంగా అత్యుత్తమ తీర్పునిచ్చిన యీ క్రింది ఇరువురు పాఠకులకు ఒక్కొక్కరికి రు. 25/- లు చొప్పున నగదు బహుమతి యీ నెలాఖరులోగా అందజేయబడుతుంది.

(1) కుమారి కాళంగి ఇందుమతి, బి.ఏ.బి.ఎల్., తండ్రి పేరు — కాళంగి సుబ్రహ్మణ్యం, బ్రాడీపేట 4 7. గుంటూరు-2.

(2) శ్రీమతి వై. శశిరేఖాదేవి, 63-ఎఫ్ (న్యూ 106), పాత మద్రాసు రోడ్, ఉల్సూర్, బెంగుళూరు.560008.

సరియైన తీర్పు చెప్పిన ఇతర పాఠకులు :

1. ఎమ్. వి. సుబ్బలక్ష్మి, చిక్కడపల్లి. 2. డి. శ్యామలాదేవి, విశాఖపట్టణం. 3. కె. ఎస్. ప్రసాద్. భూపాల్, 4. నీలం సరోజిని, తెనాలి. 5. అలివేణి మంగతాయారు. తిరుపతి, 6. యం. శంకరరెడ్డి, బెల్లంపల్లి. 7. బి. సరాశ్రీ, రుద్రంపూరు, 8. కోనసీమ సుశీల, చిలుకలూరిపేట. 9. జె. రామారావు. బరంపురం, 10. పి. గంగారాజం, బొంబాయి.

11. కొల్లా అరుణా, విశాఖపట్టణం. 12. పంపన శ్రీనివాసరావు, శ్రీశైలం ప్రాజెక్టు. 18. బి. చంద్రకళ, పేరిందేవి. 14. ఎన్. రాజు, రుద్రంపూర్. 15. పోకా తిరుపాలు, ఆర్మీ. 16. కె. మాధవి, కాకినాడ. 17. కేశిరాజు క్రిష్ణ, దొడ్డిపట్ల. 18. పి. ఎల్. ఎన్. మూర్తి, అనంతపురం. 19. కోకా అన్నపూర్ణ, హైద్రాబాదు. 20. కె. సాంబశివరావు, ఏలూరు. 21. సీతాదేవి. వి, డొంకరాయి.

★

# చెప్తా వినండి?

1. అమెరికన్ శిల్పి గుట్జున్ బోర్‌గ్లమ్ నలుగురు అధ్యక్షుల ముఖాలు—వాషింగ్టన్, జెఫర్‌సన్, లింకన్, థియోడర్ రూజ్వెల్టు ముఖాలు దక్షిణ డకోటులోని బ్లాక్‌హిల్ మీద ఒకేఒక పెద్ద శిలాఖండం పై మలిచాడు. ఈ శిల్పంకోసం బోర్‌గ్లమ్ మరియు అతని కుమారుడు పర్వతము ముఖంమీద సుమారు 50 కోట్ల టన్నుల రాళ్ళు పగలగొట్టారు. ఈ నాలుగు ముఖాలు చెక్కటానికి వారికి 14 సం॥ పట్టినది. దాని ఎత్తు 21 మీటర్లు.

2. మన హౌరా వంతెన కట్టినప్పుడు ప్రపంచంలో కంతటికీ అది పెద్ద లివర్ వంతెన, రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో ఒకమూల బాంబులు పడుతున్నా దీని నిర్మాణం పూర్తి చేసారు.

3. ఘణపరిమాణంలో ప్రపంచంలో కంతటికీ పెద్దదిగా ఎన్నుకోబడే ఆనకట్టలలో నాగార్జునసాగర్, బియాడ్ డాములు ఎక్కువ భాగము కేవలము మానవ హస్తాలతో నిర్మితమైనవే.

4. సరికొత్తది, ఆసియాలోకెల్ల పెద్దది అయిన అణు విద్యుత్ కేంద్రము మన దేశములోని తారాపూర్‌లో ఉన్నది.

5. ప్రపంచ పెద్ద జలవిద్యుత్ కేంద్రాలలో ఒకటిగా ఎన్నదగిన బాక్రా మన దేశంలోనిది.

—గుంటూరి సుబ్బరాజు.


సుజనశ్రీ

స్సేట్ చందన్‌లాల్ ఆ రోజు జరిగిన తాకట్టు బాకీలన్నిటినీ లెడ్జరులో వ్రాయడం పూర్తిచేసి వాచీవంక చూసుకు న్నాడు. అప్పటికి టైం ఎనిమిది దాటింది. ఆ వీధిలో దుకా ణాలు మూసేస్తున్నారు చాలామంది.

చందన్‌లాల్ పొట్టిగా సన్నగా ఉంటాడు. తల నెరిసింది. అతడి వ్రాత చిన్నచిన్న అక్షరాలతో, అంకెలతో చూడటా నికి ముచ్చటగా ఉంది అతడికి మల్లె.

చందన్‌లాల్ తన ముందున్న పుస్తకం మూసేసి పుస్త కాల షెల్ఫ్‌లో పెట్టాడు. అదే వరుసలో వున్న మరో చిన్న బైండు పుస్తకాన్ని లాగాడు. అందులో ఒకపేజీ తెరిచాడు. కేవలం తాకట్టుబాకీలే కాక పెద్దపెద్ద వ్యక్తులకు హుండీల మీద అప్పిస్తుంటాడు, దస్తావేజులు తనదగ్గర తాకట్టుపెట్టు కుని మరికొందరికి ఇస్తాడు. అలాంటి వ్యక్తులలో డాక్టర్ రామారావు ఒకడు.

రామారావు తనవద్ద మూడుదఫాలుగా అప్పుతీసుకెళ్లాడు. నయాపైసా చెల్లువేయకపోగా, కనీసం వడ్డీ అయినా కట్టిన పాపాన పోలేదు. ఇప్పటికి రెండు నోటీసులు పంపాడు చందన్‌లాల్. మూడో నోటీసుకి గూడా జవాబు రాకపోతే కోర్టు కెడతానని ఆఖరినోటీసు వ్రాస్తున్నాడు అతడు.

అదే సమయంలో కారువచ్చి ఆగింది రోడ్డుమీద. అందు లోంచి ఒక వ్యక్తి కారు దిగి మెట్లెక్కి పైకివచ్చాడు.

చందన్‌లాల్ దగ్గర గుమాస్తాలెవరూ లేరు. ఎవర్ని పనిలో పెట్టుకున్నా, చందన్‌లాల్ దగ్గర పనిచేయలేక, నెల తిరక్కుండానే పారిపోయేవాళ్ళు.

"నమస్తే చందన్‌లాల్!" అన్నాడు ఆ వ్యక్తి.

"నమస్తే, నమస్తే! రండి డాక్టర్ రామారావ్!

కూర్చోండి!" అంటూ ఆహ్వానించాడు చందన్‌లాల్.

తను రాయబోతున్న నోటీసును పుస్తకంలో వుంచి, పుస్తకం మడిచి అవతలపెట్టాడు.

"హేమిటీ డాక్టర్‌సాబ్! మీకూ ఎన్ని నోటీసుల్ పంపాన్! మీరు మనిషే ఫికర్ లేదు!"

"ఎక్కడ భాయ్! ఈ రోగులతో తీరికే వుండడం లేదు."

రామారావు ఆజానుబాహువు. బలిష్టంగా ఉంటాడు. వయసు నలభై దాటింది. ఆదాయం పది అవుతే, ఇరవయ్ ఖర్చుచేస్తాడు. అందుకే తన ఇంటి తాలూకు దస్తావేజుల్ని పేట్ దగ్గర తనఖా వుంచి అప్పు తీసుకోవాల్సి వచ్చింది.

"లోగడ నీతో ఒక పేషెంట్ గురించి చెప్పాను గుర్తుందా? ఆమెకు వెనుకా, ముందూ ఎవరూ లేరు. టి.బి.తో నాదగ్గరకు చేరింది. ఆమెకు అవసరంగా డబ్బు కావాల్సి వచ్చింది. ఆమె పేర ఇల్లు ఉన్నది. ఆ ఇంటి తాలూకు పత్రాలు నీవద్ద ఉంచుకో! ఆమె వైద్యంకోసం డబ్బు అప్పుగా యివ్వు! ఈ ముసలి పేషెంట్లు డాక్టర్ల మీద కొత్తరకం బాధ్యతల్ని మోపుతుంటారు! ఏమంటావ్ మరి;" తను వచ్చిన పని వివరించాడు డాక్టర్ రామారావు.

"అది సరేనండీ! మీ బాకీ సంగతి ఏంచేశారు అని నే నడిగేది?"

"నీ బాకీ విషయం గుర్తుంది లేవయ్యా! ఇప్పుడు ప్రాక్టీసు అంతబాగా లేదు! పేషెంట్లు ఎక్కువే కానీ, అందరూ బేవార్స్ సరుకే! ఒట్టి మొగమాటం వెధవలు!"

"ఎన్నాళ్ళు పోయినా మీరా పాతపాటే పాడితే యెలా రామారావ్ భయ్యా? ఇప్పటికే మీకు బోలెడంత వ్యవధి

ఇచ్చాను. ఇంకాగూడా ఆగమంటే నా వ్యాపారం సాగే దెలాగు?"

"నీవు చెప్పేదీ నిజమే। కానీ ఈ ఒక్కసారికి గడు వి స్తే. ఎలాగో తంటాలుపడి కట్టేస్తాను బాకీ। ఇప్పుడు నా పేషెంటు తన ఇల్లు తనఖా పెడుతుందట। నిన్ను తీసుకు రమ్మని ఆమే పంపింది. ఆమె మంచంలో తీసుకొంటోంది. లేవలేదు మరి।"

"నేను వచ్చి ఏంచేయను? ఆమె ముక్కు మొగం నాకు తెలియకపోయె। అలాంటివాళ్ళందరికీ డబ్బు ఎలాఇవ్వను?" సేట్ నపిగాడు.

"నీ భయం పాడుగానూ। నీవెంట అయిదువందలు తేవయ్యా। దస్తావేజులు నీదగ్గరే ఉంచుకో। మిగతాది నిదానంగా ఆమెకు అవసరమైనప్పుడు ఇవ్వు. ఆమెకీ రాత్రి కొన్ని ఖరీదైన మందులు వాడితీరాలి। అందుకు డబ్బు యెంతయినా అవసరం! ఇక ఆలస్యం చేయక నీవు నా వెంటే బయలుదేరు।"

"అది సరేనండీ। ఈ పనికి మరెవర్నన్నా చూసుకో గూడదూ?"

"అరె చందన్‌లాల్। ఇంత శ్రమపడి ఆ క్లయింట్‌ని నీ చేతిలో ఎందుకు పెడుతున్నానంటావ్। ఆమె ఎక్కువ కాలం బ్రతకదు. అప్పుడు నీకు అయిదువందలకే, అయిదు వేల రూపాయల కిమ్మత్తు చేసే ఇల్లు దొరుకుతుంది. అయితే ఇందులో నాకు వెయ్యిరూపాయలు కమీషన్ యివ్వాలి సుమా। రొక్కం రూపేణా నాకివ్వక్కర్లేదులే। నేను నీ కివ్వాల్సిన బాకీలో జమకట్టుకో ఆ వెయ్యిరూపాయలు."

చందన్‌లాల్ ముఖాన చిరునవ్వు వెలిసింది. అతడు

లోపలకు వెళ్ళి అయిదువందలు లెక్కపెట్టి జేబులో పెట్టుకున్నాడు.

"మనం ఎంతదూరం పోవాల్సి ఉంటుంది. తొమ్మిది లోగా నేను ఇల్లుచేరాలి మరి''

"నా కారు తెచ్చానులేవయ్యా! త్వరలోనే తిరిగి వచ్చేయచ్చు."

''సరే పద!'' అంటూ చందన్‌లాల్ లైటు ఆర్పేసి, తలుపు మూసేశాడు.

డాక్టర్ రామారావు మెట్లు దిగుతున్నాడు.

ఏదో గుర్తుకువచ్చినవాడిలా చందన్‌లాల్ తలుపు తాళం తీసి లోపలకు వెళ్ళి లైటు వెలిగించాడు. కలం తీసుకుని కాగితంమీద యేదో గబగబ బరికేశాడు. ఆ కాగితాన్ని ప్యాడ్‌లో క్లిప్ క్రింద తగిలించి, ప్యాడ్‌ని టేబుల్‌మీద వుంచేశాడు.

లైటు ఆర్పేసి దుకాణం తాళాలు వేశాడు. క్రిందకు దిగి వచ్చి కారులో కూర్చున్నాడు రామారావు ప్రక్కనే!

* * *

కారు బయలుదేరింది. పావుగంట ప్రయాణించింది. ఊరు బయటగా పాడుబడిన భవంతిముందు ఆగింది. చెట్లూ చేమలూ అల్లుకుపోయి చూసేందుకే భయంకరంగా ఉంది ఆ ఇల్లు.

''ఇదే ఆ ఇల్లు. పాతదైతేనేం? బోలెడంత ఖాళీస్థలం? చవకలో కొట్టేయచ్చు సేఠ్‌జీ!'' అంటూ డోర్ తెరుచుకుని స్టీరింగు ముందునుంచి దిగాడు రామారావు.

చందన్‌లాల్ డోర్ తెరవటానికి ప్రయత్నించాడు. కానీ డోర్ రాలేదు.

"నే తెరుస్తాను ఉండండి!" అంటూ రామారావు కారు ముందుగా తిరిగివచ్చాడు. డోర్ తెరిచాడు.

డాక్టర్ రామారావు చేతిలో కత్తి చందన్‌లాల్ ఛాతీలో దిగబడింది. సానిటరీ టవల్‌ని కత్తిచుట్టూ అదిమిపెట్టి కత్తిని వెనక్కు లాగాడు. మరోసారి బలంగా కసిదీరా పొడిచాడు.

అరవబోయి నోరు తెరిచిన చందన్‌లాల్ తిరిగి నోరు మూయకుండానే, అతడి ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసి పోయాయి.

డాక్టర్ రామారావు సానిటరీ టవల్ మరోటి గాయానికి అదిమి ఉంచాడు, రక్తం క్రిందకు కారకుండా. తన చేతికి గ్లోజ్ తొడుక్కొని వున్నాడు గనుక తన వ్రేలి ముద్రలు ఎక్కడా పడకుండా జాగ్రత్తపడ్డాడు. సానిటరీ టవల్‌ని గాయానికి అదిమివుంచి, కత్తిని వెనక్కులాగాడు నెమ్మదిగా. నిజానికి సానిటరీ టవల్స్‌ని ఆడవాళ్లు బహిష్టు సమయాల్లో వాడతారు. అది నెత్తురుని బాగా పీల్చేస్తాయని డాక్టర్ రామారావుకు క్షుణ్ణంగా తెలుసుగనుక, తన పని సాఫీగా సాగిపోయేందుకై వాటిని వాడుకున్నాడు.

అతడిమీదగాని, అతడి కారుమీదగానీ ఒక్క రక్తపు బొట్టు పడలేదు. డ్రైవింగు సీట్లో కూర్చుని కారుని స్టార్ట్ చేశాడు.

కారు వేగంగా, స్పీడ్ లిమిట్‌ని అధిగమించి, ముందుకు దూసుకుపోతున్నది. చలికాలం అవటంవలన మంచు బాగా కమ్ముకుంది. దారికూడా సరిగా కనుపించటంలేదు. అయినా రామారావు, తను వెనుక యెవరో తరుముకొస్తున్నట్టుగా, అతివేగంగా పోనిస్తున్నాడు కారుని.

ఎదురుగా మరోకారు వచ్చింది. కొద్దిలో యాక్సిడెంటు తప్పిపోయింది. రామారావు స్టీరింగుని గిర్రున త్రిప్పి, కారుని ప్రక్కకు మళ్ళించాడు, వేగాన్ని తగ్గించకుండా. కారు రోడ్డు దిగి ఎదురుగా వచ్చిన కారుని తప్పుకుని మళ్ళీ రోడ్డెక్కింది. అవతల కారులో వున్న వ్యక్తి కోపంగా అరవటం వినబడుతోంది. తన కారు నెంబరు కనబడకుండా వెనక లైట్లను అంతకుముందే ఆర్పేశాడు రామారావు.

డాక్టర్ రామారావు క్రైం సాహిత్యాన్ని బోలెడంత చదివాడు. ప్రతి నవలలోనూ, హతుడి శవాన్ని ఎలా వదిలించుకోవాలా అనే సమస్య వస్తుంది. అక్కడే ప్రతి నేరస్థుడూ, పప్పులో కాలేస్తున్నాడు. ఎంత జాగ్రత్తగానో హత్యచేసి, చివరకు దొరికిపోతున్నాడు.

సేఠ్ చందన్‌లాల్ శవాన్ని ఆచూకీ దొరక్కుండా చేయటానికి తగిన ఉపాయాన్ని గురించే రామారావు చాలా రోజుల్నుంచి వెదుకుతూనే వున్నాడు.

ఒకసారి ప్రక్క ఊళ్లో పేషెంటుని చూసి వస్తుంటే, ఊరి బయటగా, నిర్మానుష్యంగా వున్న ప్రదేశంలో, పదిహేను అడుగుల ఎత్తున పాడబడ్డ సున్నపు బట్టీ, బట్టీకి ఇంకా కొంచెం ఇవతల ఈ భూతాల భవనం కనుపించినయ్. చందన్‌లాల్‌కి సెండాఫ్ ఇవ్వడానికి ఇదే అనువైన చోటు అని ఆనాడే నిశ్చయించుకున్నాడు.

చందన్‌లాల్ తన బాకీకోసం ఎప్పుడయితే ఒత్తిడి చేయసాగాడో, ఆనాటినుంచే డాక్టర్ రామారావు తన పథకాన్ని తయారుచేసుకోసాగాడు.

సున్నపుబట్టీకి కొంచెం దూరంలో కారుని ఆపాడు రామారావు. చందన్‌లాల్ శవాన్ని భుజానవేసుకుని, బట్టీ

పైకి వెళ్లే మెట్లవరుస ఎక్కి, పైకంటా వెళ్లాడు. శవాన్ని బట్టీలోకి విసిరాడు. బట్టీ అంచుల్న వున్న మట్టి పెళ్ళల్ని విరగదీసి, శవంమీదకు త్రోశాడు. ఇప్పుడు శవం ఒక మాత్రానికి చూస్తే కనబడదు.

తృప్తిగా చిరునవ్వు నవ్వుకున్నాడు రామారావు. ఇక ఆ బ్రహ్మదేవుడుకూడా శవం ఉనికిని కనుక్కోలేడు అను కున్నాడు గర్వంగా.

తన ఓవర్‌కోటునీ, చేతి గ్లోవ్స్‌నీ తీసి బట్టీలో పారే శాడు. తిరిగివచ్చి కారులో కూర్చున్నాడు. జేబులోంచి మరోజత గ్లోవ్స్ తీసి తొడుక్కున్నాడు.

కారు టౌన్‌వేపుగా వేగాన్ని పుంజుకుంది. హోటల్ అజంతాకి ప్రక్కసందులోకి కారుని మళ్ళించాడు. కారు లోంచి దిగి, ఆ సందు మలుపు తిరిగివచ్చి చందన్‌లాల్ దుకాణం తలుపు తెరిచి లోపలకు జొరబడ్డాడు.

పెన్‌టార్చి వెలుగులో ఎక్కౌంటు పుస్తకంలో తనకు చందన్‌లాల్ రాసిన నోటీసుని తీసి జేబులో పెట్టుకున్నాడు. తర్వాత ఐరన్ సేఫ్ తెరిచాడు. అందులోంచి తన దస్తా వేజు వెదికి తీసుకున్నాడు. లెడ్జర్ పుస్తకం వెదికి తీసుకు న్నాడు. తనపేర ఎక్కౌంటు వ్రాసివున్న పేజీని చింపేయా లనుకున్నాడు. కాని అలా చేస్తే, తనమీదే అనుమానం కలుగుతుంది తేలికగా. అందుకోసం పుస్తకాన్నే మాయం చేస్తే సరి.

అలాగే సేఫ్‌లోంచి తనొక్కడి దస్తావేజే తీసుకుంటే, ఆ పొరబాటే తనని పట్టించేస్తుందేమో! అందుకే సేఫ్‌లో ఉన్న కొద్ది క్యాష్‌నీ, దస్తావేజుల కట్టల్నీ, పుస్తకాలూ అన్ని టినీ చంకలో పెట్టుకున్నాడు.

ఇలా చేయటంవలన అనేకమంది ఋణబాధితులకు చందన్‌లాల్ పీడ శాశ్వతంగా విరగడ చేసినవాడౌతాడు. వాళ్ళంతా మనసులో తను చేసిన మేలుకి సంతోషిస్తారు. సేఫ్‌లోంచి తీసిన వాటిని కోటు లోపల దాచుకున్నాడు. సేఫ్‌లో మిగతా కాగితాల్ని వెదికాడు.

చందన్‌లాల్ పర్సనల్ అకౌంటు, ఏవో బిల్లులూ, రసీదులూ వున్నాయి. వాటి అడుగున చిన్న పుస్తకం మీద "భవర్‌లాల్" అని వ్రాసి వుంది. ఆ ఎక్కౌంటు పుస్తకంలోని పేజీల్ని తిరగేశాడు. ఎవరెవరివో పద్దులున్నయ్ అందులో. తన పేరు లేదని రూఢిచేసుకున్నాక దాన్ని అక్కడే పడేశాడు.

మెట్లు దిగివచ్చి కారు ఎక్కాడు మళ్ళీ. కారు కొంత దూరం ప్రయాణించి, అలంకార్ థియేటర్‌కి రెండు సందుల అవతల ఆగింది.

కారు దిగి నింపాదిగా అడుగులువేసుకుంటూ సినిమా హాలులోకి ప్రవేశించాడు. మొదటి ఆట వదిలేందుకు ఇంకా అరగంట టయిం వుంది.

గేటులో బాయ్ లేకపోవడంతో, రామారావు తృప్తిగా నిట్టూర్చి, లోపలకు వెళ్ళి తన సీటులో కూర్చున్నాడు.

సినిమా వదలంగానే, అందరితోబాటు డాక్టర్ రామారావు హాల్లోంచి బయటకువచ్చాడు. సినిమా ఆపరేటర్ కృష్ణమూర్తి గేటుదగ్గర నిలబడిఉంటే అతనితో రెండునిముషాలు పిచ్చాపాటీ మాట్లాడాడు.

అంతలో హాలు మేనేజరు కారులో వచ్చాడు. అతడూ రామారావుకి పరిచయస్తుడే!

"నమస్కారం డాక్టరుగారూ! సినిమాకొచ్చారా ఏం?"

అంటూ మేనేజరే పలకరించాడు.

"అవునండీ! ఈ మధ్య కనబడటమే లేదు మీరు? కులాసాయేనా?" డాక్టర్ రామారావు పరామర్శించాడు.

"మీదగ్గరకు రాకుండా వుంటే, మేం కులాసాగా వున్నట్టే లెక్క!" అంటూ మేనేజర్ నవ్వాడు.

అతడి విట్‌కి రామారావూ, కృష్ణమూర్తిగూడా నవ్వారు.

గుడ్‌నైట్ చెప్పి, డాక్టర్ రామారావు తన కారుకేసి నడిచాడు. హాల్లో జనం అంతా బయటకు వెళ్ళిపోయాక, అతడు ఇగ్నిషన్‌లో కీ త్రిప్పి, కారు స్టార్ట్ చేశాడు.

"సారీ! మీ టోకన్ ఇవ్వలేదు!" అంటూ బోయ్ పరుగెత్తుకొచ్చాడు.

జేబులోంచి కారు టోకన్ తీసి బాయ్ కిచ్చాడు. దాంతో బాటుగా, మరో రూపాయికాగితం వాడి చేతులో ఉంచాడు కాఫీ త్రాగమని.

బోయ్ సంతోషంగా నమస్కరించాడు.

కారుని రివర్స్‌చేసి, రోడ్డెక్కించాడు డాక్టర్ రామారావు. ఇల్లు చేరుకుని, కారుని గ్యారేజ్‌లో పెట్టి, యీల వేసుకుంటూ ఇంట్లోకి వెళ్ళాడు. తన కోటులోపల వున్న కాగితాల కట్టల్ని బాయిలర్‌లో కుక్కి నిప్పు అంటించాడు. అన్నీ తగులబడ్డాక, కర్రతో ఆ నుసిని కలబెట్టాడు పొడి అయిపోయేలా.

డ్రాయింగు రూమ్‌లోకి వచ్చి, విస్కీ బాటిల్ వంచి గ్లాసులో పోసుకున్నాడు.

* * *

అలంకార్ టాకీస్ ప్రక్కసందులోని కారు ట్రాఫిక్ అడ్డంగా ఉండడం చూశాడు బీటు కానిస్టేబుల్. అరగంట గడచినా ఎవరూ రాకపోవడంతో, కారు దగ్గరకు వెళ్ళి

హారన్ కొట్టాడు, ఓనర్ వస్తాడేమో అని. ఎంతసేపటికి ఎవరూ రాలేదు.

కానిస్టేబుల్‌కి అనుమానం వేసింది. టెలిఫోన్ బూతు లోకి వెళ్ళి పోలీస్ స్టేషన్‌కి రింగ్‌చేశాడు. "సార్! నేను టూనాట్‌త్రీని మాట్లాడుతున్నాను సార్! అలంకార్ టాకీస్ ప్రక్కసందులో కారు ఆగివుంది చాలసేపట్నుంచి. దాని ఓనర్ ఎవరూ కనుపించలేదు!"

"అలాగా! దాని నెంబరూ మోడలూ చెప్పు!"

కానిస్టేబుల్ సమాధానం వింటూనే ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర ఎగిరిపడ్డాడు. "గాంధీరోడ్డులో ఈ సాయంత్రం ఉంచిన కారు పోయిందని మనకు కంప్లెయింటు వచ్చింది. అదీ ఇదీ ఒకటే! నేనిప్పుడే వస్తున్నాను." అంటూ ఫోన్ పెట్టేశాడు.

రిక్షాలో ఎక్కి త్వరితంగా అలంకార్ టాకీస్ దగ్గరకు చేరుకున్నాడు.

"టూ నాట్ త్రీ! నీ అదృష్టం బాగుందోయ్! పోయిన కారు అచూకీని చిక్కించుకున్నావు!" అంటూ కానిస్టేబిల్‌ని మెచ్చుకొని కారుని డ్రైవ్ చేసుకుంటూ పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చాడు.

టార్చిలైట్ తీసుకుని కారు లోపల అంతా వెదికాడు. కాని అతడికి అనుమానించదగ్గదేమీ కనుపించలేదు. కారు దిగి డోర్ మూసేస్తుండగా అతడి కంటికేదో యెర్రగా కని పించింది. వంగి దాన్ని పరీక్షగా చూశాడు. కారు డోర్ లోపల యెర్రని మరక కనుపించింది. అది రక్తపు మరక! బ్లేడ్ తీసుకొచ్చి జాగ్రత్తగా మరక ఉన్నంత మేరా పెచ్చుని ఊడదీసి కవర్లో భద్రపరిచాడు.

'ప్రస్తుతానికి దీనికంత ప్రాముఖ్యం లేకపోవచ్చు! కానీ ఏవేళకు అవసరమౌతుందో!' అనుకున్నాడు మనసులోనే.

మర్నాడు ఉదయం మార్వాడీ యువకుడొకడు పోలీస్ స్టేషన్‌కి వచ్చాడు.

"సార్! మా మామ చందన్‌లాల్ కనబడడంలేదండీ!"

"చందన్‌లాల్ వివరాలు చెప్పు!" అని అడిగాడు రాజేంద్ర.

"ఆయన షరాబువీధిలో పాన్‌బ్రోకర్! అతడు నిన్న దుకాణం మూసేసిన తర్వాత ఇల్లు చేరలేదు. అతడి దుకాణం తెరచి చూస్తే, ప్యాడ్‌మీద ఈ ఉత్తరం కనుపించింది. వెంటనే మీకు తెలియజేస్తే మంచిదని మీ దగ్గరకు వచ్చాను!" అన్నాడా యువకుడు.

ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర అతడు అందించిన ఉత్తరాన్ని చదివాడు. "నా క్లయింటు డాక్టర్ రామారావు వచ్చాడు దుకాణం మూసేస్తుండగా—చందన్‌లాల్!"

"అయితే చందన్‌లాల్ ఇంటికిగూడా రాలేదా?"

"లేదండీ! అతడి భార్య ఆందోళన చెందుతోంది. ఆమెకు చెప్పకుండా ఎన్నడూ పొరుగూరు వెళ్ళలేదట అతగాడు."

"సరే! ఈ కాగితాన్ని మాదగ్గరే ఉంచు. చందన్‌లాల్ ఆచూకీ తీసి మీకు తెలియజేస్తాం."

మార్వాడీ యువకుడు వెళ్ళిపోయాడు.

* * *

పోలీస్ జీప్ డాక్టర్ రామారావు డిస్పెన్సరీ ముందు ఆగింది. ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర జీప్ దిగి లోపలకు వెళ్ళాడు.

"గుడ్ మార్నింగ్ డాక్టర్! సేఠ్ చందన్‌లాల్ కనుపించటంలేదని ఫిర్యాదు వచ్చింది. మీ రతన్ని ఆఖరిసారిగా ఎప్పుడు చూశారు?"

రామారావు నొసలు చిట్లించి చూశాడు. అతడి వెన్నులో భయం జరజర ప్రాకింది. చందన్‌లాల్ దగ్గర తనకు సంబంధించిన కాగితాలన్నిటినీ తను తగులబెట్టేశాడు. కనుక తను అతడి క్లయింటునని ఋజువుచేసే ఆధారాలు లేవు!

అయినా తను ఎంతో జాగ్రత్తగా, ఏ ఆచూకీ దొరక్కుండా 'పని' పూర్తి చేశాడు. ఈ పోలీసువాళ్ళు ఇంత త్వరగా తనను వెతుక్కుంటూ ఎలా వచ్చారా అని ఆశ్చర్యపోయాడు.

చందన్‌లాల్ తనకు తెలుసునని ఒప్పుకుంటే, ఈ పోలీసులు సవాలక్ష ప్రశ్నలు వేస్తారు. తీగలాగి డొంక అంతా కదిలిస్తారు. కాబట్టి తను ఏమయినా సరే బయటపడగూడదనుకున్నాడు.

"ఎవర్ని గురించి మీరు చెప్పేది? నా పేషెంట్లలో చందన్‌లాల్ అనే వారెవరూ లేరే?" డాక్టర్ రామారావు బుకాయించాడు.

"బాగా ఆలోచించండి డాక్టర్! మీరు నిన్న రాత్రి అతడ్ని కలుసుకున్నట్లుగా మావద్ద సాక్ష్యం ఉంది!"

రామారావు గతుక్కుమన్నాడు. "మీరు ఎవర్ని గురించి అడుగుతున్నారో ఏమోగానీ, చందన్‌లాల్ ఎవరో నాకు తెలీదు. అతడి ముఖం ఎలా ఉంటుందో గూడ నేను ఎరగను!"

"సరేసార్! కానీ మీరు నాతో ఒకసారి స్టేషన్‌దాకా రావాల్సి వుంటుంది!"

"ఇప్పుడెలాగు? పేషెంట్లు ఎంతమంది వెయిట్ చేస్తున్నారో మీరే చూశారుగదా?"

"ఫరవాలేదులెండి! ఏదో అర్జెంట్ కేస్ గురించి వెళ్తున్నట్లు చెప్పండి. మిమ్మల్ని ఓ అరగంటలో వెనక్కు పంపేస్తాం!"

డాక్టర్ రామారావు పోలీస్‌స్టేషన్‌లో ప్రవేశిస్తుండగా మరో మఫ్టీ కానిస్టేబుల్ డిస్పెన్సరీలోకి ప్రవేశించాడు.

"డాక్టరుగారు లేరా?"

"లేరండీ! ఏదో అర్జెంట్ కేస్ గురించి బయటకు వెళ్ళారు!" బోయ్ బదులుచెప్పాడు.

"ఎప్పుడొస్తారో తెలుసా?"

"అరగంటలో రావచ్చు! అలా క్యూలో బెంచీ మీద కూర్చోండి!"

"చూడబ్బాయ్! నాది చాలా అర్జెంటు కేస్! నన్ను నేరుగా కన్సల్టింగ్ రూమ్‌లో కూర్చోబెడుదూ!" అంటూ వాడికి చాటుగా ఒక రూపాయి అందించాడు.

"సరేసర్! మరీ మీరు అంత అర్జెంటు అంటే ఇంకేం చేస్తాం!" అంటూ అతడ్ని కన్సల్టింగు రూమ్‌లో కూర్చోబెట్టి బోయ్ బయటకు వెళ్ళాడు.

కానిస్టేబుల్ రామారావు డ్రాయరూ, టేబులూ, అల్మరా అంతా జాగ్రత్తగా శోధించాడు. మళ్ళీ ఎలా వున్న వాటిని అలానే సర్దేశాడు, తను వెదికిన జాడ తెలియకుండా. అతడికి అనుమానించదగ్గ కాగితాలేం కనబడలేదు.

తిరిగి బయటకు వచ్చాడు. బోయ్‌వంక చూస్తూ "డాక్టరుగారు ఇంకా రాలేదా? ఈలోపల కాఫీ త్రాగివస్తాను!" అని చెప్పి అక్కడనుంచి చల్లగా జారుకున్నాడు కానిస్టేబుల్.

మఫ్టీ కానిస్టేబుల్ పోలీస్‌స్టేషన్‌కి చేరుకునేసరికి, అక్కడో పెద్దమనిషి సార్జంటు పద్మనాభంతో వాదిస్తున్నాడు.

"కారునితెచ్చి పోలీస్‌స్టేషన్‌లోనే పెట్టాడు ఆ దొంగ యెవరో! లేకపోతే మీకై మీరు వెదికి పట్టుకుంటారా ఒక పట్టాన? కానీ నాకు కారుకన్న ముఖ్యం, ఆ దొంగ ఎవరో కావాలి. వాడి అంతు తేల్చుకోవాలి నేను!" అరుస్తున్నాడు కారు ఓనరు.

"అయ్యా! మీ కారు దొరికింది గదా! వేసుకునివెళ్ళండి! దొంగ దొరకంగానే మీకు కబురుపెడతాంగదా!" సార్జంటు మొత్తుకుంటున్నాడు.

"అది కాదయ్యా నే చెప్పేది! కారుని మా కళ్లెదుటే ఉంచుకుంటామనుకుంటే ట్రాఫిక్‌కి అడ్డం అని ఎక్కడో దూరాన పెట్టిస్తారు మీ పోలీసులు. తర్వాత ఏ ఎల్లయ్యో, పుల్లయ్యో వచ్చి కారుని దొంగిలిస్తారు. దొంగలకు ఉపయోగపడే రూల్సు ఏం రూల్సయ్యా మీవి!"

కారు ఓనర్‌ని సమాధానపరచి పంపేసరికి సార్జంటు పద్మనాభానికి తలప్రాణం తోకకు వచ్చింది.

"పోయిన కారు దొరికిందనే మనం సంబరపడుతున్నాం కానీ, ఆ కారుని హత్యకే ఉపయోగించారో, బ్యాంకు దోపిడీకే వాడారో కనుక్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఇప్పుడు" అన్నాడు ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర.

అతగాడికి మరో కొత్త విషయం స్ఫురణకు వచ్చింది. రాజేంద్ర స్నేహితుడొకడు పొరుగూరు వెళ్ళి వస్తున్నాడట తన కారులో. ఊరి బయటగా అతడి కారుకి మరో కారు ఎదురయిందట. ఎదురుగా వస్తున్న కారు చాలా రాష్‌గా వస్తున్నదట. రెండుకార్లూ ఢీకొనకుండా కొద్దిలో ప్రమాదం తప్పిపోయిందట. క్రితం రాత్రి క్లబ్‌లో ఆ స్నేహితుడు

రాజేంద్రకు ఆ విషయాన్ని వివరించి, ఓవర్‌స్పీడ్ పోయే వాళ్ళను కఠినంగా దండించాలని గూడ హెచ్చరించాడు.

స్నేహితుడు కారు గుర్తులు గూడ చెప్పాడట. అది గుర్తుకురాగా, ఆ కారు, ఇప్పుడు దొంగిలింపబడిన కారూ ఒకటే అనేందుకు సందేహం లేదు. హడావిడిగా పోతున్న ఆగంతకుడు తన కారు నెంబరు ప్లేటు కనబడకుండా ఉండాలని వెనుక, ముందూ లైట్లుగూడ ఆర్పేశాడు.

స్నేహితుడిచ్చిన సమాచారం ఆధారంతో, ఆ డాక్టర్ రామారావుని ప్రశ్నిస్తుండగానే, మరోజట్టు పోలీసుబృందం ఊరిబయటకు వెళ్లారు వ్యాన్‌లో. నేలమీద స్పష్టంగా కనుపిస్తున్న కారు టైర్ల గుర్తుల్నిబట్టి సున్నపుబట్టీలో విసిరి వేయబడిన చందన్‌లాల్ శవాన్ని వెలికితీశారు.

శవంపై హంతకుణ్ణి పట్టిచ్చే ఆధారాలేం దొరకలేదు.

చందన్‌లాల్ ఆచూకీ దొరికిందేకానీ, హంతకుణ్ణి దొరకబుచ్చుకునేందుకు ఎటువంటి ఆధారాలు దొరకలేదు. చందన్‌లాల్ రాసిపెట్టిన చీటిని బట్టి డాక్టర్ రామారావుని అనుమానించవలసి వస్తోంది, చందన్‌లాల్ దుకాణంలో కొన్ని పత్రాలూ, అక్కౌంటు పుస్తకాలూ మాయమవటంతో ఈ కేసు మరింత మిస్టరీగా తయారయింది.

ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర చందన్‌లాల్ రాసిన చీటిని చూపించాడు డాక్టర్ రామారావుకి.

"అతడేదో పిచ్చిరాతలు రాసుకుంటే, దానికి నేనెలా బాధ్యుడ్ని అవుతాను? ఇప్పటికీ నేను చెప్పేది నిజం ఇన్‌స్పెక్టర్! చందన్‌లాల్‌ని నేనెరగను!"

రాజేంద్ర కోపంగా అతడి కళ్ళల్లోకి చూశాడు. "అలా అయితే మీరు ఆ రాత్రి ఎనిమిదినుంచీ, పదిగంటలవరకూ ఎక్కడున్నారో ఋజువుచేసుకోగలరా?"

"తప్పకుండా! నేను అలంకార్ సినిమాలో వున్నాను! కానీ డిస్పెన్సరీ నుంచి తెమిలి బయటపడేసరికి అరగంట ఆట అయాక నేను హాల్లోకి వెళ్ళాను. అంటే సరిగ్గా ఏడు గంటలనుంచీ, తొమ్మిదీ ముప్పావు వరకూ నేను హాల్లోనే ఉన్నాను!"

"ఎలా వెళ్ళారు? నడిచా? లేక రిక్షాలోనా?"

"నా స్వంత కారుందిగా! అందులోనే వెళ్ళాను!"

"ఆ విషయం ఋజువుపర్చగలరా?"

"ఓ! తప్పకుండా!"

జీప్‌లో ఇద్దరూ అలంకార్ థియేటర్ చేరుకున్నారు.

గేట్లో బోయ్ డాక్టర్ రామారావుని గుర్తించి సెల్యూట్ చేశాడు.

"అవునుసార్! ఆరోజు వీరు ఇదే కారులో ఆట మొదలెట్టిన అరగంటకు వచ్చారు కారులో. ఆట వదిలాక తిరిగి వచ్చి కారుని తీసుకెళ్లారు! కారు టోకన్ ఇవ్వడం మరిచిపోతే, నేను వెంటబడి అడిగితీసుకున్నాను సార్!" బోయ్ సమాధానం చెప్పాడు.

"మీ సినిమా టికెట్టు ఉందా?" రాజేంద్ర అడిగాడు రామారావు వంక చూస్తూ.

"ఏమో! చెప్పలేను. పాత టిక్కెట్లు భద్రంచేసే అలవాటు లేదు నాకు! అయినా చూస్తాను ఉండండి!" అంటూ తెల్లకోటుజేబులో చెయ్యిపెట్టాడు రామారావు.

"ఆ ఉన్నదండోయ్!" అంటూ నలిగిపోయినటువంటి టికెట్ తీసి ఇన్‌స్పెక్టర్ చేతిలో పెట్టాడు.

"మీరు హాల్లోకి రావటంగానీ, పోవటంగానీ వెళ్లిపోవటం ఇంకా యెవరైనా చూశారా?"

"చూడకేం? సినిమా ఆపరేటర్ కృష్ణమూర్తి. యింకా హాలు మేనేజరూ చూశారు. వాళ్ళతో మాట్లాడాను గూడా!"

"వాళ్ళనిగూడా కలుద్దాం రండి!" అంటూ ఇన్స్పెక్టర్ హాలు మేనేజరు గదివైపు నడిచాడు.

డాక్టర్ రామారావు కోపంగా చూశాడు. "నాతో పరాచికాలు పెట్టుకోకండి ఇన్స్పెక్టర్! ఈ హత్యకూ నాకూ యెలాంటి సంబంధమూ లేదు! తెలుసా?"

"ఇంతవరకూ లేదనే అనుకుంటున్నాను. మీకేం ప్రమేయం లేదని ఋజువు పరుచుకోవటానికే నా యీ ప్రయత్నమంతా! మీకు ఇష్టమయితే నాతో సహకరించండి! లేదా మానుకోండి!"

"అఫ్కోర్స్! మీతో సహకరించటానికి నా కెలాటి అభ్యంతరమూ లేదు ఇన్స్పెక్టర్! కానీ అవతల పేషెంట్లు వెయిట్ చేస్తుంటారు! అందుకే నా ఆతృత!" రామారావు కొంచెం వెనక్కు తగ్గాడు.

హాలు మేనేజరు ఆ సమయంలో ఆఫీసురూమ్లోనే ఉన్నాడు. రాజేంద్ర అతడికి పరిస్థితిని టూకీగా వివరించి చెప్పాడు.

"డాక్టరుగారూ! రాత్రి మొదటి ఆట సినిమాకి వచ్చానని చెబుతున్నారు. ఆ స్టేట్మెంట్ చెక్ చెయ్యటానికి వచ్చాను. సినిమాకథను టూకీగా చెప్పండి డాక్టర్. అది కరెక్టు అవునో కాదో మేనేజర్ ధృవపరుస్తారు!"

రామారావు నవ్వాడు. "మంచి పరీక్షే పెట్టారు ఇన్స్పెక్టర్! సినిమా అంతా మక్కీకి మక్కీ, మాటకు మాటా ఎవరూ చెప్పలేరు! కనుక కథను క్లుప్తంగా చెబుతాను" అంటూ క్రితంరాత్రి సినిమా కథను వివరించాడు నెమ్మదిగా.

అంతా విని మేనేజరు తలూపాడు. "వారు చెప్పింది కరెక్ట్ ఇన్‌స్పెక్టర్ సార్! ఇప్పటికయినా ఆయన రాత్రి సినిమాలో ఉన్నారంటే నమ్ముతారా?"

"ఈ పిక్చర్ ఎన్నాళ్లనుంచి ఆడుతోంది?" రాజేంద్ర హ్యాట్ సవరించుకుంటూ అడిగాడు.

"వారం రోజుల్నుంచి!"

"కనుక ఇంతకుముందొకసారి వచ్చి ఇదే సినిమాని చూసి ఉన్నా వుండచ్చు గదా?"

"అంతే? ఈ వారం రోజుల్లో ఈ ఆటకు రాలేదని కూడా ఋజువుపర్చాలా మీకు? మీ అనుమానాల్ని బ్రహ్మ దేవుడుగూడా తీర్చలేడు ఇన్‌స్పెక్టర్!"

ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర చిరునవ్వు నవ్వాడు. "అదికాదు డాక్టర్! మీరు సినిమాకు అరగంట లేటుగా వచ్చానని చెబుతున్నారు. కానీ ఆట మొదటినుంచీ యెలా చెప్పగలిగారు?"

డాక్టర్ రామారావు భుజాలెగరేశాడు. "నేను ఆలస్యంగా వచ్చినమాట వాస్తవమే! అయినా మిగతా సినిమా చూశాక, ముందు ఏం జరిగిందో ఊహించటం ఏమంత కష్టంకాదే?"

హాలు మేనేజర్‌గూడ రామారావుని సమర్థించాడు.

"నేను ఋజువుచేయటానికి ప్రయత్నించడం గూడ ఈ పాయింటు గురించే! ఈయన టిక్కెట్టు కొనుక్కుని; లోపలకు వచ్చాడు. అరగంట కూర్చుని, తర్వాత బయటకు వెళ్లిపోయి ఆట వదిలేలోగా తిరిగి వచ్చివుండచ్చుగదా?" రాజేంద్ర అనుమానంగా చూశాడు.

"మిమ్మల్ని నమ్మించటం చాలా కష్టంసార్" మేనేజర్ నవ్వుతూ అన్నాడు.

"డాక్టరుగారూ! ఇక మీరు వెళ్ళవచ్చు! మీకు శ్రమ ఇచ్చాం!" అన్నాడు ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర లేస్తూ.

"బ్రతికించారు! ఇప్పటికే అవతల నా పేషెంట్లు తిట్టుకుంటూ ఉంటారు!" అంటూ రామారావు అక్కడ్నుంచి బయటపడ్డాడు.

*　　　*　　　*

ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర నిరుత్సాహపడలేదు. అతడి అనుమానం డాక్టర్ రామారావు మీదకే పోతోంది. కానీ అతడే హంతకుడని ఋజువుచేసేందుకు సాక్ష్యాలు ఏవీ లభించలేదు ఇంతవరకూ. రామారావు పకడ్బందీగా ఎలిబీని సృష్టించుకున్నాడు. దాన్ని ఛేదిస్తే తప్ప ఈ హత్య చేసినవాడ్ని దొరకబుచ్చుకోవటానికి వీల్లేదు అయితే అతడి ఎలిబీని ఛేగించేదెలా?

సేఠ్ చందన్‌లాల్ దుకాణానికి వెళ్ళాడు రాజేంద్ర. అక్కడున్న పుస్తకాల్నీ, కాగితాల్నీ ఓపిగ్గా తిరగేశాడు. అక్కడ అతడికి సహాయపడేవేవీ దొరకలేదు.

అకౌంటు పుస్తకాల్లో చిన్న లెడ్జర్ మాత్రం అతడ్ని ఆకర్షించింది. దానిమీద "భవర్‌లాల్" అని వ్రాసి ఉంది. లోపల ఏవేవో పేర్లూ, వాళ్ళకి అప్పుఇచ్చిన మొత్తాలు, జమకట్టిన లెక్కలూ ఉన్నయ్.

ఆ పేర్లలో డాక్టర్ రామారావు పేరు ఎక్కడన్నా ఉందేమో అని వెదికాడు. కానీ ఆ పేరే లేదు అకౌంటు పుస్తకంలో.

ఆ లెడ్జర్‌ని తీసుకుని జేబులో వేసుకున్నాడు ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర.

పోలీస్ స్టేషన్‌కి వెళ్ళేసరికి కానిస్టేబుల్ రాజారావు మఫ్టీలో వున్నాడు అక్కడ.

"మిస్టర్ రాజారావ్! ఈ అకౌంటు పుస్తకం ఎవరిదో ఏమిటో ఆరా తీయాలి!" అంటూ "భవర్‌లాల్" అకౌంటు

పుస్తకాన్ని అతడి చేతిలో పెట్టాడు.

రాజారావు సైకిలెక్కి హడావిడిగా వెళ్ళిపోయాడు.

పోలీస్ స్టేషన్లో కూర్చుని ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర. సార్జంటు పద్మనాభంతో హత్య గురించి చర్చించసాగాడు.

"ఈ హత్య రామారావే చేశాడనటానికి ఎలాంటి సందేహం లేదు. ముందు జాగ్రత్తపడి పకడ్బందీగా ఎలి బీని సృష్టించుకున్నాడు. అదే సినిమాని అతడు రెండు మూడు రోజుల క్రితం చూసి ఉంటాడు. హత్య జరిగిన రాత్రి మళ్ళీ అదే ఆటకు వచ్చాడు. తన కారుని హాల్లోనే ఉంచి, సినిమా జరుగుతూండగానే బయటకు వెళ్ళి హత్య చేసి వచ్చివుండాలి."

"అంతే జరిగి వుంటుంది సార్!"

"అయితే రామారావు తను చందన్‌లాల్‌నే ఎరగనని బుకాయిస్తున్నాడు గదా?"

"అతడు అబద్ధం చెబుతున్నాడని మనం ఋజువుపర్చ గలిగితే ఈ కేసు ముగిసినట్టే గదా!"

రాజారావు ఒక గంట తర్వాత హడావిడిగా లోపలకు వచ్చాడు "భవర్‌లాల్" అకౌంటు పుస్తకంతోబాటు "చందన్‌లాల్" అని వ్రాసి వున్న మరో పుస్తకాన్నిగూడ ఇన్‌స్పెక్టర్ ముందు వుంచాడు.

"ఏమిటిది?" ఇన్‌స్పెక్టర్ ఆశ్చర్యంగా చూశాడు.

"చందన్‌లాల్ వురఫ్ భవర్‌లాల్‌కి రెండుచోట్ల వ్యాపారం వుంది. షరాబు బజారులో చందన్‌లాల్ అనే పేరుతో వడ్డీ వ్యాపారం చేస్తున్నాడు. మెయిన్‌రోడ్డులో "భవర్‌లాల్" అనే పేరుతో వడ్డీవ్యాపారం దుకాణం ఉంది!"

ఇన్‌స్పెక్టర్ రాజేంద్రకు సంగతి అర్థం అయిపోయింది.

"ఓ ఎలాగైనా చందన్‌లాల్ జిత్తులమారిలాగున్నాడే! చందన్‌లాల్ దుకాణంలో భవర్‌లాల్ అక్కౌంటు పుస్తకాన్నొకదాన్ని దాచాడు. అలాగే చందన్‌లాల్ అక్కౌంటు పుస్తకాన్ని భవర్‌లాల్ దుకాణంలో వుంచాడు. ఇక రామారావు ఎలా దొరక్కుండా పోతాడో చూస్తాను" అంటూ చందన్‌లాల్ అక్కౌంటు పుస్తకం తెరిచాడు.

డాక్టర్ రామారావు ఖాతా 16వ పేజీలో దొరికింది.

"జనవరి 18—డాక్టర్ రామారావు కిచ్చింది అయిదు వేలు!

ఏప్రిల్ 30—డాక్టర్ రామారావు బాకీ తాలూకు వడ్డీ మూడువందలు. ఏమీ జమవేయలేదు.

జులై 1—రామారావు బాకీ వడ్డీ ఆరువందలు. ఏమీ జమవేయలేదు.

జులై 12—రామారావుకు అప్పు యిచ్చింది వెయ్యి రూపాయలు.

ఆగస్టు 11—రామారావునుంచి జమ - మూడువందలు.

డిసెంబరు 31—రామారావు బాకీక్రింద అయిన వడ్డీ - ఎనిమిదివందలు. ఏమీ జమవేయలేదు.

జనవరి 20—మొదటి నోటీసు.

ఫిబ్రవరి12—రెండో నోటీసు.

—ఆఖరుదీ, మూడో నోటీసు."

మధ్యలో ఒకచోట రెవిన్యూస్టాంపు అంటించి, దానిమీద డాక్టర్ రామారావు సంతకంగూడ ఉంది. ఆగస్టు 11న మూడువందలు జమచేసిన చోట!

ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర పుస్తకం మూసేసి, కుర్చీలోంచి లేచాడు. "సార్జెంట్! బేడీలు తీసుకుని బయలుదేరు!" అని అరిచాడు.

★

# హమేషా హంగామా

## "21 వజ్రాలు"

రచన: కె. హృదయరాజు

ఒరే తిక్కయ్యా. మనదగ్గర వజ్రాలు వున్నట్లు యెవడికయినా-కనీసం చీమకయినా తెలిసిందా—కాటేసి తీసుకుపోతుంది. జాగ్రత్త. ఈ రహస్యం మన ఇద్దరిమధ్యనుండి వేరేచోటికి చేరకూడదు - జాగ్రత్త. దురాశతో నేనయినా ఏమయినా చేస్తానేమో జాగ్రత్త!'' కళ్ళు త్రిప్పుతూ చెప్పాడు శాయి.

తల త్రిప్పాడు తిక్కయ్య.

''అరెరె! ఒరే శాయీ. ఎలారా పోలీసుస్టేషను దగ్గరకు వస్తుంది. పదరా-ఆవేపునుండి వెళ్దాం'' గాభరాగా అన్నాడు తిక్కయ్య.

"అమ్మో-పదరా'' అడుగు వెనుకకు పడింది శాయికి.

వాళ్ళ మాటలు విని వస్తున్న ఎంకయ్య— ''వీళ్ళకు వజ్రాలెక్కడివి? ఎన్ని ఉన్నాయి?'' అన్న ఆలోచన చేయసాగాడు.

ఎదురుగా వస్తున్న పోలీసుని చూచి, ''అమ్మ బాబోయ్ మనల్ని గారంటీగా పట్టుకుంటాడురా. మనదగ్గర వజ్రాలున్నాయిగదా, అవి మెరుస్తుంటాయి. వాటితోబాటు....''

''ష్! మాట్లాడకురా-గట్టిగా. పద.'' అంటూ వెనుకకు తిరిగారు యిద్దరు.

తమ వెనుకే వస్తున్న ఎంకయ్యను చూచి. "అమ్మో నువు మా వెనుకే వస్తున్నావా? మా మాటలన్నీ వినేశావా?" గాభరాగా, భయంగా అడిగాడు తిక్కయ్య.

ఎంకయ్య తల ఊపాడు నవ్వుతూ.

"అయ్యో-తిక్కా, యెలా?" ఉపద్రవంగా పిలిచాడు శాయి.

"ఏ? మేమేం మాట్లాడుకుందీ చెప్పగలవా?" ధైర్యంగా అడిగాడు తిక్కయ్య.

"ఓ. మీరూ...."

"ఆగు." అరిచి. "వద్దులే. ఆ విషయం యెవరికీ చెప్పక." అంటూ జేబులోంచి ఐదురూపాయల కాగితాన్ని తీసి యిచ్చాడు శాయి.

"నిజంగా వీరిదగ్గర వజ్రాలున్నాయి." అనుకున్నాడు ఎంకయ్య. వారు చూస్తూండగా ప్రక్కకు వెళ్ళినట్టు వెళ్ళాడు ఎంకయ్య.

ఎంకయ్య వెళ్ళిపోయాడని తెలియగానే పరుగున మరో సందులోకి వెళ్ళారు తిక్కయ్య, శాయి.

ఎంకయ్య మళ్ళీ తొంగి చూసేసరికి తిక్కయ్య. శాయి కనబడకపోయేసరికి ఆందోళన పడ్డాడు. చేతిలోని వజ్రాలు పోగొట్టుకున్నట్లు బాధపడ్డాడు. ఆ బాధతోటి చుట్టుప్రక్కల సందులన్నీ తిరిగాడు. వాళ్ళు కనబడలేదు.

"ఒరే తిక్కా, నాకు భయంగా వుందిరా, మనం ఈ ఊళ్ళోనే వుంటే సాయంత్రానికి మనం పోలీసులచేతుల్లో ఉంటాం. అందుకని ..."

"అందుకని....?" శాయి మాటలు పూర్తికాకముందే అడిగాడు తిక్కయ్య.

"బస్సెక్కి వేరే ఊరెళ్దాం పద" భయంగా చూస్తూ అన్నాడు శాయి.

ఇద్దరూ బస్టాండుకు వచ్చారు.

*　　　　*　　　　*

"సార్-సార్. మరే....మరే...."

తాపీగా సిగరెట్ కాలుస్తూ, కాళ్లు ముందుకు చాపి, ఈజీ చేరే అన్నట్టు కుర్చీలో పడుకొనివున్న ఇన్‌స్పెక్టర్ ఇసాక్-'సార్-సార్' అనేసరికి చికాగ్గా కళ్లు సాంతం తెరచి, ఎదురుగా నున్న వ్యక్తిని చూసి "ఎస్, వాట్?" అన్నాడు.

"సార్. మరే....మరే.... నేనూ....మరే....సార్....మరే...."

"నాన్సెన్స్. ఏంటయ్యా మరే. కాన్ మరే." విసుగ్గా అరిచాడు ఇన్‌స్పెక్టరు.

"కాదుసార్. వజ్రాలు. మరే....మరే...." మళ్లీ తడబడ్డాడు.

"వాట్. వజ్రాలు" ఇన్‌స్పెక్టర్‌కు అర్థంకాలేదు.

"కాదుసార్-వజ్రాలు— ఇద్దరిదగ్గర వున్నాయి. వాళ్లు మాట్లాడుకుంటూ వెళ్తుంటే—నేను విన్నాను."

"ఆఁ. ఏం మాట్లాడుతుంటే— ఎక్కడ?" ఆత్రంగా అడిగాడు ఇన్‌స్పెక్టర్, కుర్చీలో నిటారుగా కూర్చుంటూ.

"ఇక్కడే సార్. ఈ ప్రక్కసందులో. వాళ్ల మాటలు నేను విన్న సంగతి వారికి తెలిసి, "ఎవరితో చెప్పకు." అని ఐదురూపాయలిచ్చాడు—వారిలో ఒకడు. వారిని దొంగ చాటుగా చూద్దామని ప్రయత్నించాను. అంతలో వారు మాయమైపోయారు." జేబులోంచి ఐదురూపాయల కాగితాన్ని తీసి చూపిస్తూ చెప్పాడు ఎంకయ్య.

''వన్నాట్ఫోర్.'' పిలిచాడు ఇన్‌స్పెక్టర్.

వన్నాట్ఫోర్ వచ్చాడు.

''వన్నాట్ఫోర్. ఆ వజ్రాలు చేతబట్టుకొని వెళ్ళిపోయిన వారిని గాలించాలి. వీడి కంటబడి, తప్పించుకుపోయారు. ఇంకా పొలిమేరలయినా దాటి ఉండరు. వాళ్ళను పట్టుకొని అసలు ఆచూకి తెలుసుకోవాల్సిందే. పద. జీపు రెడీచెయ్యి'' లేచి, హ్యాట్ తగిలించుకున్నాడు.

''ఆఁ. అవును సార్. వారే ఏమో. నేను వస్తూంటే ఇద్దరు తిక్కముండాకొడుకులు వున్నట్లున్నారు - వారు నన్ను చూచి దూరంలోనే ప్రక్కసందులోనికి పారిపోయారు. నే నెవరో అనుకున్నాను సార్, పద సార్!'' వెంట వెళ్ళడానికి సిద్ధమయ్యాడు ఆ పోలీసు.

* * *

''ఒరే, తిక్కా! వాడు మనవేపే చూస్తున్నట్టున్నాడురా. నాకు భయంగా ఉందిరా.''

''శాయీ, నువ్వు గట్టిగా ఏమీ మాట్లాడకురా. వాడు నిజంగా మనమీద అనుమానపడినట్టయితే మనం ఖాళీ. మన వజ్రాలు ఖాళీ. సైలెంటుగా ఉండు.'' చెవులో చెప్పాడు తిక్కయ్య.

బస్సు ఆగింది-దాని ప్లాట్‌ఫారమ్ మీద.

''తిక్కా, ఇదేం ఊరురా'' అడిగాడు శాయి.

''ఊరు పేరు మనకెందుకురా. దిగరా'' అంటూ లేచాడు తిక్కయ్య. శాయి కూడా లేచాడు. ఇద్దరూ దిగారు.

బస్సు వెళ్ళిపోయింది. బజార్లోకు నడిచారిద్దరూ. ''ఒరే తిక్కా. ఇప్పు డవి యెక్కడ అమ్ముదాంరా.'' అడిగాడు శాయి.

"కంసాలి దగ్గరకు వెళ్దాం" అన్నాడు తిక్కయ్య.

"ఛ! ఇదేం బంగారం అనుకున్నావా. ఇది బంగారాన్ని తలదన్నే వెలకలదిరా. పెద్ద వజ్రాల అంగడికి పోవాల. సినిమాల్లో చూపెడ్తారు చూడూ. ఆ(....దేంట్లో అంటే.... ఆ( 'ధర్మా'లో. ప్రాణ్‌గాడు పోతాడు చూడు. అలాటి దాంట్లో వెళితే మనకు ధర కుదురుతుంది. వేలువేలు వస్తాయి. నీకో కారు, నాకో కారు. ఇరవై ఒక్క వజ్రా లంటే మాటలా. పద. ఏదయినా పెద్ద కొట్టులోకి వెళ్దాం!" ఆలోచన చెప్పాడు శాయి.

"సరే—పద. రేయ్! ఆగు. ఇలా పోతే మనలను స్మగులర్లు అనుకుంటారు. మంచి కోటు, హాటు, బెల్టు, బూటు వేసుకొని వెళ్తే, ఓ రిక్షాలో....కాదుకాదు టాక్సీలో అప్పుడు మన ఘరానా జామ్‌జామ్ రా. చాకలినాయాలి దగ్గరకు పోయి గుడ్డలు బాడుగకు తీసుకుందాం" చెప్పాడు తిక్కయ్య.

అనుసరించాడు శాయి.

ఇద్దరూ ఓ లాండ్రీలోకి వచ్చి రెండు సూట్లు బాడుగకు తీసుకున్నారు. పబ్లిక్ లెట్రిన్‌లోకి దూరి గుడ్డలు మార్చుకు న్నారు. బజార్లోకి వచ్చారు. రెండు బ్రిటీష్ స్టైల్ హ్యాట్స్ తీసుకొని పెట్టుకున్నారు. ఫుట్‌పాత్‌లో ప్లాస్టిక్ షూలు రెండు జతలు తీసుకొని వేసుకున్నారు. సాక్సులు లేకపోతే మానిలే అనుకున్నారు. టాక్సీని పిలిచారు.

నల్లని టాక్సీలో తెల్లని సూట్లో జ్యూయెలరీషాప్‌కు వెళ్ళారు.

సేట్ కుందన్‌లాల్ సూట్లో ఉన్నటువంటి దొరలను అమిత ఆదరము చూపిస్తూ ఆహ్వానించాడు. స్పెషల్ టీ తెప్పించాడు.

"ఇన్ని నాళ్లు మీదికి కళ్ళకు మాది షాపు అగుపడలేదు. ఇప్పుడు అగుపడింది. మీకు దయకలిగింది. మాకు నసీబ్ సమీపించింది" అన్నాడు సేట్ టీ కప్పును ట్రేలో ఉంచుతూ.

"మీరు వజ్రాలు కొంటూ ఉంటారా? అమ్ముతూ ఉంటారా? రెండూ చేస్తూ ఉంటారా?" అడిగాడు శాయి.

"మాదికి రెండూ వ్యాపారం చేస్తాం సాబ్. అమ్ముతాం, కొంటాం." వినయంగా చెప్పాడు శేట్.

"ఏవి? మీ వజ్రాలు చూపించండి." తిక్కయ్య అడిగాడు.

"అట్లానే సాబ్." అంటూ లోపలికి వెళ్ళి చిన్న పెట్టెలు నాలుగు తెచ్చి, విప్పి, తీసి, చింతగింజంత పరిమాణపు వజ్రాలను చూపించి వెల చెప్పాడు సేట్.

"ఇంతవెల ఉందా!!!" ఆశ్చర్యంగా అడిగారిద్దరూ.

"అవును. సాబ్. మీరు వజ్రాలు కొంటానికి వచ్చారా? లేక అమ్మటానికి వచ్చారా?" అడిగాడు సేట్.

"మేం వజ్రాలు అమ్మడానికి వచ్చాం. అయితే మా వజ్రాలు ఇంతింత లావులేవు. చిన్నవి. చిన్నవి. ఏఫ్రికావి. ఆఁ. మేము చాలా దూరాభారంనుంచి వస్తున్నాం. చాలా విసిగిపోయాం. మాకు రెస్టు కావాలి. ఆపైన మీకు చూపిస్తాం," అన్నాడు శాయి.

"రాండి. మాది యిల్లు మీది." అంటూ ఇంట్లోకు ఆహ్వానించాడు సేట్. వారిని ఇంటిలోపల వదిలివచ్చి ఫోన్ అందుకున్నాడు, అంతకుముందే ఇన్‌స్పెక్టర్ చేసిన హెచ్చరికను దృష్టిలో పెట్టుకొని.

* * *

పోలీస్ స్టేషన్‌లో కుందన్‌లాల్, తిక్కయ్య, శాయి ఉన్నారు.

ఆఖరి దమ్ము పీల్చి. "వజ్రాలు యెక్కడ?" అన్నాడు ఇన్‌స్పెక్టరు.

ఇద్దరూ "మాకు తెలియదు" అన్నారు.

"మరి కుందన్‌లాల్ దగ్గర చూపించిన వజ్రాలు ఏవి? ఎక్కడివి?"

"అవి మావే. అయితే........" ఆపారు తిక్కయ్య, శాయి.

"ఆఁ. అయితే....?" కోపంగా అడిగాడు ఇన్‌స్పెక్టర్ ఇసాక్.

"తిక్కయ్య, శాయి పలుకలేదు.

"వన్నాట్‌ఫోర్ చెక్" అన్నాడు.

వన్నాట్‌ఫోర్ వచ్చి జేబులు తడిమి. ఓ చేతిగుడ్డ ముడి వేసి ఉండటం చూచి, విప్పదీయబోయాడు.

"ఇవి నిజంగా మావేసార్. ఈ వజ్రాలు మేం రెండు వందల రూపాయలకు కొన్నాం." ఏడ్చారు శాయి, తిక్కయ్యలు.

ఆశ్చర్యంగా ఇన్‌స్పెక్టర్ వచ్చి ఆ ముడి విప్పదీశాడు.

విస్మయంగా చూచాడు కుందన్‌లాల్.

ఆ చేతిగుడ్డలో ఓ పాత స్విస్‌మేడ్ ఫిఫ్టీ ఇయర్స్ ఓల్డ్ టొంటీవన్ జ్యూయెల్స్ గల పాత చేతిగడియారం ఉంది.

"మీ వజ్రాలేవి?" అడిగాడు ఇన్‌స్పెక్టర్ - ఆశ్చర్యంగా.

"అందులో ఇరవై ఒక్క వజ్రాలున్నాయట. ఒక్కొక్కటి చాలా ఖరీదుచేస్తాయని రెండువందలిచ్చి కొన్నాం. వీళ్ళకు అమ్మి షావుకార్లు అవుదాం అనుకున్నాం. ఇపుడు

మా వస్త్రాలన్నీ మీరే తీసుకుంటున్నారు." ఏడ్చారు శాయి, తిక్కయ్యలు.

"యూ ఫూల్స్" అరిచాడు ఇన్‌స్పెక్టర్. ★

# రాజధానిలో మోసాలు

రచన: చావా రామకోటి

కల్పన చాలా అందమైన పిల్ల, టీచరు ఉద్యోగం చేస్తూంది. ఆమె భర్త వామనరావు ఓ ప్రభుత్వ కార్యాలయంలో గుమస్తా. వాళ్ళ అన్యోన్య దాంపత్యం వాళ్ల అధికారికి సరిపడక ఇరువురిని చెరొక చోటికి బదిలీచేశాడు.

నవదంపతులు విరహం భరించలేకపోయారు. చిన్న ఉద్యోగులు రెండు కాపురాలు నడపటం కూడా కష్టం. తమ కష్టాలు పై అధికారులకు మనవిచేసుకుందామని, హైదరాబాదుకు బయలుదేరారు పైరవీకి.

హైదరాబాదు మహాపట్టణం. నవీనపద్ధతులలో మోసాలు జరుగుతుంటాయి. ఆ క్రొత్త దంపతులు పట్టణానికి కూడా క్రొత్తే. ఎంతో అనుభవం ఉన్నవారే ఇక్కడ ధక్కా మొక్కీలు తింటారు.

జిల్లాలనుండి నగరానికి వచ్చేవారు గౌలిగూడా బస్సు స్టాండు వద్ద సైకిల్‌రిక్షా, ఆటోరిక్షాతో మొదలుకొని, సినిమా హాలు టిక్కెటువరకూ ఎన్నో మోసాలు యెదుర్కోవాల్సి వుంటుంది.

క్రొత్తవారెవరైనా ఆటోరిక్షా యెక్కి కోఠీ వెళ్ళాలంటే, చార్మినార్ తీసుకవెళ్లి అక్కడనుండి హిమాయత్‌నగర్ వయా బషీర్‌బాగ్ తీసుకవచ్చి, తరువాత కోఠీ తీసుకవెళ

తాడు. తెలిసినవారెవరైనా 'ఇలా యెందుకు తీసుకవెళు తున్నావ'నడిగితే, ఇటునుండి దగ్గర త్రోవ వుందంటాడు.

టిక్కెటు దొరక్క తిరిగి వస్తుంటే "సార్! నా స్నేహి తుడికోసం టిక్కెటు తీసుకున్నాను. అతను రాలేదు. ఒకే టిక్కెటు వుంది. మీకు కావాలా?" అంటాడు.

ఆశతో అసలు రేటుకు ఇస్తున్నాడు కదా అని త్వరపడి ఎగబడి అతనిదగ్గర కొని లోనికి వెడితే గేటువాడు రానీ యడు— కారణం! అది క్రిందటివారం ఆడిన సినిమా టిక్కెటు.

క్రొత్త క్రొత్త పద్ధతులతో తమాషా అయిన మోసాలు. మనముందు వెళుతున్నవాడు జేబునుండి తళతళలాడే ఒక కడ్డీని జారవిడుస్తాడు. అతని వెనుకగా వెళ్లేవాడు చప్పున దాన్ని తీసి చేతిలో దాచుకుంటాడు. తన జేబునుండి యేదో వడిందనే ధ్యాసకూడా లేకుండా ముందువాడు అలాగే వెళతాడు.

ఆ కడ్డీ దొరికిన రెండవవాడు మనదగ్గరకు వస్తాడు. "సార్! సరిగా చూడండి. ఆ ముందు పోయినవాడు పోగొట్టుకున్నాడు. ఇది బంగారమేనంటారా?"

యాంత్రికంగా మనం చూస్తాం— సందేహంలేదు— బంగారమే. ఇంతలో అదే ముఠాకు చెందిన వేరే మనిషి వచ్చి, "మీకు బంగారం దొరికింది. వెంటనే పోలీస్‌స్టేషన్‌లో దాన్ని అప్పగించాలి" అని దబాయిస్తాడు.

అక్కడ ఒక చిన్న రాజీ నాటకం జరుగుతుంది.

"దీన్ని మన ముగ్గురం చూశాం. పోలీస్‌స్టేషన్‌లో ఎందుకు యివ్వాలి. దీన్ని మన ముగ్గురం సమానంగా పంచుకుందాము." మన్నికూడా వాటాదారుగా కలుపుతారు.

"సార్! మీదగ్గర యెంత డబ్బుంది?"

"రెండువందలు."

"మన మధ్య తగాదా ఎందుకు సార్! ఆ డబ్బు చెరి ఒక వంద యిచ్చివేయండి. ఈ బంగారం జాగ్రత్త చేసుకోండి. త్వరగా చేయండి సార్! మళ్ళి ఎవరైనా చూస్తే వాటా యివ్వాల్సి వుంటుంది.భగవంతుడు మాకు ఇచ్చిందే చాలు."

చౌకగా బంగారం వస్తుంటే మనం మాత్రం ఎందుకు వదులుకుంటాం. రెండువందలు యిచ్చి. ఆ బంగారపు కడ్డీ తీసుకోగానే. ఆ యిద్దరూ మళ్ళీ ఆ ప్రాంతంలో కనుపించరు.

మనం కంసాలి దగ్గరకు వెళితే ఫలితం—బంగారపు కడ్డీ కాదు ఇనుపకడ్డీ మాత్రమే. ఇలా రాజధానిలో మోసగాళ్ళు ఆడే నాటకాలకు చాలామంది బలై పోతున్నారు.

ఇక మనం అసలు కథకు వద్దాం.

ఆర్. టి. సి. బస్సు ఆ నవదంపతులను హైదరాబాదు నగరంలో అర్ధరాత్రి ఒంటిగంటకు దింపింది. కల్పనకు హైదరాబాదులో ఒక వేలువిడిచిన మేనమామ వున్నాడు. ఆమె అక్కడకు వెళ్దాం అంది. వామనరావుకు అర్ధరాత్రి వారిని కష్టపెట్టడం యిష్టంలేదు. అందులో అర్ధరాత్రి ఇంటి అడ్రసు దొరకటం కష్టం. ఈ రాత్రి ఏ లాడ్జింగ్‌లోనైనా గడిపి ఉదయం చుట్టాలింటికి వెళ్ళాలని నిర్ణయించారు.

"దగ్గరలో యేదైనా లాడ్జింగ్‌కు వెళ్లాలి. ఏమివ్వాలి?" వామనరావు అడిగాడు రిక్షావాలాను.

"అంత దగ్గరలో ఏ లాడ్జింగూ లేదుసార్. నాలుగు రూపాయలు యివ్వండి. మంచి లాడ్జింగుకు తీసుకవెళతాను. మంచి సస్తాకూడా" అన్నాడు రిక్షావాలా కల్పనవైపు అదోలా చూస్తూ.

పరేనని ఎక్కారు యిద్దరూ. అంతా కలిపి రెండు ఫర్లాంగులు కూడా పోలేదు. "సార్! ఇదే లాడ్జింగు. చాలా మంచిదిసార్! ఎప్పుడూ చాలా రష్‌గా వుంటుంది. రూం ఖాళీ ఉందో లేదో తెలుసుకుని వస్తాన"ని లోపలికి వెళ్ళి పది నిముషాలు ఎవరితోనో మాట్లాడి వచ్చాడు.

"సార్! మీరు అదృష్టవంతులు. ఒకటేరూం ఖాళీ వుందట. రోజుకు పదిరూపాయలు." వారి సమాధానం కోసం కూడా ఎదురుచూడకుండా సామాను రూంకి చేరవేశాడు. అతని కూలీ తీసుకుని వెళ్ళిపోయాడు.

లోపల గడియవేసుకుని, బట్టలు మార్చుకుని, విశ్రాంతికి తయారయ్యారు.

తలుపు తట్టిన చప్పుడయింది.

వామనరావు వెళ్ళి తలుపు తీశాడు.

నల్లగా, కోరమీసాలతో ఒక భారీ విగ్రహం లోపల ప్రవేశించింది.

వచ్చీరాగానే "పోలీసులను పిలువమంటారా?" అన్నాడు.

"ఎందుకు?" వామనరావు ప్రశ్న.

"ఇది మంచివారుండే లాడ్జింగు. ఇలా లేపుకువచ్చిన వారిని పెట్టేదికాదు. మిమ్ములను మేనేజరు పిలుస్తున్నాడు." అన్నాడు.

వామనరావు-కల్పన తెల్లబోయారు.

"పద - నేను మీ మానేజరుతో మాటాడుతాను" అని వామనరావు అతనివెంట వెళ్ళాడు.

కల్పన బిక్కుబిక్కుమంటూ ఒంటరిగా గదిలో కూర్చుంది.

అకస్మాత్తుగా కరంటు పోయింది.

కల్పన ఇంకా భయపడిపోయింది.

గాఢాంధకారం-రెండు చేతులు ఆమెను అల్లుకున్నాయి.

కల్పన ఉలిక్కిపడింది.

అరవాలంటే నోరు పెగలలేదు.

నరాలలో యేదో తెలీని బలహీనత.

శరీరం తేలికయింది.

ఒక చెయ్యి నెమ్మదిగా జాకెటు హుక్సు తొలగించింది.

కల్పన అడ్డుకునే శక్తి కూడా కోల్పోయింది.

రెండవచెయ్యి చీర కుచ్చిళ్లపై పడింది.

'ధన్' ఎవరో కల్పనను పట్టుకున్న వ్యక్తిని కొట్టారు.

అతను రెండు చేతులూ విడిచిపెట్టాడు.

'డిష్యుం'....'డిష్యుం'

దెబ్బలాట జరుగుతూంది. అంతా చీకటి—ఏమీ కనుపించటం లేదు.

'ధనా'....'ధన్'

ఎవరో గబగబా బయటకు పరుగెత్తిన శబ్దం.

లైట్లు వెలిగాయి.

వామనరావు నిలబడివున్నాడు. పై పెదవి చిట్లి నెత్తురు కారుతూంది. కల్పన అచేతనంగా మంచంపై పడివుంది. రూంలో సామానంతా చిందరవందర.

కల్పన వామనరావును చుట్టుకుని భోరుమంది.

"కల్పనా! సామాను సర్దు. మీ మేనమామగారింటికి వెళదాం."

రూం ఖాళీ చేసి వెంటనే బయలుదేరారు. కల్పన మేనమామ ఇంటిని వెతుక్కుంటూ.

ఇలాటి సంఘటనలలో బయటపడినవారికంటే, బలైన వారే యెక్కువ. ★

# కిడ్నాపింగ్

విజయ్

కన్నప్ప జైలునుండి బయటకు వచ్చి అది ఆరో రోజు.

ఇంటి దగ్గర కూర్చుని కూర్చుని చాల విసుగ్గా ఉంది. బీడీతీసి వెలిగించాడు. రెండు దమ్ములు పీల్చి వదిలాడు. అతని బుర్రంతా ఆలోచనలతో నిండివుంది. మరో దమ్ము పీల్చబోయాడు. బీడీ ఆరిపోయింది. "వెధవది! అప్పుడే ఆరిపోయింది." తిట్టుకుంటూ మళ్ళీ వెలిగించాడు.

అయినా బీడీలు కాల్చాల్సిన ఖర్మేమిటి తనకు? తను అనుకున్నట్లు అంతా సవ్యంగా జరిగితే దొరలు కాల్చే ఖరీదయిన చుట్టలే కాల్చవచ్చు.

"నాన్నా!" అంటూ ఏడ్చుకుంటూ వచ్చాడు అయిదేళ్ల కొడుకు శేషు.

"ఏడుస్తున్నావేరా?" కొడుకును ఎత్తుకున్నాడు కన్నప్ప. కొడుకంటే కన్నప్పకు ప్రాణం. అందులోనూ లేకలేక కలిగిన సంతానం. వాడిమీద చాల ఆశలున్నాయి కన్నప్పకు. వాడు తనలా కాకుండా చాల గొప్పవాడు కావాలని ఆశ.

వాడు యేడుపు మానలేదు. "ఏమయిందిరా? ఎవడైనా కొట్టాడా? వాడి ఎముకలు విరగ్గొడతాను." బుజ్జగిస్తూ అడిగాడు.

"నాన్నా! మరేమో సత్తిగాడు కొత్త లాగు కుట్టించుకున్నాడు. నా లాగు చూడు. ఎలా చిరిగిపోయిందో? వాడు నా లాగు చూపి గేలీ చేస్తున్నాడు." ఫిర్యాదు చేశాడు కొడుకు.

"ఓస్! ఇంతే కదరా! వాడికి వున్న కొత్త లాగు ఒక్కటేరా! నీకు పది కొత్త లాగులు కుట్టిస్తాను! రెండు రోజులాగు."

"నిజంగానా?" నమ్మలేనట్లు చూసాడు శేషు తండ్రివంక.

"నిజమేరా వెర్రి నాయనా! నా బంగారం కదూ! పోయి

ఆడుకో.'' వాడిని ముద్దుపెట్టుకుని దించేసాడు కన్నప్ప. సంతోషంతో మెరుస్తున్న కళ్లతో బయటకు పరుగెత్తాడు శేషు.

సాయంత్రమయింది. చొక్కా వేసుకుని బయలుదేరాడు కన్నప్ప. ఊరి బయటకు వచ్చేసాడు. దూరంగా వున్న కొండవైపు బయలుదేరాడు. కొండ ఎక్కి ఒక బండమీద కూర్చున్నాడు.

జేబులోనుండి బీడీ తీసి ముట్టించాడు. వరుసగా నాలుగు బీడీలు కాల్చాడు. ఇంక కాలుద్దామన్నా బీడీలు లేవు. అయి పోయాయి. ఇంకా రాడే వీడు? మనసులోనే తిట్టుకున్నాడు.

ఇంతలోనే దూరంగా వస్తూ కనిపించాడు సిద్ధప్ప. సిద్ధప్ప వస్తూనే అడిగాడు. ''ఏమిటి గురూ! సంగతి? ఎందుకు ఇక్కడికి రమ్మన్నావ్?''

''అదంతా చెప్తాను కాని ముందో బీడీ పారెయ్యి.''

''బీడీ ఏం ఖర్మ? సిగరెట్టే కాల్చు.'' సిగరెట్ అందించాడు సిద్ధప్ప.

''జోరుమీద వున్నట్లున్నావ్! ఏమిటి సంగతి?'' అడిగాడు కన్నప్ప.

''నిన్న కాస్త బరువైన పర్సే దొరికిందిలే! నాలుగు రోజులదాకా కడుపులో చల్ల కదలకుండా కూర్చోవచ్చు.'' నవ్వాడు సిద్ధప్ప.

కన్నప్ప, సిద్ధప్పవైపు కన్నార్పకుండా చూసాడు.

సిద్ధప్ప నల్లగా వుంటాడు. దుబ్బు జుట్టు, కోర మీసం, లుంగీ కట్టు, మాసిపోయిన లాల్చీ, ఎర్రగా వున్న కళ్ళు గారపట్టిన పళ్లు, దున్నపోతు వళ్ళు. చూడ్డానికి రౌడీలా వుంటాడు.

సిద్ధప్ప కూడ కన్నప్పను పరిశీలనగా చూసాడు. కన్నప్ప పొట్టిగా వుంటాడు. పూర్తిగా నలుపూ కాదు, ఎరుపూ కాదు. ఒక మోస్తరు రంగులో వుంటాడు. కండలు తిరిగిన శరీరం. నుదుటిమీద కాల్చిన మచ్చ. చేతిమీద పెద్ద పచ్చ - అతడ్ని చూడగానే కనిపించేవి.

"ఏమిటి సంగతి?" మళ్ళీ అడిగాడు సిద్ధప్ప.

"చెప్తాను లేవోయ్! ముందు కూర్చో." అన్నాడు కన్నప్ప. సిద్ధప్ప ఒక బండమీద చతికిలబడ్డాడు.

కన్నప్ప మొదలెట్టాడు. "నేను జైలునుండి వచ్చి ఈ రోజుకిది ఆరో రోజు. డ్యూటీకెక్కకుండా ఈ ఆరు రోజులు ఇంట్లోనే కూర్చున్నా. కూర్చుని గోళ్ళు గిల్లు కుంటున్నాననుకుంటున్నావా?" గట్టిగా నవ్వాడు.

"చిల్లర దొంగతనాలు చెయ్యడం, పట్టుబడడం, జైలు కెళ్ళడం. ఇది మనకు మామూలయిపోయింది. ఈ చిల్లర దొంగతనాల మూలంగా మనం బావుకొనేది ఏమీలేదు."

"బాంకికి కన్నమేద్దామంటావా?" ఇకిలించాడు సిద్ధప్ప.

"చెప్పేది వినకుండా మధ్యలో నీ ఇకిలింపేమిటి?" విసుక్కున్నాడు కన్నప్ప.

నవ్వాపేసాడు సిద్ధప్ప. "సరే చెప్పు" అన్నట్లు చూసాడు.

"నేనొక ప్లాను వేసాను. ఈ ప్లాను పారితే మనమిక ఈ దొంగతనాలు మానేసి హాయిగా ఏదో ఒక వ్యాపారం చేసుకుంటూ బ్రతకొచ్చు.

"ఏమిటా ప్లాను?" కుతూహలంగా చూసాడు సిద్ధప్ప.

"సాధారణంగా దొంగతనానికెళ్తేఎత్తుకొచ్చేది డబ్బు.కాని మనం డబ్బు కాదు. మనుషుల్ని ఎత్తుకురావాలి. ఆ తరువాత వాళ్ళను ఎరగా చూపి వాళ్ళవాళ్ళనుండి డబ్బు గుంజుతాం. దబ్బిచ్చేస్తే వాళ్ళనొదిలేస్తాం."

"బాగానే వుంది. నీకెలాగొచ్చిందీ ఐడియా?"

"జైల్లో ఒకడు తగిలాడులే. మనమంటే ఎరగంగాని దేశంలో ఇలాంటివి చాల జరుగుతున్నాయంట. వాడు చెప్పాడు."

"మరయితే ఎవర్ని ఎత్తుకురావడం?"

"సేట్ చమన్‌లాల్ తెలుసుగా? నగల కొట్టాడు. దొంగ బంగారమమ్మి లక్షలు సంపాదించాడు. వాడి కొక్కడే కొడుకు. చిన్న పిల్లాడే. నాలుగయిదేళ్ళుంటాయి. వాడిని ఎత్తుకొస్తే సరి, దెబ్బతో వాడి బాబు దిగివస్తాడు. మన మడిగిన సొమ్ము కక్కి కొడుకును విడిపించుకుంటాడు."

"అయితే ఎంత అడగొచ్చంటావ్?" అడిగాడు ఆశగా సిద్దప్ప.

"నువ్వు చెప్పు!"

"పదివేలు బేరం పెడదాం."

"ఛూ....ఏమి పదివేలురా? పాతిక వేలు, వాడా లక్షలు గడించాడు. పాతికవేలు వాడికొక లెక్కకాదు, కొడుకు కన్నా ఎక్కువా?"

"సరే వాడి కొడుకును ఎత్తుకొచ్చామే అనుకో! వాడు పోలీసులకు చెప్తేనో?"

"పోలీసులకు చెప్తే పిల్లాడి ప్రాణాలు తీస్తామని బెదిరించమూ?"

"అయినా వాడు డబ్బు ఇవ్వడనుకో? అప్పుడు పిల్లాడ్ని యేం చెయ్యాలి?"

"చంపేయాలి." తాపీగా అన్నాడు కన్నప్ప.

"కొన్నాళ్ళాగి ఇంకొకడి కొడుకును ఎత్తుకొస్తాం. అప్పటికీ గొడవ ఎలాగూ బయటకొస్తుంది. వాడన్నా భయపడి వాడి కొడుకూ చస్తాడని మనమడిగిన డబ్బు తెచ్చిస్తాడు,

"అయినా నీ పిచ్చిగాని వెధవ డబ్బుకోసం కొడుకును వదిలేసుకుంటాడా ఎవడైనా? సేట్ చమన్‌లాల్ మనకు లొంగడం ఖాయం." ఖచ్చితంగా చెప్పేసాడు కన్నప్ప.

"అయితే ఈ రాత్రికే పని జరిపించేద్దామా?" ఉత్సాహంగా అన్నాడు సిద్దప్ప.

"నోర్మూయ్! నీకంతా తొందరే. దీనికంతటికీ జాగ్రత్తగా ప్లాన్‌వేసి వుంచాను. టాక్సీ డ్రైవరు రంగయ్య నీ దోస్తే కదా?"

"అవును."

"రేపు సాయంత్రం అయిదింటికల్లా టాక్సీ మన చేతుల్లో వుండాలి. మళ్ళీ ఏడింటికల్లా ఇచ్చేస్తానని ఒప్పించు."

"అది నేను చూసుకోగలనుకాని కారెందుకు?" గట్టిగా దమ్ములాగి సిగరెట్ పారేస్తూ అన్నాడు సిద్ధప్ప.

"జాగ్రత్తగా విను. చమన్‌లాల్ ఇంటి ముందే ఒక పార్కు వుంది. ప్రతి సాయంత్రం వాడి కొడుకును ఆడించడానికి ఆయా ఆ పార్కుకు తీసుకొస్తుంది. ఆ అవకాశం మనం ఉపయోగించుకోవాలి. అదీ సంగతి."

"ఆ కుర్రాడ్ని ఎత్తుకొచ్చి ఎక్కడ దాయాలి?"

"ఎక్కడో ఎందుకు? ఇక్కడే. ఈ కొండమీద పాడుబడిన దేవాలయం ఉందిగా? ఇక్కడ దాస్తే దేవుడు కూడ కనుక్కోలేడు. అసలు ఈ గుళ్ళు వున్నాయి చూడు! మన లాంటివాళ్ళ అవసరాలకోసమే ఇవి పాడుపడ్తాయి కాబోలు." పకపకా నవ్వాడు కన్నప్ప.

అతని నవ్వుతో నవ్వు కలిపాడు సిద్ధప్ప.

* * *

మరునాడు సాయంత్రం అయిదున్నరకు పార్కు దగ్గర టాక్సీ ఆగింది. చెట్టు చాటున నిలబడి వున్న కన్నప్ప గబగబా టాక్సీవైపు వచ్చాడు. టాక్సీలో సిద్ధప్ప వున్నాడు.

'ఏమిటి సంగతి?' అన్నట్లు కళ్ళతోనే అడిగాడు సిద్ధప్ప.

"తెచ్చావా?" అడిగాడు కన్నప్ప.

తల ఊపుతూ ఒక బిస్కెట్ ప్యాకెట్ కన్నప్పకు అందించాడు సిద్ధప్ప.

"రెండు క్షణాల్లో వచ్చేస్తాను. తయారుగా వుండు." గబగబా పార్కులోకి వెళ్ళాడు కన్నప్ప.

లైవింగ్ చేసిన ఫెన్సింగ్ చాటుగా నిలబడ్డాడు. పార్కులో చాలమంది వున్నారు. ఎవరి గొడవలో వాళ్ళున్నారు. పార్కుకొచ్చిన జంటలు ఈ లోకాన్ని మరిచిపోయి కబుర్లు చెప్పుకుంటున్నారు. ముసలివాళ్లు లోకాభిరామాయణంలో మునిగి తేలుతున్నారు. పిల్లలు ఆడుకుంటున్నారు.

చమన్‌లాల్ కొడుకు పెద్ద బంతితో ఆడుకుంటున్నాడు. ఆయా అటువైపు తిరిగి ఎవరితోనో కబుర్లు చెపుతోంది. కన్నప్ప ఓపికగా కాచుకుకూర్చున్నాడు. కాస్సేపటికి కుర్రాడు తన్నిన బంతి కన్నప్పవైపు వచ్చిపడింది. కన్నప్ప ఆనందానికి అంతులేదు. బంతికోసం కుర్రాడు పరిగెత్తుకుంటూ వచ్చాడు.

"బాబూ!" తియ్యగా నవ్వుతూ పిలిచాడు కన్నప్ప.

ఆ కుర్రాడు కన్నప్పవైపు చూసాడు.

కన్నప్ప బిస్కెట్ ప్యాకెట్ చూపిస్తూ "కావాలా?" అని అడిగాడు.

బిస్కెట్లు చూడగానే కుర్రాడి కళ్ళు మెరిసాయి.

"రా! బాబూ! నీ కోసమే ఇవన్నీ!"

# అపరాధ పరిశోధన పోటీ—86 [ఫలితాలు]

సెప్టెంబర్ '75 నెల "అపరాధ పరిశోధన పోటీ-86" కి సరియైన సమాధానాలు:

1. వరకట్నం తీసుకోవడం.
2. సున్నిత మనస్తత్వం.
3. విధవలకు.
4. కొండజాతులలో.
5. పిల్లి.

పై జవాబుల ప్రకారం ఒక్కరు మాత్రమే ఆల్ కరెక్టుగా పంపారు. వీరికి డిసెంబర్ '75 నెలనుండి ఒక ఏడాదిపాటు "అపరాధ పరిశోధన" మాసపత్రిక ఉచితంగా పంపబడుతుంది.

బహుమతి పొందిన విజేత :-

శ్రీమతి కె. విజయలక్ష్మి,
23-2-10, హనుమాన్ వీధి,
సత్యనారాయణపురం,
విజయవాడ - 11.

ఆశగా చూస్తూ కుర్రాడు కన్నప్ప వైపు నడిచాడు. బిస్కెట్ ప్యాకెట్ అందించాడు కన్నప్ప.

"ఇంకా కావాలా? నా దగ్గర బోలెడున్నాయి. నాతో వస్తే ఇస్తాను." చేతులతో అభినయిస్తూ అన్నాడు కన్నప్ప.

కావాలన్నట్లు తలాడించాడు కుర్రాడు.

చుట్టూ పరీక్షగా చూసాడు కన్నప్ప. ఎవరూ తనను గమనించడంలేదు. ఆయా ఇంకా గలగల నవ్వుతూ ఏదో మాట్లాడుతూనే ఉంది.

కుర్రాడ్ని ఎత్తుకుని రెండంగల్లో బయటపడ్డాడు కన్నప్ప.

కన్నప్ప పక్కనే వచ్చి కారాగింది. మెరుపులా కారు లోకి దూకాడు కన్నప్ప.

కారు శరవేగంతో ముందుకు దూకింది. ఊరు దాటి కొండ దగ్గరగా ఆగింది కారు. కుర్రాడ్ని భుజాన్న వేసు కుని దిగాడు. గబగబా కొండెక్కసాగారు. కుర్రాడు నిద్ర పోతున్నాడు.

"వాడు అప్పుడే లేవడు. బిస్కెట్లలో మత్తుమందు బాగా కలిపాను." వికృతంగా నవ్వాడు పిద్దప్ప.

గుడిని ప్రవేశించారు ఇద్దరూ. అక్కడక్కడ రాలి పోయిన ఇటుకలు, సాలెగూళ్లు, బూజులు బాగా శిథిలావస్థలో ఉంది ఆ గుడి.

గుడిలో ఒక మూలగా కుర్రాడ్ని పడుకోబెట్టాడు కన్నప్ప.

ఇద్దరూ కొండ దిగి కారెక్కారు. కారు ఊరిలోకి ప్రవేశించింది. ఒక పబ్లిక్ టెలిఫోన్ బూత్ దగ్గర కారాప మన్నాడు కన్నప్ప.

"నేను సేట్ చమన్‌లాల్‌కి ఈ శుభవార్త ఫోన్‌లో చెప్పివస్తాను. నువ్వు కారు ఇచ్చేసి వెంటనే కొండ దగ్గరకు వచ్చేయ్."

సరేనని తల ఊపాడు సిద్ధప్ప. కన్నప్ప కారు దిగాడు. వెంటనే కారు ముందుకి దూకింది.

* * *

సిద్ధప్ప తిరిగి వచ్చేసరికి కన్నప్ప గుళ్లో ఒక మూల కూర్చుని కునికిపాట్లు పడుతున్నాడు.

అలికిడి కావడంతో ఉలిక్కిపడి లేచాడు. సిద్ధప్పను చూడగానే నవ్వాడు.

"ఏమయింది?"

"అయ్యేదేముంది? రేపు ఉదయం ఆరింటికల్లా డబ్బు తీసుకుని ఈ గుడి దగ్గరకు రమ్మని చెప్పాను. పిచ్చిపిచ్చి వేషాలు వేస్తే కొడుకు ప్రాణాలు పైకెళ్ళిపోతాయని బెదిరించాను."

"ఏమన్నాడు?"

"ఏమంటాడు?" తనకొడుకు విలువ పాతిక వేలంటే చాల తక్కువని వాడికి బాగా తెలుసు. రేపు ఉదయం ఆరింటికల్లా పాతికవేలు తీసుకుని మన కాళ్ళ ముందుంటాడు. పొరబాటు చేసాం. యాభై వేలు అడిగివుండాల్సింది" కన్నప్ప నవ్వాడు.

"తొందరగా తెల్లారితే బాగుండును. ఈ రాత్రంతా ఎప్పటికి గడుస్తుందా?" విసుగ్గా అన్నాడు సిద్ధప్ప.

"నీ దసలే మొద్దు నిద్ర. ఎవడూ లేపకుండా ఉంటే సరి. వరుసగా వారంరోజులు నిద్రపోయినా నిద్రపోగలవు. హాయిగా పడుకుని నిద్రపో."

"మరి నువ్వు?"

"నేను నీకూ, వీడికీ కాపలా!" మళ్ళీ నవ్వాడు కన్నప్ప.

* * *

తెల్లారింది. చీకటి విచ్చుకుని ఆ స్థానే వెలుగు చోటు చేసుకొంటోంది. సిద్దప్ప లేచి కూర్చున్నాడు.

"అప్పుడే మెలకువ వచ్చేసిందా?" అన్నాడు కన్నప్ప రాత్రంతా నిద్రలేకపోవడంవల్ల అతడి కళ్ళు ఎర్రగా ఉన్నాయి.

"నిద్ర ఎక్కడపట్టి చచ్చింది కళ్ళముందు రూపాయిలు తాండవమాడుతుంటే?" కళ్ళు నులుముకుంటూ అన్నాడు సిద్దప్ప.

సేట్ చమన్‌లాల్ కొడుకు ఇంకా అలాగే పడుకుని నిద్రపోతున్నాడు.

"ఇంకాస్సేపు ఇలాగే పడుకుని నిద్రపోరా బాబూ. కాస్సేపటిలో నీ బాబు వచ్చి తీసుకుపోతాడు" పకపకా నవ్వాడు సిద్దప్ప.

కన్నప్పకూడ నవ్వాడు.

బాగా వెలుగొచ్చేసింది.

"చేతికి గడియారమైనా లేదు. టైమెంతయిందో, తెలిసి చావడంలేదు. డబ్బు చేతికి రాగానే ముందు మంచి వాచీ ఒకటి కొనాలి" సాలోచనగా అన్నాడు సిద్దప్ప.

అతడివంక అదోమాదిరిగా చూసి తనలోతాను నవ్వు కున్నాడు కన్నప్ప.

గుడి గుమ్మం దగ్గరచేరి చమన్‌లాల్ రాకకోసం ఎదురు చూడసాగారు.

దుమ్ము రేపుకుంటూ వేగంగా వస్తున్న నల్లకారు కనిపించ గానే ఇద్దరి కళ్ళూ మెరిసాయి.

కారులోనుండి చమన్‌లాల్ దిగాడు. అతని చేతిలో నల్లటి బ్రీఫ్‌కేస్ ఉంది. బిత్తరచూపులు చూస్తూ కొండ ఎక్కసాగాడు.

కన్నప్ప కళ్లు చురుగ్గా చుట్టుపక్కలంతా పరికించాయి. సేట్ ఒక్కడే వచ్చాడని నిర్ధారణ చేసుకున్న తరువాత తృప్తిగా శ్వాసవిడిచాడు.

సిద్దప్పవైపు తిరిగి కన్నుగీటి ముఖం కనబడకుండ నల్లటి ముసుగువేసుకున్నాడు. సిద్ధప్పకూడ అదే ప్రకారం చేసాడు.

కన్నప్ప సేట్ ఎదురు వెళ్ళాడు.

సేట్ కన్నప్పవైపు భయంభయంగా చూసాడు.

"డబ్బు తెచ్చావా? పిచ్చి పిచ్చి వేషాలేమీ వెయ్యలేదు కదా?" గర్జించాడు కన్నప్ప.

"నా కొడుకేడి? నువ్వు తెమ్మన్న డబ్బు తెచ్చాను. నా కొడుకును నాకు అప్పగించు" ప్రాధేయపడుతూ అడిగాడు సేట్.

సేట్ చేతిలోని బ్రీఫ్‌కేస్ అందుకుని తెరిచి చూసాడు. దొంతరగా పేర్చిన నోట్లకట్టలు. డబ్బు సరిగ్గా ఉందో లేదోనని పరీక్షగా చూసాడు. చిన్నగా ఈలవేసాడు.

సేట్ కొడుకును ఎత్తుకుని కత్తి చేత్తో పట్టుకుని సిద్ధప్ప గుడిలోనుండి బయటకు వచ్చాడు.

"మన సొమ్ము మనకు అందింది. కుర్రాడ్ని ఇచ్చేయ్."

సిద్దప్ప చేతుల్లోనుండి కొడుకును అందుకుని గుండెకు హత్తుకున్నాడు సేట్ చమన్‌లాల్.

"సేట్! అన్న మాటప్రకారం నీ కొడుకును నీకు అప్పజెప్పాను. ఈ సంగతి ఇంతటితో మర్చిపో. వ్యాపారంలో పాతికవేలు నష్టపోయానని సరిపెట్టుకో. ఈ విషయంగురించి తిరిగి తవ్వడం నీకూ, నీ కొడుకు ప్రాణానికి కోరి ముప్పు తెచ్చుకోవడమేనని తెలుసుకో ఇక నువ్వు వెళ్ళవచ్చు!" ఉరుముతూ అన్నాడు కన్నప్ప.

దఢదఢలాడుతున్న గుండెల్ని చేతబట్టుకుని గబగబా వెనుతిరిగి వెళ్ళిపోయాడు సేట్. మరికొద్దిక్షణాల్లో అతడికారు దుమ్ము రేపుకుంటూ వాళ్ళ కళ్ళముందునుండి అదృశ్యమైంది

"ఏది నావాటా?" ఆత్రుతగా అడిగాడు సిద్ధప్ప.

"పిచ్చగా మాట్లాడకు. మనమిప్పుడు వాటాలు పంచుకుంటూ కూర్చుంటే కొంపలు మునుగుతాయి. మనం ఇక్కడ ఆట్టేసేపు ఉండటంకూడ క్షేమకరం కాదు. డబ్బు భద్రపర్చి వస్తాను. నువ్వాటు వెళ్ళిపో సాయంత్రం అయిదింటికి గాంధీ పార్కులో నన్ను కలుసుకో" సిద్ధప్పను కంగారుపెట్టాడు కన్నప్ప.

సిద్ధప్ప ఏదో అనాలని తటపటాయించాడు. అతడు నోరు తెరిచే లోపుగానే కన్నప్ప కనుమరుగయిపోయాడు.

* * *

సాయంత్రం అయిదుగంటలు దాటింది. గాంధీ పార్కులో సిద్ధప్ప కన్నప్పకోసం ఎదురుచూస్తున్నాడు. సరిగ్గా అయిదున్నర కొట్టేసరికి కన్నప్ప వచ్చాడు. కన్నప్పను చూడగానే సంతోషంతో లేచి నిలబడ్డాడు సిద్ధప్ప.

"మనం అనుకున్న పని ఏ ఆటంకంలేకుండ సాగిపోయింది. అంతా సవ్యంగానే ఉంది. ఇదిగో నీ వాటా" జేబులోనుండి నోట్లకట్ట తీసి సిద్ధప్పవైపు విసిరాడు.

నోట్లకట్టను అందుకుని అటు ఇటు తిప్పిచూసి "ఏమిటది?" అన్నాడు సిద్ధప్ప.

"వెయ్యిరూపాయిలు. నీ వాటా!" తాపీగా అన్నాడు కన్నప్ప.

"మోసం.... దగా.... అన్యాయం" గట్టిగా అరిచాడు సిద్ధప్ప.

"అట్టే గట్టిగా అరవక. ఇందులో మోసం ఏముంది?"

"మోసంకాక మరేమిటి? పాతికవేలలో న్యాయంగా నాకు సగంవాటా రావాలి. నువ్విలా చేస్తావని నేను కలలోకూడ అనుకోలేదు. మర్యాదగా నాకు రావలసిన వాటా నాకిచ్చేయ్" కోపంగా అన్నాడు సిద్ధప్ప.

కన్నప్ప నవ్వాడు.

"నీకు సమానవాటా ఇవ్వాలా? ఎందుకో? అసలు నీకు ఇంతవాటా ఇస్తానని ఏమైనా మాట ఇచ్చానా? ప్లాన్ వేసింది నేను. కుర్రాడ్ని ఎత్తుకొచ్చింది నేను. నువ్వు చేసిందేముందని నీకు సగంవాటా ఇవ్వాలి? అసలేమీ ఇవ్వకపోతే మాత్రం నువ్వేం చేస్తావ్? ఏం చెయ్యగలవ్? మొండితనానికి పోక ఈ వెయ్యిరూపాయిలతో తృప్తిపడు."

"నువ్వు నన్ను అనవసరంగా రెచ్చగొడుతున్నావ్! నిన్ను నమ్మినందుకు నాకిదా ప్రతిఫలం? మర్యాదగా నావాటా నాకిచ్చేయ్! లేకుంటే తరువాత బాధపడి ప్రయోజనం ఉండదు" పిడికిలి బిగిస్తూ అన్నాడు సిద్ధప్ప.

"నీ ఇష్టం వచ్చినట్లు చేసుకో. నీ బెదిరింపులకు లొంగడానికి నేనేమీ గాజులు తొడుక్కు కూర్చోలేదు" నిర్లక్ష్యంగా అన్నాడు కన్నప్ప.

"సరే! చూస్తాను" పళ్ళు పటపట కొరుకుతూ వెళ్ళిపోయాడు సిద్ధప్ప.

కన్నప్ప తనలోతాను నవ్వుకున్నాడు. సిద్ధప్పకు చాల తేలికగా టోకరా ఇవ్వగలిగినందుకు తననుతాను అభినందించుకున్నాడు. సిద్ధప్ప తనను ఏమీ చెయ్యలేడు. ఎవరికీ చెప్పలేడు. బయటకు చెప్తే అతనికీ ముప్పే.

పక్కనే సువాసన తగలడంతో అటుచూసాడు. తూలుకుంటూ పోతున్నాడొక దేవదాసు. తాగాలన్న కోరిక చెలరేగిం తనిచమనసులో. జేబులో డబ్బులు పుష్కలంగా ఉన్నాయి

బార్ వైపు తీసాడు.

*  *  *

తెలతెలవారు తుండగా కూనిరాగం తీస్తూ ఇంటిలో అడుగుపెట్టాడు.

భార్య ఎదురొచ్చింది. ముఖం చిట్లిస్తూ "ఇప్పుడా ఇంటికి రావడం? శేషేడి" అంది.

తల తిరిగింది కన్నప్పకు.

"శేషా? ఇంట్లో లేడూ?" అప్రయత్నంగా వెలువడ్డాయి అతని నోట్లోనుండి ఆ మాటలు.

ఈసారి విస్తుపోవడం అతని భార్యవంతయింది.

"అదేమిటండీ! నిన్న సాయంత్రం శేషుని తీసుకుని సిద్దప్ప మీ దగ్గరకు రాలేదూ?" అంగారుగా ఉంది.

పిచ్చెక్కినట్లనిపించింది కన్నప్పకు. తనను తాను తమాయించుకుని "అసలేమయిందో సరిగ్గా చెప్పు" అన్నాడు.

నిన్న సాయంత్రం చీకటిపడుతుండగా సిద్దప్ప వచ్చాడు. మీరు ఇంట్లో అప్పచెప్పమన్నారని ఈ బియ్యం బస్తా ఇంట్లో పెట్టించాడు. మీరు బట్టల కొట్లో ఉన్నారనీ శేషుకు బట్టలు కొనడానికి తీసుకు రమ్మన్నారనీ చెప్పాడు. ఈ పెట్టె మీరు భద్రపరచమన్నారని ఇచ్చాడు." లోపలకు వెళ్ళి చిన్న అట్ట పెట్టె తెచ్చి ఇచ్చింది. పెట్టె సీలుచేసి ఉంది. కన్నప్ప పెట్టె తెరిచి చూసాడు. అందులో చిన్న కాగితం ఉంది. వంకర టింకర అక్షరాలతో ఇలా వ్రాసి ఉంది.

కన్నప్పగాడికి,

ఒరేయ్! నన్ను మోసంచేసానని మిడిసిపడుతున్నావు కదూ? నన్ను వెర్రివాడి జమకింద లెక్కకట్టావు కదూ? నీ కొడుకునే ఎత్తుకు పోతున్నాను. నువ్వన్నమాట నిజమే! గుడులు మనలాంటి వాళ్ళకోసమే పాడుబడ్తాయి. మన ఊర్లో

పాడుబడ్డ గుడులకు తక్కువేమీ లేదు. ఊరికి ఉత్తరం వేపున పాడుబడ్డ రాములవారి గుడిదగ్గరకు రేపు ఉదయం అరింటికల్లా రావాలి. అదీ డబ్బుతో. ఈసారి ప్లాన్ వేసింది నేను కాబట్టి ఒక వెయ్యి రూపాయలు మాత్రం ఉంచుకుని మిగతా సొమ్మంతా తీసుకురావాలి. ప్రొద్దున్నకల్లా నాకు డబ్బు అందకపోతే నీ కొడుకు నీకూ దక్కడు. నేనసలే జాలిలేని మనిషిని తెలుసుగా—

పిద్దప్ప.

చదవడం పూర్తిచేసి "ఎంత పనిచేసాడు" అని పళ్లు పటపట కొరికాడు కన్నప్ప.

అతనివంకే అయోమయంగా చూస్తున్న అతనిభార్య "నా కొడుకేమయ్యాడు దేవుడో" అంటూ బావురుమంది.

"నోరుముయ్! ఏమయిందని శోకాలు మొదలెట్టావ్? నేను వెళ్ళి శేషను తీసుకొస్తాను" కసిరాడు భార్యను.

అతనంటే భయం. అతని నోరంటే మరీ భయం అతని భార్యకు. గుడ్లనీరు కక్కుకుంటూ లోపలికి వెళ్ళిపోయింది.

కన్నప్పకూడ మనిషే. అతనిలోనూ రక్త మాంసా లున్నాయి. కొడుకంటే అతనికి ప్రాణం. ఆ కొడుకును ఇప్పుడు పిద్దప్ప ఎత్తుకెళ్ళాడు. అతని కళ్ళముందు సేట్ చమన్‌లాల్ మెదిలాడు. అదే పరిస్థితి తనకు ఏర్పడుతుందని తను కలలోకూడ అనుకోలేదు. అందుకే అతని కళ్లలోకూడ నీళ్లు సుడులు తిరిగాయి.

తను తవ్విన గొయ్యిలో తనూపడే అవకాశముందని ఆలోచించనైనా లేదు. పిద్దప్ప ఎంతకైనా తెగిస్తాడు. వేరే దారిలేదు. తన కొడుకును రక్షించుకోవాలి.

తిన్నగా తను డబ్బు దాచిన చోటికి బయలుదేరాడు. ★

# ఈ నెల జోక్స్

—ముద్దా రమేష్

ఒక పెద్దమనిషి రోడ్డుమీద నడుస్తూ సైడు కాల్వలో పడ్డాడు. జనం ఆయన్ని పైకితీసి "ఎలా పడ్డారూ?" అనడిగారు.

"అబ్బే? సిగరెట్ కాలవలోకి విసిరేసి, అలవాటు ప్రకారం కాలితో ఆర్పుదమనుకున్నాను" అన్నాడాయన మూల్గుతూ.

* * *

ఇద్దరు కొత్తగా పెళ్ళయిన దంపతులు ఒక పెద్ద థియేటర్లో నాటకం చూడ్డానికి వెళ్లారు. నాటకం జరుగుతుండగా భర్తకి భార్యమీద ఎనలేని ప్రేమ ఎకాఎకిని పుట్టుకొచ్చి, ముద్దుపెట్టుకోవాలనిపించింది. అలా స్టేజివెనక గదుల్లో వీలుంటుందేమోనని వెనక్కి వెళ్లారు.

అక్కడెవరూ లేరుగాని లైట్లువేసి వున్నాయి. గాఢంగా

తనివితీరా ముద్దుపెట్టుకున్నారు. ఇంతలో ఆడిటోరియంలో పెద్ద కోలాహలం వినిపించింది. డ్రామాలో ఏదో మాంచి ఘట్టం మిస్సయిపోతున్నామని, ఇద్దరూ హడావుడిగా వచ్చేసారు. గప్‌చిప్‌గా సీట్లలో కూర్చుని ప్రక్కనున్న వారిని "ఏం జరిగిందిప్పుడు" అనడిగారు.

"ఎవరో స్టేజిమీద ఇద్దరు గట్టిగా ముద్దుపెట్టుకున్నారు," అన్నాడు.

*  *  *

గార్డు, లేడీ ప్యాసింజరుతో—

"బండి కదలబోతోంది. మీరు త్వరగా లోపలికి వెళ్లాలి."

"ఒక నిమిషం! నా మనుమరాల్ని ముద్దుపెట్టుకోనా?"

"ఆ పని నేను చేసిపెడతాను. ముందు మీరు బండెక్కండి."

*  *  *

"నీ కంపెనీలో ఒకే ఒక అమ్మాయి టైపిస్టుగా పని చేస్తోందన్నావ్! మరి ఆ అమ్మాయికి దగ్గరలో కూర్చుని ఇంకో అమ్మాయి వుంది. మరి ఆ అమ్మాయి ఎవర్రా?" అని తన మిత్రుణ్ణి అడిగాడు. శేషాచలం.

"అమ్మాయి కాదురా, ఆవిడ నా మిసెస్!"

*  *  *

గ్లాడ్‌స్టన్ బ్రిటిష్ ప్రధాని. చాలా బీదకుటుంబం నుండి వచ్చినవాడు. రైల్లో ఎప్పుడూ థర్డుక్లాసులో ప్రయాణంచేసేవాడు. ఒకరోజున ఒక పత్రికా విలేఖరి ఆయన్ని ప్రశ్నిస్తూ- "మీరు ఎప్పుడూ మూడవ తరగతిలోనే ప్రయాణంచేస్తారు.

మరి మీ కుమారుడు మొదటి తరగతిలో ప్రయాణం చేస్తాడేం!"

"నేను పేదరైతు బిడ్డను. వాడు బ్రిటిష్ ప్రధాని కుమారుడు కదా!" అన్నాడు గ్లాడ్‌స్టన్ చిరునవ్వుతో.

* * *

క్రొత్తగా ఎన్నికైన ఒక ఎమ్. ఎల్. ఏ. గారికి జబ్బు చేసింది. ఆ వూళ్లో పెద్దలంతా ఆయన్ని చూడ్డానికి ఆసుపత్రి కెళ్ళారు. ఒకాయన- ఎమ్. ఎల్. ఏ. గారికి ధైర్యం చెబుతూ- "మీరేం దిగులుపడకండి! మన నియోజవ వర్గానికి బై ఎలక్షనొస్తే మీ అభ్యర్థిగా నేను నిలబడి మీ పేరు నేను నిలబెడతాను" అన్నాడు.

అంతలో ఆయన భార్య "అయ్యో, అదేమిటండీ? బై ఎలక్షనొస్తే న్యాయంగా పోటీలేకుండా మీరంతా నన్నే ఎన్నుకోవాలి" అంది తీవి వొలకబోస్తూ.

* * *

మంగలి క్షౌరంచేస్తూ—

"మీరు ఎర్రచొక్కా వేసుకొచ్చారా సార్?"

"లేదే?!"

"అయ్యబాబోయ్!"

*　　　　*　　　　*

ఇంగ్లండు మాజీ ప్రధాన మంత్రి చర్చిల్ 80వ జన్మ దినోత్సవానికి ఓ ఫొటోగ్రాఫర్ వచ్చి ఫొటోతీసి పోతూ పోతూ "మీ 100వ జన్మదినచిత్రం కూడా తీయగలనని ఆశిస్తున్నాను." అన్నాడు నవ్వుతూ.

"తీయకేం? అప్పుడే నువ్వేం వయసు మీరినట్లు కనబడటం లేదే! మహా వుంటే 30 ఏళ్ళుంటాయి నీకు." అన్నారట చర్చిల్ కూడా నవ్వుతూ.

*　　　　*　　　　*

"ఒరే రామూ! అస్తమానం ఇంట్లో కూర్చోకపోతే నీ కథకి ఫెయిర్ మీ నాన్నను రాయమన రాదూ! కాసేపు అలా తిరిగి రావచ్చు మనం!"

"ఏడ్చినట్టే వుంది. మా నాన్నకి వల్లమాలిన బద్ధకం! పెళ్ళిలో మూడు ముళ్ళూ వేయమంటే 'ఆఁ ఎందుకు లెద్దూ!' అని ఒక్క ముడే వేసాడట మా నాన్న."

*　　　　*　　　　*

స్కూల్ ఇనస్పెక్టరు. ఇనస్పెక్షన్‌కి వచ్చాడు.

స్కూల్ ఇనస్పెక్టర్:- గోల్కొండ కుడ్యాలని పాడు చేసింది ఎవరూ?

మొదటి విద్యార్థి:- నేను కాదండీ.

స్కూల్ ఇనస్పెక్టర్:- నువ్వా?

రెండవ విద్యార్థి:- నేనూ కాదండీ!

మూడవ విద్యార్థి:- నేనూ కాదండీ.

స్కూల్ ఇనస్పెక్టర్:- ఎవరైనా చెప్పగలరా?

విద్యార్థులు:- మేమెవరమూ కాదండీ.

స్కూల్ ఇనస్పెక్టరు:- ఏమండీ, మాస్టారూ! ఏమిటిది?

మేస్టారు:- సరే! మా విద్యార్థులలో ఎవరో ఒకరు చేసుకుంటారా పని. ఈరోజే చందా వసూలుచేసి బాగు చేయిస్తాం సార్!

* * *

"ఏరా రామం! ఎవరికీ లేనిది ఆ సుబ్బారావుకి అలా వంగి వంగి దణ్ణాలు పెడుతున్నావ్? ఆయన అంత పలుకుబడి వున్నవాడా?"

"లేదురా బాబూ! ఆయన నాకు బాకీ.... రెండు వందలు!!"

★

## పాఠకుల పరిశోధన పోటీ

—పి. గోపాలరావు

# 68. పొరపాటు ఫలితం?

## (బహుమతి రు. 50-/ నగదు)

వెంకట్రావుగారి శరీరం ముందుకు వాలిపోయి వుంది. తల మీద గట్టిదెబ్బ తగిలివుండాలి. సన్నటి నెత్తురుధార చారగట్టి ఎండిపోయినట్లుంది.

ఇన్‌స్పెక్టర్ భూషణం ఆ గదిని తనిఖీచేయటం ప్రారంభించాడు. కానిస్టేబుల్ రాజు వరండాలో లాఠీ పట్టుకుని నిలుచున్నాడు.

గది మూలగా 'కాష్' లాంటి దానిపైన భూషణం దృష్టి పడింది. పొడుగాటి సంచిలో పేపర్‌వెయిట్ లాంటిది ఇరుక్కుని వుంది. హంతకుని ఆయుధం అదే ననుకున్నాడు.

వెంకట్రావు వయసుమీరిన వ్యక్తి. 70 కి మించే వుంటుంది వయస్సు. వ్యాపారంలో బాగా గడించాడు. భార్య చనిపోయి చాలా కాలమైంది. పిల్లలు లేరు.

గ్రామంలో వుంటూ, నిర్దిష్టమైన జీవనోపాధిలేక, గాలికి తిరుగుతున్న తన తమ్ముడు సుబ్బారావుని, అతని భార్య తాయారమ్మని తన వద్దనే వచ్చి వుండమని, సూచనచేశాడు. వాళ్లు ఎగిరి గంతేశారు. కొన్ని సంవత్సరాలుగా వాళ్లు వెంకట్రావుతోనే వుంటున్నారు. వాళ్ల జీవితం హాయిగా గడుస్తున్నది కూడా.

ఉదయాన, సుబ్బారావు హడావిడిగా ఫోన్‌చేసి, తన అన్నగారి మరణం గురించి చెప్పడంతోనే స్టేషన్ నుంచి ఇన్‌స్పెక్టర్ భూషణం హుటాహుటిన బయలుదేరి వచ్చాడు. ఇలాంటి వ్యవహారాలలో గట్టి బుర్రగా పేరు తెచ్చుకుని, తనకు అడపాదడపా సహాయం చేయడానికికూడా సంశయించని ప్రైవేటు డిటెక్టివ్ రంగనాథ్‌ని, వెంకట్రావుగారి ఇంటికి తక్షణం రావలసిందని కబురుచేశాడు కూడా.

సుబ్బారావు, తాయారమ్మ దీనవదనులై పక్క గదిలో కూర్చుని వున్నారు. తాయారమ్మ వెక్కి వెక్కి ఏడుస్తూంది. సుబ్బారావు కర్చీపుతో అదే పనిగా ముక్కు తుడుచుకుంటూ కళ్లు ఒత్తుకుంటూ విలపిస్తున్నాడు.

"ఇంట్లో వెంకట్రావుగారూ, సుబ్బారావు,తాయారమ్మలు తప్ప మరెవ్వరూ లేరంటున్నారు. రాత్రిపూట నౌకరుకూడా వుండడట. డాక్టరు రిపోర్టు విందాం" అన్నాడు ఇన్‌స్పెక్టర్ భూషణం అంతకుముందే వచ్చి వెంకట్రావు శవాన్ని పరీక్షిస్తున్న డాక్టర్‌వంక దృష్టి సారిస్తూ.

ఐదు నిమిషాలక్రితమే, డాక్టరూ, వేలిముద్రల నిపుణులూ అక్కడికి చేరుకున్నారు. డిటెక్టివ్ రంగనాధ్‌కూడా అంతక్రితమే హత్యాస్థలం చేరుకున్నాడు.

"రాత్రి 8-30 9 గంటల ప్రాంతంలో హత్య జరిగి వుంటుందని నా అభిప్రాయం" అన్నాడు డాక్టర్. 'కాష్'తో తలవెనుక గట్టిగా మోదడంలో అసలే బలహీనంగా వున్న వెంకట్రావు చనిపోయి వుంటాడనికూడా డాక్టర్ నిర్ధరించాడు.

గదిని క్షుణ్ణంగా పరిశీలించటంలో నిమగ్నమైన డిటెక్టివ్ రంగనాథ్ దృష్టి వెంకట్రావు పిడికిలిపై పడింది హఠాత్తుగా. పిడికిలి మూసుకుని వుంది. మెల్లగా పిడికిలి విప్పాడు అతి

కష్టంమీద రెండు మూడు పొడుగాటి వెంట్రుకలు స్త్రీ కేశా శాల లాంటివి కనిపించాయి పిడికిట్లో. వాటిని తన జేబులో నుంచి తీసిన సెల్లోఫేన్ కవరులో వుంచి "జాగ్రత్త పర చండి" అంటూ భూషణానికి అందించాడు.

"వారు నాకు తండ్రిలాంటివారు. వారితో ఏనాడూ నేను పోట్లాడి ఎరుగను. నాకు తిండీబట్టలు చూడటమేగాక, అవ సరమైన చేతి ఖర్చుకుకూడా డబ్బిచ్చేవారు చూడండి" అన్నాడు సుబ్బారావు, డిటెక్టివ్‌ల ప్రశ్నలకు సమాధానం చెబుతూ.

"రాత్రి 8-30 9 గంటల ప్రాంతంలో మీ రెక్కడ వున్నారు?" అడిగాడు రంగనాథ్.

సుబ్బారావు మొహం జేవురించింది. "నన్నే అనుమా నిస్తున్నారన్నమాట. నేను అన్నదమ్ముల కథ సినీమాకు వెళ్లాను. అది చాలా పెద్ద పిక్చరు. రాత్రి 10కిగాని వదలరు. నాకు సాక్ష్యంకూడా వుంది. బుకింగ్ క్లర్కు నా స్నేహి తుడు. నేను టికెట్టు కొన్నట్టు సాక్ష్యంకూడా చెప్పగలడు. నాతో నిమిత్తం లేకుండా మీరే వెళ్ళి విచారించండి" అన్నాడు.

తాయారమ్మ ఏడుస్తూ వెంకట్రావుగారు తమను ఎలా ఆదుకున్నదీ. వారికి తామెలా రుణపడివున్నదీ చెప్పు కొచ్చింది.

వరండా వెలుపలినుంచి తమని గమనిస్తూ బహుశా తమ సంభాషణని వింటున్న ఒక వ్యక్తిని డిటెక్టివ్ రంగనాథ్ క్రీగంటగా కనిపెడుతూనే వున్నాడు. సిగరెట్టు కాల్చడాని కన్నట్టు బయటకు వెళ్ళి ఆ వ్యక్తిని రోడ్లోకి పిలిచి, చెయ్యి పట్టుకుని "ఎవరు నువ్వు? ఎందుకలా పొంచివింటున్నావు?" అని ప్రశ్నించాడు రంగనాథ్.

"రండి, చెబుతాను," అంటూ ఆవ్యక్తి ఎదురింటిలోకి దారితీశాడు. పేరుకి అది వీధేగాని, వెంంకట్రావు ఇంటికి, ఎదురింటికి మధ్యగా పెద్ద స్థలంలేదు.

"నాకు తెలిసింది నేను చెబుతాను, మీకు ఉపయోగ పడితే, సంతోషిస్తాను. లేదా మీ ఇష్టం" అన్నాడా వ్యక్తి రంగనాధ్‌తో.

"మీ పేరు?"

"సూర్యనారాయణ అంటారు."

"మీకు ఈ హత్య గురించి తెలిసినదేమైనా వుంటే చెప్పండి."

"అంటే, నాకూ తికమకగా వుందనుకోండి. వాళ్ళ సంజాయిషీ నేనూ వాకిటినుంచి విన్నాను. వాళ్ల చెప్పే దాంట్లో అసత్యమేమీ లేదనే అనాలి. ఎదురింటివాడిని, దాదాపు వాళ్ళింట్లో మాటలు నాకు వినిపిస్తూనేవుంటాయి. వెంకట్రావుగారు, సుబ్బారావు తాయారమ్మలు రెట్టించుకుని మాట్లాడుకున్నట్లు నేనెప్పుడూ వినలేదు. కానీ రాత్రి....

"చెప్పండి, సందేహించక!"

"రాత్రిళ్ల నేను సామాన్యంగా వరండాలోనే పడుకుంటాను. సుబ్బారావు తాయారమ్మలుకూడా వరండాలోనే పడుకునేట్లుంది. వాళ్లుభయుల మధ్య కీచులాటలూ, తగవులూ తరచూ వింటుండడం కద్దు."

"ఉదాహరణకి?" అందించాడు రంగనాధ్.

"వయస్సు పెరుగుతూన్నా మీ పద్ధతులు మీరు మానుకోరన్నమాట-పెళ్ళాం వుండగా మీకిదేం దుర్బుద్ధులండీ-ఎవరండీ ఆ ముండ నా సంసారం నాశనం చేస్తున్నది-నేనూ మీలాగే ప్రవర్తిస్తే మీరు ఊరుకుంటారా—

ఈ పరసలో తాయారమ్మ సుబ్బారావుని విలదీయడం నేను చాలాసార్లు విన్నాను. ఒకటి రెండుసార్లు సుబ్బారావు తాయారమ్మని కొట్టినట్లుకూడా శబ్దాన్ని బట్టి గ్రహించాను. ఆమె ఏడవడం, సుబ్బారావు కోపం వచ్చి 'ఇక ఇంటికి కూడా రాను ఏమనుకున్నావో' అని బెదిరించటం. ఇలా వాళ్ళ భార్యాభర్తల మధ్య కీచులాటలు విన్నానేగాని, వెంక ట్రావుగారితో రాత్రిలాగా వాళ్లు తగాదా పడటం ఎన్నడూ చూళ్లేదు."

"వెంకట్రావుగారి ఆస్తి సుబ్బారావుకే వస్తుందా? ఇంకె వరైనా వారసులున్నారా?"

"ఇంకెవ్వరూ లేరనుకుంటాను. అందుకనే ఆయన్ని చంపాల్సిన అవసరం వీళ్లకేమిటి అని నా అనుమానం" అన్నాడు సూర్యనారాయణ.

* * *

[ఇదీ కథ. ఇంతవరకు జరిగిన పరిశోధనను ఆధారంగా చేసుకొని వెంకట్రావుగారిని చంపినదెవరో కనిపెట్టండి. తగిన ఆధారాలతో మీ జవాబును ఒక పోస్టుకార్డు సైజు తెల్లకాగితంపై వ్రాసి, ఈ నెల 20వ తేదీలోగా మాకు చేరే టట్లు పంపండి. హో౦. డె. సభ్యులు తమ సభ్యత్వము నెంబరును విధిగా వ్రాయాలి. సభ్యులు కాని వారు తమ జవాబుతో 30 పైసలు పోస్టలు స్టాంపులు జతపరచాలి. కేసుని అత్యుత్తమంగా పరిశోధించిన ఐదుగురు పాఠకులకు ఒక్కొక్కరికి రు. 10/-ల చొప్పున నగదు బహుమతి పంపగలం. ఫలితాలు జనవరి '76 నెల సంచికలో చూడండి. —ఎడిటర్.]

# పోటీ నెం. 66 [ఫలితాలు]

హంతకుడు—డేవిడ్.

1. శవం పిడికిట్లో వున్న శిలువ డేవిడ్‌ని హంతకుడిగా చెబుతోంది.

"డేవిడ్ స్టేటుమెంటులో అబద్ధాలున్నయ్. మొదటి సారిగా పీకలదాకా తాగిన వ్యక్తి నడుచుకుంటూ వెళ్ళడం, టైం కరెక్ట్‌గా చెప్పగలగడం అసాధ్యం.

*   *   *

మాకు వచ్చిన జవాబులలో ఈ కేసుని అత్యుత్తమంగా పరిశోధించిన ఈ క్రింది ఐదుగురు పాఠకులకు ఒక్కొక్కరికి రు. 10/-లు చొప్పున నగదు బహుమతి ఈ నెలాఖరులోగా అందజేయబడుతుంది.

(1) శ్రీ చెరుకుమిల్లి భాస్కరరావు. బి. ఏ.. బి. ఇడి., 1-8-95, చిక్కడపల్లి, హైద్రాబాదు-20.

(2) శ్రీ బి. భవానీ ప్రసాద్, సెక్రటరీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంటు, వింగ్ నెం. 12, ఎమ్. పి., వస్త్రపూర్, అహమ్మదాబాదు-380015.

(3) శ్రీ పి. బ్రహ్మాజీరావు, బి. ఎస్. సి., స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్టణం-1.

(4) శ్రీ ఇ. గోపాలక్రిష్ణ, ఎల్. డి. సి., నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్, గాంధీనగర్, కర్నూలు.

(5) శ్రీమతి ఎస్. రమాదేవి, బి. ఎస్. సి., 20/368, కో-ఆపరేటివ్ కాలనీ, కడప-516001.

★

# లాయరు సలహాలు

మీ ప్రశ్నలకు, ప్రముఖ న్యాయవాది
శ్రీ పోతుకూచి సాంబశివరావుగారి జవాబులు

కాండ్రేగుల సదానంద, వల్లంపూడి.

ప్ర: రక రకాల ఫీజులంటూ ప్రజలను పీడించుకుతినే కొందరు లాయర్లు ప్రభుత్వ దృష్టిలో నేరస్తులా కారా?

జ: "నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం" అన్నారు శ్రీ శ్రీ. ఒకవిధంగా అన్ని రంగాలలోనూ ఇది కనిపిస్తుంది. లాయర్లు తాము చేసే వృత్తికి ఫీజు అడుగుతారు. ఇస్తానంటూనే ఫీజు ఎగగొట్టి పారిపోయే క్లయింట్సు కూడా ఉంటారు. తమ పని పూర్తి చేసుకుని. ఒప్పందం ప్రకారం క్లయింటు ఫీజు యివ్వడం, లాయరు తీసుకోవడం అది పీడించడం కాదు. చెడ్డగా ప్రవర్తిస్తే లాయరు ప్రవర్తన పరిశీలించే సంస్థ, బార్ కౌన్సిల్, ఉంది. లాయరు అక్రమ ప్రవర్త ఏదైనా చేస్తే యీ సంస్థ విచారణ జరపగలదు.

ప్ర: ఒక్కొక్క కేసు విచారించడానికి ఎన్నోసార్లు వాయిదాలు వేస్తున్నారు కదా! అసలు వాయిదాలు వెయ్యడంలో కోర్టువారి ఉద్దేశ్యం ఏమిటండీ?

జ: కోర్టువారు చాలా పురాతన కేసులు ముందు విచారిస్తారు. తదుపరి. సగం విన్న కేసులు ముందుగానే విచారి

స్తారు. కేసులు చాలవున్నపుడు కోర్టువారు వాయిదాలు వేయక తప్పదు. పైగా కేసు మొదటి దశలో ఫైలింగ్ జరిగేటప్పుడు వాయిదాలు సహజంగా పడతాయి. ఒక్కొక్కసారి వాది, ప్రతివాది తరుపు వకీళ్ళకు అనుకూలంగా ఉండేలా కూడా వారి కోరిక ప్రకారం కోర్టువారు వాయిదాలు యిస్తారు.

ప్ర: యావజ్జీవ కారాగారశిక్ష అంటే జీవితాంతం జైలులో వుంచుతారా? లేక ఏదైన లిమిట్ ప్రకారం ఉంచుతారా?

జ: యావజ్జీవ కారాగార శిక్ష అంటే అర్థం అందులోనే వుంది. అయితే నేరస్థుడు జైలులో సవ్యంగా సత్ప్రవర్తన పెంచుకుంటే, అతని శిక్ష తగ్గించబడి జైలునుంచి విడుదల కాబడవచ్చు.

ఎం. జి. మూర్తి, విశాఖపట్నం.

ప్ర: కొన్ని కథల్లో డిటెక్టివ్‌లు నేరస్థుల సహాయం కోరుతూ, తమకు సహకరిస్తే శిక్ష తగ్గేటట్లు చూస్తామని అంటారు-అలా జరుగుతుందా?

జ: డిటెక్టివ్‌లు తమ పరిశోధనలో అటువంటి హామీలు యివ్వడం కద్దు. కాని అటువంటి నేరస్తులు చిన్న తరహా వారైనప్పుడు అది సాధ్యం. పోలీసుల స్థాయిలో కేసు వారిపై నమోదు చేయకుండా సహాయం చేయవచ్చు. ఒక్కొక్కసారి జడ్జి దృష్టిని బట్టి శిక్షలు విధించబడతాయి అప్పుడు పోలీసుల హామీలు చెల్లవు.

యం. వీరాస్వామి, మల్కాజిగిరి.

ప్ర: ఒక వ్యక్తి హత్య చేశాడనుకోండి. అతను పోలీసులకు పట్టుబడకుండా రెండు సంవత్సరాలు తప్పించుకుని తిరిగితే అతని మీద వున్న హత్య కేసును ప్రభుత్వం కొట్టి వేస్తుందా?

జ: హంతకులు పారిపోతే వారి గురించి అన్వేషణ సాగుతుంది. వారు పట్టుబడ్డాక కేసు నడుస్తుంది. అందాక పోలీసువారి పరిశోధన సాగుతుంది.

'అవిసెరా', హైద్రాబాదు.

ప్ర: పెరిగిపోతున్న అన్యాయాలకు, తరిగిపోతున్న సామాన్య జనవాహినికి, మండిపోతున్న లాయరు ఫీజులకు విముక్తి మార్గం వుందాండి?

జ: అందరూ న్యాయంగా ప్రవర్తిస్తే, పెరిగిపోతున్న అన్యాయాలు ఆగిపోగలవు. సామాన్య జనవాహిని పెరిగి పోతోంది కాని తరిగిపోవటం లేదు-లాయర్ ఫీజు మండి పోవటం లేదు. కేసుబట్టి లాయరు ప్రతిభబట్టి ఫీజు యిస్తాడు క్లైంటు, తన లాభం కోసమే. మండిపోతున్న ఈ ధరల కాలంలో ప్రస్తుతం లాయరు ఫీజులు మండిపోటం లేదు.

ఎ. వెంకటరెడ్డి, పర్వతపూర్.

ప్ర: ఒక అమ్మాయికి ఎవరో నా పేరుతో లవ్ లెటర్ వ్రైప్‌చేసి పంపారు. ఆ అమ్మాయి నన్ను కోర్టుకీడ్చారు. నేను "ఎవరో నాపై విరోధం వున్నవాళ్ళు ఈ విధంగా చేసినదానికి బాధ్యుడ్ని గాను" అన్నాననుకోండి-కేసు ఏమా తుంది?

జ: ఏ అమ్మాయినీ లవ్ చేయడం తప్పు కాదు. లవ్ చేసినందుకు ఎవర్నీ కోర్టు కీడ్వరు. మేజరుకాని అమ్మాయిని మీరు లేవదీసుకుపోతే ప్రమాదం. ఆ లెటరు మీరు రాస్తే- అందులో ఏమి వ్రాసి వుందో అది ప్రధానం. ఆ రాతలో నేరస్థ చర్యలు కనిపిస్తే కోర్టు శిక్షిస్తుంది. అటువంటి నేరం వున్నపుడు మీ వాదన ఋజువు చేసుకోవాలి. ఆ లెటర్‌లోని సంతకం మీది కాదనీ, మీకు ఇంగ్లీషు రాకపోతే, రాదనీ

కోర్టులో ఋజువు చేసుకుంటే, మీరు నేరస్థులుగా కోర్టులో నిర్ణయించబడరు.

పి. జి. కృష్ణంరాజు, తాడేపల్లిగూడెం.

ప్ర: వాదిగాని, ప్రతివాదిగాని తమ వాదనలో బలంలేక, అన్యాయంగా శిక్షకు గురి అయ్యారనుకోండి. తర్వాత ఎవిడెన్స్ దొరికి వారి వాదన గెలిచి బయట పడినప్పుడు, అంతవరకు వారనుభవించిన శిక్షకు ప్రతిఫలం గవర్నమెంటు ద్వారాగాని, అందుకు కారణమైనవారి ద్వారాగాని పొందడానికి అవకాశం వుందా?

జ: అన్యాయంగా, ఫిర్యాదుదారు ముద్దాయిని కోర్టుకు లాగినపుడు, ఆ ఫిర్యాదునుంచి ముద్దాయి విముక్తుడైతే, ముద్దాయి తన్ను అనవసరంగా కోర్టుకు లాగి కష్టనష్టాలకు గురిచేసినందుకు, నష్టపరిహారం కోరుతూ ముద్దాయి తర్వాత కేసు వేయవచ్చును. సాధారణంగా యిటువంటి కేసులు వ్యక్తులమీదేగాని, ప్రభుత్వం మీద వేయబడవు.

యస్. కమలాకరరావు, నిజామాబాదు.

ప్ర: ఒక లారీ వెళ్తుంది. డ్రైవరుకు మూర్ఛవ్యాధి వుందనుకోండి. వాహనము స్పీడుగా నడిచేటప్పుడు మూర్ఛ వచ్చి పడిపోయి, ఆక్సిడెంట్ అయి, కొంతమంది మరణించి డ్రైవరు బ్రతితే డ్రైవరును ప్రభుత్వం శిక్షిస్తుందా? విడిచి పెడుతుందా?

జ: మూర్ఛవ్యాధి ఉన్నవాడిని లారీకి కాని, బస్‌కు కాని డ్రైవరుగా ఎవరు నియమిస్తారు? హఠాత్తుగా మూర్ఛ ప్రథమంగా వస్తే అటువంటి పరిస్థితుల్లో డ్రైవరు బ్రతికితే చంపాలని ఎవరినీ చంపలేదు కనుక, అజాగ్రత్త వల్లా చంపలేదు కనుక, అనుకోని పరిస్థితులలో జరిగిన ఆ ఆక్సిడెంటుకు డ్రైవరు బాధ్యుడు కాడని వాదించవచ్చును. ★

# చెప్పుకోండి చూద్దాం?

1. మొదటిసారిగా వేలిముద్రల గురించి ఏ దేశంలో కనుగొన్నారు?

2. మన పుట్టుకతో వున్న వేలి రేఖలు మారకుండా ఎప్పటివరకు వుంటాయి?

3. ఒక నేరసుడు జైలులో వున్నంతకాలం అతని కుటుంబానికి జైలు అధికారులు ఏదయినా సహాయం చేస్తుంటారా?

4. బుల్లెట్ తగిలిన గాయాన్నిబట్టి, ఆ బుల్లెట్ ఎంత దూరంనుండి పేల్చబడిందో తెలుసుకోనవచ్చునా?

5. పేల్చబడిన బుల్లెట్ వున్నంత గుండ్రంగానే, శరీరంలో గాయం అవుతుందా?

6. సైలన్సర్ అమర్చిన రివాల్వర్, సైలన్సర్ లేని రివాల్వర్ల స్పీడింగ్ రేంజ్ లో ఏదయిన తేడా వుంటుందా?

7. ఒక శక్తివంతమైన అయస్కాంతానికి ప్రక్కనున్న వ్యక్తిపైకి ఒక బుల్లెట్ ను పేలిస్తే, అది ఆ వ్యక్తికి తగులుతుందా? లేక ఆ అయస్కాంతంచే ఆకర్షింపబడుతుందా?

—కె. చందర్ రావ్.

—:o:—

జవాబులు:

1. ఇండియాలో. 2. జన్మాంతము.

3. అటువంటిది ఏమీవుండదు.

4. తెలుసుకోనవచ్చును.

5. బుల్లెట్ 'వ్యాసార్థం' వున్నంత నే గాయం ఏర్పడుతుంది. 6. ఉండదు. 7. అయస్కాంతము ఆకర్షిస్తుంది.



అంతరిక్ష యాత్ర
రమణశ్రీ
INDIA

## సీరియల్

(గతసంచిక తరువాయి)

క్రానీ ఎలా తప్పించుకోవడం? ఇనప్పెట్టిలా వున్న యీ గదిలోనుండి తప్పించుకోవడం సామాన్యమైన పనికాదు.

అయినా తప్పించుకోవాలి. ఈ రహస్యం తనతో అంత మవగూడదు. తన ప్రాణాలు పోయినాసరే, యీ రహస్యాన్ని అధికారులకు అందచేయాలి. ఎలా? ఎలా??

తీవ్రంగా ఆలోచిస్తూ గదిలో అటూ ఇటూ పచార్లుచేయ సాగాడు సుకుమార్.

చటుక్కున సుకుమార్ మనసులో ఓ ఆలోచన ట్యూబు టులా వెలిగింది. తనకా ఆలోచన వచ్చినందుకు తనను తానే అభినందించుకున్నాడు.

గబగబ ఆ గదిలో తలుపుకు ప్రక్కనే బిగించివున్న స్విచ్ వద్దకు నడిచాడు. స్విచ్ నుండి వైరు పైన వెలుగుతున్న బల్బుకు కనెక్టుచేయబడి వుంది. ఆ వైరును పరీక్షగా పరిశీలించి తన పని ప్రారంభించాడు సుకుమార్.

స్విచ్ ఆఫ్ చేసి, స్విచ్ నుండి బల్బుకు కనెక్టు చేయబడిన వైరును బలంగా పట్టుకొని లాగాడు. ఫట్ మని తెగివచ్చింది.

అంతా చీకటి. గాఢాంధకారం! చీకటిలోకి కళ్ళు చిట్లించి చూడసాగాడు. కొంతసేపటికి సుకుమార్ కళ్ళు చీకటికి అలవాటు పడిపోయాయి.

తడుముకుంటూ, తెగివచ్చిన ఆ వైరును వుక్కు తలుపుకు కలపాలని ప్రయత్నించాడు. 'కానీ వైరు చాలలేదు. లైటు నుండి క్రిందకు వ్రేలాడుతున్న వైర్ ను కొంత కట్ చేసి ఆ వైరు ముక్కతో స్విచ్ వైరుకు జాయింట్ చేసాడు.

ఇప్పుడు సరిగ్గా సరిపోయింది. వైరు చివరను వుక్కు తలుపుకు కలిపాడు.

ఇప్పుడు స్విచ్ వేస్తే కరంటు ప్రవహిస్తుంది. ఆ వుక్కు తలుపుకు మొత్తం కరంటు ప్రవహిస్తుంది.

స్విచ్ మీద చేయివేసి సమయంకోసం నిరీక్షించసాగాడు సుకుమార్.

అతని మనసులో అనేక ఆలోచనలు గజిబిజిగా తిరుగుతున్నాయి.

ఇప్పుడు యీ గదిలోకి ఎవరువస్తారు? అతన్ని దెబ్బతీసి గదిలోంచి బయటపడినా, బయట శత్రువులు ఇంకా ఎంత మంది వున్నారో? వీరందరి బారినుండి ఎలా తప్పించుకోవడం! తను కనుగొన్న అమూల్యమైన రహశ్యం సీక్రెట్ బ్రాంచ్ డైరెక్టర్‌కు ఎలా తెలియచేయడం! మథనపడిపోతున్నాడు సుకుమార్.

దాదాపు పదినిమిషాలు గడిచాయి. తలుపు ఎవరోతీస్తున్న శబ్దం వినిపించింది.

రెడీగా వున్నాడు సుకుమార్ స్విచ్ వేయడానికి.

చిన్నగా తలుపు తెరుచుకుంది. "ఏమిటీ, కరంట్ లేదా?" అంటూ ఓ ఆకారం కొంచం లోపలకు ప్రవేశించింది.

చటుక్కున స్విచ్ ఆన్‌చేశాడు సుకుమార్.

"అంతే, తలుపు ఆనుకొని లోపలకు తొంగిచూస్తూన్న వ్యక్తి బాధగా అరుస్తూ క్రిందపడిపోయాడు.

వెంటనే స్విచ్ ఆఫ్‌చేసి తలుపువద్దకు పరిగెత్తాడు సుకుమార్.

అప్పటికే ఆ వ్యక్తి ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి. అతను అరిచిన కేకకు గబగబ అయిదుగురు

వ్యక్తులు పరిగెత్తుకు వచ్చారు. అందరి చేతుల్లోనూ రివాల్వర్లు మెరుస్తున్నాయి.

ఒక్కవుదుటున ముందుకు వంగి చనిపోయిన వ్యక్తి చేతిలోని రివాల్వర్ అందుకున్నాడు సుకుమార్.

ఆ అయిదుగురు వ్యక్తులకు గురిపెడుతూ "హేండ్సప్! కదిలారా, మీ అనుచరుడికి పట్టినగతే మీకూ పడుతుంది" అంటూ గర్జించాడు సుకుమార్.

అనుకోని యీ హఠాత్పరిణామానికి అదిరిపోయారా వ్యక్తులు.

ఎదురుగా ఎవరెస్ట్ శిఖరంలా నిలబడివున్నాడు సుకుమార్ రివాల్వర్‌తో. ఏంచేయాలో ఎవరికీ తోచలేదు.

"ఖబడ్దార్! ఎవరూ కదలొద్దు! కదిలారా కల్చేస్తాను" రివాల్వర్ గురితప్పకుండా పొజిషన్‌లో వుంచుకొని, ద్వారం వద్దకు నడిచాడు.

తలుపు తెరవడానికి ఓ నిమిషం తటపటాయించాడు. చివరకు ధైర్యంచేసి తలుపు తెరిచాడు. బయట ఎవరూలేరు. గభాలున బయటకు గెంతి తలుపులాగి గొళ్ళెం పెట్టేశాడు.

అక్కడనుండి తిన్నగా గబగబ నడిచాడు. మధ్యలో ఎవరూ అభ్యంతరం పెట్టలేదు. బహుశా ఏజంట్లందరూ తమతమ పనుల నిమిత్తం వెళ్ళిపోయి వుంటారు.

అదొకపెద్ద విశాలమైన హాలు. ఆ హాలులో నాలుగు వైపులా నాలుగు ద్వారాలు వున్నాయి. ఎటు వెళ్ళాలో ఒక్కక్షణం అర్థంకాలేదు. ఏ ద్వారం తెరిస్తే ఏ ప్రమాదం ముంచుకు వస్తుందో?

ధైర్యంచేసి, రివాల్వర్ పొజిషన్‌లో వుంచుకొని ఉత్తరం వైపుగావున్న తలుపు తెరిచాడు.

అంతే ఒక్కసారి మొఖం అదిరిపోయింది. చేతిలోవున్న రివాల్వర్ ఎగిరి దూరంగా పడింది.

కళ్ళు చిట్లించి అతికష్టంమీద చూశాడు సుకుమార్. ఎదురుగా ఇద్దరు ఎనుబోతుల్లాంటి వ్యక్తులు క్రూరంగా చూస్తూ నిలబడివున్నారు.

"మిస్టర్, ఇంతవరకు బాస్‌చేసిన పొరబాటు ఒక్కటే. అదే నిన్ను చంపకపోవడం. ఈ క్షణంతో నీ జీవితం ఆఖరు. దైవాన్ని తలుచుకో," రివాల్వర్ గురిపెట్టి అన్నాడొక వ్యక్తి.

అదిరిపోయాడు సుకుమార్। ఏంచేయాలి? ఇంతవరకు తన కార్యక్రమం జయప్రదమైంది. ఆఖరి నిమిషంలో అన్ని రహస్యాలను తెలుసుకొని గూడా శత్రువులకు బలయి పోవలసిందేనా. పోయే ప్రాణాలు ఎలాగూ పోతున్నాయి. వూరికే ఎందుకు పోవాలి?

తెగించాడు సుకుమార్. శత్రువు వూహించని విధంగా నేలపై పల్టీకొట్టి, ఎగిరి రివాల్వర్ పుచ్చుకొనివున్న వ్యక్తి గుండెలమీద తన్నాడు. అతను కెవ్వుమని అరుస్తూ క్రిందపడి పోయాడు. మరోక్షణం కూడా వృధా చేయకుండా రెండవ వ్యక్తిమీద కలియబడ్డాడు.

సుకుమార్ మంచి బాడీ బిల్డర్. ప్రత్యర్థిని ఎక్కడ దెబ్బతీయాలో బాగా తెలుసు.

రెండు నిమిషాలలోనే ఎదుటి వ్యక్తి చిత్తయిపోయాడు. ఈలోగా మొదటి వ్యక్తి తేరుకున్నాడు. అంతలోనే భవనం లోంచి కలకలం వినబడింది.

బహుశా లోపలి అయిదుగురు వ్యక్తులు తలుపు విరగ గొట్టి బయటకు వచ్చివుంటారు. వాళ్ళు కూడా వస్తే, తను ప్రాణాలతో తప్పించుకోవడం కష్టం।

ఒక్క క్షణం కూడా వృధా చేయదలచుకోలేదు. గబగబ పరిగెత్తుకు వెళ్లి కాంపౌండులో పార్క్ చేసి వున్న కారులో కూర్చుని స్టార్ట్ చేసి ముందుకు వురికించాడు.

గేటు దగ్గర వున్న వాచ్‌మాన్ తుపాకీతో అడ్డువచ్చాడు. కాని మరుక్షణం కారు క్రింద నలిగిపోయిన వాచ్‌మాన్ ఆర్తనాదం వికృతంగా గాలిలో ప్రతిధ్వనించింది.

సుకుమార్ చేతిలో స్టీరింగ్ మెలికలు తిరిగిపోతోంది. కాలి క్రింద ఆక్సిలేటర్ అణిగిపోతోంది. అతని ధ్యేయం ఒక్కటే! ఎంతమంది మరణించినా, తను ఎస్.బి.డి.వి చేరుకొని తాను సేకరించిన రహస్యాన్ని తెలియచేయాలి.

సైడ్ మిర్రర్‌లో చూసిన సుకుమార్ అదిరిపోయాడు. శత్రు గూఢచారుల జీప్‌లు రెండు వేగంగా దూసుకు వస్తున్నాయి.

ఎక్సిలేటర్‌ను మరింత గట్టిగా అదిమాడు సుకుమార్. అంతరిక్షంలో రాకెట్‌లా నూటఇరవై మైళ్ళ వేగంతో దూసుకువెళతోంది కారు. ముందు రోడ్ అసలు కన్పించడం లేదు.

ఎదురుగా ఏదో లారీ వస్తోంది వేగంగా. లారీ హెడ్ లైట్ల కాంతికి సుకుమార్ కళ్లు డాజిల్ అయిపోయాయి.

లారీ వేగంగా కారుమీదకే దూసుకువస్తోంది. ఏం చేయాలో తోచలేదు సుకుమార్‌కు. స్టీరింగ్ వదిలేశాడు.

అంతే. ధన్‌మంటూ లారీ వచ్చి చిన్న కారును గుద్దుకుంది.

స్పృహ తప్పిపోతున్న సుకుమార్‌కు దూరంగా పోలీస్ పెట్రోలింగ్ వాన్ సైరన్ వినిపించింది లీలగా.

# 46

పకపక నవ్వింది లూసీ, రివాల్వర్‌ను వూపుతూ.

"మిస్టర్ ధర్మేంద్ర! మా సెక్యూరిటీ బ్రాంచ్‌లోని ఏజంట్లు ఎంత తెలివిగలవారో ఇప్పటికైనా గ్రహించావా? నిన్ను సజీవంగా బంధించి అంతర్జాతీయ న్యాయస్థానంలో ముద్దాయిగా నిలబెట్టడానికి ఎంతటి నిశితమైన ప్లాన్ వేశామో, గ్రహించడానికి నీ మేధస్సు చాలదు!" నవ్వుతూ అంది లూసీ.

"మిస్ లూసీ. నో.....నో.....సెక్యూరిటీ ఏజంట్ నంబర్ OOX ఆఫ్ చైనా, మీ అఖండమైన వ్యూహారచనకు నా జోహార్లు. కానీ నా మేధస్సును మీరు అంచనా వేయలేనందుకు విచారిస్తున్నాను. నిన్ను మొట్టమొదట చూడగానే నీవెవరో గ్రహించాను. ఆ తరువాత మీరు వేసిన ప్లాన్‌ను వూహించాను. ఆ తరువాత నీ వక్షస్థలంపై ముద్దుపెట్టుకున్నప్పుడు. అక్కడ కనిపించిన మీ సెక్యూరిటీ బ్రాంచ్ సీక్రెట్ గుర్తులు నా అనుమానాన్ని నిజం చేశాయి. అయినా ఏమీ ఎరగనట్లు నటించాను. నేనూహించినట్లుగానే నా వలలో చిక్కుకున్నావు. ఇక తప్పించుకోవడం నీ తరం కాదు. కమాన్ రాజేందర్, ఇక యీ యువతిని బంధించు" గంభీరంగా అన్నాడు డిటెక్టివ్ ధర్మేంద్ర.

కంగారుగా చటుక్కున వెనక్కు తిరిగిందా యువతి.

ఆ క్షణం చాలు ధర్మేంద్రకు. అరచేయి చాచి ఆమె మెడమీద ఒక 'ఇండోషాట్' యిచ్చాడు. అంతే కుప్పలా నేలమీద కూలిపోయిందా యువతి. ఆ యువతి చేతిలోని రివాల్వర్ తీసి జేబులో వేసుకున్నాడు.

మెల్లగా లూసీని లేపి మంచంమీద పడుకోబెట్టి మెడ వరకు దుప్పటి కప్పాడు.

కాలింగ్ బెల్ మ్రోగింది. రివాల్వర్ పొజిషన్‌లో వుంచుకొని తలుపు చిన్నగా తీసి చూశాడు. ఇండియన్ సీక్రెట్ ఏజంట్ రాజేందర్.

చిన్నగా నవ్వాడు ధర్మేంద్ర. రాజేందర్ లోపలకు వచ్చి తలుపు లాక్ చేశాడు. ఆప్యాయంగా ధర్మేంద్ర చేయి అందుకొని ముద్దుపెట్టుకున్నాడు.

మంచంమీద అచేతనంగా పడివున్న లూసీని చూశాడు.

"ధర్మేంద్రజీ, యీ యువతి మా క్లబ్ డాన్సర్‌గా కొత్తగా చేరింది - ఎందుకు మీరీమెను స్పృహ పోగొట్టారు?" అడిగాడు ఆశ్చర్యంగా.

చిన్నగా నవ్వాడు ధర్మేంద్ర. "మిస్టర్ రాజేందర్, నన్ను సజీవంగా పట్టుకోవడానికి చైనా పన్నిన పన్నాగంలో యిది ఒక భాగం. లూసీ కేవలం డాన్సర్ కాదు. చైనా గూఢచారిణి నంబర్ OOX."

"అయామ్ వెరీ సారీ సర్. లూసీని గూఢచారిణిగా గుర్తించలేకపోయాను" సిగ్గుపడ్డాడు రాజేందర్.

"నెవర్ మైండ్ మిస్టర్ రాజేందర్! కొన్ని మనం చూస్తున్నా కనిపించవు. అది మన బలహీనత కాదు. ఎదుటి వారి చాకచక్యం!" అన్నాడు ధర్మేంద్ర.

హోటల్ స్పుత్నిక్ పెకింగ్‌లోని ఖరీదైన హోటళ్ళలో ఒకటి. అనేక మంది ప్రభుత్వాధికారులు యీ హోటల్‌కు వస్తూండటం వలన, రాజేందర్ సప్లయిర్‌గా వాళ్ళతో సన్నిహిత సంబంధాలను కలిగించుకున్నాడు. రహస్యంగా మోతాదులకు మించి మత్తుపానీయాలందించడం. ఆ పానీయాల ద్వారా చెలరేగిన కామజ్వాలలను చల్లార్చడానికి అందమైన అమ్మాయిలను సప్లయి చేయడం ద్వారా

కొందరు అధికారులకు మరింత సన్నిహితుడుగా స్థిరపడి పోయాడు రాజేందర్.

అక్కడి పరిస్థితినంతా వివరించి చెప్పాడు రాజేందర్.

"మిస్టర్ రాజేందర్, మన మార్స్-2 స్పేస్‌షిప్‌ను అంతరిక్షంలో చైనా ట్రాప్ చేయడం పూర్తి నిజం కదా!" అడిగాడు ధర్మేంద్ర.

"అక్షరాలా నిజం ధర్మేంద్రగారూ! మన ప్రగతిని హర్షించలేని చైనా కుయుక్తులుపన్ని మన స్పేస్‌షిప్‌ను అంతరిక్షంలో ట్రాప్ చేయమని, అంతకుముందే తను ప్రయోగించిన స్పేస్‌షిప్‌లోని ఎస్ట్రోనాట్స్‌ను ఆదేశించింది. ఈ సమాచారం ఒక అధికారినుండి అతిరహస్యంగా సంపాదించాం. వెంటనే నా సహచరుడు నరేందర్ మా బాస్‌ను, కలుసుకోవడానికి ఇండియా బయలుదేరాడు.

ఆ తరువాత అక్కడ ఏం జరిగిందో నాకు తెలియదు హఠాత్తుగా ఒక వార్త తెలిసి ఆశ్చర్యపోయాను. స్పేస్ ట్రాప్ నుండి మన స్పేస్ షిప్‌ను విడిపించడానికి మన శాస్త్రజ్ఞులు చేస్తున్న కృషిని విఘ్నం చేయడం కోసం రాకెట్ ప్రయోగానికి అతి ముఖ్యమైన 'లూపింగ్ ట్యూబ్స్' అనే పరికరాలను చైనా గూఢచారులు అపహరించి చైనా చేర్చినట్లు తెలిసింది. వెంటనే కొంత పరిశోధన చేసి యీ విషయాన్ని రూఢిపరచుకొని, లూపింగ్ ట్యూబ్స్ చైనా చేరాయని ఎస్. బి. కి. రిపోర్ట్ చేశాను" చెప్పాడు రాజేందర్.

"మిస్టర్ రాజేందర్, మన రాకెట్ ప్రయోగం విఫలం చేయాలనే దృక్పథంతో వున్న చైనా గూఢచారులు ఆ లూపింగ్ ట్యూబ్స్‌ను అక్కడే ధ్వంసంచేస్తే సరిపోయేది

కదా! భద్రంగా చైనా ఎందుకు చేర్చారు?'' ప్రశ్నించాడు ధర్మేంద్ర.

"కరెక్ట్ ధర్మేంద్రజీ! సరిగ్గా నాకూ అదే అనుమానం వచ్చింది. ఆ విషయంలోగూడా కొంత పరిశోధన చేశాను. ఇటీవల చైనా అతి స్వల్ప వ్యవధిలో చంద్రమండలం పైకి ఒక రాకెట్‌ను పంపడానికి అతి శీఘ్రంగా సన్నాహాలు చేస్తోందని విన్నాను. బహూశా ఆ రాకెట్‌లో వుపయోగించ డానికే మనదేశంనుండి ఆ లూపింగ్ ట్యూబ్స్‌ను అపహరించి తెచ్చివుంటారు.

చైనా గూఢచారులు మాస్టర్ ప్లాన్‌వేసి లూపింగ్ ట్యూబ్స్‌ను అపహరించారు. ఒకేపనివలన రెండు ప్రయోజనాలు సిద్ధిస్తాయి వాళ్ళకు. ఒకటి, స్పేస్‌ట్రాప్‌లో చిక్కుకుపోయిన మన స్పేస్‌షిప్‌కు రక్షణ కలుగజేసే రాకెట్‌ను మనం ప్రయోగించలేం. రెండు, అదేసమయంలో అతి స్వల్ప వ్యవధిలో చైనా తన రాకెట్‌ను చంద్రమండలంపైకి పంపడానికి అవకాశం వుంది.''

''ఇటీజ్ కరెక్ట్ మిస్టర్ రాజేందర్! ఒకే దెబ్బకు రెండు పిట్టల్ని కొట్టాలని ప్రయత్నిస్తున్నారు చైనావాళ్ళు.ఎలాగైనా సరే, వాళ్ళ ప్రయత్నాలను ప్రతిఘటించి విఫలం చేయాలి.'' దృఢంగా అన్నాడు ధర్మేంద్ర.

రాజేందర్ యేమీ మాట్లాడలేదు. తీవ్రంగా ఆలోచిస్తూ వుండిపోయాడు.

''మిస్టర్ రాజేందర్, ఇప్పుడా లూపింగ్ ట్యూబ్స్ యెక్కడున్నాయి?'' హఠాత్తుగా అడిగాడు ధర్మేంద్ర.

''ఈ క్షణం వరకూ పెకింగ్‌లోనే సెక్యూరిటీ బ్రాంచ్ డైరెక్టర్ వద్ద వున్నాయి ధర్మేంద్రజీ నాకు తెలిసిన ఒక ముఖ్యమైన సమాచారం ప్రకారం, చైనా తన రాకెట్‌ను

చంద్రమండలం పైకి సరిగ్గా రేపు ఉదయం ఆరుగంటల ముప్పైరెండు నిమిషాలకు ప్రయోగించాలని నిర్ణయించు కొంది. కాబట్టి ఏ నిమిషంలోనైనా ఈ లూపింగ్ ట్యూబ్స్ చైనా స్పేస్ సెంటర్‌కు తరలించే ఆస్కారముంది." చెప్పాడు రాజేందర్.

"ఐ. సీ. చైనా స్పేస్ సెంటర్ యెక్కడో తెలుసా మీకు?" అడిగాడు ధర్మేంద్ర.

"ఆఁ, పెకింగ్‌కు పదిహేనువందల కిలోమీటర్ల దూరంలో వున్న 'కాంచియాంగ్' అన్న ప్రదేశంలో చైనా స్పేస్ సెంటర్ నిర్మింపబడివుంది. బైదిబై ధర్మేంద్రజీ, ఆ లూపింగ్ ట్యూబ్స్ 'కాంచియాంగ్' వెళ్ళకముందే మనం తీవ్రంగా ప్రయత్నించాలి. అవి చైనా స్పేస్ సెంటర్‌ను చేరుకున్నాయంటే మన పని చాలా దుర్లభమవుతుంది. ఇక అవి రాకెట్‌లో ఫిట్‌చేసిన తర్వాత మనం ఎంత ప్రయత్నించినా వ్యర్థమే అవుతుంది—" చెప్పాడు రాజేందర్.

"అవును మిస్టర్ రాజేందర్! సరిగ్గా మన రాకెట్ట్‌గూడా రేపు అదే సమయంలో ప్రయోగింపబడాలి. మనకు యీ ఒక్క రాత్రే టైం వుంది. ఉదయం ఆరుగంటల లోపుగా మనం ఆ లూపింగ్ ట్యూబ్స్ సంపాదించాలి. ఆ తరువాత కష్టపడి సంపాదించినా ప్రయోజనం వుండదు." తీవ్రంగా ఆలోచిస్తూ అన్నాడు డిటెక్టివ్ ధర్మేంద్ర.

అయిదు నిమిషాలసేపు నిశ్శబ్దం ఆ గదిలో రాజ్య మేలింది.

కళ్ళు మూసుకొని ఆలోచిస్తున్న ధర్మేంద్ర మెల్లగా కళ్లు తెరిచాడు. అతని ఆలోచనా కెరటాలు ఓ ఒడ్డుకు చేరాయి. తన ప్లానంతా ఏజంటు రాజేందర్‌కు తెలియ

జేశాడు. అంతా విన్న రాజేందర్ పరమానందభరితు డయ్యాడు.

"సార్, మీ మేధస్సు అమోఘం! అనుకున్న కార్య క్రమం ప్రకారం జరిగితే, మన కష్టానికి ఫలితం దక్కు తుంది." వుత్సాహంగా లేచి నిలబడ్డాడు రాజేందర్.

చిన్నగా నవ్వుతూ "విష్ యు బెస్టాఫ్ లక్!" అన్నాడు ధర్మేంద్ర.

హుషారుగా గదిలోంచి బయటకు నడిచాడు ఇండియన్ సీక్రెట్ బ్రాంచ్ ఏజంటు రాజేందర్!

# 47

అంతా అరుణమయం! ఎర్రటి నెత్తురు హాలంతా చిక్కగా చిమ్మినట్లు వుంది. రెడ్ కలర్ స్పాట్‌లైట్ ఒకటి స్టేజి మీద వలయాకారంగా తిరుగుతోంది. వయసు వంపులను పరుల కింపుగా త్రిప్పుతూ ఓ అర్ధనగ్న సుందరాంగి స్టేజి మీద నృత్యంచేస్తోంది.

అది ఆఫీసర్స్ నైట్! ప్రత్యేకంగా ఆఫీసర్లు, వున్నతాధి కార్లు మాత్రమే ఆ నైట్‌కు హాజరవుతారు. సెక్సు డాన్సు లకు లైసన్సు పొందిన ఏకైక హోటల్ స్పుత్నిక్!

అక్కడ లైసన్సు లేకపోయినా మత్తుపానీయాలు విరి విగా దొరుకుతాయి, కోరుకున్న అమ్మాయిలు పొందుకోసం లభిస్తారు.

సప్లయిర్స్ హాట్ డ్రింకులు, కేక్సు, బిస్కట్సు సరఫరా చేస్తున్నారు. అక్కడి సప్లయర్లకు ఆఫీసర్లకు మధ్య మంచి రసవత్తరమైన డీలింగ్సు వుంటాయి. నృత్య ప్రదర్శన అయిపోయేటప్పటికి, గదిలో వెచ్చవి చుక్క, చక్కవి

చుక్కలని అమర్చే యేర్పాటు సప్లయర్లదే!

సప్లయర్ రూపంలో వున్న ఏజంటు రాజేందర్ డ్రింక్సు సప్లయిచేస్తూ ప్రతి వ్యక్తినీ పరీక్షగా చూస్తున్నాడు. ఒక వ్యక్తి దగ్గరకు వచ్చేటప్పటికి అతని చూపులు ఆగిపోయాయి. మంచి ఆజానుబాహుడు. ఒడ్డూపొడుగూ సరిగ్గా ధర్మేంద్రకు సరిపోతాడు. మెల్లగా అతనివద్దకు నడిచాడు.

"కామ్రేడ్!" పిలిచాడు వినయంగా.

"ఏం?" బరువుగా కనురెప్పలెత్తి చూశాడతను.

"రూం నంబర్ 14 కామ్రేడ్! ఏ క్లాస్ కామ్రేడ్! వండ్రపుల్ ఫిగర్, చూశారంటే వదలరు. ఈరోజే ప్రత్యేకంగా తీసుకువచ్చాను. మీలాంటి పర్సనాలటీ వ్యక్తి వుంటే, ఇంకేమీ వద్దంది కామ్రేడ్!" చెప్పాడు రాజేందర్ వుత్సాహంగా.

ఎగిరి గంతేశాడు ఆ ఆఫీసర్. చిన్నగా నవ్వుకున్నాడు ఏజంట్ రాజేందర్.

ఇరువురూ కలిసి 14 వ నంబర్ రూం వైపు దారితీశారు. రాజేందర్ రెండుసార్లు చిన్నగా తలుపు తట్టాడు. మెల్లగా తలుపు తెరచుకుంది.

"రండి కామ్రేడ్!" లోపలకు అడుగుపెట్టాడు రాజేందర్. మెల్లగా తూలుతూ లోపలకు ప్రవేశించాడు ఆ ఆఫీసర్. అంతే! ధన్‌మంటూ కుప్పలా క్రిందకు కూలిపోయాడు.

రివాల్వర్‌ను జేబులో వేసుకుంటూ తలుపుచాటునుండి బయటకు వచ్చాడు ధర్మేంద్ర.

"వెల్ మిస్టర్ రాజేందర్! ఇక నేను యితని వేషంలో అధికార యంత్రాంగంలోకి ప్రవేశిస్తాను. ఎలాగైనాసరే, గడువులోపల ఆ బూపింగ్ ట్యూబ్స్‌ను సాధించాలి"

అద్దంలో చూస్తూ తన రూపాన్ని చకచక మార్చుకుంటూ అన్నాడు ధర్మేంద్ర.

"సార్, మరి వీళ్ళిద్దర్నీ ఏంచేయాలి?" స్పృహతప్పి పడి వున్న లూసీని, ఆఫీసర్‌ను చూపిస్తూ అడిగాడు రాజేందర్.

"నా పని పూర్తయ్యేవరకు యిద్దర్నీ కలిపి ఆ యినుప బీరువాలో బంధించి వుంచండి. కీ హోల్ లోంచి వచ్చే గాలి సరిపోతుంది. మరేం ఫర్వాలేదు" ఆఫీసర్ జేబులోంచి ఐడెంటిఫికేషన్ కార్డ్ తీసి కోడ్ నెం. డిజిగ్నేషన్ వగైరాలు పరిశీలిస్తూ అన్నాడు ధర్మేంద్ర.

ఎక్కడ్నించో "ట్రింగ్... ట్రింగ్...." మంటూ శబ్దం విన్పించింది.

ఉలిక్కిపడ్డా రిద్దరూ. ధర్మేంద్ర చెవులు రిక్కించాడు.

అవి వైర్‌లెస్ సిగ్నల్స్ అని గ్రహించాడు ధర్మేంద్ర. ఎక్కడినుండి శబ్దం వస్తుందో పరీక్షగా గమనించాడు.

క్రిందపడివున్న ఆఫీసరు కోటుజేబులోంచి వస్తోంది శబ్దం. గబగబ జేబులో చేయిపెట్టి ట్రాన్స్మిటర్ సెట్ బయటకు తీశాడు ధర్మేంద్ర.

గబగబ మీటలు సవరించాడు.

"కాలింగ్....కాలింగ్ ఫ్రం ఎస్.బి. డి...కాలింగ్...." ట్రాన్స్మిటర్‌లోనుండి వినబడుతోంది.

ఆశ్చర్యపోయాడు ఆ పిలుపు విని ధర్మేంద్ర. అది చైనా సెక్యూరిటీ బ్రాంచ్ డైరెక్టర్ నుండి పిలుపు.

గబగబ ఆ వ్యక్తి ఐడెంటిఫికేషన్ మరోసారి పరిశీలించాడు ధర్మేంద్ర.

"ఎస్. స్పీకింగ్....స్పీకింగ్........ఏజంట్ OOZ స్పీకింగ్" సాధ్యమైనంతవరకు గొంతు మార్చి మాట్లాడాడు ధర్మేంద్ర.

"మిస్టర్ OOZ! మీరు వెంటనే ఆఫీసుకు రండి. ఒక ముఖ్యమైన బాధ్యత మీమీద వుంది" చెప్పాడు ఎస్.బి.డి.

"ఓ. కే. బాస్!" అన్నాడు ధర్మేంద్ర.

"జాగ్రత్త! సాధ్యమైనంతవరకు మారువేషంలో రండి. కోడ్ వుపయోగించండి. ఓవర్" ఆఫ్ అయింది అవతల నుండి.

ధర్మేంద్ర వుత్సాహంగా చూశాడు రాజేందర్ వైపు.

"మిస్టర్ రాజేందర్, నీ సెలక్షన్ అమోఘం! ఇప్పుడు నేను చైనా సెక్యూరిటీ బ్రాంచ్ ఏజంటు OOZ ను. సెక్యూరిటీ బ్రాంచ్ డైరెక్టర్ నాకోసం కబురుచేశాడు. బైదిబై ఆ ఆఫీసు ముఖ్యమైన వివరాలు కావాలి." అడిగాడు.

"చాలా సంతోషం ధర్మేంద్రజీ. మనం తొలి విజయం సాధించాం. అంతిమ విజయం కూడా మనదేనని ఆశిస్తున్నాను" అంటూ జేబులోనుండి ఒక మాప్ తీసి ధర్మేంద్రకు యిచ్చాడు రాజేందర్.

ఆ తరువాత ఒక అయిదు నిమిషాలు యిద్దరూ కలిపి కొన్ని రహస్యాలు మాట్లాడుకున్నారు.

ఇద్దరూ కలిపి, స్పృహతప్పి పడివున్న యిద్దర్నీ ఇనప బీరువాలో పెట్టి లాక్ చేశారు.

"ఆల్‌రైట్ రాజేందర్! నీ సహాయానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు. ఇక నే వెళ్తాను." మేకప్ ఓసారి సరిచూసుకుంటూ అన్నాడు ధర్మేంద్ర.

"విష్ యు బెస్టాఫ్ లక్ మిస్టర్ OOZ" చిన్నగా నవ్వాడు ఇండియన్ సీక్రెట్ ఏజంట్ రాజేందర్.

గంభీరంగా బయటకు నడిచాడు డిటెక్టివ్ ధర్మేంద్ర.

చైనా సీక్రెట్ ఏజంట్ OOZ వేషంలో వున్న డిటెక్టివ్ ధర్మేంద్ర ఎక్కిన 'చిన్ఎటో' కారు సరాసరి గ్రేట్ రోడ్లోని ఒక పెద్ద కంపెనీ హెడ్ ఆఫీసు ముందాగింది.

'బ్రూక్స్ అండ్ బ్రూక్స్ కంపెనీ' అన్న పేరు లైట్ల వెలుతురులో తళతళ మెరుస్తూ కనబడుతోంది.

ఎదురుగా వున్న గది తలుపు దగ్గర ఐబ్బని ప్రక్కనే వున్న కాల్ బజర్ను ప్రెస్చేశాడు ధర్మేంద్ర.

కొద్ది క్షణాలలోనే ఎవరో ఒక వ్యక్తి వచ్చి తలుపు తీసి తొంగిచూశాడు.

"ఎవరు కావాలి మీకు?" అడిగాడతను.

"నా పేరు మిటూ్వా. కామ్రేడ్ హచిన్గారిని కలవాలి" చెప్పాడు ధర్మేంద్ర.

"అలాగా! హచిన్గారి పెంపుడు విప్పకోళ్ళలో ఒక కోడి ఎగిరిపోయింది. ప్రస్తుతం దానిని అన్వేషిస్తున్నారు." అన్నాడు.

చిన్నగా నవ్వాడు ధర్మేంద్ర.

"హచిన్గారికి ఆ శ్రమ అక్కరలేదు. ఆ కోడి సరాసరి నా జేబులోకే వచ్చింది." జేబులోంచి విప్పకోడి బొమ్మ వున్న బాడ్జి తీసి, దాని క్రిందవున్న నంబర్ చూపించాడు ధర్మేంద్ర.

"వెల్కం మిస్టర్ మిటూ్వా!" ఆదరంగా లోపలకు తీసుకువెళ్ళాడు అతను.

ఇద్దరూ ఒక గదిలోకి ప్రవేశించారు.

"కమిన్ మిస్టర్ OOZ" లోపలనుండి గంభీరంగా వినబడ్డాయి మాటలు.

"గుడ్ యీవెనింగ్ బాస్!" అంటూ లోపలకు ప్రవేశించాడు ధర్మేంద్ర. అప్పటివరకు వెంటవచ్చిన వ్యక్తి ప్రక్కకు వెళ్ళిపోయాడు.

ఎదురుగావున్న రెడ్ కలర్ స్క్రీన్ పైకి లేచింది. లోపల రివాల్వింగ్ చైర్‌లో ఓ వ్యక్తి కూర్చొని వున్నాడు. అతని నోట్లో పైప్ ఎర్రగా కాలుతోంది. రెండు చేతుల లోనూ రివాల్వర్లు ఎర్రగా మెరుస్తున్నాయి.

"సిడౌన్ మై బోయ్!" ఎదురుగా వున్న వ్యక్తి కుర్చీ చూపిస్తూ అన్నాడు చైనా సెక్యూరిటీ బ్రాంచ్ డైరెక్టర్ హచిన్.

"థాంక్యూ బాస్?" ధర్మేంద్ర కూర్చోలేదు. నిలబడే వున్నాడు.

"మిస్టర్, నువ్వు ఇండియానుండి వచ్చావు కదూ!" అడిగాడు హచిన్.

అదిరిపోయాడు ధర్మేంద్ర మనసులో.

"ఎస్. బాస్!" అన్నాడు తెగించి.

"నాకు తెలుసు మిస్టర్. నువ్వెంత శక్తివంతుడివో, యుక్తిపరుడివో. అందుకే నిన్ను యిండియాలో ఏజంట్‌గా నియమించాను. నీ కప్పగించిన పనిని జయప్రదంగా నిర్వహించావు. అమూల్యమైన లూపింగ్ ట్యూబ్స్‌ను యిండియా నుండి అపహరించి తీసుకువచ్చావు. అందుకే వాటిని మరొక చోటుకు చేర్చవలసిన క్లిష్టమైన కార్యభారం నీపై మోపుతున్నాను." చెప్పాడు హచిన్.

ధర్మేంద్ర మనసులో సంతోషం పురకలు వేసింది. తనను నూటికి నూరు పాళ్ళు అదృష్టం వరించింది. లేకపోతే లాటరీలో రూపాయి పెట్టుబడికి లక్షరూపాయ లొచ్చినట్లు సరాసరి యీ కీలక స్థానంలోకి రావడమేమిటి?

"మీ అభిమానానికి కృతజ్ఞతలు బాస్! మీరు నాపై మోపిన కార్యభారాన్ని విజయవంతంగా నిర్వహించగలను." దృఢంగా అన్నాడు ధర్మేంద్ర.

"గుడ్, మీకు ఆ లూపింగ్ ట్యూబ్స్ యిస్తాము. వాటిని అతి జాగ్రత్తగా మన స్పేస్ సెంటర్‌కు చేర్చాలి!" చెప్పాడు హచిన్.

"ఓ. కె. బాస్!" సంతోషంగా అన్నాడు ధర్మేంద్ర.

హచిన్ ఇంటర్‌ఫోన్ తీసి ఎవరినో పిలిచాడు.

మరుక్షణంలో ఓ పైలట్ ఆఫీసర్ లోపలకు వచ్చి సెల్యూట్ చేసి నిలబడ్డాడు.

"మిస్టర్ రోషన్! మీరు మా ఏజంట్ OOZ కలిపి చైనాస్పేస్ సెంటర్‌కు వెళ్ళాలి. క్విక్, వెంటనే హెలికాప్టర్ రెడీచేయి" ఆజ్ఞాపించాడు.

రోషన్, ధర్మేంద్రను విష్‌చేసి బయటకు వెళ్ళిపోయాడు.

"మిస్టర్ OOZ, ఇవిగో లూపింగ్ ట్యూబ్స్! చాలా జాగ్రత్త. మీ ప్రాణాలకన్న విలువైనవి" లూపింగ్ ట్యూబ్స్ వున్న సూట్‌కేస్ ధర్మేంద్రకు అందిస్తూ అన్నాడు ఎస్. బి. డి. హచిన్.

ఆ సూట్‌కేస్ అందుకొంటుంటే ఒక రకమైన వుద్వేగంతో ధర్మేంద్ర మనసు కంపించింది.

ఇక తిరుగులేదు. లూపింగ్ ట్యూబ్స్ మళ్ళీ తన చేతికి వచ్చాయి. ఎంతమంది అడ్డువచ్చినా లెక్కచేసేదిలేదు. ఎన్ని ప్రాణాలు పోయినా లూపింగ్ ట్యూబ్స్ భారతదేశం చేరాలి.

"ఓ. కే. బాస్! ఈ లూపింగ్ ట్యూబ్స్‌ను నా ప్రాణాల కన్నా మిన్నగా చేరవలసిన చోటుకు చేరుస్తాను," దృఢంగా అన్నాడు ధర్మేంద్ర.

"గుడ్! నీ శక్తి సామర్థ్యాలు నాకు బాగా తెలుసు. బైది బై, యీ లూపింగ్ ట్యూబ్స్‌కోసం భారతదేశపు ప్రైవేట్ డిటెక్టివ్ ధర్మేంద్ర అతని అసిస్టెంట్ మురళి వచ్చారు. అయితే మురళి ప్రారంభంలోనే ప్లేన్ ఆక్సిడెంట్‌కు గురయి చచ్చిపోయాడు. ఇక పోతే ధర్మేంద్ర ఒక్కడే రంగంలో వున్నాడు. అతను చాలా జిత్తులమారి. అతనిని అనుసరిస్తున్నానని ఏజంట్ OOX రిపోర్టు పంపింది. బహుశా యీ పాటికి బంధించే వుండవచ్చు. ఏది ఏమయినా నీ జాగ్రత్తలో లోపం వుండగూడదు." చెప్పాడు హచిన్.

"అలాగే బాస్! నా ప్రాణాలకన్న ఎక్కువగా ఆ లూపింగ్ ట్యూబ్స్‌ను కాపాడుకుంటాను." అన్నాడు ధర్మేంద్ర.

"రెడీసార్!" రోషన్ వచ్చాడు.

ఎస్. బి. డి. కి సెల్యూట్ చేసి బయటకు నడిచాడు ఏజంట్ OOZ వేషంలో వున్న డిటెక్టివ్ ధర్మేంద్ర, లూపింగ్ ట్యూబ్స్‌తో సహా.

## 49

హెలికాప్టర్ 'ఝుంమ్' మంటూ పైకిలేచింది. లూపింగ్ ట్యూబ్స్ వున్న సూట్‌కేస్‌ను భద్రంగా పట్టుకొని కూర్చున్నాడు ధర్మేంద్ర.

మెల్లగా కనుమరుగై పోతున్న పెకింగ్ నగరానికి మనసులోనే వీడ్కోలు పలికాడు ధర్మేంద్ర.

పైలట్ రోషన్ దీక్షగా హెలికాప్టర్ని నడుపుతున్నాడు. అతను యువకుడు. ఉత్సాహవంతుడు. ప్రప్రథమంగా ఎస్. బి. డి. అతనికి యీ గురుతరమైన బాధ్యత అప్పగించాడు.

ఈ కార్యక్రమం జయప్రదం చేస్తే వెంటనే బ్రాంచ్‌లో ఏజంట్ అయ్యే అవకాశం వుంది.

మౌనంగా కూర్చొని వున్న ధర్మేంద్ర మదిలో అనేక ఆలోచనలు భీకరనృత్యం చేస్తున్నాయి.

ఇండియా నుండి చైనాకు బయలుదేరేటప్పుడు యిరువురు బయలుదేరాం. కానీ విధి మురళిని బలికొన్నది. తిరిగి తను ఒక్కడే యిండియా వెళ్ళడమా?

పెకింగ్‌లో తను చేసిన మోసం వెంటనే తెలిసిపోతుంది. ఏజంట్ OOX ఎస్. బి. డి. కి తన ప్రొసీడింగ్సు కొంత తెలిపింది. మళ్ళీ ఏజంట్ OOX నుండి ఏ విధమైన సమాచారం రాకపోతే వెంటనే అన్వేషణ ప్రారంభ మవుతుంది. చాలా తేలికగా అన్వేషణ ఫలిస్తుంది. లూసీ లభిస్తే యిక తన పని కట్!

ఇప్పుడు హెలికాప్టర్ సరాసరి స్పేస్‌సెంటర్‌కు వెళుతుంది. స్పేస్ సెంటర్ యిండియా సరిహద్దులకు సమీపంలోనే వుంది.

కానీ హెలికాప్టర్ స్పేస్ సెంటర్‌ను చేరుకోకూడదు. ఇండియా వెళ్ళాలి. ఇండియా వెళ్లాలంటే హెలికాప్టర్‌ని మళ్ళించాలి.

రివాల్వర్ తీసుకొని మెల్లిగా సీట్‌లో నుండి లేచాడు.

వైర్‌లెస్ సెట్లోంచి సిగ్నల్స్ రాసాగాయి.

గబగబ రోషన్ రిసీవర్ అందుకున్నాడు.

"హల్లో....హల్లో....రోషన్ స్పీకింగ్...."

అవతలనుండి ఏవో మాటలు వినబడసాగాయి.

ఆ పరిస్థితిని అర్థం చేసుకున్నాడు ధర్మేంద్ర.

'మై గాడ్, అప్పుడే పైలట్‌కు వార్త వచ్చిందే! బహుశా తనను గురించే అయివుంటుంది' ఇంకా ఆలశ్యం

చేయదలచుకోలేదు.

"ప్లీజ్ హాండ్సప్, మిస్టర్ రోషన్!" రివాల్వర్ కొన మెడమీద ఆనిస్తూ అన్నాడు ధర్మేంద్ర.

రోషన్ ఏమీ మాట్లాడలేదు. అతని చేయి ఓ రెడ్ బటన్ మీదకు వచ్చి ఆగిపోయింది.

"మిస్టర్ రోషన్! అనుకొన్న పనిని సాధించడంలో ఎవరు అడ్డం వచ్చినా నిర్దాక్షిణ్యంగా కాల్చి పారేస్తాను. సో, మర్యాదగా హెలికాప్టర్‌ను భారత భూభాగంలోకి నడుపు." గంభీరంగా ఆజ్ఞాపించాడు ధర్మేంద్ర.

చిన్నగా నవ్వాడు రోషన్.

"మిస్టర్ ధర్మేంద్ర! విధి నిర్వహణ అనేది అందరకూ ముఖ్యమే! నువ్వు నీ దేశంకోసం ఎంత సాహసం చేయగలవో, నేనూ నా దేశంకోసం అంత సాహసం చేయగలను. మర్యాదగా రివాల్వర్ క్రింద పడేసి స్పేస్‌సెంటర్ చేరే వరకు నిశ్శబ్దంగా కూర్చోండి. మీ చేతిలో వున్న రివాల్వర్ పేలిన మరుక్షణం, మీరూ మరణిస్తారు. నా వ్రేలిక్రింద వున్న యీ రెడ్ బటన్ చూడండి. ఇది నొక్కిన మరుక్షణం, హెలికాప్టర్ నామరూపాలు లేకుండా గాలిలోనే భస్మమై పోతుంది. నేనూ, మీరూ, యీ లూపింగ్ ట్యూబ్స్. మొత్తం నాశనమైపోతాం." గంభీరంగా అన్నాడు రోషన్.

అదిరిపడ్డాడు ధర్మేంద్ర.

ఏం చేయాలి యిప్పుడు? తాను మరణించినా ఫర్వాలేదు. లూపింగ్ ట్యూబ్స్ క్షేమంగా యిండియా చేరాలి. ఎలా? ఎలా? ?

పెద్ద సందిగ్ధావస్థలో పడిపోయాడు ధర్మేంద్ర.

అప్పటికే నాలుగు శాబర్ జెట్‌లు హెలికాప్టర్‌ని చుట్టుముట్టాయి. బోర్డర్ దరిదాపులలో వున్న చైనా స్పేస్‌సెంటర్

సమీపానికి వచ్చేశారు.

ఉత్తరదిక్కుగా ప్రయాణిస్తే ఇండియా భూభాగంలోకి వెళ్ళిపోవచ్చు. తూర్పున స్పేస్‌సెంటర్ వైపు దూసుకు వెళు తోంది హెలికాప్టర్.

"మిస్టర్ ధర్మేంద్ర! పిచ్చిపిచ్చి వేషాలు వేయకు. ఇది మా భూభాగం! ఇక్కడి నుండి నువ్వు ప్రాణాలతో తప్పించు కోలేవు. నాలుగు శాబర్‌జెట్లలోని పదహారు విధ్వంసక శత ఘ్నులు మీ హెలికాప్టర్‌కు గురిపెట్టబడి వున్నాయి. కాబట్టి బుద్ధిగా కూర్చో!" హెలికాప్టర్‌కు రక్షణగా వచ్చిన చైనా సరిహద్దు రక్షకదళ విమానాలనుండి హెచ్చరికలు వైర్ లెస్‌లో వినబడుతున్నాయి.

ఏం చేయాలో పాలుబోలేదు ధర్మేంద్రకు. అంతా అయి పోయింది. చివరలో ఆటంకం. ఎలా దీన్ని అధిగ మించడం?

ముందుకు చూశాడు. రోషన్ దీక్షగా హెలికాప్టరును కంట్రోల్ చేస్తున్నాడు. అతని చేయి ఏ క్షణంనైనా ఎర్ర మీటను నొక్కడానికి సిద్ధంగా వుంది.

ఎక్కడినుండో టకటక శబ్దం విన్పించింది. ఆశ్చర్యంగా చూశాడు ధర్మేంద్ర. అది వైర్‌లెస్‌లో నుండి వస్తోంది. ఆ శబ్దం ఏమిటో గ్రహించడానికి ఎంతో సేపు పట్టలేదు ధర్మేంద్రకు.

అది మురళి. తను ప్రమాదపరిస్థితులలో సంకేతంగా వుపయోగించుకొనే కోడ్!

"సర్!" వైర్‌లెస్‌లోంచి కోడ్‌రూపంలో అతి నెమ్మ దిగా వినబడ్డాయి.

ఆశ్చర్యపోయాడు ధర్మేంద్ర ఆ మాట విని.

అది మురళి మాట! సందేహంలేదు మురళి మాటలో!

అయితే, మురళీ బ్రతికే వున్నాడు! ప్లేన్ ఆక్సిడెంట్‌లో చనిపోలేదన్నమాట! థాంక్ గాడ్, మురళీ బ్రతికేవున్నాడు? అంతే చాలు!! మళ్ళీ వెళితే యిద్దరూ కలిసే వీరమరణం పొందుతారు.

"మురళీ!" ఆనందంతో గొంతు పొరబోయింది ధర్మేంద్రకు.

"సర్, నేనిప్పుడు మారువేషంలో చైనా ఎయిర్‌వింగ్ కమాండరుగా వున్నాను. ఇప్పుడు యీ హెలికాప్టరుకు రక్షణగా వచ్చిన యీ నాలుగు శాబర్ జెట్లకు నేనే కమాండరును!" చెప్పాడు మురళీ సంతోషంగా.

ధర్మేంద్ర చకచక అక్కడి పరిస్థితిని తెలియచేశాడు.

"సర్, రోషన్ చాలా తెలివిగలవాడు, నిజానికి అరెస్ట్ బటన్‌లో ఏ ప్రమాదంలేదు, మీరు వెంటనే రోషన్‌ను దెబ్బతీసి కంట్రోల్ చేపట్టండి" చెప్పాడు మురళీ.

"ఓ. కె. మురళీ, థాంక్యూ!" వుత్సాహంగా అన్నాడు ధర్మేంద్ర.

వినబడుతున్న శబ్దాలు అర్థం కాకపోయినా, ప్రమాదాన్ని శంకించిన రోషన్ నిలువెల్లా కంపించిపోయాడు. ధర్మేంద్రకు ఏదో సహాయం అందుతోందని గ్రహించాడు.

చటుక్కున వెనక్కు తిరిగాడు రోషన్. అతని చేతిలో చాకు మెరుస్తోంది, గిరుక్కున వెనక్కు తిరగడంతో మెడమీద ఆనించిన ధర్మేంద్ర రివాల్వర్ క్రింద పడింది. అదిరిపడ్డాడు ధర్మేంద్ర.

బెబ్బులిలా ధర్మేంద్ర మీదకు దూకాడు రోషన్. అతని దూకుడును వూహించిన ధర్మేంద్ర చటుక్కున ప్రక్కకు తప్పుకున్నాడు. ధన్ మంటూ క్రింద పడ్డాడు రోషన్.

క్షణంలో పక్కనున్న ఇనప రాడ్ అందుకున్నాడు

రోజూంకన్న యివాళ
పెందలాడే యింటికి
తొగలద్దారు గానీ_
నిన్నసలు యింటికి
రానే లేదు స్వామీ!



ధర్మేంద్ర. పైకి లేచి మళ్లీ మీదకు రాబోతున్న రోషన్ తలపై రాడ్‌తో బలంగా మోదాడు.

చిన్నగా మూలుగుతూ ఒరిగిపోయాడు రోషన్. గబగబ కంట్రోల్‌ను చేబట్టాడు ధర్మేంద్ర.

హెలికాప్టర్ చిందరవందరగా కదలడం చూసి శాబర్ జెట్‌లు అదిరిపోయాయి.

"వాట్ హాపెండ్ మిస్టర్ రోషన్? వాట్ హాపెండ్?" కంగారుగా విన్పించింది.

"నథింగు ఫ్రండ్స్! చిన్న ఘర్షణ జరిగింది. అంతే!" గొంతు మార్చి రోషన్‌లా అన్నాడు ధర్మేంద్ర!

వైర్‌లెస్‌లో మురళికి జరిగినదంతా చెప్పాడు. ఆ తరువాత ఏదో వుపాయం చెప్పాడు. మురళి సంతోషంగా అంగీకరించాడు.

"డియర్ కామ్రేడ్స్!" శాబర్‌జట్ వైమానికులను వుద్దేశిస్తూ చెప్పాడు ధర్మేంద్ర.

"భారత డిటెక్టివ్ ధర్మేంద్రను బంధించాను. ఒక మరేం ప్రమాదం లేదు. నో. యిక మీరు వెనుదిరిగి వెళ్ళిపోవచ్చు ఇప్పుడే ఎస్. బి. డి. కి గూడా మెసేజ్ పంపిస్తున్నాను. థాంక్స్ ఫర్ యువర్ కైండ్ హెల్ప్! పోతే, మీ కమాండర్ మాత్రం నాతో స్పేస్‌సెంటర్ వరకు వస్తారు" చెప్పాడు రోషన్‌లా వ్యవహరిస్తున్న ధర్మేంద్ర.

కమాండర్ రూపంలో వున్న మురళి కూడా ఏవో ఆర్డర్స్ యిచ్చాడు. వెంటనే మూడు శాబర్ జెట్‌లు వెనక్కు మళ్ళాయి.

"థాంక్ గాడ్!" భారత సరిహద్దులోనికి ప్రవేశించగానే డిటెక్టివ్‌లు ఇద్దరి నోటి వెంబడి ఆనందంగా వెలువడిన తొలి మాట అది.

# 50

"మెనీ మెనీ థాంక్స్ మిస్టర్ సుకుమార్! మీరు అంద చేసిన అమూల్యమైన సమాచారం ప్రకారం చైనా గూఢ చారుల దళాన్ని మొత్తం బంధించేశాం" జనరల్ హాస్పి టల్‌లోని స్పెషల్ రూంలోకి వస్తూ అన్నాడు కమిషనర్ నజీర్‌ఖాన్ సంతోషంగా.

కమిషనర్ వెనుకనే వచ్చాడు సీక్రెట్ బ్రాంచ్ డైరెక్టర్ కమల్‌నాథ్.

"మిస్టర్ సుకుమార్! మిమ్మల్ని మా సీక్రెట్ బ్రాంచ్‌లో చేర్చుకోవాలని నిర్ణయించుకున్నాం" చెప్పాడు కమల్‌నాథ్ సుకుమార్‌ను చూస్తూ.

మంచంమీద వెల్లకిలా పడుకొని వున్నాడు సుకుమార్. అతని శరీరమంతా బాండేజ్‌లతో నిండిపోయివుంది.

అధికారుల మాట వినగానే సుకుమార్ ముఖం ఆనం దంతో ప్రఫుల్లితమయింది.

"థాంక్యూ సర్స్!" అన్నాడు చిన్నగా.

రాకెట్ సెంటర్ డైరెక్టర్ విశ్వనాథ్ మిశ్రా గబగబ లోపలకు వచ్చాడు.

"కమల్‌జీ ద్రోహులనందరినీ బంధించేశారా?" ఆదు ర్దాగా ప్రశ్నించాడు.

"ఆఁ. సుకుమార్ సహాయంవలన, కమిషనర్ సామర్థ్యం వలన ద్రోహులందరూ పట్టుబడిపోయారు" చెప్పాడు కమల్‌నాథ్.

"మరి పాటిల్ సజీవంగానే వున్నాడా? అతన్ని విడుదల చేశారా?" ఆతృతగా ప్రశ్నించాడు మిశ్రా.

చిన్నగా నవ్వాడు కమల్‌నాథ్!

"మిస్టర్ మిశ్రా, ఇక పాటిల్ విడుదలకాదు. అతను

శాశ్వత బందీగా వుండిపోతాడు."

"అంటే?" ఆశ్చర్యంగా ప్రశ్నించాడు మిశ్రా.

"డియర్ మిశ్రా, పాటిల్ మీరు వూహిస్తున్నంత ఉన్నతుడు కాదు. చైనా గూఢచారి దళానికి బాస్ అతనే! అందువల్లనే మన రహస్యాలు అంత త్వరగా బయటకు పొక్కాయి" చెప్పాడు కమల్‌నాథ్.

"ఈజిట్?" అదిరిపడ్డాడు మిశ్రా.

"లాంచింగ్ పాడ్ కంట్రోలర్ పాటిల్ చైనా గూఢచారి దళానికి నాయకుడా?" నమ్మలేకపోతున్నాడు మిశ్రా.

"ఇప్పటికే మన రాకెట్ ప్రయోగసన్నాహాలు చాలా మంది ముఖ్యులను బలితీసుకుంది. అయినా ప్రయోజనం చేకూరలేదు. ఇంతవరకు అపహరింపబడిన లూపింగ్ ట్యూబ్స్‌ను సాధించడానికి వెళ్ళిన డిటెక్టివ్ ద్వయం ఆచూకీ తెలియలేదు. ఇంకో నాలుగు గంటలలో రాకెట్ ప్రయోగించాలి. లేకపోతే, చంద్రకక్ష్యలో వున్న ఏస్ట్రోనాట్స్ కూడా బలైపోతారు" ఆవేదనగా అన్నాడు మిశ్రా.

"నిజమే మిస్టర్ మిశ్రా! మీరు మాత్రం మీ ప్రయత్నాలలో వుండండి. ఏ క్షణంలోనైనా సరే ధర్మేంద్ర లూపింగ్ ట్యూబ్స్‌ను తీసుకొని వస్తారన్న ఆశ నాకుంది" దృఢంగా అన్నాడు కమల్‌నాథ్.

అదే సమయంలో ఒక వ్యక్తి పరుగుపరుగున వచ్చాడు.

"బాస్! డిటెక్టివ్ ధర్మేంద్ర, అసిస్టెంట్ మురళీలు దిగ్విజయంగా తిరిగివస్తున్నట్లు మెసేజ్ వచ్చింది." చెప్పాడా ఎస్.బి. ఏజంటు.

అంతా ఒక్కసారి ఆనందంతో పులకించిపోయారు.

"థాంక్యూ మై లార్డ్!" అంటూ గబగబ బయటకు నడిచారు మిశ్రా, ఎస్.బి.డి. కమల్‌నాథ్.

# 51

అనుకున్న టైం ప్రకారం భారత్-1 స్పేస్ షిప్ అంతరిక్షంలోకి విజయవంతంగా ప్రయోగించబడింది. కాప్స్యూల్ లోని ఏస్ట్రోనాట్స్ శ్యాంకుమార్, హరికిషన్‌లు దృశ్యగ్రాహక యంత్రాల ద్వారా అంతరిక్షంలోని ప్రతి అణువు, ప్రతి క్షణం ఆతృతగా పరిశీలిస్తున్నారు.

స్పేస్ షిప్‌కు ఎటాచ్ చేయబడిన ఆటోమాటిక్ రివాల్వింగ్ సెర్చ్‌లైట్స్ అంతరిక్షంలోని ప్రతి భాగాన్ని ప్రకాశింపచేస్తున్నాయి.

కాప్స్యూల్‌లోని టెలివిజన్ స్క్రీన్‌పై గ్రౌండ్ కంట్రోల్ రూంలోని మిశ్రా, తదితరులు స్పష్టంగా కనిపిస్తున్నారు.

"హల్లో! మిస్టర్ శ్యాంకుమార్! స్పేస్ ట్రాప్‌లో చిక్కుకుపోయిన మార్స్-2 స్పేస్ షిప్ జాడ యేమయినా తెలిసిందా?" అడిగాడు మిశ్రా.

"లేదు బాస్! చంద్రకక్ష్యలో రెండవసారి పరిభ్రమించబోతున్నాం. అంతరిక్షంలో అణువణువూ గాలిస్తున్నాం. ఇంతవరకు మార్స్-2, స్పేస్ షిప్ గురించిన సమాచారమే తెలియలేదు. అనుమానాస్పదమైన ఆధారాలు గూడా కనిపించడంలేదు" చెప్పాడు శ్యాంకుమార్.

"మిస్టర్ శ్యాంకుమార్, మరోసారి కక్ష్యలో పరిభ్రమించేటప్పుడు నలుమూలలా జాగ్రత్తగా గాలించండి. మార్స్-2 స్పేస్ షిప్ కాపీ, అంతరిక్షంలో అనుమానాస్పదంగా ఏ పరికరం కనిపించినా మాకు వెంటనే తెలియచేయండి" చెప్పాడు గ్రౌండ్ కంట్రోల్ ఇన్‌ఛార్జి శ్రీకాంత్.

"ఓ.కె. సార్!" అన్నాడు శ్యాంకుమార్.

హరికిషన్ రాడార్ స్క్రీన్‌పై వేగంగా కదిలిపోతున్న దృశ్యాలను ఆత్రుతగా పరికిస్తున్నాడు?

ఏ క్షణంలోనైనా స్పేస్ ట్రాప్‌లో వున్న మార్స్-2 కనబడుతుందేమోనన్న ఆశ గ్రౌండ్ కంట్రోల్ అధికారుల లోనూ, స్పేస్ షిప్ ఏస్ట్రోనాట్స్‌లోనూ బలీయంగా కదు లాడుతోంది.

ఒక రోజు గడిచింది.

అప్పటికి అనేక పర్యాయములు స్పేస్ షిప్ చంద్ర కక్ష్యలో పరిభ్రమించింది. కానీ ఏ పరిభ్రమణంలోనూ వారికి మాయమైన మార్స్-2 స్పేస్ షిప్ జాడ కనిపించ లేదు.

గ్రౌండ్ కంట్రోల్‌లోని అధికారులు యావన్మందీ ఆందోళనతో సతమతమై పోతున్నారు. ఏస్ట్రోనాట్స్ విశ్వంలో తమ శక్తియుక్తులన్నింటినీ ధారబోస్తున్నారు.

అయినా ప్రయోజనం కనిపించడంలేదు.

మార్స్-2 స్పేస్ షిప్ ఏమయింది? శత్రువుల ట్రాప్ నుండి బయటపడలేక నాశనమయిందా? అంతరిక్షంలో ఎక్కడా ట్రాప్‌చేసే పరికరాలు కూడా లేకపోవటానికి కారణం? ఇంతకూ మార్స్-2 ఏస్ట్రోనాట్స్ ఏమయ్యారు? మొట్టమొదట నౌక స్పేస్‌లో అదృశ్యమయితే ట్రాప్ జరిగి వుంటుందని భావించారు. కానీ ఇప్పుడు అంతరిక్షంలో నిజంగానే కనడకపోవడానికి కారణమేమిటి?

"బాస్! ఇంతవరకు మా అన్వేషణ నామమాత్రంగానైనా ఫలించలేదు. ఇప్పుడేం చేయమంటారు?" అడిగాడు హరికిషన్ గ్రౌండ్ కంట్రోల్‌ను.

"మిస్టర్ ఏస్ట్రోనాట్! మీరు అణువణువూ పరిశోధించారు కదా?" అనుమానంగా అడిగాడు మిశ్రా.

"ఎస్ బాస్! మాయమైన మార్స్-2 స్పేస్‌షిప్ చంద్ర కక్ష్యలో మాత్రం ఎక్కడా లేదు. మరి ఎలా అదృశ్య మయిందో, ఆ షిప్‌లోని ఎస్ట్రోనాట్స్ ఏమయ్యారో నాకూ అర్థం కావడంలేదు. అంతా గందరగోళంగా వుంది. ఒకవేళ గగనంలో ప్రళయం సంభవించలేదు కదా?" ఆందోళనగా అన్నాడు శ్యాంకుమార్.

"నో, మిస్టర్ శ్యాంకుమార్, గగనంలో ఎలాంటి ప్రళయం సంభవించినా మన గ్రౌండ్ కంట్రోల్‌లో రికార్డ్ అవుతుంది" చెప్పాడు మిశ్రా.

"మరి అయితే మార్స్-2 స్పేస్‌షిప్ అంతరిక్షంలోని చంద్రకక్ష్యనుండి ఎలా మాయమయిందంటారు?"

"అదే అర్థం కావడంలేదు మిస్టర్ ఎస్ట్రోనాట్! చైనా మన షిప్‌ను స్పేస్‌లో ట్రాప్ చేయడానికి తగిన సన్నాహాలు చేసిందన్న వార్త సెంట్‌పర్సెంట్ కరెక్ట్! పోనీ స్పేస్ ట్రాప్‌లో ప్రమాదవశాత్తూ స్పేస్‌షిప్ నాశనమయినా, ట్రాపింగ్‌కు వుపయోగించిన 'జామ్‌మెషిన్స్' కన్పించాలి కదా?" అడిగాడు మిశ్రా.

"అవును బాస్! కానీ అలాంటి యంత్రాలుగూడా అంతరిక్షంలో కానరావడంలేదు."

"మైగాడ్? స్పేస్‌షిప్ అంతరిక్షంలో ట్రాప్ అయిందని భావించి, ఆ ట్రాపింగ్‌నుండి విడిపించడానికి అష్టకష్టాలుపడి మరో స్పేస్‌షిప్‌ను ప్రయోగిస్తే, అంతరిక్షంలో అసలు స్పేస్‌షిప్‌గానీ, కనీసం స్పేస్‌షిప్‌కు వుపయోగించే సాధన సామగ్రి కానీ కన్పించకపోవడమేమిటి? ఇదంతా ఇంద్రజాల మహేంద్రజాలంలా వుంది. ఇప్పుడా స్పేస్‌షిప్ ఏమయింది? అందులోని ఎస్ట్రోనాట్స్ పద్మాకర్, కమలాకర్‌లు ఏమ

య్యారు?'' ఆందోళనగా అన్నాడు ఆర్. పి. డైరెక్టర్ మిశ్రా.

''అంతా అనూహ్యంగా వుంది బాస్! ఇంకా ఈ చంద్ర కక్ష్యలో పరిభ్రమిస్తూ చేయగలిగిందేమీ లేదు. చంద్రుని పైకి దిగడానికి సమయం ఆసన్నమవుతోంది. ఏంచేయ మంటారు?'' అడిగాడు హరికిషన్, గ్రౌండ్ కంట్రోల్ రూంలో ఆందోళనగా కూర్చొనివున్న మిశ్రావైపు చూస్తూ.

"ఆల్‌రైట్ మిస్టర్ హరికిషన్! మన కార్యక్రమం ప్రకారం, మీరు గం. 11-47 ని. లకు చంద్రతలం పైకి దిగండి. ఆ తరువాత జరగవలసిన కార్యక్రమాన్ని ఆలోచిద్దాం'' చెప్పాడు మిశ్రా.

''ఓ. కె. బాస్!'' అన్నారిద్దరు ఏస్ట్రోనాట్స్ ముక్త కంఠంతో.

''రైట్! వెంటనే మీరు మాతృ నౌకను వదలి చంద్ర నౌకలోకి ప్రవేశించండి. ఆ తరువాత చంద్రనౌక మాతృ నౌకనుండి విడివడి చంద్రతలం వైపు ప్రయాణిస్తుంది. సరిగ్గా గం. 11.47 ని.లకు చంద్రనౌక చంద్రతలంపై దిగుతుంది'' చెప్పాడు మిశ్రా.

## 52

సరిగ్గా గం. 11.47 ని.లకు వ్యోమగాము లిద్దరూ ప్రయాణం చేస్తున్న భారత్-1 స్పేస్‌షిప్ తాలూకు చంద్ర నౌక చంద్రోపరితలంపై విజయవంతంగా దిగింది.

సాయంత్రం 3-19 ని. లకు ఎస్ట్రోనాట్స్ హరికిషన్, శ్యాంకుమార్‌లు చంద్రునిపై 'మూన్ క్యారియర్'లో సంచరిస్తూ వైజ్ఞానిక ప్రయోగాలను నిర్వహించడంకొరకై మాతృ నౌకనుండి బయటకు వచ్చారు.

మాతృ నౌకనుండి చంద్రునిపై సంచరించడానికి వీలుగా 'మూన్ క్యారియర్' అనే వాహనాన్ని క్రిందకు దింపారు.

మరోగంట తరువాత మాతృ నౌకవద్ద కార్యక్రమాన్నంతా పూర్తిచేసుకొని, గ్రౌండ్ కంట్రోల్ అనుమతి తీసుకొని చంద్రునిపై సంచరించడానికి మూన్‌కారియర్ మీద బయలు దేరారు వ్యోమగాము లిద్దరూ.

చంద్రతలమంతా ఎగుడు దిగుడు బిలాలతో శిలలతో నిండిపోయి వుంది.

మూన్‌కారియర్ యుద్ధరంగములలో పనిచేసే టాంకులా వుంటుంది. చంద్రుని ఉపరితలంపై బిలాలను తప్పుకుంటూ మెల్లగా ప్రయాణిస్తోంది మూన్‌కారియర్. అందులోవుండి చంద్రుని అందాలను ఆనందంగా పరికిస్తున్నారు ఎస్ట్రో నాట్సు. ఇరువురిదగ్గరవున్న మూవీ కెమెరాలు ఎడతెరిపి లేకుండా పనిచేస్తూ వున్నాయి.

మరోగంటలో చంద్రునిపై సంచారం ముగించి, తిరిగి చంద్రనౌకను చేరుకొని విశ్రాంతి తీసుకోవాలి ఏస్ట్రోనాట్సు.

ముందుగా నిర్ణయించుకున్న టెర్మినల్‌చేరి, తిరిగి మరో వైపుగా చంద్రనౌకవైపు ప్రయాణమయ్యారు ఎస్ట్రోనాట్సు.

దాదాపు పదినిమిషాలు గడిచాయి.

ఉన్నట్లుండి స్క్రీన్ విండోలోనుండి బయటకు చూస్తున్న హారికిషన్ ఒకదృశ్యాన్ని చూసి వులిక్కిపడ్డాడు. అతని కళ్ళు ఆనందాశ్చర్యంలో తళతళలాడాయి.

"డియర్ శ్యాం! అటువైపు చూడు" మూన్‌కారియర్‌ను ఆపి తూర్పు దిక్కుగా చూపించాడు హారికిషన్.

అటువైపు చూసిన శ్యాంకుమార్ ఓ క్షణం నిశ్చేష్టుడై పోయాడు. అతని నోటినుండి అప్రయత్నంగానే "ఈజిట్ మార్స్-2 స్పేస్‌షిప్?" అన్నమాట వెలువడింది.

"క్వయిట్ కరెక్టు మిస్టర్ శ్యాం! అది మనదేశం ప్రయోగించిన మార్స్-2 ప్రక్కనేవున్న మరో షిప్ ఏమిటి? అదెవరిది?" దూరంగా కనబడుతున్న రెండు వ్యోమనౌకలను చూస్తూ ఆశ్చర్యంగా అడిగాడు హరికిషన్.

"అవును డియర్ కిషన్, మన మార్స్-2 ప్రక్కనే మరో షిప్ వుంది. అసలు అంగారక గ్రహంపైకి వెళ్ళవలసిన మార్స్-2 షిప్ చంద్రునిపైకి ఎందుకు దిగింది? దానిప్రక్కనేవున్న మరో స్పేస్‌షిప్ ఎవరిది? పదండి. మూన్ క్యారియర్‌ను అటు నడపండి. పరిశీలిద్దాం" ఆతృతగా అన్నాడు శ్యాంకుమార్.

"అలాగే చేద్దాం. కానీ ముందుగా యీ వార్తను గ్రౌండ్ కంట్రోల్‌కు తెలియచేయాలి. గ్రౌండ్ కంట్రోల్‌ను కాంటాక్టు చేయండి" అన్నాడు హరికిషన్.

కొద్ది క్షణాలలోనే గ్రౌండ్ కంట్రోల్‌తో కాంటాక్టు అయింది.

అక్కడ తాము చూపినదంతా వివరించి చెప్పాడు శ్యాంకుమార్.

"కంగ్రాచులేషన్స్ మిష్టర్ ఏస్ట్రోనాట్! ఎంతో శుభవార్త మాకు అందచేశారు. మెనీమెనీ థాంక్స్! ఇంతవరకు మార్స్-2 స్పేస్‌షిప్ అదృశ్యమవడాన్ని గురించి మతులు పోగొట్టుకొంటున్న మాకు మనశ్శాంతి కలిగించారు. మన స్పేస్‌షిప్ ప్రక్కనవున్న మరో స్పేస్‌షిప్ ఎవరిదో నేనూ వూహించలేకపోతున్నాను. ఎనీవే, మీరు వెంటనే మన షిప్ దగ్గరకు వెళ్ళి, అసలేం జరిగిందో రిపోర్టు చేయండి" సంతోషంగా పల్కాడు మిశ్రా గ్రౌండ్ కంట్రోల్‌నుండి.

"ఓ. కె. బాస్! వెంటనే రిపోర్టు పంపిస్తాం!" అన్నాడు శ్యాంకుమార్.

# 53

హరికిషన్ మూన్‌క్యారియర్‌ను కనబడుతున్న రెండు షిప్‌లవైపు మళ్ళించాడు.

అరగంటలో ఆ ప్రదేశాన్ని చేరుకుంది మూన్‌క్యారియర్.

ఇద్దరు ఎస్ట్రోనాట్స్ క్రిందకుదిగి, స్పేస్‌షిప్‌లవైపు నడిచారు.

స్పేస్‌షిప్‌లు రెండూ ఒకదానిప్రక్కన ఒకటి స్టాండ్ అయివున్నాయి. మార్స్-2 స్పేస్‌షిప్ ప్రక్కనేవున్న మరో షిప్‌ను చూడగానే ఆశ్చర్య చకితులై పోయారు ఎస్ట్రోనాట్స్.

అది చైనా అంగారకగ్రహం పైకి ప్రయోగించిన రెడ్ మార్స్-1 వ్యోమనౌక.

ఇదేమిటి? అంగారకగ్రహం పైకి వెళ్ళవలసిన మార్స్-2 చంద్రునిపైకి దిగడమేమిటి? చైనా ప్రయోగించిన మార్స్ షిప్ కూడా చంద్రునిపైన దిగడమేమిటి? ఇప్పుడు లోపల వున్న ఏస్ట్రోనాట్సు ఏం చేస్తున్నారు? ఎక్కడా బయటకు కూడా వచ్చిన గుర్తులు లేవు. ఎందువలన?

అనేక అనుమానాలతో ఇరువురూ మార్స్-2 నౌకలో ప్రవేశించారు.

కాప్స్యూల్ లోనికి ప్రవేశించిన ఇద్దరు ఎస్ట్రోనాట్సు అదిరిపడ్డారు. మార్స్-2 వ్యోమగాములైన కమలాకర్, పద్మాకర్‌లు తమతమ యంత్రాలముందు ఏర్జీవంగా క్రిందకు వాలిపోయి వున్నారు. శరీరాలు ఆకుపచ్చ రంగులోకి మారి పోయి వున్నాయి.

అసలేం జరిగింది? నౌక చంద్రునిపైకి ఎందుకు వచ్చింది? వ్యోమగాములు ఎందుకలా మరణించారు?

జవాబులు లేని ప్రశ్నలతో మౌనంగా మార్స్-2 నుండి బయటకు వచ్చారు శ్యాంకుమార్, హరికిషన్‌లు.

"అసలా నౌక ఎందుకు దిగింది? దానిలో గూడా ఎవరయినా వున్నారా?" అడిగాడు శ్యాంకుమార్.

"ఏమో, పదండి. ఆ షిప్‌లోకి వెళ్ళి కూడా పరిశీలిద్దాం!" అటువైపు అడుగులువేస్తూ అన్నాడు హరికిషన్.

ఇద్దరూ చైనా రెడ్‌మార్స్-1 కాప్స్యూల్‌లోకి ప్రవేశించారు.

అక్కడి దృశ్యం చూపి యిద్దరూ ఓ నిమిషం కొయ్యబారిపోయారు.

భారత్ వ్యోమనౌకలోవలెనే చైనా వ్యోమనౌకలోకూడా ఎస్ట్రోనాట్స్ యిరువురూ నిర్జీవులై వున్నారు. వారి శరీరాలు గూడా ఆకుపచ్చరంగులోకి మారిపోయి వున్నాయి.

కాప్స్యూల్‌లోని యంత్రాలను పరిశీలిస్తున్న శ్యాంకుమార్ ఓ రెండు యంత్రాలను చూపి ఆశ్చర్యపోయాడు. అవి వ్యోమనౌకలను స్పేస్‌లో ట్రిప్ చేయడానికి వుపయోగించే యంత్రాలు. వాటిని హరికిషన్‌కు కూడా చూపించాడు.

"అయితే చైనా భారతనౌకను అంతరిక్షంలో ట్రాప్ చేయడానికి ప్రయత్నించినమాట నిజమేకదా?" అన్నాడు హరికిషన్.

"అక్షరాలా నిజం! చైనా మన నౌకను ట్రాఫ్‌చేయబట్టే కదా. ఆ ట్రాప్‌ను విచ్ఛిన్నం చేయడానికి మనం చేసిన ప్రయత్నాలను తీవ్రంగా విఫలం చేయడానికి చైనా గూఢచారులు ప్రయత్నించింది."

"మరయితే యిదెలా సంభవం? చైనా వ్యోమనౌక అంతరిక్షంలో పరిభ్రమిస్తూనే, అక్కడే పరిభ్రమిస్తున్న మన నౌకను ట్రాప్‌చేయాలి. మరి అలా ట్రాప్ చేసినట్లయితే,

మన నౌక, చైనా నౌక, అంతరిక్షంలోనే వుండాలి కానీ. చంద్రునిమీద ఎందుకు వున్నాయి? ఇరు వ్యోమనౌకలలోని ఎస్ట్రోనాట్సు ఎందుకు నిర్జీవంగా వున్నారు?'' వరుసగా ప్రశ్నించాడు హరికిషన్.

''అదే మనం పరిశోధించాలి. పదండి.'' చైనా వ్యోమ నౌక కాప్స్యూల్‌లోనుండి బయటకు వచ్చారు, ఎస్ట్రోనాట్సు యిరువురూ.

గంటసేపు తీవ్రంగా సాగిన వారి పరిశోధన చివరకు ఫలించింది.

చంద్రునిమీదనే స్టాండ్ అయివున్న వ్యోమనౌకలకు వందమీటర్ల దూరంలో ఒక పెద్ద ఆటమిక్ మాగ్నెట్ కన్పించింది. దానిమీదవున్న గుర్తులను చూడగానే వారి ఆశ్చర్యానికి మేరలేకపోయింది.

ఆ మాగ్నెట్‌మీద అమెరికా గుర్తులు వున్నాయి.

దాంతో వారికి జరిగిన గందరగోళమంతా బోధపడి పోయింది. మరో అరగంట అంతా పరిశీలించి, తాము వూహించినదానిని నిజం చేసుకున్నారు.

ఇద్దరూ వుత్సాహంగా గ్రౌండ్ కంట్రోల్‌కు రిపోర్ట్ పంపడానికై మూన్‌క్యారియర్ వైపు నడిచారు.

## 54

''డియర్ ఏస్ట్రోనాట్స్! వాట్ హేపెండ్?'' ఆతృతగా ప్రశ్నించాడు మిశ్రా గ్రౌండ్ కంట్రోల్ రూం నుండి.

''బాస్, యిక్కడ యెవరూ వూహించలేని, చాలా ఆశ్చర్యకరమైన సంఘటనలు జరిగాయి. వాటిని విపులంగా తెలియచేస్తాను. నోట్చేసుకోండి—'' చెప్పసాగాడు హరికిషన్.

మనం యెంతో బృహత్ప్రణాళికలతో మార్స్ - 2 స్పేస్ షిప్‌ను అంగారకగ్రహం పైకి ప్రయోగించాం. అయితే మన ఉజ్వల భవిష్యత్తును సహించలేని శతృదేశమైన చైనా, అంతకుముందే తను ప్రయోగించిన స్పేస్‌షిప్‌ను ట్రాప్ చేయాలని భావించింది. అంతేకాదు, చేశాననుకొని కూడా భావించింది. నిజానికి మన స్పేస్‌షిప్ చైనా ట్రాప్‌లో చిక్కుబడలేదు. అది మరొక అగ్రరాజ్యం యొక్క కుటిల నీతికి బలయిపోయింది.

ప్రప్రథమంగా అందరినీ ఆశ్చర్యపరచేలా చంద్రునిపైకి మానవుడ్ని పంపిన అమెరికా మరొక కుటిలమైన యుక్తిని కూడా పన్ని, దానిని ప్రయోగించింది.

మానవుడు చంద్రునిపైకి దిగిన ఖ్యాతి తరతరాలకు తనకే చెందాలని, మరేదేశం ఆ సాహసకార్యంలో విజయం సాధించగూడదని నిర్ణయించుకున్న అమెరికా ఒక పెద్ద ఆటమిక్ మాగ్నెటును చంద్రునిపై వుంచింది. అది చంద్ర కక్ష్యలో పరిభ్రమించే ఏ విదేశీ స్పేస్‌షిప్‌నైనా సరే, తనకు సమీపంలోనికి రాగానే తనవైపు బలంగా ఆకర్షించు కొంటుంది. దాంతో ఆ స్పేస్‌షిప్ అకస్మాత్తుగా అంతరిక్షం నుండి చంద్రునిపైకి దిగిపోతుంది. ఈ మధ్యలో సంభవించే మార్పులకు రేడియో అండ్ టి. వి. కమ్యూనికేషన్స్ దెబ్బ తింటాయి. అలాగే ఎస్ట్రోనాట్సు కూడా వూహించని ఆ తాకిడికి మరణిస్తారు.

ఆ దుష్ట కుతంత్రానికే మన స్పేస్‌షిప్‌లోని వ్యోమ గాములు బలయిపోయారు. అంతేకాదు, మన నౌకను ట్రాప్ చేయాలనే దుష్టతలంపుతో వున్న చైనా వ్యోమనౌక గూడా ప్రమాదానికి గురయింది. చైనా వ్యోమగాములు గూడా

మరణించారు.

ఏంటీ మాగ్నెటిక్ పవర్‌తో మన యీ స్పేస్‌షిప్‌ను నిర్మించాం కాబట్టి అమెరికా కుతంత్రానికి బలిగాక, ఆ బండారాన్ని బట్టబయలు చేస్తున్నాం'' చెప్పడం ముగించాడు హరికిషన్.

''వాటె ట్రాజెడీ! ఇంత ఘోరానికి తలపడిందా అమెరికా! మీరు వూహించినట్లు, చైనా మన స్పేస్‌షిప్‌ను మొట్టమొదట ట్రాప్‌చేయగలిగానని గర్వించినా, చివరలో చైనాకు గూడా తమ వ్యామనౌక గురించి సమాచారం రాకపోవడంతో కంగారుపడిపోయి, ఆ నౌక గురించి తెలుసుకోవడానికి మనవలెనే మరో నౌకను ప్రయోగించడానికి సన్నాహాలు చేసివుంటుంది. అందుకే రాకెట్ నిర్మాణంలో ఎంతో విలువైన లూపింగ్ ట్యూబ్స్‌ను అపహరించి వాటిని నాశనం చేయకుండా భద్రంగా చైనా చేరవేశారు.

అమెరికా దురంతానికి బలయిపోయిన వ్యోమగాములకు హృదయపూర్వక శ్రద్ధాంజలి!

నేను ఎన్నో ఆశలతో, ఎన్నో ప్రణాళికలతో మార్స్-2ను ప్రయోగించా. కానీ మా ఆశలు నీటిబుడగల్లా ప్రేలిపోయాయి. అగ్రరాజ్యాల కుటిలయుక్తులకు మన వైజ్ఞానిక సర్వస్వం బలయిపోయింది. కోట్లాది రూపాయలను వెచ్చించి చేసిన యీ ప్రయోగాన్ని తిరిగి కొన్ని దశాబ్దాల వరకు మనం చేయలేం'' ఉద్వేగంగా పలికాడు మిశ్రా.

''నిజమే బాస్! నాకు ఓ ఉపాయం తడుతోంది. ఎస్ట్రోనాట్సు మరణించడం, కమ్యూనికేషన్స్ విచ్ఛిన్నమవడం మినహా, మనం తయారుచేసిన మార్స్-2 వ్యోమనౌకలో మరే విధమైన ఫాల్ట్ లేదు. మీరనుమతిస్తే, ఇక్కడ

అమెరికా ఏర్పాటు చేసిన మాగ్నెట్‌ను ధ్వంసంచేసి, కమ్యూని కేషన్స్ పునరుద్ధరించి, మేమిరువురం మార్స్-2లో ప్రవే శించి తిరిగి అంగారక గ్రహంవైపు ప్రయాణమవుతాం. మీరు మానవరహితంగా వున్న భారత్-1 స్పేస్ షిప్‌ను భూమిమీదకు దింపేయండి'' ఉత్సాహంగా చెప్పాడు హరి కిషన్?

''అలాగే చేయండి. ఇక్కడి సైంటిస్టులనందరినీ సంప్ర దించి వివరాలు చెబుతాను'' అన్నాడు మిశ్రా.

''అలాగే బాస్‌!'' అన్నారు ఎస్ట్రోనాట్సు లిరువురూ ఉత్సాహంగా.

## 55

భూతలంలోని గ్రౌండ్ కంట్రోల్ కేంద్రమంతా హడా వుడిగా వుంది. శాస్త్రజ్ఞులందరి ముఖాల్లోనూ విషాదానందాలు సమ్మిశ్రమై వున్నాయి.

గ్రౌండ్ కంట్రోల్ రూంలోని టెలివిజన్స్ ముందు మిశ్రా, ఇతర ముఖ్యమైన శాస్త్రవేత్తలు, పోలీస్ ఆఫీసర్స్, డిటెక్టివ్ ద్వయం జరుగుతున్న పరిణామాలను ఆశ్చర్యంతో పరికిస్తున్నారు.

చంద్రతలంపై అమెరికా ఏర్పాటుచేసిన ఆటమిక్ మాగ్నెట్‌ను ధ్వంసం చేసేశాడు హరికిషన్.

శ్యాంకుమార్ మార్స్-2 స్పేస్ షిప్‌కు, గ్రౌండ్ కంట్రోల్‌కు మధ్య కమ్యూనికేషన్స్‌ను పునరుద్ధరింప చేయ డంలో విజయం సాధించాడు.

''థాంక్ గాడ్! ఇప్పటివరకు అంతా సవ్యంగా జరిగింది. ఇప్పుడు నేను మాట్లాడుతున్నది మీకు వినబడుతోంది కదా?''

మార్స్-2 నౌకనుండి అడిగాడు హరికిషన్.

"క్వయిట్ వెల్. మార్స్-2లోని మీ ఆకారాలు గూడా స్పష్టంగా కనిపిస్తున్నాయి మిస్టర్ హరికిషన్. అంతేకాదు. వ్యోమగాముల శవాలను తీసుకువస్తున్న భారత్-1 స్పేస్‌షిప్ కూడా మానవరహితమైనా, సరియైన మార్గంలోనే వస్తోంది."

"థాంక్యూ బాస్! ఇక మేం అంతరిక్షంలోకి లేచి మార్స్‌వైపు ప్రయాణం సాగించవచ్చునా?" ప్రశ్నించాడు శ్యాంకుమార్.

"విత్ అవుట్ అబ్జక్షన్! విష్ యు గ్రాండ్ సక్సెస్!" సంతోషంగా అరిచాడు శ్రీహరికోట రాకెట్ కేంద్రం డైరెక్టర్ బిశ్వనాథ్ మిశ్రా.

మరో అయిదు నిమిషాలలో అంతరిక్షంలో అంగారక గ్రహంవైపు దూసుకుపోతున్న మార్స్-2 స్పేస్ షిప్ సుస్పష్టంగా కనిపించింది గ్రౌండ్ కంట్రోల్‌లోని టెలివిజన్ స్క్రీన్‌లపై.

గ్రౌండ్ కంట్రోల్ రూం అంతా ఓ నిమిషంసేపు కరతాళధ్వనులతో ప్రతిధ్వనించింది.

—: సమాప్తము :—

# క్రైమ్‌లో తమాషాలు

## పండిన పగ

"ఆదివారం అనగానే నాకు చప్పున గుర్తుకొచ్చేది గురువులు. గురువుల్ది కులం బ్రాహ్మలయినా అన్ని దురభ్యాసాలూ అతనికున్నాయి. అతనితో నాకు పరిచయమెట్లా అయిందో గుర్తులేదు కానీ, అతనివల్ల మాత్రం నాకూ కాస్తో కూస్తో దుర్వ్యసనాలు అలవడ్డాయి. ఆ తర్వాత అతనికి నాకు బేధాభిప్రాయాలు వచ్చాయి. అప్పటినుంచి నామీద పగపట్టాడు గురువులు.

నేనుచేసిన తెలివితక్కువ పని మరొకటి వుంది. అది గురువులు ఇలాంటివాడని నా కెరిగున్న వాళ్ళందరికీ దండోరా వేయటం. దాంతో గురువులు నామీద గట్టిప్రయత్నమే చేయల్సి వచ్చింది.

ఇప్పుడు గురువులు నన్ను చంపాలన్న ప్రయత్నంలో వున్నాడని నా మిత్రవర్గాల ద్వారా తెల్సింది. ఈ పరిస్థితుల్లో నాకేంచేయాలో తోచక మీ వద్దకు వచ్చాను." అంటూ ముఖంమీద పట్టిన స్వేదబిందులను నెమ్మదిగా తుడుచుకుంటూ చెప్పాడు రామారావు.

అతనిగురించి ఆ ఆలోచన మొదలైంది. అతని ముఖంలో ఎటువంటి ఆవేశాలూ లేవు. మనిషిమాత్రం చూపులకు చాలా స్మార్టుగా వున్నాడు. తగిన ఒడ్డూ పొడుగు కాస్త వున్న వాడికి మల్లేనే వున్నాడు. నా ఫీజు విషయం చెప్పాను.

అతను తలూపి అడ్రస్సు ఇచ్చి వెళ్ళాడు. దాంతోపాటు అతని అడ్రస్ తీసుకున్నాను.

నా పరిశోధన రహస్యంగా గురువులునుంచి ప్రారంభమయింది. రామారావు అందించిన సమాచారం సరైనదే. అతనికి అన్ని అలవాట్లూ వున్నాయి.

సరిగ్గా ఈ సమయంలోనే రామారావు నాకు ఒక క్రొత్త విషయం తెలియజేసేడు. అది ఏమంటే "గురువులు మళ్ళీ నక్క వినయాలు చూపుతున్నాడని, రేపు ఆదివారం మా ఇంటికి వస్తానన్నాడని."

ఈ వార్త వినగానే నాకు మొదట ఆశ్చర్యమేసింది. చంపాలన్నంత పగ పెంచుకున్న వ్యక్తి హఠాత్తుగా అలా నక్క వినయాలు చూపేసరికి నాకే అనుమాన మేసింది.

"ఇంతకూ నన్నేం చేయమంటారూ?" అంటూ ప్రశ్నించాడు రామారావు.

"మీరు అతనితో మామూలుగానే వుండండి ఎప్పటిలా. నేను మిమ్మల్ననుసరిస్తూనే వుంటాను. రేపటితో అతని పగ నిజమో, కాదో తేల్చేస్తాను" అన్నాను.

మర్నాడు సరిగ్గా 10 గంటలకు గురువులు, రామారావింటికి వచ్చాడు. నేముందే చెప్పినట్లు అతనితో మామూలుగానే 'మువ్' అయ్యాడు రామారావు. ఇద్దరూ కల్పి సెంటర్ దాకా వచ్చారు. మాట్లాడుతూ హోటల్‌కు దారితీశారు.

నేను రామారావుకు కళ్ళతో సైగచేసి తెలియనివాడికిమల్లే వాళ్ళిద్దరి ప్రక్కసీటులో కూర్చున్నాను. మధ్యలో ఒకసారి రామారావు చేతులు కడిగే నెపంతో టాయిలెట్ రూంకు వెళ్ళి వచ్చాడు.

అప్పుడే జరిగింది అసలు తతంగం. గురువులు నెమ్మదిగా తన జేబులోని సీసా మూతతెరచి రామారావు కూర్చున్న

వైపు టేబుల్ మీద కాస్త ఒలికించి, గబగబా సీసా లోపల పెట్టుకున్నాడు. క్లీనర్ను పిల్చి క్లీన్ చేయమన్నాడు. ఇదంతా నేను గమనిస్తూనే వున్నాను.

ఇంతలో రామారావు వచ్చి కూర్చున్నాడు. అతను రాగానే కాఫీ ఆర్డరిచ్చాడు గురువులు.

నాకు అప్పుడు అనుమాన మేసింది. వెంటనే రామారావు నోటిదగ్గరున్న సాసర్ను ఒక్క దెబ్బతీశాను. అంతా క్రింద ఒలికిపోయింది. గురువులు నావైపు భయంభయంగా చూశాడు.

ఆ తర్వాత ఇన్స్పెక్టర్ నాగరాజు రావటం- గురువులును హత్యానేరం మీద అరెస్టు చేయడం నిమిషాలమీద జరిగింది.

"అదికాదు సార్, నా కాఫీ ఎందుకు ఒలికించారు?" అంటూ ప్రశ్నించాడు రామారావు.

అతని అమాయికతకు నాకు నవ్వొచ్చింది. "గురువులు టేబుల్ మీద ఒలికించింది ఆర్సెనిక్—అతి భయంకరమైన విషం. మీరు కాఫీ సాసర్లో పోసుకుని, కప్పు టేబుల్ మీద పెట్టి- మళ్లా సాసర్లో పోసుకునేటప్పుడు మీ కాఫీలో కలుస్తుంది. అందుకూ గురువులు ఆర్సెనిక్ను టేబుల్ మీద ఒలికించింది" అంటూ నిప్పులాంటి నిజాన్ని బయటపెట్టాను.

రామారావు ఆశ్చర్యపోతూ నాకు కృతజ్ఞత తెలిపాడు.

—గాధంశెట్టి రాజేంద్ర, విజయవాడ.

## "ఓ! అపనా"

నారాయణ, తనపేర వచ్చిన "అపరాధ పరిశోధన" హోం. డె. వి. పి. తీసుకొని పోస్టాఫీసునుండి బయట పడ్డాడు. తను వారంరోజులు వూరికి వెళ్ళినందున ఆ వి. పి. ప్యాకెట్టు పోస్టాఫీసులో అట్టే పెట్టివుంచారు.

డబ్బుకట్టి, పుస్తకాలు అందుకొని, రోడ్డుమీద పుస్తకాలు తిరగేస్తూ నడవసాగాడు, నారాయణ.

రెండు అందమైన, తనకు ఇష్టమైన పుస్తకాలను చేతిలో చూస్తూ, "ఓ అపనా! నీకు నీవేసాటి. నీకు సాటి మరోటి రాదు. నీకు ఐదురూపాయలు కాదు, పది రూపాయలైనా దండగలేదు'' అంటూ తన్మయత్వంలో మునిగిపోసాగాడు.

అతనిముందు నడుస్తున్న స్త్రీ ఆ మాటలు విని వెను దిరిగింది. నారాయణ దగ్గరకు రాగానే "నేను రెడీ, ఎక్కడికి వెళ్దాం," అంది నెమ్మదిగా.

నారాయణ విస్తుపోయాడు.

"అదేమిటి? అదేమిటి? అలా కొయ్యబారిపోయారు, ఇప్పటిదాకా నన్ను కలువరిస్తూనే వెంటపడ్డారుగా. నా మొఖం అంత బాగా లేదనా? పోనీ మూడివ్వండి చాలు....'' ఇంకా ఏదో అంటున్నది.

నారాయణ అప్పటికి తేరుకున్నాడు. అంతే ఒక్కపరుగున సందులు గొందులు తిరిగి ఇంటిలోకొచ్చి పడ్డాడు.

—వి. సరోజిని, వరంగల్

## "సత్యాన్వేషణ"

ఒక మంత్రిగారు ఒక స్వామీజీ దగ్గరకి వెళ్లారు. "నాకు సత్యాన్వేషణకి సులువైన మార్గం చెప్పండి స్వామీ'' అన్నారు.

స్వామీజి కాస్సేపాలోచించి "మిట్ట మధ్యాహ్నం వేళ ఎర్రని ఎండ కాస్తున్నప్పుడు బయట నిలబడి. సూర్యుడికేసి తదేకంగా చూడండి. మీకు సత్యం గోచరమవుతుంది,'' అని చెప్పి మంత్రిగార్ని పంపించివేశారు.

మర్నాడు కారులో మంత్రిగారు స్వామీజీ కడకు వచ్చి, "మీరు చెప్పినట్లు చేశాను స్వామీ! ఆ వేదికి సత్యం గోచరించలేదు సరికదా, ఒళ్ళంతా వేడెక్కి స్పృహ తప్పి నంతై, నేనొక వెర్రివెధవనేమో ననిపించింది." అన్నాడు వినయంగా.

"అదిమాత్రం సత్యం కాదంటావా, వెర్రినాయనా" అన్నారు స్వామీజి కళ్ళుమూసుకుంటూ.

—కలువశ్రీ, కందుకూరు.

## రక్షించండి....ప్లీజ్ !!

డిటెక్టివ్ తెలివిశ్రీ రివాల్వింగ్ చైర్లోకూర్చొని సిగరెట్టు పీలుస్తూ దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు.

డిటెక్టివ్ తెలివిశ్రీ దాదాపు లక్ష రూపాయల బిల్డింగు కొన్నాడు, పై పోర్షన్‌లో తను వుండి క్రింద పోర్షన్‌ను అద్దెకిచ్చాడు. కిరాయికి వున్నతను ఎలక్ట్రిసిటి డిపార్ట్ మెంటులో ఏదో ఆఫీసరట. అతను వచ్చి ఈ రోజుకుమూడు రోజులు.

తెలివిశ్రీ బంగళాలో ఖరీదైన స్టీలు బీరువాలు, రిఫ్రిజి రేటర్లు, అందమైన స్టీలు కుర్చీలు, బెంచీలు ఇంకా రకరకాల సామాన్లు దాదాపు ఐదు లక్షల విలువ చేసుండవచ్చు.

కాని అతనికి అసిస్టెంట్సు ఎవరూ లేరు. అసిస్టెంటు కావాలంటె అతను తనకు నమ్మకస్తుడనిపించాలి. అందుకే వేచి వున్నాడు.

తను మద్రాసులో క్రొత్తగా ప్రాక్టీసుపెట్టి పదిహేను రోజు లవుతుంది. ఇంకా ఏ ఒక్క చిన్న కేసు కూడా రాలేదు. అయినా నిరుత్సాహపడటం లేదు.

ఇదివరకు తెలివిశ్రీ ఏదో చిన్న పల్లెటూర్లో ఉండేవాడు.

అయినా పెద్ద ఆస్థిమాత్రం వుంది. పల్లెటూర్లో కూర్చొని ఏం చేయడానికి పాలుపోక ఉన్న భూమినంతా అమ్ముకొని మద్రాసు వచ్చి స్థిరపడ్డాడు.

డిటెక్టివ్ వృత్తి చేయాలంటె మన డిటెక్టివ్‌కు చాల ఇంటరెస్ట్. ఏదో సాహసం చేయాలని. ఎందరి మెప్పో పొందాలని కలలు గంటున్న తెలివిశ్రీకి దగ్గర్లోనే గల ఫోన్ గణగణ మ్రోగింది.

ఆ అదురుపాటుకు చేతిలోని సిగరెట్ ఇంపోర్టెడ్ పాంటుపై బడి కాలడం ఒకేసారి జరిగింది.

కంగారుగా కుర్చీలో నుండి లేచి, ఒక చేత్తో తొడపై రాచుకొంటూ ఇంకొక చేత్తో రిసీవర్ ఎత్తాడు టైం వేస్ట్ కాకుండ తెలివిగా.

"హలో! హూ ఈజ్ దేర్, ఐ అమ్ ది అసిస్టెంటు అఫ్ తెలివిశ్రీ" అని చిన్నగా సన్నగా నవ్వుకొన్నాడు తెలివిశ్రీ.

అవతల నుండి కంగారుగా ఒక గొంతు.

"హలో! నేనిపుడు ఆపదలో ఉన్నాను. వెంటనే దయ చేసి తెలివిశ్రీని ఫోన్ వద్దకు పిలిపించండి" అంటూ ప్రాధేయపడిం దొక స్త్రీ గొంతు.

తెలివిశ్రీ గర్వంగా, "అబ్బే! ఇపుడాయనను డిస్టర్బ్ చేయవద్దు. కేసు తాలూకు ఫైల్స్ సీరియస్‌గా పరిశో ధిస్తున్నారు."

"ప్లీజ్! దయచేసి ఎలాగైనా పిలిపించండి. లేకుంటే నా ప్రాణము, మానము మంట గలుస్తాయి." అంటూ ప్రార్థించింది జాలిగా.

వెంటనే తెలివిశ్రీ కొంచెంసేపు ఆగి గొంతు సవరించు కొని బిగ్గరగా, "హలో!, ఎవరూ" అంటూ గంభీరంగా

అడిగాడు.

"హలో! నేనండి. నా పేరు ప్రణీత. నేను హోటల్ మెర్రిలాండ్ రూం నెంబర్ 123 నుంచి మాట్లాడుతున్నాను. నన్ను ఒకతను ఈ రూంలో బంధించాడు. ఇంకొక పదినిమిషాల్లో రావచ్చు. బయటనుంచి తాళం వేసుకొని వెళ్ళాడు. అల్లరి చేస్తే మానేజర్ వచ్చి నన్ను విడిపిస్తాడు. కాని...." ఆమె గొంతు తడారిపోయింది.

"మాది పరువుగల కుటుంబం. అందుకే అల్లరి కాకుండా నన్ను ఈ రూంనుంచి తప్పించి, ఆ రౌడీ వెధవను తన్న గల వానివి నీవు ఒక్కడివేనని తెలుసు, ప్లీజ్ కాదనకండి" అంటూ బావురుమంది.

"ఆల్ రైట్ బేబి. మరి నా ఫీజు సంగతి" అంటూ నవి గాడు.

"మీ ఫీజు ఎంతయినా భరిస్తాను, వెంటనే రండి. అదిగో తలుపులపై ఎవరో...." అంటూ ఫోన్ డిస్కనెక్ట్ అయింది.

వెంటనే రూమ్‌లన్నీ లాక్ చేసి, కారిడర్‌లోంచి అంబా సిడర్ కారును బయటకు తీసి తన బంగాళాలోనుంచి కారును రాకెట్‌లా రోడ్డు పైకి ఉరకించాడు.

ఎన్నో మలుపులు తిరుగుతూ, అరగంట తరువాత హోటల్ మెర్రీలాండ్ పోర్టికోలో ఆగింది.

వెంటనే క్రిందకు దిగి హోటల్లోకి నడిచి చకచక రూం నెంబర్ 129 గది ముందు ఆగి దబదబ తలుపులను బాదాడు.

రెండు నిమిషాల తరువాత ఒక యువకుడు వచ్చి విసురుగా తలుపుతీశాడు.

అతని కళ్ళలో క్రోధం ఉట్టిపడుతోంది. గళ్ళలుంగీ కట్టుకొని బనీనుపై వున్నాడు. అరడుగుల ఎత్తు, బలంగా

వున్నాడు. చూడటానికి రౌడీలా వున్నాడు.

"ఎవర్నువ్" అంటూ గద్దించాడు అతను.

డిటెక్టివ్ బెదరకుండా "ప్రనీత ఎక్కడ?" అన్నాడు.

"కౌన్ హై ప్రనీత, జావో, జావ్" అని విదిలింపుగా అనగానే వెంటనే తెలివిశ్రీ బలమైన చేయి విసురుగా గాలి లోకి లేచింది.

ఆ వెంటనే ఇంకో రెండు చేతులు డిటెక్టివ్ చేయిని మెలిపెట్టగానే డిటెక్టివ్ దబ్ మని క్రింద పడ్డాడు. తిరిగి తలుపులు మూసుకొన్నాయి.

తెలివిశ్రీకి అరగంట తరువాత తెలివి వచ్చింది. తను హోటల్ మేనేజర్ రూంలో ఉన్నాడు. జరిగిందంతా అర్థ మయ్యేసరికి మరో అరగంట పట్టింది. చెమటలు కక్కుతూ ఇంటికి బయలుదేరాడు.

కారు తన బంగ్లాను సమీపించగానే కారును కారిడార్‌లో వుంచి మెట్లెక్కి పైకి చేరి తన గదిలో కెళ్లాడు.

గుండె దడదడ లాడింది.

అప్పుడే ఖాళీచేసినట్లున్నాయి రూములన్నీ.

గబగబ క్రిందకు దిగి, క్రిందిపోర్షన్‌లో గల ఆఫీసర్ దగ్గరకు పరుగెత్తాడు ఇన్ఫర్మేషన్ కొరకు.

మరీ ఆశ్చర్యం. బార్లా తెరిచివున్నాయి తలుపులు.

డిటెక్టివ్‌ను ఆక్కడ గల ఒక కాగితం ఆకర్షించింది.... దానిపై "నేను క్రిందనుంచి చేయించిన ఫోన్‌నే గ్రహించ లేని నీవు, ఇంకేమి పరిశోధించడానికి అర్హుడవుకావని మనవి చేస్తున్నాను.

—గుడ్ బై ...."

వెంటనే కుప్పలా కూలిపోయాడు, డిటెక్టివ్ తెలివిశ్రీ.

—భూనగిరి పెద్దన్న, సిద్ధిపేట.

# ఇంటి దొంగ??

మా ఇంట్లో ఈమధ్య వస్తువులు మాయమవుతున్నాయి. పొద్దున పెట్టిన వస్తువు సాయంత్రానికి కనిపించటంలేదు.

అవి పెద్దవస్తువులు, విలువయినవి కూడా కావు. చిన్న సెంటుబాటిల్, బొరొలిన్, పెన్ను, పెన్సిళ్లు, ఇటువంటివే. ఎవరు తీస్తున్నారో, ఎలా మాయమవుతున్నాయో అర్థంకాలేదు.

24 గంటలు ఇంట్లో మనుషులు తిరుగుతూనే వుంటారు. నేను నా భార్య, మా వదిన, అన్నయ్య ఇద్దరు కూతుళ్లు, ఒకకొడుకు, నాకొక కొడుకు. ఈ మధ్యన మా అన్నయ్య అత్తగారు కూడా వచ్చారు. ఆవిడ వయస్సు 60॥లు. పని పిల్ల లేదు. పనులన్నీ తోటికోడళ్ళిద్దరూ చేసుకుంటారు.

మా పిల్లవాడికి కాని, అన్నయ్య పిల్లలకు కాని తీసి దాచే అవసరంలేదు. ఎవరికి కావలసినవి వాళ్ళకు అందుతూనే వుంటాయి. బయటినుంచి ఎవరూ వచ్చే ఆస్కారం లేదు.

కాని వస్తువులు మాయమవుతూనే వున్నాయి. కాటికి కాళ్లు చాచుకొన్న అన్నయ్య అత్తగారిమీద అనుమానం వృధా. ఈ విధంగా రెండు నెలలు గడిచిపోయాయి.

ఒకరోజు పర్సులో డబ్బుకూడా మాయమయింది. దుకాణంలో ఫూల్ నయిపోయాను.

ఇంటికొచ్చి అందరిమీద కేకలేశాను. ఆరాత్రి మనసు చికాకుతో నిద్దురపట్టలేదు పరిపరివిధాల ఆలోచనలొస్తున్నాయి.

ఇంతలో వరండాలో ఏదో శబ్దమయింది. ఏమిటా అని రూం బయటికొచ్చాను.

ఆశ్చర్యం! డ్రెస్సింగ్ టేబుల్‌దగ్గర మా అన్నయ్య అత్తగారు స్నో సీసా తీస్తూ కనిపించింది.

ఆశ్చర్య అనుమానాలతో ఆవిడ వెనకాలే ఆవిడ రూము దగ్గరకెళ్ళి తలుపు సందులోంచి చూశాను. పెట్టిలోంచి సంచి

కొద్ది కాపీలే వున్నాయ్!

విశ్వమోహన్ రచనలు...

| | | |
|---|---|---|
| 1. | చీకట్లో పండగ - జాకెట్లు దండగ | 2-00 |
| 2. | కిలాడిగుంట - శవాలజంట | 2-00 |
| 3. | సినీస్టార్! బ్యూటీబార్!! | 2-00 |
| 4. | మూడు ముద్దులు-ఏడు గుద్దులు | 2-00 |

జై భగవాన్ రచనలు...

| | | |
|---|---|---|
| 5. | డెత్ మర్చంట్స్ (డిటెక్టివ్‌నవల) | 2-00 |
| 6. | లవ్ క్లినిక్ ,, | 2-00 |
| 7. | కిల్లర్స్ కిట్ | 2-00 |
| 8. | మర్డర్స్ మార్కెట్ | 2-00 |

కొప్పిశెట్టి రచనలు...

| | | |
|---|---|---|
| 9. | ది మాన్ ఈటర్ (డిటెక్టివ్‌నవల) | 2-00 |
| 10. | కిస్ మి వన్స్ కిల్ మి వన్స్ ,, | 2-00 |
| 11. | నైట్ బస్ | 2-00 |
| 12. | బలికోరిన పిశాచం | 2-05 |

అన్నీ శివకాశిలో ముద్రించిన ఆఫ్‌సెట్ ముఖ చిత్రాలతో విడుదలయ్యాయ్!

**15** కాపీలపైన ఆర్డరుకు $33\frac{1}{3}$ కమీషన్

**100** కాపీలపైన ఆర్డరుకు 40% కమీషన్

**15** కాపీలలోపు ఆర్డరుకు 25% మాత్రమే!

వివరాలకు :

## బాలభారతి పబ్లికేషన్స్

6, పద్మనాభ పిళ్లైస్ట్రీట్,

మద్రాసు-600 024.

తీసి స్నో సీసా పెట్టటం కనిపించింది.

తలుపు తెరచి లోపలికి అడుగుపెట్టాను. వెనక్కితిరిగి చూచి ఒక్కసారిగా విస్తుపోయింది ముసలావిడ.

—టి. ఎస్. ఎన్. రావ్, రూర్కెలా.

## విరహ వేదన?

"చూసు లతా! మన పెళ్ళికి ముందు నీవు నిజంగా పేరుకు తగ్గట్టు సన్నగా తీగలా వుండేదానివి. ఇప్పుడింత లావయ్యావేమిటీ?"

"ప్రేమించు కున్నాం. పెళ్ళిచేసుకున్నాం. సుఖంగా వున్నాం. చీకూ చింతాలేదు?" సంతోషం సగం బలమన్నారు. అందుకే దిట్టంగా వున్నాను."

"ఛ! లావైతే అందం చెడుతుందోయ్ ... డైటింగ్ చేయరాదూ?"

"ఆ.... నా మొహం.... మాటంటారేగానీ మీరు చేయనిస్తారా? మీకు తెల్సుకదూ- ఒక్కరోజు కన్పించకపోతే అన్నం సహించదని. మీ వూరెళ్ళి రండి. ఆ దిగులుకోతిండి సహించక మీరొచ్చేసరికి పూలతీగలా మీమీద ఒరిగిపోతాను.

నిజమే అన్పించింది ప్రసాద్‌కి. ఊరెళ్ళాడు. పదిహేను రోజులకి తిరిగొచ్చాడు. ఎక్కడా షేపుల్లేకుండా మానులా ఉన్న లతనిచూసి "ఏమిటీ ఇంత లావయ్యావూ?" అనడిగాడు.

ఆవిడ విచారంగా ముఖంపెట్టి. "ఏంచేయనండీ మీ రావూరెళ్లారు. నాకా ఏమీ తోచేదిగాదు. ఆ విరహ వేదన భరించలేక పిండివంటల పుస్తకంచూసి పూటకి ఒకరకం చేసుకునేదాన్ని. గారెలు. బూరెలు. బొబ్బట్లు. ఏమండీ.... రసగుల్లాలు కూడా చేయడం వచ్చిందండీ ... అరే.... మీరేంటీ చీపురుపుల్లలా అలా చిక్కిపోయారూ?" ఆశ్చర్య పోయింది లత.—యం. విద్యుల్లత, విశాఖపట్టణం. ★

# ముఖచిత్ర వాఖ్యల పోటీ

ఈ నెల "అపరాధ పరిశోధన" ముఖచిత్రాలను పరిశీలించండి. రెండు ముఖచిత్రాలకు సంబంధం వుండే టుగా చక్కనివ్యాఖ్యలను ఒక్క మాటలోగాని, చిన్న వాక్యంలోగాని ఓ పోస్టుకార్డు సైజు తెల్ల కాగితంపై వ్రాసి, ఈ నెల10వ తేదీలోపల మాకు చేరేట్లు పంపండి.

ఇదే విధంగా "సప్లిమెంట్" ముఖచిత్రాలకు కూడా మీ వ్యాఖ్యలు పంపవచ్చును. రెండు పత్రికల వ్యాఖ్యలు వేరువేరు తెల్లకాగితాలపై వ్రాసి పంపాలి. హో.డె. సభ్యులు తమ నెంబరును స్పష్టంగా వ్రాయాలి. ఇతరులు తమవ్యాఖ్యలతో 30 పైసల స్టాంపులు జతపర్చి పంపాలి.

అత్యుత్తమమైన వ్యాఖ్యలు పంపిన ఇద్దరు పాఠకులకు ఒక్కొక్కరికి రు. 20/-లు బహుమతి పంపుతాము. ఫలితాలు వచ్చే సంచికలో చూడండి. ★

## గత నెల పోటీ ఫలితాలు

(1) అక్టోబరు '75 నెల "అపరాధ పరిశోధన" మాసపత్రిక ముఖచిత్రాలకు బహుమతిపొందిన వ్యాఖ్య:

వ్రేలాడే శవాలు !
వేధించే సమస్యలు !!

పంపినవారు: శ్రీ పంపన శ్రీనివాసరావు, ఇంటి నెంబరు బి-1/4, శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ, కర్నూలు జిల్లా.

(2) "సప్లిమెంట్"కు బహుమతి పొందిన వ్యాఖ్య:

కాల్పుల మందు !
కౌగిలి విందు !

పంపినవారు : శ్రీమతి వెలిదె సరోజిని, 8-1076-1-1, పిన్నావారివీధి, వరంగల్-2.

# లేఖలు

''అపన'' సోదర ద్వయం మా మనసుల్లో అమృతపు జల్లులు కురిపిస్తున్నారు. ముచ్చటైన ముఖచిత్రాలతో వెలువడిన రెండు పత్రికలు బాగున్నాయి. ''సప్లిమెంట్''లోని నాలుగు నవలలు పోటీపడినట్టున్నాయి. 'ఈ నెల జోక్స్' కడుపుబ్బ నవ్వించాయి. 'మీ తీర్పు ఏమిటి' శీర్షికలో చాలావరకు ఇంగ్లీషు పదాలు వాడుతున్నారు. అర్థంగాక చస్తున్నాము. —బి. భాస్కర్‌రాము, బెల్లంపల్లి.

ఈ నెల కథల్లో కె. రవీంద్ర ప్రసాద్‌గారి 'పామ్ మిస్టరీ' రియల్లీ ఫైన్. గొప్పవాళ్ళుగా చెలామణీ అయ్యే బాబాలకు, జ్యోతిష్కులకు ఈ కథ చెంపపెట్టుగా ఉంది. శ్యాంబాబుగారి 'మాయదారి లోకం' వినోద్‌కుచల్ మరణంతో కొత్తమలుపు తిరిగింది. కొత్త శీర్షిక 'లాయరు సలహాలు' చాలా బాగుంది. దాని ద్వారా ఎన్నో కొత్త విషయాలు తెలుసుకొనే అవకాశాలు వున్నాయి. ఇంకా మంచి ప్రక్రియలు ప్రవేశపెడుతున్న మీకు నా యొక్క కృతజ్ఞతలు. —ఎన్. నాగేశ్వరరావు, యాదగిరిగుట్ట.

కురుమద్దాలి విజయలక్ష్మిగారి 'నకిలీ జయరాజ్' కథ ఫైన్‌గా వుంది. ''సప్లిమెంట్''లోని నాలుగు నవలలు ఆకర్షణీయంగా, వెరైటీగా వున్నవి. రెండు మంచి పత్రికలు మాకు అందజేస్తున్న సంపాదకవర్గానికి నా అభినందనలు.

—కె. శ్యామల, జగిత్యాల.

ఈ నెల "అపన"కు 'లాయరు సలహాలు' శీర్షిక మరో కీర్తి కిరీటాన్ని అందించింది. ప్రతి నెలా ఏదో ఒక క్రొత్త ఆకర్షణతో మమ్మల్ని ముగ్ధుల్ని చేస్తున్నారు. మీకు నా జోహార్లు. సైడ్‌లలో వేసే రంగులు తీసివేస్తేనే బాగుంటుంది. —వై. నరసింగరావు, యలమంచిలి.

ఈ నెల మీరు ప్రచురించిన కథలన్నీ బాగున్నాయి. శ్యాంబాబుగారి 'మాయదారి లోకం' మంచి ఇంటరెస్ట్‌గా వుంది. 'ఖైదీ' సీరియల్ కొంచెమే వేశారు. 'ఖైదీ'కి పేజీలు పెంచండి. సైడ్ కలర్స్ వేయవద్దు.

—వి. సత్యప్రసాద్, రాజమండ్రి-3.

గత సంచికలోని శ్యాంబాబుగారి 'గంధం దొంగలు' ఫైన్ నవల. వాస్తవ చిత్రీకరణతో మా మనస్సులను ఆకట్టుకొన్నది. సీరియల్స్ మూడూ మంచి సస్పెన్స్‌లో 'కట్' అయ్యాయి. —శాంతిశ్రీ, రుద్రంపూర్.

అందాలొలికే "అపన"లో ఈ సారి ప్రవేశపెట్టిన 'లాయరు సలహాలు' విజ్ఞానదాయకంగా వుంది. కథలలో టి. వేణుగోపాల్‌గారి 'అడవిలో హత్యలు'. కురుమద్దాలి విజయలక్ష్మిగారి 'నకిలీ జయరాజ్' ఉత్తమంగా వున్నాయి. "సప్లిమెంటు" నవలలు ఈ సారి నాలుగూ ఆణిముత్యాల లాగా వున్నా, అందులో 'గంధం దొంగలు' చాలా ఉత్తమంగా వుంది అని చెప్పక తప్పదు.

—కాసారపు సంజీవయ్య, జగిత్యాల.

ఈ నెల ముఖచిత్రం చాలా బాగుంది. అట్టమీద బొమ్మలు వేయడం "అపన"దే పైచెయ్యి. పామ్-మిస్టరీ. నకిలీ జయరాజ్ కథలు చాలా బాగున్నాయి. శశిభూషణ్‌గారి 'పాముకు పాలు పొయ్యక' కథ అపనకే వన్నె తెచ్చింది.

'ఈ నెల జోక్స్' ఎంతమాత్రం నచ్చలేదు.

—టి. ఎమ్. సత్యనారాయణరెడ్డి, కడప.

సైడు కలర్స్ బావున్నాయి. 'పామ్-మిస్టరీ'లో రచయిత చిత్రించిన హస్తసాముద్రికంలాంటి సంఘటనలు వాస్తవంగా కూడా కనిపిస్తున్నాయి. 'లాయరు సలహాలు' శీర్షిక మాకు నచ్చింది. 'పారిపోయిన సిపాయి' సప్లిమెంటు నవల అత్యుత్తమంగా వుంది. సాహితీ వనంలో గులాబీ లాంటిది మా "అపన". మెనీ థాంక్స్.

—ఏ. అనసూర్యాదేవి, హుజూరాబాద్.

ఈ నెల "సప్లిమెంటు"లో నాకు నచ్చిన నవలలు పారిపోయిన సిపాయి. గంధం దొంగలు. 'ఖైదీ' సీరియల్ చదువుతుంటే వెర్రెత్తిస్తోంది. ఎప్పుడు ఏం జరుగుతుందో నని గుండెలు పీచుపీచుమంటున్నాయి. పత్రికలకు సైడ్సులో రంగులు వేసే పద్ధతికి ఇకనైనా స్వస్తి చెప్పండి.

—ఎమ్. వీరాస్వామి, మల్కాజిగిరి.

మామూలు డిటెక్టివ్ నవలలకు మాదిరిగా "అపన"కు సైడ్‌లలో రంగులు వేయడం నాకు నచ్చలేదు. పైగా "అపన"ను చేతిలో పట్టుకు తిరుగుతుంటే దాని విలువ తగ్గినట్టుగా ఫీలయ్యాను. రెండు పత్రికలలోని కథలు, నవలలు అత్యున్నత స్థాయిలో వుంటున్నాయి. మీ అవిరామ కృషి నన్ను అడుగడునా ముగ్ధుణ్ణి చేస్తోంది అంటే అతిశయోక్తి కాదేమో. —యం. ఏ. గోపాల్, కూచనపల్లి.

Edited and Published by S. DAMODAR REDDY (phone: 36959), 3-4-554 Narayanaguda Hyderabad-500029, and printed at Kranti press, Madras-1

Blank Page

REGD. NO:
H/HD-48
"PRABHAKAR"